# సంఘ కాపరి విధులు

## సంఘనాయకులకు మరియు వారి భార్యలకు దేవుని విధులను గురించిన వివరణ.



**"... నీ పరిచర్యను సంపూర్ణముగా జరిగించుము" (2 తిమోతి 4:5)**


## రెవ. డా౹౹ జెర్రీ స్మోయర్

అనువాదం: రెవ.డా౹౹ దేవ కుమార్ సర్వేపల్లి

రెవ. డా॥ జెఫ్రీ స్మోయర్
(c) 2020

ప్రచురణ - 5000 కాపీలు
(c) సర్వ హక్కులు రచయితవే

ఈ పుస్తకము అమ్మబడదు
కాపీల కొరకు సంప్రదించండి:

**బేతేలు ప్రేయర్ ఫెలోషిప్**
ఇ.నెం. 8-2-293/128, రోడ్ నెం. 14,
వెంకటేశ్వర నగర్, బంజారా హిల్స్,
హైదరాబాద్ - 500034,
తెలంగాణ, ఇండియా.
ఫోన్: 9866543468

ముద్రణ
ఇశ్రాయేల్ ప్రింటర్స్
హైదరాబాద్, తెలంగాణ.

# సంఘ కాపరి విధులు

## విషయ సూచిక


| | |
|---|---|
| **పరిచయం** | **5** |
| **పీఠిక** | **6** |
| **ముందు మాట** | **7** |
| **పుస్తక పరిచయము** | **9** |
| **1. మన పట్ల విధులు** | **15** |
| ఎ) శారీరక విధులు | |
| బి) ఆధ్యాత్మిక విధులు | |
| సి) మేథాపరమైన విధులు | |
| డి) ఉద్వేగపరమైన విధులు | |
| **2. దేవుని పట్ల మన విధులు** | **25** |
| ఎ) దేవుని సాత్వీకంతో సేవించే విధులు | |
| బి) దేవునితో క్రమంగా సంబంధాన్ని కలిగి ఉండే విధులు | |
| సి) దేవునితో అన్యోన్యంగా ఎదిగే విధులు | |
| డి) దేవుని కొరకు నమ్మకంగా జీవించే విధులు | |
| **3. కుటుంబం పట్ల మన విధులు** | **35** |
| ఎ) భార్య పట్ల మన విధులు | |
| బి) బిడ్డల పట్ల మన విధులు | |
| **4. సంఘం పట్ల మన విధులు** | **39** |
| ఎ) గొఱ్ఱెలను కాయుటకు విధి | |
| బి) గొఱ్ఱెలను కాపాడుటకు విధి | |
| సి) గొఱ్ఱెలకు బోధించుటకు / పోషించుటకు విధి | |
| డి) గొఱ్ఱెలకు సేవచేయుటకు విధి | |
| ఈ) గొఱ్ఱెలను నడిపించుటకు విధి | |

1) సంఘ నాయకులు

2) సంఘం యొక్క వర్ణన

3) సంఘం యొక్క ఉద్దేశము

4) సంఘం యొక్క నిర్మాణము

5) సంఘం యొక్క సంస్కారములు

6) సంఘం యొక్క సేవా కార్యక్రమాలు

7) సంఘం యొక్క పరిచర్యలు

**5. సంఘానికి బయటనున్న వారి పట్ల విధులు** **92**

ఎ) మన సంఘాన్ని విస్తరించే విధి

బి) నూతన సంఘాలను ప్రారంభించే విధి

**6. ఇతర కాపరుల పట్ల విధులు** **97**

**7. కాపరుల భార్యల విధులు** **99**

ఎ) దేవునితో ఆమెకున్న సంబంధం

బి) తనతో తనకున్న సంబంధం

సి) తన భర్తతో వున్న సంబంధం

డి) తన బిడ్డలతో, కుటుంబంతో వున్న సంబంధం

ఈ) సంఘస్థులతో ఆమెకున్న సంబంధం

ఎఫ్) సంఘం బయటి వారితో ఆమెకున్న సంబంధం

**నా భార్య నాన్సీ స్మోయర్ గారు నుండి కొన్ని మాటలు**

**8. కాపరుల పట్ల సంఘస్థుల విధులు** **114**

అనుబంధం -1- లక్ష్యాలను నిర్దేశించుకొనుట

అనుబంధం -2- ఆత్మీయ కృపావరాలు

# పరిచయం



రెవ. డా. జెర్రీ స్మోయర్‌గారు వ్రాసిన **"సంఘ కాపరుల విధులు"** అనే ఈ గ్రంథం సంఘ కాపరులకు మరియు సంఘ నాయకులకు ఉపయోగపడే అనేక విషయాలను మనకు బోధిస్తుంది.

సంఘ కాపరి యొక్క ప్రధానమైన విధి విశ్వాసులను పరలోక మన్నాతో పోషించాలి అనగా దేవుని వాక్యాన్ని క్రమంగా వారికి బోధించాలి, దైవ భక్తిలో పెంచాలి. ఆ విధంగా క్రీస్తు వధువైన సంఘాన్ని సిద్ధపరచాలి. ఈ పని కంటె ముందు తాను శారీరకంగాను, మానసికంగాను, ఆధ్యాత్మికంగాను, ఆరోగ్యంగా, ఉండుటకు తగిన శ్రద్ధ కనబరచాలి. తరువాత తన భార్యా బిడ్డల యోగాక్షేమాలపట్లకూడా శ్రద్ద చూపించాలి. ఆ తరువాత సంఘంపట్ల శ్రద్ధను అటు తరువాత చుట్టూవున్న సమాజ శ్రేయస్సును గురించి ఆలోచించాలి అని పాస్టర్ ప్రాధాన్యతలను రెవ. డా. జెర్రీ స్మోయర్‌గారు ఈ గ్రంథంలో చక్కగా వివరించారు.

అనుబంధంలో తనకున్న సుదీర్ఘ అనుభం దృష్ట్యా ఆత్మీయ కృపావరాలను గురించి, లక్ష్యాలను గురించి  సరళంగాను ఎంతో చక్కగాను  వివరించారు. దేవుని సేవకులు మరణ పర్యంతం ప్రభువు సేవలో తరిస్తూ ఓపిక ఉన్నంత వరకు తన కివ్వబడిన ఆత్మీయ కృపావరాలను సంఘ క్షేమాభివృద్ధి నిమిత్తం వాడాలనే తాపత్రయంతో 35 సంవత్సరాలు కాపరిగా పనిచేసి పదవీ విరమణ చేసిన తరువాత కూడా ఇలాంటి గ్రంథాలను వ్రాస్తూ రెవ. డా॥ జెర్రీ స్మోయర్ గారు అనేక మంది కాపరులను సంఘ నాయకులను పురికొల్పుతున్నారు.

ఎంతో వ్యయప్రయాసాలతో ఉనికిలోనికి తేబడిన ఈ గ్రంథం తెలుగు క్రైస్తవ లోకాన్ని సత్య వెలుగుతో నింపాలనే ఆశతో మీ చేతుల్లో పెడుతున్నాము. ఈ సందర్భంగా ప్రభువు పట్ల వున్న అంకిత భావాన్ని బట్టి రచయితను అభినందిస్తున్నాను.

దేవుడు తన కృపను మనందరికి సమృద్ధిగా అనుగ్రహించును గాక!

**రెవ. పోలిశెట్టి కరుణాకర్ మోజెస్**
**సంఘకాపరి, బేతేలు ప్రార్థన సహవాసము**
**హైదరాబాద్,  తెలంగాణా, ఇండియా.**

## పీఠిక



బైబిలు దైవ ప్రేరిత గ్రంథం. మానవ జీవితాలలో దేవుని ఉద్దేశాలను గురించి, వాటి నెరవేర్పును గురించి, మానవ పతనం, సహవాసంలో విఘాతం, యేసు క్రీస్తు ద్వారా పునరుద్ధరణ గురించి వివరించే మానవ విమోచన గ్రంథం. బైబిలు వృత్తాంతాలు, అప్పటి సమస్యలు మరియు సవాళ్ల వాటి పరిష్కారాలు నేడు మనం ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లు ఇంచుమించు ఒకే విధంగా ఉన్నాయి కాకపోతే తీవ్రతలో తేడా ఉండవచ్చును. కాబట్టి బైబిలు సత్యాలు సమకాలీనమైనవి – అన్ని కాలాలకు, అన్ని పరిస్థితులకు అన్వయించుకొని మేలు పొందదగినవి. అందుకే బైబిలును పవిత్ర గ్రంథం మరియు జీవ గ్రంథం అని పిలుస్తారు.

యేసు క్రీస్తు ద్వారా విశ్వాసంతో దేవుని కుటుంబంలో చేరిన వారు విశ్వాసులు, వారి గుంపునే **'సంఘం'** (చర్చ్) అని పిలుస్తారు. సంఘం కూడుకునే చోటునే మందిరం అని పిలుస్తారు. సంఘ విశ్వాసులను గొఱ్ఱెలతోను వారిని ఆధ్యాత్మికంగా నడిపించే నాయకుని కాపరితోను సాదృశ్య రూపకంగా పోల్చి చెప్పడం జరిగింది. గొఱ్ఱెల కాపరి తన మందను పోషించాలి, సంరక్షించాలి, కాయాలి అవసరమైతే వాటి కోసం ప్రాణాన్ని పణంగా పెట్టాలి. అందుకు యేసుక్రీస్తు ప్రధాన కాపరిగా మాదిరి. అయితే ఈ పని ఆధిక్యతతో కూడినది తగిన ప్రతిఫలాన్ని కూడా పొందదగినది, గౌరవ నీయమైనది.

"కాపరి విధులు" అనే ఈ గ్రంథంలో తెలుగు క్రైస్తవ పాఠకులకు సుపరిచితులు రెవ.డా.జెర్రీ స్మోయర్‌గారు ఎంతో విపులంగా సరళమైన భాషలో తనకున్న అపారమైన అనుభవాన్ని రంగరించి నేటి సంఘ నాయకులనుండి దేవుడు ఏమి ఆశిస్తున్నాడో, వారు నిర్వర్తించవలసిన వివిధ విధులను ఎంతో చక్కగా వివరించారు. అంతేగాక అనుబంధంలో చేరుకోగల లక్ష్యాలను ఏ విధంగా కలిగి ఉండాలో చక్కగా వివరించారు, కృపావరాలను గురించి కూడా ఎంతో చక్కగా వివరించి ప్రతి ఒక్కరికి ఇవ్వబడిన కృపావరాల మిశ్రమాన్ని కనుగొని మెరుగుపరచుకొని సంఘ క్షేమాభివృద్ధికి వాడాలని వివరించారు.

దేవుడు తన సేవకునిద్వారా తెలియజేసిన ఈ సత్యాలు మనందరి ఆత్మీయ అభివృద్ధికి దోహదపడును గాక!

**రెవ.డా॥ దేవ కుమార్ సర్వేపల్లి,**

**ప్రొఫెసర్ ఆఫ్ థియోలోజీ (లైఫ్) హైదరాబాద్**

## ముందు మాట

ఒక వ్యక్తిని ఉద్యోగంలో చేర్చుకునే ముందు అతడు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలను వివరిస్తారు. అందుకు సమ్మతిస్తేనే అతనిని ఉద్యోగంలో చేర్చుకుంటారు. వివరించిన విధి విధానాలను అతడు నెరవేర్చాల్సి ఉంటుంది.

కాపరులు మరియు సంఘనాయకుల విషయంలోను ఇది వాస్తవము. మన విధి విధానాలను మనం వ్రాసుకోము ఎందుకంటే దేవుడే వాటిని వ్రాసి ఉంచాడు. మరొకరి కొరకు ఒకడు పనిచేయుటకు నియమించబడినట్లు, మనం కూడా మన విధి విధానాలను గురించి క్షుణ్ణంగా తెలుసుకొని ఉండాలి. వాటికి ఏమి చేర్చకూడదు, ఏమి తీసివేయకూడదు. సంఘ నాయకునిగా లేదా కాపరిగా దేవుడు నీ నుండి ఏమి ఆశిస్తున్నాడో నీకు తెలుసా? ఆయన కోరిన విధంగా ఏది తక్కువ కాకుండా, ఎక్కువ కాకుండా, నీవు పని చేయుచున్నావా?

ఒక ఉద్యోగి తనకు అప్పగించిన పనిని సక్రమంగా, సమర్థవంతంగా చేసినప్పుడు ఆ పనిని బట్టి అతడు ప్రశంసింపబడతాడు. "భళా నమ్మకమైన మంచి దాసుడా" (మత్త 25:21-23) అని దేవుడు చెప్పగా సంఘ నాయకులు వినాలనుకుంటారు. "మంచి పోరాటము పోరాడితిని, నా పరుగు కడ ముట్టించితిని విశ్వాసము కాపాడుకొంటిని" (2 తిమో 4:7-8) అని పౌలు వలె మన పరిచర్య ముగింపులో మనం కూడా పలుకగల్గాలి.

సంఘనాయకులు, సంఘకాపరులు తమయొక్క విధులను అర్థం చేసుకొనుటకు సహాయపడుటే ఈ గ్రంథం యొక్క ఉద్దేశము. "దేవుడు కాపరులనుండి ఏమి అశిస్తున్నాడు" అనే నా గ్రంథంలో కాపరులు ఏ విధంగా ఉండాలో, ఏమి చేయాలో వివరించాను. ఆ ప్రకారం ఆ విధులను ఏ విధంగా నిర్వర్తించాలో అందులో వివరించాను. మనము దేని నిమిత్తం నియమింపబడినామో అర్థం చేసుకోవాలి. సంఘ నాయకులుగా, సంఘ కాపరులుగా దేవుడు మన నుండి ఏమి ఆశిస్తున్నాడో తెలుసుకోవాలి. ఈ గ్రంథాన్ని చదువుచుండగా, ఇందులో పేర్కొనబడిన విషయాలను జీవితానికి అన్వయించుకొనుచుండగా దేవుడు నిన్ను దీవించును గాక! నీకు బోధించును గాక!

కాపరులుగా మనం ఏలాంటి విధులను నిర్వర్తించాలో తెలుసుకొని ఆలాగు చేయుట చాలా ప్రాముఖ్యమైన విషయము. అయితే ఈ విధులు అంతిమ లక్ష్యానికి మార్గాలే తప్ప అవే పరమావిధి కావు. అంతిమ లక్ష్యం క్రీస్తు శిష్యులగుట (ఎఫెసీ 4:11–12) మరియు మన ఆలోచనలోను క్రియలలోను క్రీస్తులా మారుట (1కొరింథీ 11:1; ఫిలి 2:5–11).

# పుస్తక పరిచయము

క్రైస్తవ సంఘ కాపరిగా లేదా నాయకునిగా ఉండుట గౌరవం మరియు ఆధిక్యత అది దొడ్డపని అని పౌలు చెప్పుచున్నాడు (1తిమోతి 3:1). అది ఎంతో మంచిది, గౌరవనీయమైన స్థానం. అయితే ఆ పనిని ఎంతో చక్కగా, హుందాగా జరిగించాలి. ఈ పుస్తకం యొక్క ఉద్దేశమేమనగా, కాపరిగా లేదా నాయకునిగా నీ పాత్రను సరిగ్గా అర్థం చేసుకొని, దానిని బాధ్యతాయుతంగా నెరవేర్చటకు సహాయపడుటే.

**సంఘ కాపరి ఒక కుటంబానికి తండ్రిలాంటి వాడు :** సంఘం విశ్వాసుల కుటుంబం క్రీస్తులో మన మందరము సహోదరులము, సహోదరీలము (రోమా 12:5; మత్త 12:50). దేవుడు మనకు తండ్రి, అయితే ఆయన భౌతికంగా భూమి మీద మనతో లేడు గనుక తన ప్రతినిధిగా ఒకరిని నియమించాడు. ఆయనే కాపరి (పాస్టర్). పాస్టర్ తన సంఘంలో వున్న విశ్వాసులకు మాదిరిగా ఉండి నడిపించాలి, వారితో యేసువలె మసలుకోవాలి. దేవుని వలె (యేసువలె) వారికి మాదిరిని కనబరచాలి. కాబట్టి పాస్టర్ మొదటి ప్రాధాన్యత తన స్వంత కుటుంబము, భార్య బిడ్డల పట్ల (1తిమోతి 3:45) బాధ్యతగా నడుచుకుంటూ క్రీస్తును పోలిన ప్రవర్తనతో వారిని నడిపించాలి. క్రీస్తు కేంద్రిత వైఖరినీ తన సంఘస్థలపట్ల కలిగి ఉండాలి. యేసు భూమి మీద ఉండిఉంటే ఏ విధంగా నడుచుకునేవాడో ఆ విధంగా పాస్టర్ తన సంఘం పట్ల నడుచుకోవాలి. యేసు మన ద్వారా పనిచేస్తాడు.

**సంఘ కాపరి గొఱ్ఱెలకు కాపరిలాంటి వాడు :** “బలిమిచేత కాక దేవుని చిత్త ప్రకారము ఇష్టపూర్వకముగాను, దుర్లాభపేక్షతో కాక సిద్ధమనస్సుతోను, మీ మధ్యనున్న దేవుని మందను పై విచారణ చేయుచు దానిని కాయుడి. మీకు అప్పగింపబడిన వారిపైన ప్రభువులైనట్లుండక మందకు మాదిరిలుగా ఉండుడి” అని పేతురు ఆజ్ఞాపిస్తున్నాడు (1పేతురు 5:2-3). కాపరివలె మన విధులు ఏవనగా, అవసరమైన వాటితో మందను నడిపించాలి, పోషించాలి, సంరక్షించాలి మరియు శ్రద్ధ చూపాలి. యేసుక్రీస్తు ప్రధాన కాపరి (1పేతు 5:4). ఆయన నడిపించునప్పుడు, ఆయన గొఱ్ఱెలను మేపెడి కాపరులముగా మన విధులేమిటో తెలుసుకొనుట చాలా ప్రాముఖ్యమైన విషయం.

**పాస్టర్ ఇతరులకు యేసు లాంటి వాడు :** యేసు మాదిరిని అనుసరిస్తూ, ఆయన ఇతరుల పట్ల వ్యవహరించిన రీతిలో మనం అనుసరించాలి. ఆయన పరిచర్య జరిగించిన రీతిలో మనం పరిచర్య జరిగించాలి (1కొరి 11:1).

మన విధులేమిటో తేలికగా అర్థం చేయించుటకు ఈ గ్రంథంలో, మనపట్ల, దేవుని పట్ల, కుటుంబం పట్ల, సంఘం పట్ల, సంఘం బయటనున్న వారిపట్ల, మన విధులేమిటో విభజించి వివరించడం జరిగింది. మన పట్ల విధులేమిటో మొదటిగా తెలుసుకొందాం, ఎందుకంటె మనం ఆధ్యాత్మికంగా, ఉద్వేగపరంగా, మేథాపరంగా, భౌతికంగా, ఆరోగ్యంగా లేకపోతే దేవుడు కోరిన విధంగా ఉండుటకు, చేయుటకు ఎన్నో ఇబ్బందులు ఎదురైయ్యే అవకశాం ఉంది.

**మొదటి విషయం మొదట :** నీ బ్యాంక్ ఖాతలో ప్రతిరోజు ఉదయాన్నే 1500 రూపాయలను జమ చేస్తూ సాయంత్రం వరకు వాటిని వాడకపోతే నీ ఖాతలో నుండి ఆ మొత్తాన్ని తొలగించ వస్తుందని ఊహించండి. అప్పుడు నీవు ఏమి చేస్తావు? ముందే ప్రతి పైసాను కూడా వాడుకుంటావు కదా! మనందకి అలాంటి బ్యాంక్ ఒకటి ఉంది దాని పేరు సమయము, ప్రతి ఉదయం మన ఖాతలో 1,440 నిముషాలు జమచేయబడుతాయి. ప్రతి రోజు రాత్రి అకౌంటులో మిగిలిన సమయాన్ని తొలగించి ఖాళీ చేస్తుంది. మరుసటి రోజుకు ఒక నిముషాన్ని కూడా కలపడం జరగదు. నీకివ్వబడిన నిముషాలకంటే ఎక్కువ సమయాన్ని వాడుకోలేవు. ప్రతిరోజు అంతే పరిమాణంలో సమయం కెటాయించ బడుతుంది. రాత్రికి రాత్రి మిగిలిన సమయం తొలగించ బడుతుంది. నీకివ్వబడిన సమయాన్ని వాడుకోకపోతే మిగులు సమయాన్ని మరుసటి రోజు వాడుకోలేవు. ఏ రోజు సమయం ఆ రోజు వాడుకోవాలి – ఆరోగ్యం, ఉద్దేశము, పరమార్థం కోసం సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. గడియారం కదులుతు ఉంది. సమయాన్ని సద్వినియోగపరచుకో. ఈ రోజు నీకివ్వబడిన 24 గంటలు ఒక వరం. అందుకే దానిని “ప్రజెంట్” (ప్రస్తుతం) అంటాము!

సమయం ఎంతో విలువైన వనరు, డబ్బు కంటెను ఎంతో విలువైనది. సమయాన్ని తెలివిగా వాడకపోతే, మన జీవితంలో మరే దానిని సద్వినియోగం చేసుకోలేము. నేడే మన సమయం మీద ఎంతో వత్తిడి ఉంది. మనం చేయాల్సిన వాటన్నింటి చేయడం ఎంతో కష్టం. శ్రమను పొదుపుచేసే పరికరాలు ఎన్ని వచ్చిన ఇంకా మనం ఎంతో తీరిక లేకుండా ఉన్నాము.

సమయం ఎక్కువగా ఉంటే ఎంత మంచిదని ఎంతమంది అనుకోవడం లేదు? ధ్యానం నిమిత్తం, పని నిమిత్తం, కుటుంబం నిమిత్తం, మన కోసం కొంత ఎక్కువ సమయం ఉంటే ఎంత బాగుండును అని మనం ఎన్నిసార్లు కోరుకోవడం లేదు! మనకు ప్రతిరోజు అదనపు సమయం అవసరం పడుతుంది. అయినా, దేవుడు ఒకగంటలో చేసే పనిని 24 గంటలలో చేయుమని కోరడు. మనకు చాలినంత సమయాన్నే మనందరికి ఇచ్చాడు, యేసు ఎన్నడు తొందరపడి పనిచేయలేదు. మనం కూడా అలాగా ఉండాలంటే ఆ కిటుకేమిటో తెలుసుకోవాలి.

ఇంకా, అందరికి మన సమయము కావాలి; తోటివారికి, బిడ్డలకు, బంధువులకు, స్నేహితులకు, ఇతర కాపరులకు ప్రాముఖ్యమైన విషయం ప్రాధ్యాన్యత లేమిటో గుర్తించుట ఒకడు క్రొత్త ఉద్యోగంలో చేరినప్పుడు అతడు ఏ విధులు నిర్వర్తించాలో ఒక పట్టికను ఇవ్వడం జరుగుతుంది. అంతేగాక వాటిలో ప్రాధాన్యతగలవేవో కూడా వివరిస్తారు. ప్రాధాన్యత లేమిటో ఈ క్రింద వివరించాను.

**1. నీ గురించిన విషయాల పట్ల ప్రాధాన్యత :** మన గురించి మనం శ్రద్ధ తీసుకోకపోతే ఇతరులకు ఇచ్చుటకు మన దగ్గర ఏముండదు. ఈ మాటకు అర్థం సమయాన్నంత మనకోసం వాడుకోవడం కాదు. ప్రాథమిక విషయాలను అశ్రద్ధ చేయకూడదని అర్థం. నీ కారు పట్ల శ్రద్ధను కనబరచినట్లు, ఎక్కడికైనా వెళ్లాలంటే కారులో నీవు పెట్రోల్ పోయాల్సి ఉంటుంది. అయితే రోజంతా కారులో పెట్రోల్ పోయిస్తూ ఉండవు కదా! పెట్రోల్ పోయించికొని నీవు వెళ్లాల్సిన చోటుకు వెళ్తావు. అలాగే ప్రతి రోజు ఆరంభంలో ఆధ్యాత్మికంగా నింపబడి ఆ తరువాత పనులు ఆరంభించాలి (గలతీ 2:20; 5:22-26). ఉద్వేగపరంగా హితంగాను, ఎదుగుతూ ఉండేలా చూసుకోవాలి (మార్కు 12:33). ఒకవేళ నీవు భయము, కోపము, కామము, గర్వం లేదా ఇతర ఆధ్యాత్మికమైన ఉద్వేగాలకు గురౌతు ఉంటే నీ చుట్టూవున్న వారికి నీవు పరిచర్య చేయాల్సిన రీతిలో పరిచర్య చేయలేవు.

అలాగే శారీరకంగా కూడా మన పట్ల మన శ్రద్ధ చూపాలి (1రాజు 19). ఆరోగ్యకరమైన శరీరం సరైన వ్యాయామం, భోజనం, నిద్ర, విశ్రాంతి వలన చేకూరును. మనమేమై ఉన్నామో, మనమేమి చేస్తున్నామో వాటన్నింటి మీద

మన శరీర ఆరోగ్యం ప్రభావం చూపుతుంది. కాబట్టి మన మొదటి ప్రాధాన్యత ఆధ్యాత్మికంగా, మానసికంగా, భౌతికంగా, ఆరోగ్యంగా ఉండి, ఎదుగుతు ఉండాలి. యేసు ప్రాధాన్యత కలిగి జీవించెను. అందుకే ఆయన జన సమూహాలను తప్పించుకొని తన ప్రాధమిక అవసరాలను తీర్చుకొనుటకు తన శిష్యులను దూరంగా వెళ్లి ప్రార్థన ధ్యానాలు చేసేవాడు. తన స్వంత అవసరాల పట్లకూడా శ్రద్ధ కల్గి ఉండాలి అని ఆయనకు తెలుసు. అలా కాక పోతే ఇతరుల అవసరాలను తీర్చలేడు. అంత మాత్రానా సుఖభోగాలలో మునిగిపోయాడని కాదు. కేవలం తగిన శ్రద్ధను కనబరిచాడు. ప్రాథమిక అవసరాలను తీర్చుకొనుటకు శ్రద్ధ చూపాడు. మనం కూడా పనులలో మునిగిపోయి ఈ విషయంలో అశ్రద్ధచూపి తరువాత అనారోగ్యం పాలై తిప్పలు పడతాము.

**2. దేవుడు :** మన ప్రాధిమిక అవసరాలను తీర్చుకున్నాక, రెండవ ప్రాధాన్యత దేవునికి ఇవ్వాలి. దేవుని కంటే దేనికైన ప్రాముఖ్యత ఇస్తే అది విగ్రహం అవుతుంది. ధ్యానాలకు, ఆరాధనలో, బైబిలు పఠనానికి, ఆధ్యాత్మిక ఎదుగుదలకు, ఆయన కోరిన విధంగా సేవించుటకు ప్రాధాన్యత నివ్వాలి. మరియ మార్తలను గుర్తించు కొనుము, పని దినచర్యలకంటే ముందు ఆధ్యాత్మిక విషయాలను ప్రాధాన్యత నిచ్చిన మరియనే యేసు ప్రభువు మెచ్చుకున్నాడు.

**3. జీవిత భాగస్వామి :** మన మూడవ ప్రాధాన్యత, జీవిత భాగస్వామి. బిడ్డల కంటె, ఉద్యోగం కంటే కూడా వారికే ఎక్కువ ప్రాధాన్యత నివ్వాలి (1తిమో 3:4–5). భార్యాభర్తలు నిజంగా కలిసి ఉండాలంటే వారానికి 15 గంటల పాటైన వారు కలిసి బ్రతకాలి అని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. ఒకే చోట ఇంట్లో లేదా వేరే చోట కలిసి పనిచేయడం కాదు, కలిసి ముచ్చట్లాడుకోవాలి, అప్పుడే వారి అన్యోన్యత మెరుగుపడుతుంది.

**4. బిడ్డలు :** బయట దినచర్యలు, అలవాట్లు కంటే బిడ్డలకు ప్రాధాన్యత నివ్వాలి. ఉద్యోగానికి ఎక్కువ సమయం ఇచ్చి కుటుంబానికి తక్కువ సమయం కెటాయించి ఉంటే బాగుండేది అని మరణ శయ్యలమీద నుండి ఎవ్వరూ అనుకోరు గదా! సంఘ కాపరులు పరిచర్య కంటె ముందు భార్యబిడ్డలకు ప్రాధన్యత నివ్వాలని దేవుడు ఆశిస్తున్నాడు (1తిమో 3:4–5).

**5. పరిచర్య / ఉద్యోగం :** మన తరువాత ప్రాధాన్యత పరిచర్య / ఉద్యోగం. ఈ భూమి మీద జీవించాలంటే పని చేయాలని దేవుడే ఆదాము హవ్వలకు చెప్పాడు (ఆది 3:19). పనిచేయుట వలన వచ్చే ఆశీర్వాదాలు, ఆనందాల ను గురించి సామెతలు 31లో వివరించబడ్డాయి. పరిచర్య / పనికి మనం ప్రాధాన్యత నివ్వాలి. అయితే దేవునికి మరియు భార్య బిడ్డల తరువాతే.

**6. సుఖము, సంతోషము :** ఆనందం, సంతోషం కోసం పాకులాడడం తప్పులేదు. మన చుట్టూవున్న లోకాన్ని ఆస్వాదించడం మంచిదే. వాటిని మన సంతోషం కోసమే దేవుడు చేశాడు. అస్తమానం పనిచేయాల్సిన అవసరం లేదు. ఆరు రోజులు పనిచేసి ఏడవ రోజున విశ్రమించమన్నాడు. అంతేకాదు కొన్ని పండుగలను, పబ్బాలను కుడా ఏర్పాటు చేశాడు. ఏడు సంవత్సరాలకు ఒక సంవత్సరం విశ్రాంతి సంవత్సరం, మనుష్యులకు, నేలకు, జంతువులకు కూడా. ఇది చాలా ప్రాముఖ్యమైన విషయం. ధనుస్సు విశ్రాంతి తీసుకొని అవసరమైనప్పుడు లాగితే బాగా పనిచేస్తుంది. మన విషయంలో కూడా అంతే, ఈ విషయం  దేవునికి తెలుసు.

డబ్బును ఎలాగు వినియోగించుకుంటామో సమయాన్ని కూడా ఆ విధంగానే వినియోగించుకోవాలి. పరిమితమైన సమయమే మనకున్నది దుర్వినియోగం చేసుకోవద్దు, తరువాత విచారించవద్దు. మంచి భవిష్యత్ కోసం కూడా కొంత పెట్టుబడి పెట్టాలి. సమయాన్ని కూడా పెట్టుబడిగా  వాడుకోవాలి విశ్రాంతి తీసుకొనుటకు మనకు సంతోషాన్ని కలిగించే పనులకు వాడుకోవాలి. ఇది భవిష్యత్‌లో వాడబడడానికి మనలను సంసిద్ధుల్ని చేస్తుంది.

దేవుని ప్రాధాన్యతతో మన ప్రాధాన్యతలు ఏకీభవించునట్లుగా జాగ్రత్త పడాలి. ప్రార్థన పూర్వకం ప్రాధాన్యతను గుర్తించాలి. ఆయన నడిపింపు ప్రకారం నడుచుటకు తీర్మాణం చేసుకోవాలి. నీ ప్రాధాన్యతల పట్టికను ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయమే గాని, కొన్ని విషయాలకు, **'నో'** అని చెప్పాల్సివస్తుంది, అలాంటి నిర్ణయాలు ఎంతో ఖరీదైనవి, కొన్నింటిని వదులుకోవడం, మానుకోవడం కష్టమనిపిస్తుంది. అతిగా పనిచేయడం, సోమరితనం, ఇతరుల మెప్పుకోసం చేసేపనులు, లోభత్వం మున్నగున్నవి. సమయం మన యొద్దనున్న ప్రశస్తమైన సంపద. దేవుని ఉద్దేశాల కోసం సక్రమంగా వినియోగించడం ఎంతైనా మంచిది. సమయాన్ని ఒక సారి

మాత్రమే వాడుకోగలము. కాబట్టి దేవుడు చేయమనిచెప్పిన వాటినే చేయుటకు సమయాన్ని సద్వినియోగపరుచుకొనుము.

***అన్వయపు ప్రశ్నలు :*** ఆయన ప్రాధాన్యత క్రమంలో నీ ప్రాధాన్యతలు ఉండేలా నిన్ను ఏఏ విషయాలను మార్చు కోవాలని దేవుడు కోరుతున్నాడో ఒక పట్టికను వ్రాసిపెట్టుకొనుము. దేవుడు ఎక్కువగా నిన్ను ఏమి చేయమని కోరుచున్నాడు? ఆయన కోరిన వాటిని చేయుటకు తగిన సమయం కోసం వేటిని తక్కువగా చేయమని కోరుచున్నాడు?

# 1. మన పట్ల విధులు

ఇంతకు ముందే చెప్పిన విధంగా, దేవుని పట్ల, ఇతరులపట్ల విధులను నెరవేర్చుటకు మనపట్ల మనం శ్రద్ధ చూపాల్సి ఉంది. నీవు మానసికంగా, ఆధ్యాత్మికంగా, ఉద్వేగపరంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండకపోతే మనం దేవుని పట్ల, ఇతరులపట్ల ఏమి చేసినా అది లోపభూయిష్టంగా ఉంటుంది. గర్వంతో మన మీదే మనం దృష్టిని కేంద్రీకరించ కూడదు గాని మన సేవా కార్యక్రమంలో ప్రభావభరితంగా ఉండుటకు దేవుడు మనకిచ్చిన వాటి విషయంలో మంచి గృహ నిర్వాహకులమై ఉండాలి. తన గొర్రెలను నడిపించుటకు, సంరక్షించుటకు కాపరి ఆధ్యాత్మికంగా దృఢంగా ఉండాలి. మన పట్ల మన విధులను నెరవేర్చుకొనుటతోనే ఇతరుల పట్ల మన విధులు నెరవేర్పు ఆరంభమౌతుంది (1పేతురు 4:17).

యేసు పరలోకానికి తిరిగి వెళ్ళి ఒక వేళ గాబ్రియేలును కలుసుకొని మాట్లాడుకుంటూ ఉంటే, సిలువ మీద చనిపోవుట ద్వారా ప్రతి ఒక్కరి పాపం నిమిత్తం క్రయధనాన్ని చెల్లించుట చాలా గొప్ప విషయమే గాని – "నీవు చేసింది ప్రజలు గ్రహించగల్గినారా?" అని గాబ్రియేలు యేసును ప్రశ్నిస్తే, ఆయన ఈ విధంగా జవాబు చెప్పి ఉంటాడు – "నేను పేతురు, అంద్రేయ, యాకోబు, యోహానులకు ప్రజలకు వివరించమని చెప్పాను, వారు ఆ విధంగా ప్రజలకు తెలుపుతారు, ఆ విధంగా తెలుసుకున్నవారు మరికొంత మందికి తెలుపుతారు. ఆ విధంగా అందరూ తెలుసుకుంటారు" అని యేసు బదిలిచ్చాడనుకొండి. గాబ్రియేలు మరలా ఈ విధంగా ప్రశ్నించి ఉంటే… "సరేగాని, వారు ఆ విధంగా చెప్పకపోతే?" వారు ఆ విషయంలో విఫలులైతే…? అప్పుడు యేసు ఈ విధంగా బదులిచ్చి ఉంటాడు – 'అట్లాగైతే, నా దగ్గర మరో ప్రణాళిక లేదు; "ఇతరులకు సువార్త తప్పక వారు చెబుతారనే ఆశిస్తున్నాను."

**ఎ. శారీరక విధులు :**

దేవుడు మనకు జీవించుటకు ఒకే జీవితాన్ని ఒకే దేహాన్నిచ్చాడు. దేవుడు నియమించిన ఆయుష్ కంటె ఎక్కువ కాలం ఈ లోకంలో జీవించాలని మనం కోరుకోక పోయినా అనారోగ్యం వలన అకాల మరణం చెందాలని కూడా కోరకూడదు. మన దేహం పట్ల, ఆరోగ్యం పట్ల తగినంత శ్రద్ధ తీసుకోవడం

వలన మన సమయాన్ని రాశీపరంగాను, నాణ్యత పరంగాను సద్వినియోగం చేసుకోగలం. ఆరోగ్యకరమైన ఆహారాన్ని భుజించడం మంచిది. అలాగే తగిన నిద్ర, విశ్రాంతి కూడా ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అలాగే వ్యాయమం కూడా ఐచ్ఛికము కాదు, కీలక మైనది. వ్యాయామానికి సమయాన్ని వెచ్చించుట ద్వారా మనకు ఆరోగ్యం, శక్తి చేకూరుతుంది. దినమంతా హుషారుగా పనిచేయ గల్గుతాము, రాత్రి మంచి నిద్రపడుతుంది. ఆనారోగ్యం మన దరిచేరనివ్వదు. ఆ విధంగా డాక్టర్‌ను సంప్రదించే అవసరం ఏర్పడదు, డబ్బు సమయం ఆదా అవుతుంది. పూర్తి జీవితాన్ని ఆస్వాదిస్తూ ఇతరులకు మాదిరికరంగా ఉంటాం.

మనం ఎల్లప్పుడు పోషకాహారాన్ని భుజించాలి (1రాజులు 19:3-6). తగిన సమయంలో ఆస్వాదిస్తూ భుజించాలి. స్థూలకాయం వలన గుండె జబ్బులొస్తాయి, అంతేగాక అనేక అనారోగ్య సమస్యలు ఎదురౌతాయి. సరైన రీతిలో వేళలో భోజనం చేయుట వలన మనం మరింత ఫలభరితంగా పని చేయగల్గుతాము. స్వీయ నియంత్రణ ఈ విషయంలో ఎంతో కీలకాంశము (1కొరి 9:27).

అదనంగా, తగిన విశ్రాంతిని కూడా తీసుకోవాలి (కీర్తన 127:2). చక్కగా పని చేయాలంటే 8 గంటల సేపు రాత్రి నిద్రపోవాలి. విశ్రాంతి వినోదం, పని వత్తిడిని తగ్గించుకోవడానికి ఎంతో ముఖ్యము.

అదనంగా, ఏడవ రోజును విశ్రాంతి దినంగా పాటించాలి, ఇది దేవుని ఆజ్ఞ (నిర్గమ 20:8-11; ద్వితీ 5:12-15; లేవి 23:3). యూదుల వలే సబ్బాతు దినాన్ని ఆచరించుటకు మనం ఇప్పుడు ధర్మశాస్త్రము క్రింద లేము, అయితే వారంలో ఒక రోజు సెలవు తీసుకోవడం నేటికి పాటించదగినదే. దేవుడే ఆరు రోజులు సృష్టిని చేసి ఏడవ రోజున విశ్రమించాడు (ఆది 2:3). పాస్టర్లు, నాయకులు కూడా వారానికి ఒక రోజున సెలవు తీసుకోవలెను. ఆ రోజు వారి కుటుంబంతో గడపాలి, ఆ విధంగా శారీరకంగాను, ఆధ్యాత్మికంగాను పునరుత్తేజితులు కావలెను. చాలా మంది పాస్టర్లు అసలు విశ్రాంతి తీసుకొనుటకు ఇష్టపడరు. అలా చేయడం వలన దేవుని నియమాన్ని ఉల్లంఘించడమే అవుతుంది. వారు తమ ఆరోగ్యాన్ని పాడు చేసుకోవడమే కాక తమ భవిష్యత్ పరిచర్యను కూడా ఆగం చేసుకుంటున్నారు. దేవుడే వారానికి ఒకరోజు విశ్రాంతి తీసుకోమంటున్నాడు గనుక, ఆయన మనకు

ఆరు రోజుల పనినే ఇస్తాడు. ఏడు రోజులు పని చేయాల్సివస్తే, దేవుడు మన నుండి ఆశించని దానిని మనం చేస్తున్నాము అని అర్థం. అలాంటి పనులు చేయకూడదు. వారానికి ఒక రోజున పూర్తి సెలవును తీసుకోవాలి.

మనకు దేవుడిచ్చిన వాటినిబట్టి, ఆరోగ్యం, శరీరంతో పాటు మంచి గృహ నిర్వహకులముగా ఉండుట మన కుటుంబానికి, పరిచర్యకు, మనకు, విశేషముగా దేవునికి మనం ఋణపడి ఉన్నాము. దేవుడు నీకిచ్చిన అద్భుతమైన శరీరం విషయంలో నీవు మంచి గృహనిర్వాహకునిగా ఉన్నావని దేవుడు చెబుతున్నాడా?

***అన్వయపు ప్రశ్నలు :*** నీవు ఉండాల్సిన రీతిలో మంచి గృహ నిర్వహకునిగా ఉన్నావా? ఆరోగ్యకరమైన భోజనం చేస్తూ నీ బరువును నియంత్రణలో ఉంచుకుంటున్నావా? తగినంత విశ్రాంతి తీసుకుంటున్నావా? తగినంత వ్యాయమం చేస్తున్నావా?

**బి. ఆధ్యాత్మిక విధులు :**

మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకొనుటంతో పాటు ఆధ్యాత్మికంగా కూడా ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలి. సేవా పరిచర్య తమ సామార్థ్యానికి మించినదని ఆదిమ సంఘ నాయకులకు అనిపించినప్పుడు, పనిని కొన సాగించుట కొరకు పరిచారకులను నియమించి, ఎక్కువ సమయాన్ని బైబిలు అధ్యయనానికి, ప్రార్థనకు కెటాయించారు. ఎందుకంటే అది ప్రాధన్యమైన విషయము (అ.కా. 6:1-4). ఇతరులకు ప్రభువును పరిచయం చేయాలంటే మనం ఆధ్యాత్మికంగా ఎదగాలి (2పేతురు 3:17-18; 1కొరి 13:11). అనగా బైబిలను క్రమంగా అధ్యయనం చేయడం, ప్రార్థనలో దేవునితో మాట్లాడడం, ధ్యానంలో దేవుని మాటలను వినే వారమై ఉండాలి (దేవుని మాటను ఎలా వినాలో తెలుసుకొనుటకు అనుబంధం-2 చూడండి).

ఇతరులకు పరిచర్య ఆరంభించినప్పుడు ఆధ్యాత్మికంగా పరిపక్వత చెందాము అనుకుంటాము. ఇక ఆధ్యాత్మికంగా కూడా ఎదగాల్సిన అవసరమే లేదని కొందరు భావిస్తారు. అయితే యేసువలె ఎల్లప్పుడు ఆలోచించుటకు, చేయుటకు (2 పేతురు 3:18; ఎఫెసీ 4:15) జీవితాంతం వరకు మనం ఎదుగుతూనే ఉండాలి. సత్యమేదనగా, పరిచర్య చేయుటకు దేవునికి మనం అవసరం లేదు. మన అవసరం లేకుండానే ఆయన చేయగలడు. పరిచర్య

చేయుట మనకు ఎంతో ఆనందాన్నిస్తుంది. అది ఆధిక్యత కూడాను. నా సంఘంలో సభ్యుల సంఖ్య పెరుగుటకు దేవునికి నా అవసరం లేదు అందుకు బదులుగా, ఆయనలా మారుటకు ఇతరులకు పరిచర్య చేయుటకు ఉపయోగపడుతుందని ఆ పనిని దేవుడు నాకు అప్పగించాడు.

పౌలు తన స్వంత ఆధ్యాత్మిక ఎదుగుదలను గురించి ఫిలిప్పీ పత్రిక 3:7-14 వచనాలలో మాట్లాడుచున్నాడు. 8, 10వ వచనాలలో ఈ విధంగా చెబుతున్నాడు. “నిశ్చయముగా నా ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన అతి శ్రేష్టమైన జ్ఞానము నిమిత్తమై సమస్తమును నష్టముగా ఎంచుకొనుచున్నాను. ఏ విధము చేతనైనను మృతులలోనుండి నాకు పున:రుత్థానము కలగ వలెనని సమస్తమును నష్టపరచుకొని వాటిని పెంటతో సమానముగా ఎంచుకొనుచున్నాను.” “క్రీస్తును ఎరుగు నిమిత్తము” అని రెండు సార్లు పౌలు చెప్పుచున్నాడు. కేవలం యేసును గురించిన సమాచారాన్ని తెలిసుకొనుట గురించి చెప్పుట లేదు గాని వ్యక్తిగతంగాను, సమీపంగాను, హృదయంతో హృదయం కలసి ఎరుగుటను గురించి వ్రాస్తున్నాడు. యేసును గురించి నీకు తెలుసు అని నాకు తెలుసు. గాని ఆయనను నీవు ఎంత బాగా ఎరుగుదువు? నీకు ఆయనతో వున్న సంబంధం ఎంత దగ్గరగా ఉంది? నీ ఆలోచన ఎంత లోతుగా ఉన్నది? ఆయనతో నీవు గడిపే సమయం ఎంత అర్థవంతంగా ఉంది?

యేసును ఎరుగుట అనేది నిరంతరం, జీవితాంతం వరుకు కొనసాగే ప్రక్రియ, అది ఎంతో నాణ్యమైన సమయం, అది మనకెంతో అవసరం. పరలోకం వేళ్ళేదాక కొనసాగేది (1కొరింథీ 13:12). పౌలు జీవిత లక్ష్యం తాను స్థాపించిన సంఘాలకన్నా, తాను వ్రాసిన పత్రికలకన్నా ప్రాముఖ్యమైనది. యేసుకు అతి సమీపంగా ఎదగడమే. మన జీవితంలో ఎలాంటి పరిచర్య కన్నాను యేసును అతి సమీపంగా ఎరగడమే ప్రథమ లక్ష్యంగా ఉండాలి. ఆయన అనుగ్రహించే ఉచిత రక్షణను అగీకరించుట మొదటి లక్ష్యం, ఆ తరువాత అడుగడుగున మనం ఆయనకు సమర్పించుకొని జీవించాలి (రోమా 12:1-2). మొదట ఆయనను రక్షకునిగా కలుసుకుంటాం. తరువాత ప్రభువుగా యజమానిగా తెలుసుకుంటాం. నీవు ఆయననను కలుసుకొని రక్షకునిగా అంగీకరించావా? ఆయనను ప్రభువుగా, యజమానిగా గుర్తించి అనుదిన జీవితాన్ని ఆలోచనలను ఆయనకు లోబరచావా? నీవు ఆయనను

ఎరుగుదువా? నీ జీవితంలో అనుదినం మరింత లోతుగా ఎరుగుచున్నావా? మనం ఏదైనా పరిచర్య చేయకముందు, యేసును మనం ఎరిగిన వారమై ఉండాలి.

***అన్వయపు ప్రశ్నలు :*** ప్రార్థించుటకు, ఆరాధించుటకు బైబిలను పఠించుటకు క్రమమైన సమయాన్ని వాడుచున్నావా? గత సంవత్సరం నుండి నీవు ఏ విధంగా ఆధ్యాత్మికంగా ఎదుగుచున్నావు? ఆయనను సేవించుట విషయము దేవుడు నీకేమి బోధిస్తున్నాడు? నీ జీవితంలో ఎక్కడ ఆయన ప్రస్తుతం పని చేస్తున్నాడు.

**సి. మేధాపరమైన విధులు :**

యేసును హృదయపూర్వకంగా ఎరుగుట ఎంత ప్రాముఖ్యమైనదో నేర్చుకున్నాక, ఆయనను గురించి, ఆయన వాక్యమును గురించి ఎరుగుట కూడా అంతే ప్రాముఖ్యము. (2 తిమో 2:15; హెబ్రీ 4:12; యెహోషువ 1:8). బైబిలు ఆయనను గురించి, ఆయన చేసిన వాటిని గురించిన సత్యాన్ని మనకు తెలియజేస్తుంది (యిర్మీయా 9:23–24). అలాగే లోకమును గురించి, సృష్టిని గురించి (ఆది 1:1; కీర్తన 19:1). మనలను గురించి, మన మెక్కడి నుండి వచ్చామో దాని గురించి, ఇక్కడ మన మెందుకున్నామో దానిని గురించి తెలియజేస్తుంది. (ఆది 1:26–27; 1కొరింథీ 10:31). మన చుట్టువున్న లోకం అవినీతిమయమని, వక్రీకరించబడిందని కూడా చెబుతుంది (రోమా 3:23;8:7). లోకం ఎదుర్కొంటున్న సమస్యలకు యేసే పరిష్కారం అని కూడా బైబిలు తెలుపుతుంది (రోమా 2:14).

బైబిలు లోపంలేనిది, యధార్థమైనది (కీర్త 19:2; సామె 30:5–6). సంపూర్ణమైనది (ప్రక 22:18–19), అధికారం గలది (కీర్త 119:160), మన ప్రతి అక్కరకు సరిపోతుంది (2 తిమో3:15). ప్రతి అవసరాన్ని తీర్చుతుంది (యెష 55:11). మరియు నిత్యమైనది, నిత్యత్వం వరకు నిలిచి ఉంటుంది. (యెష 40:8).

ఎవరైతే వాక్యాన్ని నేర్చుకొని వెంబడిస్తారో వారిలో దైవభక్తిని పుట్టిస్తుంది (యాకో 1:22–25; కీర్త 119:9–11; 2తిమో 3:16–17; యెష 17:17). వెలుగువలె (కీర్త 119:105) లేదా దిక్సూచి వలె నడిపిస్తుంది (సామె 3:5–6; యోహాను 14:6). వాక్యాన్ని ఎరుగుట వలన ఆధ్యాత్మికంగా

ఎదుగుతాం (1పేతురు 2:2; కీర్త 119:103-104; హెబ్రీ 5:13-14). మన అధ్యయనం చేయుచుండగా, మనం విశ్వాసంలో ఎదుగుతాం (రోమా 10:17). నాయకత్వం కలిగి ఉంటాం (కీర్త 1:1-3). ప్రార్థనలో ఎదుగుతాం (యోష 15:7). దీవించబడతాము (లూకా 11:28). శక్తిని పొందుకుంటాము (హెబ్రి 4:12; ఎఫెసీ 6:17). సమాధానం పొందుతాం (కీర్త 119:165). ఆనందిస్తాం (యిర్మీ 15:16). సాతాను, దయ్యాల మీద విజయం సాధిస్తాం (2కోరి 10:4-5; ఎఫెసీ 6:11-17). శోధనలను జయిస్తాం (మత్త 4:11; హెబ్రీ 2:18, 4:15).

కాబట్టి, బైబిలు అధ్యయనం చేయమని దేవుడు మనకు ఆజ్ఞపిస్తున్నాడు. (రోమా 3:16; ద్వితియో 3:11; ప్రకట 1:3; యోష 34:16 లూకా 4:16; ఎఫెసీ 3:4; 1థెస్స 5:27; 2తిమోతి 4:13). మనకు వాక్యనికి విధేయులు కావాలని కూడా చెబుతున్నాడు (కీర్త 119:9;1తిమో 4:16). ఇతరులకు అందించాలి (మత్త 28:19-20). ప్రకటించాలి (2తిమో 4:2), అర్థం చేసుకోవాలి (2తిమో 2:15) దాని ద్వారా జీవించాలి (మత్త 4:4), వాక్యం కొరకు శ్రమనొందాలి, అవసరమైతే దానికోసం చనిపోవుటకు కుడా సిద్ధపడాలి (2 తిమో 3:16-17) (బైబిలును ఏవిధంగా చదవాలో తెల ుసుకొనుటకు జెర్రిస్మోయర్ గారు వ్రాసిన **బైబిల్ అధ్యయనం** అనే గ్రంథాన్ని చూడండి).

మేధాపరమైన ఆరోగ్యం అనగా బైబిలును అధ్యయనం చేయుటకంటే ఎక్కువ. చదవడం, నేర్చుకోవడం అలాగే లోకంలో జరిగే వర్థమాన విషయాలను కూడా తెలుసుకోవాలి నీ చుట్టువున్న లోకాన్ని అర్థం చేసుకొనుటకు క్రైస్తవ సాహిత్యాన్ని ఇతర మంచి గ్రంథాలను కూడా చదవాలి. దేవుడిచ్చిన పరిచర్యను ఏ విధంగా చేయాలో దాని గురించిన కూడా నేర్చుకోవాలి. పుస్తకాలును చదవడం, ఇతరులతో మాట్లడడం కూడా ఈ విషయంలో సహాయకారిగా ఉంటుంది.

***అన్వయపు ప్రశ్నలు :*** నీకు బైబిలు గురించి ఎంత బాగా తెలుసు? నీ బలహీనతలు ఏ ఏ విషయాలలో ఉన్నవి? బైబిలును బాగా అర్థం చేసుకొనుటకు నీవు ఏమి చేస్తున్నావు? బైబిలులో నీ కిష్టమైన గ్రంథం ఏది? ఎందుకు? యేసు కాక, బైబిలో నీకు నచ్చిన వ్యక్తి ఎవరు? ఎందుకు?

**డి. ఉద్వేగపరమైన విధులు :**

దేవుని మరియు ఆయన ప్రజలను సేవించుటకు మనం శ్రద్ధ చూపాల్సిన మరో విషయం మన ఉద్వేగపరమైన విధులు మీద దృష్టిని నిలపాలి. యేసు వలే ఉండుటకు, ఆయన ప్రతినిధులుగా ఉండుటకు పరిపక్వత గల వారమై దైవ లక్షణాలను కలిగి ఉండాలి. ఈ విషయాన్ని పౌలు 1తిమో 3:1-7 మరియు తీతు 1:6-7 లో వివరించాడు.

ఒక నాయకుడు దైవభక్తిగలిగి ఆంతరంగ లక్షణాలను కలిగి ఉండాలి. దీనత్వము, త్యాగంల్లాంటి అంతరంగ లక్షణాలను ప్రతి నాయకుడు కలిగి ఉండాలి అని పౌలు వివరించాడు. ఆధారపడదగిన వారముగా, బాధ్యత గల వారముగ ఉండి, నిర్ణయాలు తీసుకునేటప్పుడు నమ్రతతో వ్యవహరించాలి. కఠిన సమయాలలో మంచి సలహాలను ఇచ్చే వారముగా ఉండాలి. వద్దు చేయ కూడదు అని సరైన సమయములో చెప్పగల్గాలి. కోపపడకూడదు, తేలికగా మోసపరచ బడకూడదు  తగినంత అనుభవం, పరిపక్వతను కల్గి ఉండాలి.

సాత్వీకత నాయకునికి ఎంతో అవసరం. నాయకునిలో ఉండకూడని అపాయకరమైన లక్షణం గర్వం. కొంత మంది కాపరులు మరియు సంఘ నాయకులు తమనే ముందు పెట్టుకుంటారు. వారిమీదే శ్రద్ధను చూపాలని, తమనే గుర్తించాలని ఇష్టపడతారు. యాకోబు అంటాడు ఒకరు వచ్చి పైన కూర్చోండి అని చెప్పే వరకు క్రింది స్థాయిలో కూర్చోవడం మర్యాద. (యాకో 2:1-7) సాతాను పడిపోవుటకు గర్వమే కారణము (యెష 28:17; 14:12-14) నాయకులకు నేడు గొప్ప శోధనకు కూడా అదే (1తిమో 3:6). గర్వము వినాశాన్ని తెస్తుంది (సామె 16:18). దేవుడు గర్వాన్ని ద్వేషిస్తాడు (సామె 6:16-17). దైవభక్తిగల నాయకుడు తన పనిని నలుగురు చూడాలని కోరికోడు గాని యేసు ఇతరలు సేవించేటట్లు తన్నుతాను తగ్గించుకొని ఇతరులను ముందు పెడతాడు. ఈ విధంగా చేస్తూ యేసును సేవిస్తాడు.

సాత్వీకత అంటె మనలను మనం కించపరచుకోవడం కాదు, తక్కువగా అంచనా వేయడం కాదు. మన బలాబలాలను గుర్తించి వాటి నిమిత్తం దేవునికి మనం కృతజ్ఞతలు చెల్లించాలి. అలాగే మన బలహీనతలను కూడా గుర్తించి యేసు శక్తితో వాటిపై విజయం సాధించాలి. సాత్వీకుడైన వాడు

ఇతరుల కంటే నేనే గొప్ప వాడనని భావించడు. యేసుతో పోల్చుకుంటాడు గాని ఇతరులతో పోల్చుకోడు.

గర్వము ఎంతో కుటిలమైనది మోసకరమైనది, మరియు ఎంతో అపాయకరమైనది. ఒక విషయములో దానిని అధిగమించాము అనుకుంటే మరో రూపంలో అది దర్శనమిస్తుంది. మన స్వంత జీవితాలలో దానిని పసిగట్టడం ఎంతో కష్టము. ఇతరులలో గర్వాన్ని తేలికగా గుర్తించగలము అయితే మన జీవితాలలో పసిగట్టలేము.

ఇతరులకంటే శ్రేష్టమైన వాడనని అనుకున్నా లేదా ఇతరులకంటే నేను మంచివాడను కానని అనుకున్న దృష్టి మొత్తం నామీదే ఉంచాను అని అర్థం. తనమీద తానే దృష్టి నిలుపుకోవడం గర్వం యొక్క లక్ష్యం. గర్వం గర్వభంగాన్ని తెస్తుంది. సాత్వీకత వివేకానికి నడిపిస్తుంది (సామె 11:1).

గర్వం ఉందోలేదో చూపెట్టమని దేవుని ప్రతి రోజు అడగాలి. దాని నుండి దూరంగా ఉంచమని ప్రార్థించాలి. గర్వం ఎంత మోసకరమైనదో, అది ఏ విధంగా ప్రభావం చూపుతుందో, ఎంత నష్టాన్ని తీసుకుని వస్తుందో నాకు తెలుసు. అందుకే గర్వానికి నేను దూరంగా ఉండుటకు నేను నేర్చుకున్నాను. ఒకవేళ గర్వం నా మీద దాఢి చేస్తే అని కాదు, గర్వం దాఢి చేసినప్పుడు అనుకోవాలి ఎందుకంటే తప్పక దాఢి చేస్తుంది. నా భార్య నాకంటే త్వరగా గర్వాన్ని పసిగట్టగలదు, నేను గుర్తించక ముందే నాలోని గర్వాన్ని కనిపెట్టి చెబుతుంది, నేను ఆమె చెప్పేదాన్ని నమ్ముతాను. ఆమె నుండి నేర్చుకుంటాను.

గర్వం పాపానికి మూలం (సామె 16:18). దైవ దృష్టి కేంద్రీకరణ, ఇతరుల దృష్టి కేంద్రీకరణకు స్వీయ దృష్టి కేంద్రీకరణ విరోధం. ఈ శరీరంలో మనం జీవించినంతకాలం శరీరాలతో మనం వ్యవహరించాల్సి ఉంది. మనలను భరించుచున్న దేవునికి ఆయన సహాయానికి మరియు కృపకై వందనాలు!

***అన్వయపు ప్రశ్నల :*** ఎప్పుడు, ఎక్కడ గర్వం అతిగొప్ప సమస్యను ఎదుర్కోన్నావు? దాని గురించి నీవు ఏమి చేయగలవు? విమర్శలకు నీవు ఏ విధంగా స్పందిస్తావు? నీకు సవాళ్ళు విసిరేవారితో నీవు ఎలాగు వ్యవహరిస్తున్నావు? నీ జీవితంలో కనబడే గర్వాన్ని గురించి చెప్పమని నీ జీవిత భాగస్వామిని లేదా స్నేహితుని అడుగుము. గర్వంలో నీవు స్పందిస్తున్న

ప్రతిసారి హెచ్చరించమని వారిని కోరుము. నీ జీవితంలో ఎక్కడెక్కడ గర్వం కనబడిందా పట్టిక వ్రాయము. ప్రతిరోజు, ఒక వారం పాటు గర్వం గురించి ప్రార్థించుము.

ఒక నాయకుడు ఇతరులతో దైవభక్తి పూర్వక సంబంధాన్ని కల్గి ఉండాలి. పైన చెప్పబడిన అంతరంగ లక్షణాలు మనలో ఉన్నప్పుడు ఇతరులతో మన వ్యవహారాలలో అవి కనబడతాయి. త్వరగా కోపించువానిగా, ఆగ్రహంతో ఊగిపోయే వానిగా, పోట్లాడేవానిగా ఉండకూడదు. నీ మాటే నెగ్గాలని పట్టుపట్టకూడదు. మృదువుగా, సహనం కల్గి ఉండాలి (1తిమో 3:1-7; తీతు 11-9). మనలో ఎవరైన మాట్లాడగల వాతావరణాన్ని కల్గించాలి, క్షమించుటకు సిద్ధ మనస్సును కల్గి ఉండాలి. సరిగ్గా అర్థం చేసుకొనుటకు ప్రయత్నించాలి తప్పు జరిగినప్పుడు క్షమించమని అడిగేందుకు వెనుకాడకూడదు.

శక్యమైతే అందరితో సమాధానంగా ఉండాలి (రోమా 12:18). వారితో మనం సమ్మతించక పోయినప్పటికీ, కోపిష్టి అని, పోట్లాడే వాడని, అతివాదని చెడ్డ పేరు సంపాదించుకోకూడదు. ఇతరులను విమర్శంచకూడదు, తిరస్కరించకూడదు. సత్యమును ప్రేమతో చెప్పాలి (ఎఫే 4:15). హెచ్చరిక మాట ఎంతో మృదువుగా గాయాన్ని మాన్పేదిగాను, సహాయపడేది గాను ఉండాలి.

మనలో సమ్మతించకపోయినా, ఇతరులు మనలను గౌరవించేలా మన ప్రవర్తన ఉండాలి. మన చుట్టు వున్న వారు ఎలాంటి వత్తిడికి గురి కాకూడదు. యువకుడైన పెద్దవారైనా, చదువుకున్నవారైన, చదువు లేని వారైనా, ధనవంతులైన, పేదవారైనా, స్త్రీలైనా, పురుషులైనా, మన ఆలోచనలో కూడా రహస్య పాపలు ఉండకూడదు. అవసరములో ఉన్న వారితో మన సమయాన్ని, వనరులను పంచుకోవాలి. యథార్థులమని, న్యాయబద్ధంగా నడుచుకుంటామని, మాటకుకట్టుబడి ఉంటామని ఇతరులు మన గురించి చెప్పుకోవాలి.

***అన్వయపు ప్రశ్నలు :*** నీ శరీరం, సమయు విషయంలో నీవు మంచి గృహ నిర్వహకుడివా? నీ ఆరోగ్యం పట్ల నీవు ఎంత శ్రద్ధ తీసుకుంటున్నావు? దేవుని ఎదుట నిలబడి ధైర్యం చెప్పగల్గేలా నీవు శ్రద్ధ చూపుచున్నవా? నీవు ఇంకా ఆధ్యాత్మికంగా ఎదుగుచున్నావా? నీవు ఏవిషయంలో బలహీనంగా ఉన్నావు? ఆ బలహీనత విషయంలో దేవుడు నిన్నేమి చేయగోరుచున్నాడు?

బైబిలును క్రమంగా చదువుచున్నావా? నీవు బైబిలును బాగుగా ఎరిగి ఉన్నావా, పరిచర్యలో మెరుగ్గా పాల్గోంటున్నావా? నీవు నమ్మకంగాను యథార్థవంతంగాను నడుచుకొనుచున్నావా? మాట మీద నిలబడుచున్నావా? నిన్ను ఇతరులు గౌరవిస్తున్నారని నమ్ముచున్నారా? నీవు ఆయన ప్రతినిధిగా మంచి పనులు చేస్తున్నావు అని యేసు నీగురించి చెప్పగలడా? ఎక్కడ ఎక్కువ పని చేయాల్సిఉందని ఆయన చెప్పుచున్నాడు?

ఇతరులకు క్రైస్తవ నాయకుని విధులను గురించి చూశాము. ఆయనను సేవించుటకు కావలసిన వ్యక్తులుగా దేవుడు కోరిన విధంగా ఇతరులకు సేవ చేయటకు ఏ విధంగా తయారు కావాలో ఏ విధంగా సిద్ధపరచుకోవాలో చూశాము. ఇప్పుడు దేవుని పట్ల బాధ్యతలు, విధులను గురించి చూద్దాం.

## 2. దేవుని పట్ల మన విధులు

సామర్థ్యం కొద్ది మనం దేవుని సేవించుటకు మన ఆరోగ్యాన్ని కాపాడుకుంటు ఆధ్యాత్మికంగా ఎదుగుటకు మనం జాగ్రత్త పడడమే ప్రథమ కర్తవ్యం అని మనం ఇంతకు ముందు చూశాము. దేవుడు మన ద్వారా పనిచేయకముందు, మనలో ఆయన పనిచేయాలి. సంఘంపట్ల మన బాధ్యతలకంటె ముందు దేవుని పట్ల మన బాధ్యత ఎంతో ఉంటుంది (ఫిలి 3:10-11). మనలను ఎదిగేలా చేయుటకు, దృక్పధాన్ని విశాల పరచుటకు దేవుడు ఎంపికచేశాడు. గనుకనే మనం సంఘ నాయకత్వంలో ఉన్నాం.

ఇతరులు యేసువలె మారుటకు ఆయన నిన్ను వాడుకుంటున్నాడా? నేను అనుకుంటున్నట్లు  అలా జరిగితే అది ఎంతో గొప్ప విషయము. అసలు ప్రశ్న ఇది నిన్ను యేసువలె మార్చుటకు దేవుడు ఇతరులను వాడుకుంటున్నాడా? మన కోసం దేవుని ప్రథమ కర్తవ్యంలో అది ప్రాముఖ్యమైనది. ఆయన మంచిని ప్రోత్సహం మరియు ఇతరుల మద్దతును మరియు చెడును విమర్శలు మరియు ఇతరుల దాఢిని వాడుకుని ఆయన కుమారునిలా మార్చుతాడు. ఇతరులను మార్చుటకే తీరిక లేకుండా ఉండకుము అలాగైతే నిన్ను మార్చుటకు దేవుడు చేసేదానిని నీవు గ్రహించలేవు.

### ఎ. దేవుని సాత్వీకంతో సేవించే విధులు :

నేను నా పరిచర్యను ప్రారంభించినప్పుడు, దేవుని కోసం నా తలాంతులను, వరాలను వాడబోతున్నానని ఎంతో ఉత్తేజితుడనైయ్యాను. నేను ఎంతో సాధించాలనుకున్నాను. నేను దేవుని నుండి గొప్ప కార్యాలను ఆశించి, దేవుని కోసం గొప్ప కార్యాలను తలపెట్టే వాడిని. నా కోరికను సిద్ధింపజేసుకోవాలంటే దేవుని సహాయం కావాలని నాకు తెలుసు గాని దేవుని సహాయంతో సాధించగలను అనుటకు నాకేలాంటి సందేహం లేకుండెను.

నేను ఎదుగుతున్నాకొద్దీ, నాలో ఏమి లేదని నేను గ్రహించాను. జట్టుగా సాధించేది కూడా కాదు అంతం ఆయన కృప మరియు దయే. తన చేతులను పట్టుకొని బంతిని కొట్టువాడు తన తండ్రి అని తెలియక ఒక పిల్లవాడు బేస్‌బాల్‌ను ఒకమైలు దూరం కొట్టగలను అనుకునేవానిగా నేను ఉంటిని. నా పరలోకపు తండ్రి చేతులు నా చేతులను పట్టుకోకుండా, ప్రతిసారి ఒకమైలు దూరం బంతిని కొట్టలేను. అప్పుడప్పుడు నా సామార్థ్యంతో సేవ చేయాలని ప్రయత్నించిన ప్రతిసారి, నా స్వంత శక్తితో నేనేమి చేయలేను

అనే వాస్తవాన్ని కళ్ళారా చూసేలా దేవుడు చేశాడు.

నా గురించి కాదు, సమస్తం ఆయన గురించే (ఆది 2 : 20). ఆయనకు నేను అవసరం లేదు, గాని నాకు మాత్రం ఆయన తప్పని సరిగా కావాలి. నేను ఆధాత్మికంగా పరిపక్వత చెందగా, నాదృష్టిలో దేవుడు పెద్దగా, గొప్పగా కనిపించడం మొదలుపెట్టాడు. నేను, పోల్చి చూసుకున్నప్పుడు. చిన్నగా, మరి చిన్నగా మారిపోయాను. మనం ఉండాల్సింది ఈ విధంగానే. "దేవుడు నచ్చిన విధంగా పరిశుద్ధత ఉండనిమ్ము" అని చెప్ప గల్గితే మనలో వత్తిడి ఉండదు. నేను నా స్వంత బలంతో ఏ ఒక్కటి కూడా చేయలేను అనుకున్నప్పుడు. ఆయన నన్ను ప్రోత్సాహించి ముందుకు నడిపిస్తాడు.

దేవుని దేవునిగా ఘనపరచి ఆయన చిత్తప్రకారం పనులు జరిగేలా నేను చూపినప్పుడు నిజమైన సమాధానం నా హృదయంలో కలుగుతుంది. ఆయన రాజ్యం ఈ భూమి మీద కొనసాగుటకు నా అవసరం లేదని తెలుసుకుంటే చాలు, ఆయన సహాయ లేకుండా నేనేమి చేయలేను అన్న సత్యాన్ని తెలుసుకుంటే భారం తగ్గిపోతుంది (రోమా 12:1-2). ఈ వాస్తవాన్ని కేవలం వట్టి మాటలచే ప్రస్తావించడం కాదు గాని నిజంగా అనుదిన జీవితంలో గ్రహించి, అనుభవించినప్పుడు, నేను ఆయన మాటలను మరింత శ్రద్ధగా వినడం మొదలు పెట్టాను. నేను చేస్తున్న వాటిని చేయుటకు సహాయం చేయమని అడగడం మానేసి ఆయన ఏమి చేయాలనుకుంటున్నాడో వాటిని తెలియజేయుమని అడగడం మొదలు పెట్టాను. నా పెద్ద పెద్ద ప్రణాళికలు ప్రక్కన మూలన పడి ఉండడం చూశాను గాని నేను ఉహించని రీతుల్లో, ఆయన అనేకుల జీవితాలను కట్టుటకు నన్ను వాడుకున్నాడు. కార్యక్రమాల కంటె ప్రజలు ముఖ్యం అనే వాస్తవాన్ని నేర్చుకున్నాను. నేను నా ప్రజలకు సేవ చేయాలనుకుంటున్నాను. వారిచే సేవ చేయించుకోవడం కాదు. నాకు ఎంతో సమాధానం, సహనం గలదు ఎందుకంటే నేను ఆయన చిత్తంలో ఉన్నప్పుడు, ఆయన ఏ ఫలితమును తెచ్చుటకు ఇష్టపడుచున్నాడో వాటిని తెస్తాడు, ఎప్పుడు కావాలంటే అప్పుడు. దేవుడు విజయాన్ని సంఖ్యను బట్టి సభ్యులను డబ్బులను బట్టి, ఆస్తిపాస్తులు మొ॥ వాటిని బట్టి కొలువడు. గాని నమ్మకత్వాన్ని బట్టి కొలుస్తాడు. కాబట్టి నేను ఎక్కువ సమయాన్ని ఆయన కోరిన పనులనే చేయుటకు వినియోగిస్తు, నా ప్రణాళికలతో సమ్మతించాలి అని అతి తక్కువగా కోరుకుంటాను.

***అన్వయపు ప్రశ్నలు :*** నీ జీవితం నుండి ఒకవేళ దేవుడు ఆయన కృపను సహాయాన్ని ఆపేస్తే అది నీ జీవితం మీద ఎలాంటి తేడాను చేస్తుంది? ఆయన సహాయం లేకుండా ఆయన కోసం స్వంతంగా ఏమి సాధించ గలవు? ఎంత తరుచుగా నీవు ఇలా చేయుటకు ప్రయత్నిస్తున్నావు?

**బి. దేవునితో క్రమంగా సంబంధాన్ని కలిగి ఉండే విధులు :**

కొన్నిసార్లు నేను తీరిక లేకుండా ఉన్నప్పుడు భోజనం కూడా మానేస్తాను, మంచి పోషకాహారాన్ని మానేస్తాను. అలా భోజనం మానేసి పనిలో నిమగ్నమైపోతాను. కొద్ది రోజులకు నీరసించిపోయి అసలు మామూలు పనులను కూడా చేయలేక మంచాన పడిపోతాను. ఆధ్యాత్మిక విషయాల్లో కూడా ఇది వాస్తవం. తీరిక లేకుండా పనిలో నిమగ్నమైపోయి ప్రభువులో ఏకాంత సమయాన్ని గడపకుండా ఆధ్యాత్మికంగా డీల పడిపోయే ప్రమాదం ఉంది. ప్రతి రోజు, రోజుంతా, బైబిలు అధ్యయనంలో, ప్రజలు కొరకు ప్రార్థించడం సలహాలివ్వడంలో తీరిక లేకుండా తనమునకలై అసలు దేవునితో గడిపే సమయం లేకుండా ఆధ్యాత్మికంగా ఖాళీ అయిపోతాము (1కొరింథీ 9:21-27). అది చేయాలి, ఇది చేయాలి అని తీరిక లేకుండా ఉండి మనం ఉండాల్సిన పరిస్థితిని మరచిపోతాము, దీనితో నిరుత్సహం వెంటబడుతుంది. నీరసించిపోతాం, అసహనం, చిరాకు దీనికి తోడౌతాయి. ఇవన్నియు సరైన ఇంధనం లేకుండా పనిచేయుటకు ప్రయత్నించడమే.

దేవుడు తన సన్నిధితో నిన్ను నింపనిమ్ము, కేవలం ముట్టడమే కాదు, నాణ్యమైన సమయం కావాలి అలాగే వినాలి. ఎలాంటి విలువైన సంబంధం కొనసాగుటకు అవసరమైనట్లుగా. యేసు కాలంలో మత నాయకులవలె మారుటకు నీవు అనుమతించ కూడదు. భక్తి కార్యాలు చేయుటకు ఎంతో తీరిక లేకుండా ఉంటూ దేవునితో వ్యక్తిగత సంబంధాన్ని కొన సాగించ లేని స్థితి. గుర్తుంచుకొనుము, ఆయనతో సంబంధం ముఖ్యం మిగతా విషయాలు తరువాత వస్తాయి. అన్నింటికంటే ముఖ్యం దేవునికి ప్రథమ స్థానం ఇవ్వడం (2 తిమో 4:7-8).

***అన్వయపు ప్రశ్నలు :*** దేవునితో క్రమమైన నాణ్యమైన సమయాన్ని గడపలేన్నంత తీరిక లేకుండా ఉన్నావా? దేవునిలో క్రమంగా సమయం గడపకుండా నిన్నేమి చేస్తుంది? అది వ్యాపారమా? సోమరితనమా? ఒప్పుకోని పాపమా? తప్పుడు ప్రాధాన్యతల? ఎప్పుడు నీవు దేవునితో క్రమంగా గడుపుటకు ప్రణాళిక వేసుకుంటావు?

## సి) దేవునితో అన్యోన్యంగా ఎదిగే విధులు :

నా పరిచర్య ప్రారంభంలో, దేవునితో అన్యోన్య సహవాసానికే నా జీవితంలో ప్రథమ ప్రాధాన్యత ఇచ్చాను. ఫిలిప్పీ 3:7-14 పౌలు చెప్పినట్లు నా హృదయంలో యేసును ఎరుగుటకే ఎక్కువ ప్రాధన్యత నిచ్చాను ఆయన గురించి కాదు ఆయననే ఎరగాలి అని తీర్మానించుకున్నాను.

డల్లాస్ విల్లార్డ్ ఒకప్పుడు ఇలా అన్నాడు "దేవునితో అన్యోన్యంగా ఉండకుండ చేసే ప్రధాన శత్రువు దేవుని సేవే" ఎక్కువ మరి ఎక్కువ సేవ చేయడంలో తనమునకలై పోవడం చాలా తేలికే. జీవితంలో ఎంతో సాధించుటకు ఇతరులు, దేవుడు ఏ విధంగా మనకు సహా పడగలడో అని భావించి ముందుకు సాగుతారు.

దేవునితో అన్యోన్య సహవాసానికి మరేది ప్రత్యామ్నాయం కాదు (ద్వితి 6:4-5). ప్రార్థనలో, ఆరాధనలో సమయం గడపడం, ఆయన ఆత్మ మనకు పరిచర్య చేసినప్పుడు, అది ఎంత అన్యోన్య సహవాసంమో అలాంటిది నాకెంతో ఇష్టం. సంబంధం కొనసాగాలంటే అంటే సంభాషణ ఒక సామాన్య లక్ష్యాన్ని చేరుకొనుటకు ఎంత బాగా కలిసి పని చేయాలి. ఆ విషయంలో పరిమితిగల సమాచార మార్పిడి ఉంటే సంబంధం ఎదగదు మరియు దృఢపడదు. మన తోటి వారి మాటలను మనం శ్రద్ధగా విన్నప్పుడు మన హృదయంతరంగములో నుండి మాట్లడినప్పుడు, ప్రేమను ప్రశంసను పంచుకున్నప్పుడు. తిరిగి వారు మనలను ప్రేమించేల చేసినప్పుడు సంబంధం దృఢపరచబడుతుంది. యేసు విషయంలో కూడా ఇది నిజం. దేవునిలో సాన్నిహిత్యాన్ని పొందాలంటే సమయం, సాత్వికం మరియు ఆశాభంగానికి గురైయ్యే పరిక్షలను ఎదుర్కోనేందుకు సిద్ధంగా ఉండాలి. అన్నింటి కంటే ముఖ్యంగా దీనికోసం పరితపించితేనే సాధ్యం లేక పోతే సాధించలేము. అయితే ఆయనను ఎరగాలనే ఆ మాధుర్యం ఎంతో విలువైనది. పరలోకం అంటే అదే. మనం పరలోకంలో దేవుని సేవిస్తాము దేవునితో నిజమైన అన్యోన్యత మీద ఆధారపడి ఉంటుంది. గాని అప్పటి వారు ఎందుకు ఎదురుచూడాలి. భూమి మీద ఇప్పుడే ఆ రుచిని అనుభవించుటకు ఆరాధించవచ్చును గదా!

***అన్వయ ప్రశ్నలు :*** స్కేలు మీద 1-10 సంఖ్యలో ఎంత వరకు నీవు దేవునిలో అన్యోన్య సహవాసాన్ని కలిగి ఉన్నావని చెప్పగలవు? ఆయనతో వ్యక్తిగతంగా,

అన్యోన్యంగా సంబంధాన్ని కలిగిఉన్నావా? నీవు ఈ విషయం సంతృప్తి చెంది ఉన్నావు? ఇంకా ఆయనతో సాన్నిహితంగా ఉండాలని కోరుచున్నావా? దేవునితో అన్యోన్య సహవాసాన్ని కల్గిఉంచుటకు ఏది ఆటంక పరుస్తుంతో యథార్థంగా నీకు నీవే ప్రశ్నించుకో? వాటిని ఏవిధంగా అధిగమించగలవు!

**బైబిలును అధ్యయనం చేయుట ద్వారా ఆధ్యాత్మిక ఎదుగుదల వస్తుంది.**

చిన్నప్పుడు మనకు తేలికగా జీర్ణమయ్యే ఆహారాన్ని ఇచ్చారు. మనం ఎదుగుచున్నప్పుడు ఆహారాన్ని భుజించుచున్నాం. ఇంకా పెద్దవారు కూడా చిన్న పిల్లలు తినే ఆహారాన్ని తింటూ ఉంటే ఏదో ఒక లోపం ఉందని అర్థం.

ఆధ్యాత్మికంగా ఇదే నిజం (1కొరింథీ 3:1-13). విషయంలో మనం ఎంతగా ఎదుగుతూ ఉంటే  అంతగా ఘనాహారం అవసరమౌతుంది. తేలికగా అర్థమైయ్యే బైబిలు సత్యాలు సరే, ఎదుగుతున్న ఆత్మకు మరియ లోతైన మర్మాలు, ఘనాహరం అవసరమౌతుంది. ఆయన వాక్యాన్ని అధ్యయనం చేసి నేర్చుకోమ్మని దేవుడు ఆజ్ఞాపించాడు (2 తిమో 2:15). దురదృష్టవశాత్తు, చాలా మంది క్రైస్తవులు తేలిక సత్యాలకే పరిమితమై పోయారు. వారు కేవలం అనుదినాహారం, సిద్ధపరచిన బైబిలు పాఠాలను వాడతారు గాని బైబిలును తమకు తాము చదువలేరు. వేరే వారు నమిలిపెడితే తింటారు గాని వారికి వారు నమలలేరు.

దేవుని వాక్యపు సత్యాన్ని గ్రహించుటకు తేలికైన పద్దతి ఏమి లేదు. లేఖనాలోని సందేశాన్ని గ్రహించుటకు ఇంతకు ముందు చూడని విషయాలను చూచుటకు సమయం కావాలి, పఠనం, పరిశీలిన అధ్యయనం అవసరం, బైబిలులోని అమూల్య సత్యాలను తేలికగా పొందుకునే విధానం ఏమి లేదు, గాని జాగ్రత్తగా బైబిలును అధ్యయనం చేయువారికి మాత్రమే అవి దొరుకుతాయి. అప్పుడు అవి మన అనుదిన జీవితంలో ఒక భాగం కాగలవు. కేవలం కచ్చితమైన లోతైన సత్యాలు మాత్రమే అన్వయానికి యోగ్యమైనవి.

మనం రోజు చేసే వాటిలో కొన్ని మాత్రమే మనతో పాటు పరలోకానికి తీసుకెళ్లగలము. బైబిలులో మనం నేర్చుకునే సత్యాలు నిత్యత్వములో కూడా మనతో ఉంటాయి. అనుదిన చర్యలనుండి కొంత సమయాన్ని తీసుకొని నిత్యత్వం కోసం పెట్టుబడి పెట్టుము. బైబిలును అధ్యయనం చేయుటకు నమ్మకమైన సమయాన్ని కెటాయించుము. “బైబిలు అధ్యయనం చేయుట” జెర్రీ స్మోయర్ గారి వ్రాసిన గ్రంథాన్ని చదవండి.

***అన్వయపు ప్రశ్నలు :*** ఒక పాఠం లేదా సందేశం కోసం కాక, నీ స్వంత ఉద్ధారణ కొరకు బైబిలు భాగాన్ని అధ్యయనం చేసి ఎంత కాలమైంది? నీవు బైబిలు అధ్యయనం ద్వారా నేర్చుకున్న విషయాలను వ్రాసిపెట్టు కొనుటకు ఎప్పుడైన ప్రయత్నించావా? అలా వ్రాసి పెట్టుకొని వ్యక్తి గతంగా అన్వయించకోవడం ఎంతో మంచి విధానం. అలాగు వ్రాసిపెట్టుకొనుటకు నేడే ప్రయత్నించుము. తరువాత నీవు పొందే ఫలితం ఎంతో విలువైనది.

**ధ్యానం యొక్క ప్రాముఖ్యత :**

మన అధ్యాత్మిక జీవితంలో మనం ఒక ముఖ్యభాగమై ఉండాలి (కీర్తనలు 119:97; 1:1-2). దేవుని గురించి, ఆయన వాక్యల గురించి ఆలోచించుటకు సమయం తీసికొనుము. ఎడతెగక ప్రార్థంచుట లాంటిదే ధ్యానం (1థిస్స 5:17). ఒక మంచి స్నేహితునితో సంభాషించినట్లు, నీవు ధ్యానించినప్పుడు, నీ హృదయములో ఉన్న దానిని బయలు పరుచుతువు ఆయన తన పరిశుద్ధాత్మ ద్వారా ఏమి నీతో చెబుతున్నడో దానిని ప్రతిబింబిస్తావు.

దేవునిలో గట్టిగా మాట్లడటకు ప్రయత్నించుము. నీ ఆలోచనలను అక్షర రూపంలో పెట్టడం మంచిది. మనం దృష్టిని చక్కగా నిలుపగల్గుతాము. స్పష్టంగా చెప్పగల్గుతాము అలాగే లేఖన భాగాన్ని ప్రార్థనలో ఉటంకించుము. గట్టిగా చదువుము, దానిని గురించి దేవునితో మాట్లాడుము, ఆయన ఆత్మ ఏమి చెబుతున్నాడో వినుము. నీవు గ్రహించిన అలోచనను వ్రాసి పెట్టుకోవడం అన్వయానికి ఉపయెగపడుతుంది. అవును, ఈ విధంగా చేయాలంటే సమయం, కృషి అవసరం పడుతుంది. అయితే ఏ సస్సంబంధానికైనా సమయం, కృషితోనే దృఢ పంచబడుతుంది. ఖచ్చితంగా అది తగిన ఫలితాన్నిస్తుంది.

***అన్వయపు ప్రశ్నలు :*** దేవునితో మంచి, దీర్ఘకాల సహవాసాన్ని కలిగి ఉన్నదెప్పుడు, ఎంతకాలమైనది? ఆయన సన్నిధినిలో విశ్రమిస్తూ ఆనందించిందెప్పుడు? దేవునిలో ఇలాంటి సమయమును గడుపుటకు నీకు ఆటంకాలు కలిగించే పరిక్షలు ఏమిటి? ధ్యానం చేయుటకు ఇప్పుడే కొంత సమయాన్ని తీసుకొనుము. దేవుని తెలుసుకొనుట జీవితాంతం చేసే ప్రక్రియ.

భారత దేశంలో పరిచర్యకు తోడ్పడు నిమిత్తం చాలా సంవత్సరాల క్రితం హిందీ భాషను నేర్పుకొనుటకు ప్రారంభించాను. అక్షరాలను, సరళమైన వాక్యములను నేర్చుకొని కొంత మట్టుకు మాట్లాడే ప్రయత్నం చేయాలను

కున్నాను. అంత మాత్రము వస్తే చాలు అనుకున్నావి అయితే అంతకంటే ఎక్కువ గానే నేను నేర్చుకున్నాను. నేనెంతగా నేర్చుకున్నానో అంతగా నాకేమి తెలియదనిపించింది.

ఆధ్యాత్మింగా ఇన్ని సంవత్సరాలు ఎదిగినప్పుడు, దేవుడెవరో, దేవుడెలాంటి వాడు అనే అవిషయంలో నేనెంతో గ్రహించగలిగాను. క్రీస్తులా మారే లక్ష్యానికి  నేను అతి సమీపంగా ఉన్నాను అని భావించుటకు బదులు, నేనొక మరింత దూరంలో ఉన్నాననే భావన కలగుతుంది (రోమా 7:14-19). ఆయన పరిపూర్ణతకు తగినట్టుగా నాలో అనేక విషయాలు లేవని నేను చూడగలుగుచున్నాను. ఒక బలహీనతను అధిగ మించగానే మరో ఐదు విషయాలలో అధిగమించాల్సి ఉందనే భావన కలుగుతుంది. నేనెంతగా ఎదుగుచున్నానో అంతగా నేనెంతో ఎదగవలసి ఉందనే స్పృహ నాలో కలుగుతుంది. దేవుడు నా మనస్సుకు, హృదయానికి ఎంత ఎక్కువగా అనిపిస్తున్నాడో నేను ఆయనకు అంత దగ్గరయ్యాను.

పౌలు ఇలాంటి అనుభవం గుండా వేళ్లాడని తెలుసుకోవడం నన్నెంతో ప్రోత్సహించింది. తన పరిచర్య ఆరంభంలో నేను అపోస్తులందరి కంటే తక్కువవాడను అని వ్రాశాడు (1కొరిం15:9). తరువాత, విశ్వాసులందరిలో అత్యల్పుడనిని మరోచోట వ్రాశాడు (ఎఫె 3:8). ఆఖరుకు, పాపులలో నేను ప్రధానుడను అని వ్రాశాడు (1తిమో 1:15). ఆ విధంగా పనిచేస్తుంది. నీవు ఎంత ఎక్కువగా ఎదిగితే అంత ఎక్కువగా నీవు ఇంకా ఎదుగాలని నీకు తెలుస్తుంది.

ఒక శిల్పాన్ని చెక్కుచున్న శిల్పకారుని వలె ఉంటుంది. మొదట, ఆఖరో శిల్పరూపంలో ఉండని రాయి భాగాలను తొలగిస్తాడు. తరువాత రూపాన్ని చెక్కి పాలీష్ చేస్తాడు. తరువాత సుత్తె ఉలిని చేబట్టి చెక్కడం ఆరంభిస్తాడు. ఆవిధంగా దేవుడు నీ జీవితంలో పనిచేయడాన్ని నీవు చూస్తున్నావా? దీనిని గురించి ఆలోచించుము ఆయన పనిని నీవు చూడగల్గుతావు. ఆయన నేర్పరియైన శిల్పకారుడు, ఆయన కుమారుని స్వరూపములో నిన్ను చెక్కుటకు నిర్ణయించుకున్నాడు (ఫిలి 1:6). ఆయన పని కొన్ని సార్లు నొప్పిని కల్గించవచ్చును గాని శిల్పం ఎంతో సుందరంగా తీర్చ బడుతుంది.

***అన్వయపు ప్రశ్నలు :*** గత సంవత్సరంలో నీవు ఏ విషయంలో చాలా ఎదిగావు? ఎందుకు? ఇప్పుడు ఏ విషయంలో నీవు ఎదుగుటకు దేవుడు పనిచేస్తున్నాడు?

ఆయన నీలో పని చేస్తుండగా నీవు ఏవిధంగా సహాయపడగలవు?

ఆయనను సేవించుటకు దేవుని ప్రజలుగా ఉండుటకు క్రైస్తవనాయకులు తమకు తాము ఏ విధంగా సిద్ధపరచుకోవాలో ఇంతకు ముందు చూశాం. తరువాత ఆయనకు అతి సమీపంగా జీవిస్తూ, యేసులా మారుటకు మన బాధ్యతలు, విధులను గురించి చూశాము. ఇతరులకు మనం సేవచేయక ముందు ఈ విషయాలను మనం చేసి తీరాలి. ఈ ప్రాధన్యతల తరువాత, మనం సేవచేయుటకు బాధ్యత తీసుకోవలసివారు మొట్ట మొదటి ప్రాధన్యత ఇవ్వాల్సిన వారు కుటుంబం (1తిమో 3:5).

**డి) దేవుని కొరకు నమ్మకంగా జీవించే విధులు :**

మనం క్రైస్తవులము కాగానే సాతాను సైన్యాన్ని విడిచిపెట్టి దేవుని సైన్యంలో చేరుతాము. మనలను ఓడించుటకు సైతాను మరియు అతని అనుచరలు శాయశక్తులా ప్రయత్నిస్తారు. దేవుని సైన్యంలో మనం నాయకులమైనప్పుడు మన సాక్ష్యాన్ని, మనలను నాశనం చేయుటకు సాతానుడు ప్రయత్నిస్తుంటాడు. కాపరులు, ఇతర నాయకులు మన జీవితాలమీద ఆధ్యాత్మిక దాఢి చేస్తారు. మనం పాపంలో ఇరుక్కోనేలా, గర్వించేలా, నిరుత్సహానికి గురైయ్యేలా చేస్తాడు. కాబట్టి ప్రభువుపట్ల నమ్మకంగా పరిశుద్ధమైన జీవితాలను జీవించుట మనకు అతి ప్రాముఖ్యం.

కాపరులకు వ్యతిరేకంగా సాతాను వాడే ప్రభావ బరితమైన పరికరం లైంగిక శోధన. ఈ శోధనతో చాలా సార్లు సాతానుడు తన పనిని తేలికగా చేసేస్తాడు. నైతిక పవిత్రత కాపాడుకోవాలని మనం ఆజ్ఞాపించబడ్డాము (ఎఫెసీ 5:3-5). వీటి పేరైనా ఎత్తకూడదని హెచ్చరించబడ్డాము (ఎఫెసీ 5:3). బిల్లీగ్రాహామ్ గారు చెప్పినట్లు ఎప్పుడు, ఎప్పుడు, ఎప్పుడు పరస్త్రీతో ఏకాంతంగా ఉండకూడదు తల్లి, భార్య మరియు కూతురులతో తప్ప. మినహాయింపులు ఉండకూడదు. నా పరిచర్య అంతటిలో ఈ నియమాన్ని పాటించాను. పరిచర్యలో ఉన్న వారంతా ఇలాగు ఉండాలని నేను కోరుతున్నాను.

అత్యున్నతమైన స్థాయిలో సమగ్రతను, యథార్థతను కలిగి ఉండాలి. అందరితో క్రైస్తవులతోను, అన్యులతోను మంచి సత్ప్రవర్తనతో మెలగాలి. మన మాటలు, ఇతరులతో మన వ్యవహారం, క్రీస్తువలె ఉండాలి. పాపం పట్ల

కాక, మన చర్యలలోను, మాటలలోను కోపాన్ని చూపించవద్దు (ఎఫెసీ 4:26); 1తిమో 3:1-7; తీతు 1:1-9 లో పాస్టర్లకు, నాయకులకు ఉండాల్సిన అర్హతల పట్టికలో పౌలు ఈ విషయాలను స్పష్టంగా పేర్కోన్నాడు.

ఇందులో ఇతరులను గురించి మనం ఏమి చెబుతున్నామో అదికూడా ఉంది. ఇతరులను గురించి తప్పుగా ఎప్పుడు, ఎక్కడ మాట్లాడకూడదు. మనం చేప్పేది నిజమైనప్పటకీ, ఇతరులకు కూడా తెలిసినదైనప్పటకీ మన నోట పలుకకూడదు. ఎవరైనా ఎవరిని గురించైనా ఏదైన విషయాన్ని మనతో పంచుకుంటే దానిని రహస్యంగా ఉంచాలి, గాని నలుగురికి చెప్పొద్దు. భార్యలతో కొన్ని విషయాలను పంచుకోవచ్చును గాని వారుకూడా వాటిని బట్టబయలు చేయకూడదు. ఆమె సలహాను తీసుకోవలసి వచ్చినప్పుడు, పరిస్థితిని చక్కబెట్టుటకు ఆమె సహాయపడగలదని అనిపించినప్పుడే ఆమెతో పంచుకోవాలి. వారు మనలను నమ్మవచ్చు అనిపిస్తేనే వారు మనలను గౌరవిస్తారు.

గర్వము పాస్టర్లకు మరో బలమైన శోధన. సాతాను పడిపోవడానికి కారణం కూడా గర్వమే (యెహె 28:17; యెష 14:12-14). గర్వం సాతాను లక్షణం (1తిమో3:6). పాస్టర్లు సంఘనాయకులు ఇతరులచే గౌరవించబడతారు, గౌరవమే వారిని గర్విష్టులుగా మార్చే ప్రమాదం ఉంది. అందుకే కాపరులు పరిపక్వత చెందినవారై విశ్వాసులలో అరుదైన వారై ఉండాలి (1తిమో 3:6). భక్తిహీనమైన అభిలాషలతో కూడా శోధింపబడగలము.

పెద్ద సంఘము కావాలనుకోవడం, టి.వి. ప్రోగ్రామ్‌లు లేదా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవలనుకోవడం (మార్కు 9:30-34). శిష్యులవలె మనం కూడా ఇతరులకంటె గొప్ప వారమనే భావన కల్గి ఉండగలం (మార్కు 10:32-35; మత్తయి 20:20). మనకు తెలియకుండానే పొగరుబోతులం కావచ్చును, ఇతరుల మనోభావాలను లెక్కచేయకుండా ఉండే ప్రమాదం ఉంది (లూకా 22:14-24). ఏదైనా చేయగలమనే భావన రావచ్చును. మీరంతా నన్ను విడిచి పారిపోయి, నన్నెరుగనని అని చెబుతారు అని యేసు తన శిష్యులను ఉద్దేశించి చెప్పినప్పుడు వారు నమ్మలేదు (మార్కు 14:17-21). గర్వము ఎంతో అపాయకరమైనది ఎందుకంటే ఈ పాపాన్ని ఇతరులలో మనం తేలికగా గుర్తించగలం గాని మనలో మనం గుర్తించలేము. ఈ విషయమై మనం దేవున్ని మరియు మనం నమ్మే వారికి ఈ పాపము యొక్క

భయంలో ఉన్నమేమో చెప్పమని అడగాలి, అప్పుడు దానిని అధిగమించగలం. దేవుడు గర్వాన్ని ద్వేషిస్తాడు (సామె 6:11). అన్ని పాపాలకు గర్వమే మూలం. గర్వష్టల మీదికి తీర్పును తీసుకొస్తాడు (సామె 16:18). యేసు వలె మనం మనలను మనం తగ్గించుకోవాలి, ఇతరుల పాదాలను కడగాలి (యోహా 13:1-17). నన్ను క్షమించండి, వందనాలు అనే మాటల ద్వారా మన సాత్వీకతను వ్యక్త పరచాలి.

మనలను ఓడించుటకు శత్రువు వాడే మరో పరికరం నిరుత్సాహం. పరిచర్యలో ఉన్నవారికి నిరుత్సహం గొప్ప శోధన కాగలదు. మనం మన దృష్టిని యేసు మీద నుండి త్రిప్పినప్పుడు, పరిస్థితుల మీద పెట్టినప్పుడు ఈ శోధనకు గురౌతాము. ఫలితాలు ఎలాగున్నప్పటికీ నమ్మకంగా ఆయన యందే విశ్వాసముంచి శాయశక్తుల కృషి చేయాలి. ఆయనతో సమయాన్ని గడపాలి, దేవుని వాక్యాన్ని పఠించాలి. నీ భయాల్లో నుండి, నిరుత్సహల్లో నుండి నీకు విడుదల కలుగజేస్తానని దేవుడు వాగ్దానం చేస్తున్నాడు (యెషయా 41:10; కీర్తన 34:4; 112:7; 18;30; యోహా 16:33; యోహెూషువ 1:9; ఎఫెసీ 2:19-22; ద్వితి 31:6; 1పేతురు 5:10; 2దిన 20:15).

ఈ విషయాలలో మనం దాఢికి గురౌతామని మనం ఎరిగిఉన్నాము గనుక శాయశక్తుల సిద్ధపడి ఉండాలి. సాతాను వ్యతిరేకంగా మనం పోరాటానికి దేవుడు సర్వాంగకవచాన్ని అనుగ్రహించాడు (ఎఫె 6:10-20). ప్రతి దినము ప్రార్థన, ఆరాధన, బైబిలు పఠనంతో ప్రారంభించాలి. నీ భార్య పిల్లలతో అన్యోన్య సంబంధాన్ని కలిగి ఉండాలి. మరో పాస్టరు స్నేహితునితో నీ అనుభవాలను పంచుకొనుము. నీవు దాఢికి గురౌతావు (1పేతు 5:8). సిద్ధమేనా?

***అన్వయపు ప్రశ్నలు :*** నీవు ఇంకా ఆధ్యాత్మికంగా ఎదుగుచున్నావా? నీలో సాత్వీకత ఉందని నీ భార్య బిడ్డలు చెబుతున్నారా? లేదా గర్వంతో ప్రవర్తిస్తావు అని చెబుతున్నారా? నీ సమాజంలోని ప్రజలు నిన్ను గౌరవ ప్రదంగా చూస్తున్నారా లేదా నీలో కొన్ని విషయాలు యేసుకు విరుద్ధంగా ప్రతిబింబిస్తున్నాయా? నీవు రహస్యలుగానే ఉంచుతావు అని ప్రజలు నీ గురించి అనుకుంటున్నారా? నీ అలోచనలో గాని, క్రియలోగాని ఏ విధమైన లైంగిక శోధనకు దారిస్తున్నావా? తన సహాయంతో  నీవు పరిశుద్ధ జీవితాన్ని జీస్తున్నావు అని దేవుడు నీ గురించి చెప్పగలడా?

# 3. కుటుంబం పట్ల మన విధులు

మన ప్రాధాన్యత విధుల్లో, మన పరచర్యలకంటె ముందు మన కుటుంబాలు వస్తాయి (1తిమో 3:4-5; తీతు 1-6). ఏదేను తోటలో ఆదాము దేవునితో నడిచినప్పుడు, మాట్లడినప్పుడు, తన జీవితంలో ఏదో ఒకటి లోపించిన దని గ్రహించాడు. ప్రేమించుటకు, తన జీవితాన్ని పంచుకొనుటకు ఆదాములో లోపించిన దానిని దేవుడు హవ్వను సృష్టించడం ద్వారా తీర్చాడు (ఆది 2:18-24). పెంచమని పిల్లలను సృష్టించ లేదు, ఆయనకు తోడ్పడుటకు తల్లి దండ్రులను సృష్టించలేదు, సంఘకాపరిగా పని చేయుటకు ఒక సంఘాన్ని సృష్టించలేదు. మన పరిచర్యలకంటె కూడాను, దేవుని పట్ల మన విధుల అనంతరం, మన తక్షణ విధులు భార్యా బిడ్డలను చూసుకోవడమే.

**ఎ. భార్య పట్ల మన విధులు :**

దేవుడు నన్ను అద్భుతమైన భార్యతో దీవించాడు. ఆవిడ లేకపోతే నేడు నేనిక్కడ ఉండే వాడినికాదు. నేను ఎంతకాలం మా దాంపత్యాన్ని అనుభవిస్తు ఉంటే నాకు ఆమె అంత చక్కని దానివలె నాకు కనబడుతుంది. అలాంటి ప్రత్యేకమైన వరాన్ని బట్టి నేను దేవునికి ఎంతో కృతజ్ఞుడను. తెర వెనుక నుండి ఆమె పని చేసేతీరు, నా జీవితంలో నా పరిచర్యలో ఆమె చూపిస్తన్న నమ్మకత్వం వెలకట్టలేనిది. నా ఉరుకులు పరుగుల పరిచర్య కంటెను కూడా ఆమె ప్రార్థనా జీవితం, నమ్మకత్వం, రాజ్యంకోసం ఎంతో సాధిస్తుంది. నా భార్యే నా అతి గొప్ప ప్రార్థన సహాయకురాలు. ఆమె వలెనే నేను దేవుని బేషరతు ప్రేమను నేర్చుకోగలిగాను. ఎందుకంటె ఆమె ప్రవర్తనలో దానిని చూడగలగాను. దేవుడు తప్పక క్షమిస్తాడు అని నేను ఎంతో లోతుగా గ్రహించాను ఎందుకంటే ఆమె నా పట్ల అనేక మారులు చూపించింది. ఆమె జీవితం ద్వారా నమ్మకత్వమేమిటో చూపించింది. అందువలన దేవుని నమ్మకత్వాన్ని నేను గ్రహించగలిగాను.

కుటుంబం, భార్య లేక పోతేనే జీవితంలో ఎంతో సాధించగలము అని మనం అనుకుంటాము. వారు మన సమయాన్ని ఎక్కువగా వాడేసుకుంటారు అనుకుంటాము, భార్యా బిడ్డలు లేకపోతే పరిచర్య కోసం ఎక్కువ సమయాన్ని కెటాయించి ఉండే వారం అనుకుంటాము. ఒకవేళ నీవు ఎక్కువగా సాధించిన నాణ్యత లోపభూయిష్టంగా ఉండేది. నా భార్య నాకు సహాయ పడకపోతే నేను చేతులు కాల్చుకునేవాడిని లేదా విఫలంచెందేవాడనని ఖచ్చితంగా చెప్పగలను!

నా కంటే సంఘం కంటే ముందు భార్యపట్ల విధులను నెరవేర్చమని దేవుడు ఆజ్ఞాపిస్తున్నాడు (ఎఫె 5:25-33). వాస్తవానికి, ఆమెపట్ల నా విధులను నెరవేర్చకపోతే, నేనసలు సంఘకాపరినే కాదు (1తిమో 3:2-5; తీతు 2:6). మంచి కాపరిగా ఉండుటకంటే మంచి భర్తగా ఉండటం ముఖ్యమైనది (1పేతు 3:7). (క్రైస్తవ వివాహం గురించి మరింత సమాచార్ కోసం జెర్రీస్మోయర్ రచించిన “వివాహము మరియు పరిచర్య” అనే గ్రంథాన్ని చదవండి).

దేవుడు నన్ను ఏ రీతిగా ప్రేమిస్తున్నాడో ఆరీతిగా నేను నా భార్యను ప్రేమించాలని దేవుడు ఆశిస్తున్నాడు (ఎఫె 5:25). ఆమె నాకు సేవచేయడమే కాదు నేను ఆమెకు సేవచేయాలి. ఆమె పట్ల ప్రేమను వ్యక్తంచేయాలి. ఆమెతో ఎల్లప్పుడు మృధువుగా, దయతో వ్యవహరించాలి.

నా స్వంత అవసరాలకంటే ఆమె అవసరాలకు ప్రాధాన్యత నివ్వడం నేర్చుకోవడం వలన నా పరిచర్యకు ఏమి లోటురాదు కదా అంతకు మించి పరిచర్య వర్ధిల్లుతుంది. నేను ఆమెకు ఎంత వ్యయం చేస్తే అనేకరెట్లు తిరిగి నాకు లభిస్తుంది. నా కంటె మరొకరికి ప్రాధాన్యత నివ్వడం అంత తేలికైన పనికాదు పరిచర్యలో, వివాహంలోను అది ఎంతో కీలకమైన వైఖరీ. అలాగు చేయడం వలన యేసువలె ఉండుటకు దోహదం చేస్తుంది. ఆయన తనకంటే ఇతరులకు ప్రాధన్యత నిచ్చాడు.

నా వివాహం ద్వారానే గొప్ప ఆధ్యాత్మికత మరియు ఉద్దేశపరమైన ఎదుగుదలను పొందుకున్నాము. ఇది నా జీవితంలో నేర్చుకున్న ముఖ్యమైన పాఠం. పరిస్థితులు అన్నివేళలా సహకరించలేదు. మాకు దీనత్వాన్ని, సేవను, క్షమాపణను, క్షమించుటకు నేర్పించుటకు మాలోవున్న అ పరిపూర్ణతను, మా సంఘర్షణలను వాడుకున్నాము. ఈ విషయాలను పుస్తకాలను చదువుట ద్వారా నేర్చుకోలేము జీవితం నుండి మాత్రమే నేర్చుకోగలము.

నేను ఎదుగుచున్నాకొద్దీ, పరచర్యలో ముందుకు కొనసాగుచున్నాకొద్దీ, గుణవతియైన భార్య ముత్యం కంటే కోరదగినది (సామె 31:10-12; 30-31) అని గ్రహించాను. అలాగే ఈ విషయాన్ని చదువుచున్న భార్యలకు మంచి భర్త దొరకడం కూడా అలాంటిదే.

***అన్వయపు ప్రశ్నలు :*** నీ భార్యకు నీవు ఎంత విలువనిస్తావు వారు నీ సమయాన్ని కోరి ఎప్పుడు విసుకుంటున్నావా? నీ జీవితంలో భాగస్వామి అవసరాలను తీర్చుటకు నీవేమి త్యాగం చేస్తున్నావు? నీవు ఇంకా ఏమి

చేయాల్సిఉంది.? కుటుంబం అంటే నీవు ఎంతగా ప్రేమిస్తున్నవో నీవు చెప్పినదెప్పుడు?

**ఈ రోజు వారితో నీ ప్రేమను పంచుకొనుము!**

**బి. బిడ్డల పట్ల మన విధులు :**

నా జీవితాన్ని వెనుదిరిగి చూసుకుంటే, మీలో యవ్వనస్థులైన వారు నా బిడ్డలు ఎదిగి, వివాహం చేసుకొని, తమ బిడ్డలను పెంచుకోగలడం చూసి ఉండరు. వారి జీవితాల మీద నా ప్రభావం స్పష్టంగా కనబడుతుంది. నా కుటంబమే నా మొట్టమొదటి సంఘం అనే సత్యాన్ని నాకు మొదటిదిగా నేర్పించి, ఒప్పించిన దేవునికి నేను వందనస్థుడను. నా జీవితంలోకి ఎంతో మంది వచ్చారు, పోయారు గాని నా కుటుంబం ఇంకా నా కుటుంబమే. నా భార్య మరియు బిడ్డలపై కంటే నా ప్రభావాన్ని ఇంకెవ్వరి మీద అంతగా చూపలేదు.

యేసు భూమ్మిద ఉన్నప్పుడు ఆయన ప్రథమ ప్రాధాన్యత తన శిష్య బృందానికే ఇచ్చాడు. జనసమూహాలకు కాదు లేదా క్రొత్త కార్యక్రమాలు, పథకాలకు కాదు. వారిని వారి అవసరాలను ముందు ఉంచాడు. జనసమూహాలనుండి తప్పించుకొని, వారిని పంపించివేసి తన శిష్యులతో ఏకాంతంగా గడిపేవాడు (మత్త 8:18; 14;13-15; 15:39). అనుసరించ దగిన మాదిరి విధానం అది. నీవలె ఉత్పత్తి చేయగల వారు నీ బిడ్డలు తప్ప ఇంకెవ్వరుకారు. మంచికైనా, చెడుకైనా వారిని నీలాగే తయారు చేయగలవు. వారి జీవితాలను పూర్తిగా ప్రభావితం చేయగలవు. నీ ప్రభావం చూపగలిగే అది ఎలాంటి ప్రభావమై ఉంటుంది.? బిడ్డలు మెత్తని మట్టి ముద్దల్లాంటి వారు, ఎలాంటి రూపంలోకి తయారు చేయాలనుకుంటే ఆ విధంగా చేయగలము (సామె 22:6). వారితో నీవు కలిసి ఉండలేనంత తీరికలేకుండా ఉంటే, వారు బాధపడతారు, తిరస్కరించబడ్డాము అనుకుంటారు. వారి జీవితాలలో నీవు దేవుని ప్రతినిధివి. నీవు వారితో వ్యవహరించే విధానాన్ని బట్టి వారు యేసుకు దగ్గరవ్వడమో లేదా దూరమవ్వడమో చేస్తారు. నీవు వారిని రూపుదిద్దుతున్నావు. నీ పరిచర్యలో రూపుదిద్దబడే వారిలో నీ బిడ్డలే ప్రాముఖ్యమైన వారు.

సిగ్గుకరమైన విషయమేమంటే పరిచర్యలో వున్న సేవకుల బిడ్డలు తిరుగు బాటు చేసేవారని, అవిధేయులనే చెడ్డ పేరుంది. అది ఎవరి లోపము? బిడ్డలను నియంత్రంచలేని వాడు సంఘాన్ని నియంత్రంచలేడు అని దేవుడు

చెబుతున్నాడు. (1తిమో 3:4-5). నీ సంఘం కంటే ఎక్కువగా నీ బిడ్డలకు నీవు అవసరమున్నావు. కొన్నిసార్లు సంఘ పరిచర్యలో తలమునకలై అతి ప్రాముఖ్యమైన బిడ్డలను పట్టించుకోము అదే విజయం అనుకుంటాము. ఆయన కోసము క్రమశిక్షణలో పెంచమని దేవుడు మనకు బిడ్డలను ఇచ్చాడు. అంతకంటే ముఖ్యమైన పని మరోకటి లేదు. ఇతర విషయాల కోసం మన బిడ్డలను నిర్లక్ష్యం చేయమని ఎన్నడు కోరడు. పరిచర్యతో సహా బిడ్డల దేవునికి ఎంతో ప్రశస్తమైనవారు వారిని మనకప్పగించాడు. మన బిడ్డల కోసం సమయం లేనంతగా తీరిక లేకుండా ఉండేలా ఆయన మనకు పని అప్పగించాడు. తప్పుడు ప్రాధాన్యతల వలనే కుటుంబాన్ని నిర్లక్ష్యం చేసుకుంటున్నాము.

ప్రభువుని వెంబడిస్తూ, సేవించే నా బిడ్డలను చూసినప్పుడు నాకు ఎంతో ఆనందం కలుగుతుంది. "నా పిల్లలు సత్యము ననుసరించి నడుచుకొనుచున్నారని వినుటకంటే నాకు ఎక్కువైన సంతోషము లేదు" (3 యోహా 4వచనము). నా బిడ్డలలో ప్రతి ఒక్కరు దేవునికి ఎంతో నమ్మకంగా ఉండి హృదయపూర్వకంగా ఆయనను సేవిస్తున్నారు. నీ పరిచర్యలో ప్రథమ ప్రాధాన్యతను నీ కుటుంబానికి ఇచ్చుటకు శ్రద్ధ తీసుకొనుము. నీ భార్యే నీకు అతి ప్రాముఖ్యమైన వ్యక్తి.

***అన్వయపు ప్రశ్నలు :*** నీవు కూడా నీ కుటుంబమే నాకు ప్రథమ ప్రాధాన్యత గలది అని అనుకుంటావు అని నేను కచ్చితంగా అనుకుంటున్నాను. వారు దానికి అంగీకరిస్తారా? నీ పరిచర్యకంటే ముందు నీ భార్య, బిడ్డలను చూసుకుంటున్నావు అని ఏ ఋజువులను చూపించగలవు? నీవు పరిచర్య కంటే ఆమెకు ప్రాధాన్యత నిస్తున్నావని నీ భార్య చెప్పగలదా? నీ అవసరతకంటే ముందు వారికి ప్రాధాన్యత నిస్తున్నానని ఉదహారనివ్వగలవా? నీ పరిచర్యకంటే నీవు వారికి ప్రాధాన్యతనిస్తున్నావని నీ బిడ్డలు చెప్పగలరా? వారి అవసరాలను బలహీనతలను, వారు భవిష్యతను ప్రార్థనలో ప్రభువు సన్నిధికి తెస్తూ, ప్రతి ఒక్కరి కోసం వ్యక్తిగతంగా ప్రార్థించుము.

క్రైస్తవ నాయకులు తమపట్ల, దేవుని పట్ల, తమ భార్యల పట్ల, బిడ్డల పట్ల, నిర్వర్తించాల్సిన విధులను గురించి మనం చూశాము. ఇప్పుడు సంఘస్థుల పట్ల మన విధులేమిటో చూద్దాం.

# 4. సంఘం పట్ల మన విధులు

**ఎ) గొఱ్ఱెలను కాయుటకు విధి :**

**యేసు కాపరి –** 'పాస్టర్' అనే మాటకు అర్ధం "గొఱ్ఱెల కాపరి" యేసు గొప్ప కాపరి, ప్రధాన కాపరి (యోహా 10:11; 1పేతు 2:25; 5:4, హెబ్రీ 13:20). అంత మాత్రమే కాదు గొప్ప పాస్టర్. ప్రతి పాస్టర్ అనుసరించల్సిన మాదిరి పాస్టర్ ఆయన. ఆయన మనపట్ల శ్రద్ధచూపుతాడు. కాబట్టి ఆయన మనకప్పగించిన గొఱ్ఱెల పట్ల శ్రద్ధ చూపాలి. ఆ గొఱ్ఱెలు ఆయనవి, మనపట్ల ఆయన శ్రద్ధచూపినట్లుగా, ఆయన కొరకు మన శ్రద్ధ చూపుతాము. ఆయన సీనియర్ పాస్టర్, మనం ఆయన సహాయక పాస్టర్లము. ఆయనకు చేయాల్సినంత చేయాలి, మన ప్రణాళికల నన్నింటిని ఆయనకు వివరించాలి. సేవంతటి వలన ఆయనకే మహిమ కలుగునట్లు మనం నడుచుకోవాలి.

**గొఱ్ఱెల కాపరి ఎవరు?** పాస్టరు యొక్క పాత్ర విధులను గురించి చక్కగా వివరించదగిన పదం "కాపరి." దేవుడు ఈ విధంగా ఆజ్ఞాపిస్తున్నాడు "దేవుడు తన స్వరక్తనిచ్చి తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్ములను దేనియందు అధ్యక్షులుగా ఉంచెనో ఆ యావత్తు మందను గూర్చియు మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి" (అ.కా. 20:28). నూతన నిబంధన గ్రీకు భాషలో వ్రాయబడింది. కాపరి అనే మాటకు గ్రీకులో వాడబడిన పదం "పోయిమెన్" అనగా పాస్టర్ – కాపరి అని అర్ధం. పాస్టరు విధులనన్నింటిని వివరించే పదం పాస్టర్. కాపరులారా, గొఱ్ఱెలకాపరి తన మందపట్ల ఏలాగు వ్యవహరిస్తాడో మీరును ఆలాగే నడుచుకొనుడి" అని దేవుడు స్పష్టంగా చెబుతున్నాడు. గొఱ్ఱెల కాపరి తన గొఱ్ఱెల పట్ల ఎలాంటి విధులను నెరవేర్చుతాడో విశ్వాసుల పట్ల పాస్టరు కూడా అలాంటి విధులనే నెరవేర్చాలి.

యేసుల్లాంటి కాపరివిగా నీవుండాలంటే, ఆయన విలువనిచ్చినట్లే నీవు కూడా మనుష్యులకు విలువ నివ్వాలి. ఆయన మనుష్యుల యొద్దకు వెళ్లాడు, ఆయన వారిపట్ల శ్రద్ధ కలిగి ఉన్నాడని వారు గ్రహించారు (మత్త 9:9–12). వారి రక్షణ, ఆధ్యాత్మిక ఎదుగుదల నిమిత్తమే తానొచ్చాడని ఆయనకు తెలుసు (లూకా 19:9–10). మన ఉద్దేశం కూడా అదే. పెద్ద సంఘాన్ని నిర్మించడం కాదు లేదా పేరు ప్రఖ్యాతులను పొందడం కాదు యేసు నొద్దకు ప్రజలను తీసుకొని వచ్చి వారు ఎదిగేలా చేయడం. సేవకునిగా యేసు కూడా ఇలాగే చేశాడు.

కాపరిగా పనిచేయడం అంత గొప్ప పనిగా ఉత్తేజ పరిచేదేమి కాదు. కఠినమైన మురికిలో చేసే పని. అజ్ఞానంతోను, నిస్సహాయ స్థితితోను, తమ్మునుతాము కాపాడుకోలేని స్థితిలో వున్న గొఱ్ఱెలను లేదా మేకలను కాయుట. అయితే ఇది ముఖ్యమైన యథార్థమైన పని. దావీదు, మోషే, రాహేలు, యాకోబు, ఏబేలు వీళ్లంత గొఱ్ఱెల కాపరులే. యేసు జన్మను గురించి మొదటిగా విన్నది గొఱ్ఱెల కాపరులే. గొఱ్ఱెల కాపరులు తమ ఒక్కొక్క గొఱ్ఱెను ఎరుగును, పేర్లు పెట్టి పిలుచును, ఆ గొఱ్ఱెలు తమ యజమాని స్వరాన్ని గుర్తుపట్టి స్పందిస్తాయి మంచి గొఱ్ఱెల కాపరి తన గొఱ్ఱెల పట్ల శ్రద్ధను కలిగి ఉంటాడు. అంకిత భావంతో పని చేస్తాడు. తన గొఱ్ఱె కొరకు ప్రాణం పెట్టడానికి కూడా వెనుకాడడు అందుకు మన పట్ల ఆయన ఎంత శ్రద్ధకలిగి ఉన్నాడో వివరించుటకు కాపరి వలె అని వివరిస్తున్నాడు. (23 కీర్తన), యేసు కూడా (యోహ 10:11-13).

గొఱ్ఱెల కాపరి అనే మాట పాస్టర్‌కు వాడబడినప్పటికీ, ఇతర విశ్వాసుల బాధ్యతను తీసుకున్న ప్రతి వ్యక్తి కూడా వాడబడింది. చిన్న విశ్వాసులు గుంపు మీద పెద్దగా వున్న వారెవరైనా కాపరే. తండ్రి కుటుంబానికి కాపరి, తల్లి తన బిడ్డలకు కాపరి.

గొఱ్ఱెలను కలిగియున్న యజమాని యొద్ద గొఱ్ఱెల కాపరులు పని చేస్తుండేవారు బైబిలు కాలంలో ఈ గొఱ్ఱెలు వారికి ఋణముగా ఇవ్వబడేవి. క్రైస్తవులుగా మన మందరము దేవునికే చెందిన వారము. తన కొరకు భూమ్మిద తన పని చేయుటకు, తన ప్రతినిధులుగా ఆయన కాపరులను నియమిస్తాడు, గొఱ్ఱెలు మనవి కావు ఆయనవే.

పాత నిబంధనలు, దేవుడు ఏదైనా ఒక పనిని చేయలనుకొన్నప్పుడు, తరుచుగా కాపరులను వాడుకునేవాడు. ఒక గొప్ప జాతిని ఏర్పాటు చేయాలనుకున్నప్పుడు, ఊరు నుండి అబ్రాహాము అనే గొఱ్ఱెల కాపరిని పిలిచాడు. ఇశ్రాయేలు గోత్రానికి జన్మ నివాలనుకున్నప్పుడు యాకోబు అనే గొఱ్ఱెల కాపరిని ఏర్పరచుకున్నాడు. ఐగుప్తులో వున్న తన ప్రజలను కాపాడాలనుకున్నప్పుడు, యూదులను ఐగుప్తు నుండి బయటకి నడిపించాలనుకున్నప్పుడు మోషే అనే గొఱ్ఱెల కాపరిని ఏర్పరచుకున్నాడు, రాజుగా ఒక వ్యక్తిని నియమించాలనుకున్నప్పుడు, బెత్లేహేము కొండలలో వుండే దావీదు అనే గొఱ్ఱెల కాపరిని ఏర్పరచుకున్నాడు.

అందుకే యేసు ఇశ్రాయేలీయలలో తనకున్న సంబంధం గురించి సాదృశ్య రూపకంగా వర్ణించాలనుకున్నప్పుడు “నేను గొఱ్ఱెల మంచి కాపరిని” (యోహా 10:11) అని చెప్పెను. ప్రజలు తేలికగా అర్థం చేసుకునేలా ఆ విధంగా వర్ణించాడు. హెబ్రీ 13:20లో “నేను గొఱ్ఱెల గొప్ప కాపరిని” అని, 1పేతురు 5:4లో “ప్రధాన కాపరిని” అని తన్నుతాను అభివర్ణించు కున్నాడు.

కాపరి దేవునిచే పిలువ బడినవాడు దేవుడు నిన్ను కాపరిగాను లేదా సంఘ నాయకునిగా ఉండుటకు పిలిచాడని ఏ విధంగా ఎరుగగలవు? ఆయన కొరకు నీవు పరిచర్య చేయాలని ఎన్నుకున్నాడు అని ఏ విధంగా నీవు తెలుసుకో గలవు? జీవితంలో మరియు పరిచర్యలో నీవు కష్టాలను ఎదుర్కోన్నప్పుడు ఆయన నిన్ను పిలిచాడా లేదా అనే అనుమానం కలుగుతుంది. మనం ఎలాంటి పరిస్థితులగుండా వెళ్లినప్పటికి మనం నమ్మకంగా ఉండుటకు ఆయన మనలను ఎంపిక చేసుకున్నాడు అని తెలుసు కోవడం చాలా ముఖ్యం. దేవుడు మొదట రక్షణ పొందుటకు పిలిచాడు (యోహా 6:44), తరువాత ఆయన మనలను సేవకొరకు పిలుస్తాడు (మత్త 9:9; అ.కా. 13:2, మార్కు 1:16, యిర్మీ 1:5; రోమా 1:1).

పరిచర్య కొరకైన పిలుపు విశ్వాసులు వారి విశ్వాసంలో ఎదుగుటకు సహాయపడుట ద్వారా దేవుని సేవించాలనే అంతరంగంలో కలిగే కోరికనే మనం పరిచర్య పిలుపుగా భావిస్తాము. కాపరి పనిచేసే వరం ఇతరులు ఆధ్యాత్మికంగా ఎదుగుటకు సహాయపడుటకు మనకు సామర్ధ్యాన్నిస్తుంది.

నా చిన్న తనంలోనే దేవుడు అలాంటి కోరికను నా హృదయంలో ఉంచాడని నాకు గుర్తుంది. డబ్బు సంపాదించాలని, ఏదో ఒక వృత్తిని చేపట్టాలని నేను ఆశించలేదు, ఇతరును సేవించుట ద్వారా దేవుని సేవించాలని కోరుకున్నాను. నేను కాపరిగా పని చేయక ఖాళీగా ఉన్నప్పుడు, ఒక ఉద్దేశం లేని విధంగా, రిక్తునిగా అనిపిస్తుంది. 1కొరింధీ 9:16లో పౌలు ఈ విధంగా వర్ణించాడు “అయ్యో నేను సువార్తను ప్రకటింపక పోయిన యెడల నాకు శ్రమ” నాకు తెలిసినంత వరుకు సేవచేయడమే నా ఏకైక విధి. అయితే కొంత మందికి తమ బిల్లులను చెల్లించుటకు పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేయాల్సి ఉంటుంది. అయితే వారిలోకూడా ఇతరులకు సేవ చేయాలనే కోరిక ఉంటుంది. ఎలాగు, ఎవరికి చేయాలో అని ఆలోచిస్తూ ఉంటారు.

దేవుడు ఒక వ్యక్తిలో పరిచర్య చేయాలనే కోరికను ఉంచినప్పుడు, ఇతరులు ఆ విషయాన్ని గమనిస్తారు అప్పుడు పరిచర్య చేసే అవకాశాలు పుట్టుకొస్తాయి ప్రజలు సలహాలకోసం, సమాచారం లేదా నడిపింపుకోసం వస్తారు. ఏదో ఒక విధంగా బోధించమనో, నడిపించమనో నిన్ను కోరుతారు. శ్రద్ధచూపే కాపరిని గొఱ్ఱెలు గుర్తిస్తాయి, అలాగే దేవుని గొఱ్ఱెల విషయంలో కూడా ఇది వాస్తవము!

గుర్తించుకొనుము, ఆయనను సేవించగలవారి కోసం ఇతరులు దేవుడు ఎదురు చూస్తున్నాడు. ఆధ్యాత్మికంగా ఎదుగునట్లు నడిపించేవారి కోసం వ్యక్తి సామర్థ్యత, నైపుణ్యం ఏదైనా, ఆయన కోరిన విధంగా చేయుటకు కావలసిన వరాలను, వివేకాన్ని ఆయన ఇస్తాడు. ఆయన అర్హతను ఎంపిక చేసుకోడు, ఎంపిక చేశాక అర్హులుగా చేస్తాడు.

గుర్తించుకొనుము, దేవుడు నిన్ను పిలిచినప్పుడు, ఆయన ప్రేమించు వారిని నీవు ప్రేమించమని పిలుపునిస్తాడు. మనం చర్చ్ భవనంలోనికి పిలువబడలేదా, చర్చ్‌ని చేసే ప్రజలకోసం పిలువబడ్డాము, ఒక విశ్వాసుల గుంపు కోసం నీ హృదయంలో ప్రేమను నిలిపినప్పుడు, వారి ని నీవు నడిపించాలని దేవుడు పిలిచాడని గుర్తించాలి. ఆయన ప్రజల ను ప్రేమిస్తున్నడు అలాంటి ప్రేమలో వారిని ప్రేమించునట్లు మనలో అలాంటి ప్రేమను ఉంచుతాడు. నీవు నడిపించే ప్రజలపట్ల ప్రేమ లేకపోతే, వారికి సేవ చేయడం కష్టం. భార్యభర్తల మధ్య ప్రేమ లేకపోతే దాంపత్యం సరిగ్గా కొనసాగలేము నీవు సేవచేసే ప్రజల పట్ల ప్రేమను ఇవ్వమని దేవుని అడుగుము. ఒక మంచి గొఱ్ఱెల కాపరి తన గొఱ్ఱెలను ప్రేమించును, మంచి పాస్టరు తన ప్రజలను ప్రేమించును.

దేవుడు నిన్ను పరిచర్య కోసం పిలుస్తుంటే నీవు లోబడేలా చూసుకొనుము అనేక మంది పాస్టర్లు పిలువబడ్డారు గాని ఆ పిలుపునకు స్పందన కరువైయింది. తరువాత జీవితంలో దానికోసం విచారిస్తుఉంటారు. వారు దేవునికి 'రాను' అని చెప్పరు కాని వాయిదా వేస్తారు ఆ రోజు తిరిగి ఎప్పుడు రాదు. ఆయన గొఱ్ఱెలను కాయమని చెప్పే పిలుపు సూచనకాదు లేదా ఐచ్ఛికం కాదు ఇది ఆజ్ఞ (లూకా 7:14; అ.కా. 20:20; 1పేతురు 5:2).

***అన్వయపు ప్రశ్నలు :*** పాస్టరుగా పని చేయుటకు పిలువబడిన సమయాన్ని నీవు గుర్తు చేసుకోగలవా? నీ విషయంలో కాపరిగా ఉండుట ఆయన

చిత్తమని నీవు ఎలాగు తెలుసుకోగలవు? నీవు పాస్టరుగా ఉండుట ఏలాగు అని సందేహించిన సమయాలు ఉన్నావా? ఎందుకు? వారి పిలుపును సందేహించిన కాపరులకు నీవు ఏమని చెబుతావు? ఒక కాపరిగా ఆయనను సేవించుటకు దేవుడిచ్చిన అవకాశానికై ఆయనకు కృతాజ్ఞతలు తెలియజేయుటకు కొంత సమయాన్ని తీసుకొనుము. నమ్మకంగా ఆయనను సేవించుటకు పున:ప్రతిష్ట చేసుకొనుము.

**కాపరి ప్రతిష్టితుడు :** ఆదిమ సంఘంలో స్థానిక సంఘాలలో కాపరులుగా గుర్తించబడిన వారిని ప్రతిష్టించారు పౌలు, బర్నాబాలు వారి జీవితంలో దేవుని పిలుపును గుర్తించి ప్రత్యేకమైన కార్యక్రమం ద్వారా ప్రత్యేకించబడ్డారు (అ.కా. 13:3). తిమోతి విషయంలో కూడా ఇదే జరిగింది 1తిమో 4:14; 2తిమో 1:6). పరిచారికులపై చేతులుంచడం ద్వారా ప్రతిష్టించారు ప్రార్థన చేయుటకు ప్రత్యేకించబడిరి (అ.కా. 6:6). ప్రతిష్టింపబడిన వారికోసం ప్రతిష్టించేవారు ప్రార్థన చేయాలి. వారు సత్యాలనుండి తొలగితే బాధ్యుల ను చేయాలి. ప్రతిషించబడిన వ్యక్తి ఎప్పుడైన ప్రతిషించి వారి యొద్దకు వెళ్లి సలహా సంప్రదింపులు చేయాలి. క్రొత్త వారిని ప్రతిష్టింప వారిని తిమోతికి పౌలు హెచ్చరించాడు ఎందుకంటే వారిలో గర్వం, పాపం చోటు చేసుకోకుండా నిమిత్తము (1తిమో 5:22).

ప్రతిష్ట కార్యక్రమాన్ని కచ్చితంగా ఏలాగు జరిగించాలో బైబిలు చెప్పడం లేదు. ప్రతిషింపబడే వ్యక్తి మీద పెద్దలు చేతులుంచి ప్రతిష్టిత ప్రార్థన చేసేవారు. ఆ విధంగా ప్రతిష్ట కార్యక్రమం జరిగేది.

ఈ రోజుల్లో కొందరు కాపరులు మరియు సంఘ పెద్దలు కలిసి ప్రతిష్ట కార్యక్రమాన్ని జరిగిస్తారు. అతని పిలుపును గురించి, అతని జీవితం గురించి, బైబిలు లేఖనమును పరిక్షించి తరువాత ప్రతిష్ట చేస్తారు. సంఘ విశ్వాసుల సమక్షంలో ప్రతిష్టిత కార్యక్రమం జరుపబడును.

**కాపరి జీవితాంతం వరకు కాపరి :** ఒక వ్యక్తి ఇతరుల కోసం కాపరిగా మారి నప్పుడు సంఘ పురుషుడైన, స్త్రీ యైన, పిల్లలైనా అది జీవితాంతం సేవచేసే పిలుపు అన్ని వేళలో సంఘంలో కాపరిగా పనిచేసే పాత్ర కాకపోవచ్చును గాని పదవీ విరమణ తరువాత కూడా వారికి ఓపిక ఉన్నంత వరకు ఆరోగ్యము సహకరించినంత వరకు వారికున్న వరాన్ని, పిలుపును కొనసాగిస్తునే ఉండాలి.

కాపరిగా ఉండుట కేవలం నియమిత కాలం ఉద్యోగం కాదు. జీవితాంతం వరకు చేయాల్సిన పరిచర్య.

తన సంఘాన్ని నడిపించే, పోషించే సామార్థ్యం తగ్గిపోయిన వేళ, తప్పుకొని యువకునికి అవకాశం ఇవ్వాలి. నేను డెబ్బై ఏండ్లు వయస్సు వరుకు సుమారు 35 సంవత్సరాల పాటు కాపరిగా పనిచేశాను. నాలో శక్తి సన్నగిల్లినప్పుడు తప్పుకున్నాను. నాతో కలిసి పనిచేయుట ఒక యువ కాపరిని దేవుడు పంపించాడు, అతనికి బాధ్యతలను అప్పగించి నేను తప్పుకున్నాను ఇప్పటికి నేను పరిచర్య చేస్తూనే ఉన్నాను గాని యవ్వన ప్రాయంలో చేసినంత చేయలేకపోవుచున్నాను. నేను ఏ కారణంలో బాగా పరిచర్య చేయగలనో ఆ రంగంలోనే నా వరాలను వాడుతున్నాను. నా పరిచర్య నాణ్యమైనది ఉండేందుకే చూస్తాను గాని రాశి పరంగా కాదు.

శక్తి సన్నగిల్లునప్పుడు కూడా కాపరిగా పనిచేయాలనుకోవడం మంచిది కాదు. ప్రతి సంఘం తనను నడిపించుటకు, పోషించుటకు శ్రేష్టమైన కాపరి కావలను కోవడం సహజం. పదవీ విరమణ వలన ఆ కాపరి ఎక్కువ సమయం తన కుటుంబంతో స్నేహితులతో ఎక్కువ సమయాన్ని గడపగలడు. మన జీవిత కాలం పాటు మన శాయశక్తుల దేవుని సేవించవలెను. అయితే వయస్సు మీద పడుతున్నకొద్ది మన శక్తి సన్నగిల్లుతుంది.

**కాపరి తనం ఆధిక్యత :** గొఱ్ఱెలను, మేకలను కాయడం అంత తేలికైన పనికాదు గాని కాపరిగా పనిచేయడం తేలికే! ఒక వేళ దేవుడు నిన్ను పాస్టర్‌గా ఉండుటకు పిలిస్తే రాజుగా ఉండేందుకు నిన్ను నీవు తగ్గించుకోవద్దు అనే సామెత ఉంది. దేవుని ప్రజలను కాయడం ఎంతో గొప్ప ఆధిక్యత మరియు ఘనత (1తిమో 3:1)

**కాపరి వరం కల్గినవాడు :** మంచి కాపరిగా ఉండాలంటే కేవలం దేవుడిచ్చిన అభిలాష మాత్రమే కాదు, ఆ విధిని నిర్వర్తించుటకు నైపుణ్యత, సామార్థ్యం అవసరం, దేవుడు ఒకపని చేయుటకు ఒకరిని పిలిచినప్పుడు, అతన్ని సన్నద్ధాం చేస్తాడు. మనలను దేవుడు గొఱ్ఱెలను నడిపించుటకు పిలిస్తే, ఆయన మనలను కాపరి నైపుణ్యతలో, నాయకత్వంలో శిక్షణ ఇచ్చి వాడుకుంటాడు.

రక్షణ సమయంలో దేవుడు మనకు అనేక ఆశీర్వాదములు మరియు ఆధిక్యతలను ఇస్తాడు. అందులో ఆయనను సేవించుటకు అవసరమైన

విశేషమైన కృపావరాలు (1కొరింథీ 12:1-31). ఆయన బిడ్డల పట్ల శ్రద్ధ చూపుటకు అవసరమైన నైపుణ్యతలు మరియు వివేకాన్ని కల్గించుటకు పరిశుద్ధాత్మడు వాడాకునే పరికరాలు ఈ కృపావరాలు. ప్రతి విశ్వాసి విశిష్టమైన కృపావరాలను కల్గిఉంటాడు (1కొరింథీ 12:12-27). వీటిలో సువార్తీకణ, బైబిలును బోధించడం, ఇతరులకు సహాయపడడం, పరిపాలన మరియు క్రైస్తవ జీవితంతో ఇతరులకు సహాయపడే విధీ విధానాలు (రోమా 12:6-8; 1కొరింథీ 12:4-11; 1కొరింథీ 12:28, ఎఫెసీ 4:11). కృపావరాలు తలాంతులు కావు.

కేవలం విశ్వాసులకు మాత్రమే కృపావరాలు ఉంటాయి. ఈ వరాలు మన సంతోషం కోసం కావు ఇతరులకు పరిచర్య చేయుటకు, క్రీస్తు శరీరాన్ని కట్టుటకు (ఎఫె 4:11-12). ప్రతి విశ్వాసి మరో విశ్వాసికి భిన్నంగా అనేక రకమైన కృపావరాలను కలిగి ఉంటారు (రోమా 12:6-8). దురదృష్టం ఏమిటంటే క్రైస్తవులందురు వారి కృపా వరాలను అభివృద్ధి చేసుకోరు, వాడుకోలేరు. ఇలాంటి నిర్లక్ష్యం ఉన్నప్పుడు మొత్తం విశ్వాసుల శరీరం నష్టపోతుంది.

కాపరులుగా ఉండుటకు, పోషించుటకు శ్రద్ధచూపుటకు కాపరి వరం ఇవ్వబడుతుంది (అ.కా. 20:28; యిర్మీ 3:15: 1పేతురు 5:1-40). వారి విశ్వాసంలో ఎదుగునట్లు దేవుని ప్రజలను నడిపించుటకు సామర్థ్యాన్ని మరియు ఆశను కల్గించేవి ఇతరులలో ఇమిడి ఉంటాయి. పెద్దలకు, చిన్న పిల్లలకు పరిచర్య చేసేవారు, ఇతరులకు శిష్యత్వంతో శిక్షణ ఇచ్చేవారు, సలహాలిచ్చే వారు ఇతరులను విశ్వాసంలో నడిపించే వారు వీరందరు కాపరి వరం కలిగి ఉండవచ్చును. స్త్రీలు ఇతర స్త్రీలకు చిన్న పిల్లలకు పరిచర్య చేయవచ్చును. యవ్వనస్థులు ఇతర యవ్వనస్తులకు సేవచేయవచ్చును. ప్రతి సంఘానికి కాపరి పరిచర్య చేయగల్గిన వారు అనేకులు ఉండడం అవసరం. అలాకాకపోతే, బాధ్యత అంత ఒక్కని మీదే పడుతుంది. సర్వం ఒక్క పాస్టరే చేయలేడు. భారం పంచుకునే వారు కావాలి (ఎఫె 4:11-12).

అయితే సాధారణంగా ఒక వ్యక్తి పాస్టర్ పాత్రను పోషిస్తాడు. ఆయనే సంఘానికి మార్గనిర్దేషకత్వము చేస్తాడు. కొన్నిసార్లు ఇద్దరు కలిసి ఒక జట్టుగా బాధ్యతలను పంచుకొని నెరవేర్చగలరు, ఇతరులు సహాయపడువారుగా, సహాయపాస్టర్లుగా పని చేయవచ్చును. నాయకత్వపు చర్యలను పంచుకోవాలి.

విశేషంగా పెద్ద సంఘమైతే, అంతిమ బాధ్యత ఎప్పుడు అధికారికంగా పాస్టర్‌గా వ్యవహరిస్తున్నా వ్యక్తిదే.

***అన్వయపు ప్రశ్నలు :*** నీకు దేవుడు ఎలాంటి కృపావరాలను ఇచ్చాడు నిర్థిష్టంగా (వ్రాయము) ఏ రంగాలలో నీవు బలంగా ఉన్నావు పరిచర్యలో ఏ రంగాలలో నీవు బలహీనంగా ఉన్నావు నీకివ్వబడిన వరాలను అభివృద్ధి చేసుకొనుటకు నీవు ఏమి చేస్తున్నావు.

## స్త్రీలు కాపరులుగా ఉండవచ్చునా?

అనేక మంది స్త్రీలలో కూడా కాపరి వరం ఉన్నది, వారు సంఘంలో ఎంతో ప్రాముఖ్యమైన పాత్రను పోషించగలరు. ఇతర స్త్రీలకు, పిల్లలకు పరిచర్య చేయవచ్చును తీతు 2:3-5 వారు పురుషులకు సలహా ఇవ్వవచ్చును గాని పురుషుల మీద నాయకత్వం చెలాయించకూడదు. (1తిమో 2:9-14) సంఘంలో అంతిమ అధ్యాత్మికత అధికారం పురుషులదే స్త్రీలు బోధింపవచ్చును (తీతు 2:3; అ.కా. 18:25-26) అనేక రీతులుగా పరిచర్యలో పాల్గొనవచ్చును గాని పురుషుల మీద అధికారం చెలాయించకూడదు.

**కాపరి పని ఎంతో కఠినమైనది :** కాపరి పని ఎంతో పద్ధతితో కూడినది. కొన్ని సార్లు నిరుత్సహకరంగాను, చప్పగాను అనిపించవచ్చును. కొన్నిసార్లు ఎంతో ఉత్తేజ పరిచే విధంగాను లేదా అపాయకరంగాను ఉండవచ్చును. కొన్ని భాగాలలో ఆస్వాదించేదిగా ఉంటుంది. మరి కొన్ని విషయాలు ఇబ్బందికరంగా ఉంటుంది. దేవుడు కాపరి తన విశ్వాసాన్ని పరీక్షించుకోవాలని, మనలను పరీక్షించడానికి, మన విశ్వాసాన్ని అధికం చేయుటకు దేవుడు కాపరి పరిచర్యను వాడుకుంటాడు. మనలో పరిపక్వత కలిగించుటకు ఆయన ఇతరులను వాడుకుంటాడు. యేసువలె ఎదుగుటకు, మారటకు మనలను భద్రత వలయాల్లోంచి బయటికి లాగుతాడు. అది మన జీవితంలో ఆయన ఉద్దేశము (ఫిలి 1:5-6).

***అన్వయపు ప్రశ్నలు :*** విమర్శకు నీవు ఎలా స్పందిస్తావు? విమర్శకు గురైనప్పుడు కృపా సహితంగా స్పందించుటకు ఎప్పుడు కష్టమౌతుంది? నీ జీవితాలో వారి అన్న మాటలను బట్టి, చేసిన దాని బట్టి క్షమించుటకు ఎవరైనా ఉన్నారా? కాపరి క్రీస్తువలె ఉండాలి. దావీదు గొఱ్ఱెల కాపరిగా ఉన్నప్పుడు, తన గొఱ్ఱెలను కాపాడుకునే దశలో సింహాన్ని, ఎలుగుబంటిని చంపాడు

(1సమూ 17:34–36). గోల్యాతును చంపుటకు దావీదును సిద్ధపరచుటకు దేవుడు ఆ విధంగా వాడుకున్నాడు (1సమూ 17:1–54). దేవుని బలముతో, పోరాడుటకు నేర్చుకున్నడు, దేవుని మహిమకోసం. మనం విశ్వాసంలో ఎదుర్కోవటం గాని ఆయన ప్రజల కాపరులముగా మనం ఎదుర్కొన్నాడు. ఆయన యొద్దకు సహాయం కోసం వెళ్ళుటకు మనకు సాధ్యముకాని పరిస్థితులును మనకు సంభవించునట్లు అనుమతిస్తాడు. పరిస్థితులు కష్టతరంగా ఉన్నప్పుడు. దేవుని ప్రజలను మనం నడిపించలేము అని అనిపించినప్పుడు, దేవుడు మనలను ఎంపిక చేసి పిలిచాడని గుర్తుంచుకోవాలి. మనం ఆయన మీదే ఆధారపడాల్సి ఉంది. దేవుడు మనలో, మనమీద పనిచేస్తున్నాడు. ఆయన మన ద్వారా పనిచేస్తుండాగా మనం ఎదుగుతాము, ఇతరలను ఎదిగేలా మనం సహాయం చేస్తున్నప్పుడు. (ఫిలి 1:6). ఆయన ఉద్దేశం మనలను యేసువలె మార్చాలనే.

**కాపరి నమ్మకమైన వాడై ఉండాలి :** దేవుని కోసం జీవించడం కష్టమే యెషయాను, యిర్మీయాను, బాప్తిస్మమిచ్చే యోహానును అడగండి, కొన్ని సార్లు మన మాటలు, సాక్ష్యము ఎలాంటి ప్రభావాన్ని చూపడం లేదనిపిస్తుంది. ఫలితాలు శూన్యం. అయితే తరచుగా విత్తనాలు నాటబడతాయి, సంవత్సరం దాటితేనే గాని ఫలితం రాదు. అయినా నమ్మకంగా ఉండుము. సాతాను తరచుగా వాడే ఆయుధం– నిరుత్సహం, అది నిరంతరం మనం వెన్నంటే ఉంటుంది. దేవుడు తన మహా కృపచేత, మనం పరిచర్య చేసే వారి జీవితాలలో మార్పును చూసేలా చేస్తాడు. అది ఎంతో గొప్పది. మనం చేసే పరిచర్యను అర్థంచేసుకునే వారెవ్వరు లేరనిపిస్తుంది. జీవిత భాగస్వామి తప్ప, వారి ఇబ్బందులు వారివి. గుర్తుంచుకొనుము, దేవుడు నీ కృషిని తప్పక పరిగణలోకి తీసుకుంటాడు. నీవు అన్ని వేళలా విజయం సాధించలేక పోయినప్పటికీ, మనం చేస్తున్నది నమ్మకంగా చేసి ఫలితాలను ఆయనకే వదిలిపెట్టాలని దేవుడు కోరుతున్నాడు, మనష్యుల జీవితాలను, హృదయాలను మార్చేపని ఆయనది మనది కాదు, మనం నమ్మకంగా సేవించాలి, పరిచర్య చేయాలి. ఆయన మన నమ్మకత్వాన్నే చూస్తున్నాడు. ఆయనను సేవించుటకు మన శాయశక్తుల మనం పరిచర్య చేస్తున్నప్పుడు ఆయన మనలను బట్టి ఎంతో ఆశ్చర్య చకితుడౌతాడు. మనం పుట్టించిన ఫలితాలను బట్టి మన పనిని దేవుడు అంచనా వేయాడు. మన సేవ ఎంతో నమ్మకంగా జరిగించామో దానిని బట్టి,

పది తలాంతులు గలవానితో సమానంగా రెండు తలాంతులు గలవాడు కూడా "భళా నమ్మకమైన మంచి దాసుడా" అనే బిరుదును పొందాడు (మత్త 25:23). పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పుడు ఎవరైనా దేవుని సేవించగలరు గాని ఫలితాలు కనబడనప్పటకీ, నమ్మకంగా దేవుని సేవించువారిని బట్టి ఆయన ఎంతో సంతోషిస్తాడు. రోజు చదువుకునే విధంగా ఈ మాటలను ఒక పేపరు మీద వ్రాసి గోడకు అంటించుము దేవుడు నా నమ్మకత్వాన్ని బట్టి నా పనికి విలువ కడతాడు, కాబట్టి  నీ శాయశక్తుల పని చేయుము ఫలితాన్ని దేవునికి వదిలివేయుము.

**కాపరి ప్రతిఫలం పొందుకుంటాడు :** నమ్మకంగా పరిచర్య చేయువారిని ఆశీర్వదించి ప్రతిఫలమిస్తానని దేవుడు చెబుతున్నాడు (లూకా 12:37). "భాళ నమ్మకమైన మంచి దాసుడా" అని చెప్పించు కోవాలని మనందరికి ఆశ (మత్త 25:21-23). మన జీవిత చరమాంకంలో మనమందరం పౌలుతో పాటు చెప్పగలిగాలి 2 తిమో 4:7-8 మంచి పోరాటము పోరాడితిని, నా పరుగు కడముట్టించితిని, విశ్వాసము కాపాడు కొంటిని. తన ప్రజలకు మంచి సేవలనందించిన కాపరులకు కిరీటాన్ని ధరింపజేయ పోవుచున్నాను (1పేతురు 5:2-4). దేవుని ప్రజలకు కాపరిగా ఉండుట ఎంతో గొప్ప ఆధిక్యత. ఆయన ఈ జీవితాలను మనలను ఆశీర్వదిస్తాడు మరియు నిత్యత్వంలో ప్రతిఫలాన్నిస్తాడు.

***అన్వయపు ప్రశ్నలు :*** నీ పరిచర్య ఫలాన్ని బట్టి నీ ప్రభావాన్ని లెక్కిస్తున్నావా? బయటికి కన్పించే దానిని బట్టి నీవు నిరుత్సహ పడుచున్నావా? కనిపించే ఫలితాలను బట్టికాక నీ నమ్మకత్వాన్ని బట్టి వెలకట్టే దేవునికి వందనాలు. గుర్తుంచుకొనుము నీకంటే ముందున్న వారు, వారి నమ్మకమైన సేవ నిన్ను ప్రభావితం చేసిన బదులుగా వారికి ధన్యవాదాలు చెబితే వారు ఎంతో సంతోషిస్తారు కనిపించే ఫలితాలు లేకున్న నమ్మకంగా సేవ చేయుటకు పున:సమర్పణ చేసుకొనుము.

**బి) గొఱ్ఱెలను కాపాడుటకు విధి :**

సంరక్షణనిగా కాపరి కాపరి ముఖ్యమైన బాధ్యతలలో ఒకటి తన గొఱ్ఱెలను సంరక్షించుట. గొఱ్ఱెలు తమను తాము కాపాడుకోలేవు గనుక వాటికవే పోరాడలేవు అలాగే పారిపోయి తప్పించుకోలేవు. వాటిని కాపాడుటకు ఎవరైన ఒకరు కావాల్సి ఉంది. దావీదు గొఱ్ఱెలను సింహాలు, ఎలుగుబంట్లు నుండి కాపాడుకోవలసి వచ్చింది. (1సమూ 17:34-36)

క్రైస్తవులముగా, మనమందరము గొఱ్ఱెలవలె ఉన్నాము (యెష 53:6) మన కందరికి కాపరి అవసరం, యేసు క్రీస్తు మన కాపరి (కీర్త 23). కాపరివలే ఆయన మన అవసరాలను తీర్చుతాడు (1వ). జీవించి పోషణ నిచ్చి విశ్రాంతి లోనికి నడిపిస్తాడు (2) ఆయన గొఱ్ఱెలు సమాధానంలో ఉంటాయి ఎందుకంటే ఆయన వాటిపట్ల శ్రద్ధచూపిస్తాడు (3) ఆయన పరిశుద్ధ జీవితం జీవించుటకు సామర్థ్యాన్నిస్తాడు (35) మరణం దగ్గర పడినప్పుడు ఆదరిస్తాడు, క్రమశిక్షణలో పెడతాడు (45). మన కాపరిగా వ్యతిరేకత మీద (5వ). ఆయన మనలను ఆశీర్వదిస్తాడు (5) జీవితాన్ని ధైర్యంగా ఎదుర్కోనేలా చేస్తాడు. రాబోయే జీవితానికి నిరీక్షణ కలుగ జేస్తాడు. (6వ) గొఱ్ఱెగా కాపరిలో మనకు కావలసింది అదే. వారి కోసం సమర్పణగల గొఱ్ఱెల కాపరిగా దేవుడు మన ద్వారా పనిచేస్తాడు.

దేవుడు సంఘాలుగా గొఱ్ఱెలను విడగొడతాడు, ప్రతి గుంపు మీద కాపరిని నియమిస్తాడు. తన గొఱ్ఱెలను కాయుటకు దేవుడు తాను నియమించిన కాపరి ద్వారా పనిచేస్తాడు. అపాయాల నుండి, తోడేళ్ళ నుండి, సింహాల నుండి, దొంగల నుండి సంరక్షణ కావాలి (1పేతు 5:8).

క్రైస్తవులకు సాతాను నుండి, అపవిత్రాత్మల నుండి సంరక్షణ కావాలి. కాపరికి ఆధ్యాత్మిక పోరాటం పట్ల మంచి అవగాహన కలిగి ఉండాలి. వాటి మీద ఏ విధంగా విజయం సాధించాలో తెలుసుకొని ఉండాలి. వారి స్వంత జీవితాలలో సంఘ జీవితాలలో ఆధ్యాత్మిక పోరాటాన్ని ఏ విధంగా చేయాలో వారు తెలుసుకొని ఉండాలి. వారు కూడా విజయం సాధించేలా ఈ విషయాల ను సంఘానికి కూడా బోధించాలి. వారి పరిచర్యలో అవసరమైనప్పుడెల్లా వారు ఈ పరికరాలను వాడుకోవాలి. (మరింత సమాచారం కోసం జెర్రీ స్మోయర్ గారు రచించిన **ఆధ్యాత్మిక పోరాటం** అనే గ్రంథాన్ని చదవండి).

క్రైస్తవులకు కూడా అబద్ధ బోధకుల నుండి సంరక్షణ కావాలి. అబద్ధ బోధకులను యేసు గొఱ్ఱెతోలును కప్పుకున్న తోడెళ్ళు అని పిలిచాడు (మత్త 7:15; గలతి 1:6-10). వారు క్రైస్తవులమే అని సత్యమును బోధిస్తున్నాము అని అనుకుంటారు. గాని వాస్తవానికి వారు క్రైస్తవులను మోసంచేస్తున్నారు. వారిని వారు పాపం లోనికి, తప్పుడు మార్గంలోనికి నడిపిస్తున్నారు. వారి నుండి తన గొఱ్ఱెలను కాపాడుటకు దేవుడు కాపరులను వాడుకుంటాడు.

అంతేకాక వారి స్వంత తప్పుడు అభిప్రాయాల నుండి, పాపం నుండి కూడా కాపరి సంరక్షిస్తాడు. గొఱ్ఱెలు మౌనంగా ఉండి, గుంపు నుండి తప్పిపోయే ప్రమాదం ఉంది. క్రైస్తవులు కూడా దేవుని నుండి దూరంగా వెళ్ళిపోయే ప్రమాదం వుంది. వారిని కనిపెట్టుకొని చూసేవారు లేకపోతే సత్యం నుండి తొలగిపోతారు. కాపరుల ముఖ్యమైన పనిలో ఇది ఒక్కటి.

**పర్యవేక్షకునిగా సంరక్షకుడు :** దేవుని ప్రజలను నడిపించే వారిని “కాపరి” లేదా “పాస్టర్” అనే పేరులతోనే కాక బైబిలులో అనేక పదజాలములతో పిలువడం జరిగింది వాటిని అర్థం చేసుకోవడం ద్వారా మన బాధ్యతలేమిటో, దేవుడు కాపరుల నుండి ఏమి ఆశిస్తున్నాడో గ్రహించ గలము. 1తిమో 3:1 – “ఎవరైన అధ్యక్ష పదవి ఆశించినయెడల అట్టివాడు గొప్ప పనిని ఆపేక్షించుచున్నాడను మాట నమ్మదగినది.” అధ్యక్షుడు అనే మాటను అన్యులు ఎక్కువగా వాడతారు దాన్నిర్థం ఒక గుంపు నాయకుడు కొన్ని సార్లు ఈ పదాన్ని “బిషప్” అని కూడా సంబోధిస్తారు. అయితే ఇది కూడా పాస్టర్‌నే సూచిస్తుంది (అ.కా. 20:20). ఇంకో పాస్టర్ మీద పాస్టర్‌గా ఉండు వారిని బిషప్ అని ఎక్కడ బైబిలు పిలువలేదు. పాస్టర్‌గా పిలువబడిన ప్రతి వ్యక్తికూడా “బిషప్”

అధ్యక్షుడైన వాడు తన మందను జాగ్రత్తగా కాపాడాలి (అ.కా. 20:28). రాత్రి సమయమున పట్టణాన్ని కాపాడే కాపలా కాయువానిని బిషప్ అని పిలుస్తారు. విశ్వాసులను జాగ్రత్తగా కాయువానిని బిషప్ అంటారు. వారి సంరక్షకుడు ఆయన.

అధ్యక్షులుగా ఉన్నవారు గొఱ్ఱెలను సాతాను నుండి కాపాడుతారు (1పేతు 5:8–10; ఎఫె 2:2–3; 6:11–18). ఆధ్యాత్మిక పోరాటం అతనికి బాగా తెలుసు సాతాను నుండి, దయ్యముల నుండి ప్రజలను ఏ విధంగా కాపాడాలో బాగుగా ఎరుగును (మరింత సమాచారం కోసం **ఆధ్యాత్మిక పోరాటం** అనే చేతి పుస్తకాన్ని జెర్రిస్మోయర్ గారు వ్రాశారు దానిని చదవండి.

అధ్యక్షుడైన వాడు తన మందను అబద్ధ బోధకులనుండి కాపాడుతాడు (మత్త 7:15; గలతీ 1:6–10; అ.కా.20:28–30). బైబిలు సత్యాలను చక్కగా ఎరిగిన వాడై ఉండాలి అప్పుడే గొఱ్ఱె చర్మం ధరించిన తోడేళ్ల అబద్ధాలను గుర్తించి ఎదిరించగలడు. ఆ విధంగా శత్రువు కుట్రలను భగ్నం చేయగలడు.

అధ్యక్షుడైన వాడు దేవుని మందను వారి నుండి కుడా కాపాడుతాడు. పాపాన్ని ఎత్తి చూపి దేవుని సత్యాన్ని ప్రకటిస్తాడు. పాపం నుండి కాపాడుటకు దేవుని వాక్యాన్ని వారికి బోధిస్తాడు, సరిదిద్దుతాడు, గద్దిస్తాడు, పాపంలో పట్టుబడిన వారిని మారుమనస్సుకు ప్రోత్సాహిస్తాడు. ఇవి కాపరి ముఖ్యమైన విధులు.

అధ్యక్షుని గురించి వాడబడిన మరో పదం – గృహనిర్వాహకుడు (1కొరి 4:1). "ఐకోనోమోన్" అనే గ్రీకు పదానికి అర్థం గృహనిర్వహకత్వము. కాపరి గృహ నిర్వహకుడు అని పౌలు సంబోధిస్తున్నాడు (1కొరి 4:1) పాస్టర్ గృహానిర్యహకత్వం సంఘం పట్ల వ్యవహరిస్తాడు (1తిమో 3:15) దేవుడే సంఘానికి యజమాని, సంఘంలోని విశ్వాసులు దేవుని ఇంటి సభ్యులు (గలతీ 6:10).

***అన్వయపు ప్రశ్నలు :*** సాతాను అబద్ధాలను, అబద్ధ బోధనలను మోసపోకుండా ఉండేందుకు నీకు బైబిలు జ్ఞానం ఉందా? బైబిలును నిరంతరం అధ్యయనం చేస్తున్నావా? నీకును, నీ పరిచర్యకు విరోధంగా సాతాను అతని అనుచరులు ఏ విధంగా పని చేస్తున్నారో ఎరుగుతుంది వారు దాఢి చేసినప్పుడు విజయం సాధించేందుకు ఏమి చేయాలో నీకు తెలుసా? బయట, లోపలి పాపము నుండి నీ పరిచర్యలో ఉన్నవారిని కాపాడుటకు నీవు కృషి చేస్తున్నావా?

**సంఘ క్రమ శిక్షణ :** దేవుడు పరిశుద్ధుడు, ఆయన సంఘం కూడా పరిశుద్ధంగా ఉండాలని కోరుతున్నాడు (1పేతు 1:16). సహవాసంలో ఉన్న వారి జీవితంలోకి పాపాన్ని తీసుకొని రావాలని సాతాను ప్రయత్నం చేస్తున్నాడు. ఒక్కరిని మాత్రమే ప్రభావితం చేయక సంఘం మొత్తాన్ని ప్రభావితం చేస్తుంది (1కొరి 11:30). వారి పాపాన్ని బట్టి దేవుడే అననీయ సప్పీరాలను క్రమశిక్షణలో పెట్టాడు (అ.కా. 5:1–11). పాపం యొక్క తీవ్రతను చూపించుటకు, దారి తప్పకుండా ఇతరులను సంరక్షించుటకు, పాపంలో వున్న వారిని హెచ్చరించాలని దేవుడు మనలను ఆజ్ఞా పించాడు. వారు పశ్చాత్తాప పడకుంటే సంఘ నాయకుల యొద్దకు వారిని తీసుకొని పోవాలి. అక్కడ కూడా వారు వినక పోతే మొత్తం సంఘం ఎదుటకు వారిని తీసుకొని రావాలి. అవసరమైతే సంఘం నుండి బహిష్కరించాలి (మత్త 18:15–17). కొరింథీ సంఘంలో పాపంలో జీవిస్తున్న వ్యక్తిని సహవాసం

నుండి తొలగించమన్నప్పుడు ఈ సూత్రాన్నే వాడాడు పౌలు (1కొరి 5:5). బహుగా ఆ వ్యక్తి పశ్చాత్తాపపడి నేర్చుకుని ఉంటాడు (2కొరి 2:5-11).

సంఘ రాజ్యాంగంలో ఇలాంటి విషయాలపట్ల ఏ విధంగా వ్యవహరించాలి క్షుణ్ణంగా వివరించాలి. అందరికి తెలియ చేయాలి. అవసరమైనప్పుడు వాడుకునే విధంగా స్థిరపరచాలి. ఈ విషయాలను గట్టిగా చేపట్టకపోతే, మరిన్ని సమస్యలు ఉత్పన్నమౌతాయి. అయితే ప్రేమ పూర్వకంగా చేయాలి. ప్రార్థనా పూర్వకంగా వ్యవహరించాలి. అందుకు దయ, వివేకము, ధైర్యము అవసరమౌతుంది.

## సి) గొఱ్ఱెలకు బోధించుటకు / పోషించుటకు విధి :

**గొఱ్ఱెలను పోషించే బాధ్యత:** కాపరి బాధ్యతలలో ముఖ్యమైనది తన గొఱ్ఱెలు సరిగ్గా పోషింపబడేలా చూసుకోవడం. మంచి ఆరోగ్యంతో ఉండునట్లు సరైన పోషణ అతడు అందించేలా చూసుకోవాలి. కాపరి / పాస్టర్ బాధ్యత కూడా అదే. బలంగా, ఆరోగ్యంగా ఉండాలంటే శరీరానికి పోషణ అవసరం. అలాగే నీ ఆత్మకు కూడా బలంగా, ఆరోగ్యంగా ఉండాలంటే పోషణ అవసరం ఉంటుంది. ఆత్మను పోషించుకొనుటకు దేవుడు వాక్యాన్నిచ్చాడు. మన ప్రజల ను పోషించుటకు దేవుని వాక్యాన్ని బోధించాలి. యేసు అలాగు చేయమని ఆజ్ఞాపించెను (యోహా 21:15-17).

పాస్టర్ అనే వ్యక్తి బోధకుడు కూడాను అని పౌలు బోధించాడు (ఎఫె 4:11-13). పాస్టర్ - టీచర్ - అనే మాట బోధకుని బాధ్యతను పాస్టర్‌కు అప్పగిస్తుంది. మనం అను దినం ఎన్నో మారులు భుజిస్తాము. అలాగే దేవుని వాక్యాన్ని అనేక మారులు భుజించాల్సి అవసరం ఉంది. మన ప్రజలకు బైబిలును కచ్చితంగా బోధించాలి. కాపరులందరి ముఖ్యమైన విధి ఇది. గొఱ్ఱెలు ఆకలితో చచ్చిపోతూవుంటే పాస్టర్ / కాపరి తన ధర్మాన్ని సరిగ్గా నెరవేర్చుటలేదని అర్థం. అది అతని విధి నిర్వహణలో లోపంగా పరిగణించబడుతుంది.

ఎఫె 4:11-13- సంఘ పరిచర్యను కొనసాగించుటకు పాస్టర్లు గొఱ్ఱె లను మేపాలి. పాస్టరే అన్ని పనులు చేయకూడదు. పరిచర్య ధర్మాన్ని కొన సాగించుటకు ఇతరులకు శిక్షణ ఇవ్వాలి. ప్రతి పనిని పాస్టరే చేయకూడదు గాని సంఘ పరిచర్యలన్నింటిని పర్యవేక్షించాలి. ఒక పాఠశాల ప్రిన్సిపాల్

వలె, ఒక కర్మాగారంలో యజమానివలె, ఒక కుటుంబంలో తండ్రివలె ప్రతిదీ మనమే చేయాల్సిన పని లేదు. అయితే ఆ పని జరిగేలా మనమే బాధ్యత వహించాలి (2 తిమో2:2). పరచర్య ధర్మాన్ని కొనసాగించుటకు యేసు తన శిష్యులకు శిక్షణనిచ్చెను (లూకా10:1-20). మనం కూడా అలాగే చేయవలెను.

రోగగ్రస్తమైన గొఱ్ఱెను స్వస్థపరచాలి. పోషించడం మాత్రమే కాదు, రోగగ్రస్తమైన గొఱ్ఱెలను స్వస్థత పరచడం కూడా కాపరి బాధ్యతే. ఆ విధంగా ఆరోగ్య పరంగాను ఉత్పత్తి కారకంగాను ఆ గొఱ్ఱె తిరిగి పుంజుకుంటుంది. ప్రతి కాపరి / పాస్టరు పని ఇదే. ఎఫె 4:12లో సన్నద్ధాలను చేయుట అనే మాట 'కటార్‌టిజ్' అనే గ్రీకు మాట నుండి వచ్చింది. ఒక వస్తువును ప్రయోజనకరంగా చేయుట అని దాని అర్థం.

ఒక వస్తువును ఒక పని నిమిత్తం తయరుచేయుట. ఆది సరిగ్గా అనుకున్నట్లు పని చేసేలా చూచుట. చేపలు పట్టే వలను బాగుచేయుటకు కూడా ఈ మాటనే వాడారు (మత్త 4:21; మార్కు 1:19). మనం చనిపోయిన జీవితాలతో వ్యవహారిస్తున్నాము. శారీరకంగా, ఆధ్యాత్మికంగా వారుండాల్సిన విధంగా లేని వారితో వ్యవహరిస్తున్నాము, కాపరులుగా మన విధి ఏమిటంటే దేవుని స్వస్థపరచే ప్రేమ, సత్యముతో వారు  తమ జీవితాలను బాగు చేసుకునేలా సహాయాన్ని అందించడం, పాపంలో పడిపోయిన విశ్వాసిని పునరుద్ధరించే పనికి కూడా ఈ మాటనే వాడారు (గలతీ 6:1).

దేవుని వాక్యాన్ని ప్రకటించాలనే ఆజ్ఞా కేవలం దేవుని వాక్యాన్ని బోధించడమేకాక, దేవుని వాక్యాన్ని ప్రకటించమని కూడా చెప్పబడింది (2తిమో 4:1-5). దేవుని ఎదుటను సజీవులకును మృతులకును తీర్పు తీర్చు క్రీస్తు యేసు ఎదుటను, ఆయన ప్రత్యక్షత తోడు, ఆయన రాజ్యము తోడు నేను ఆనబెట్టి చెప్పునదేమనగా, వాక్యమును ప్రకటించుము; సమయమందును అసమయమందును ప్రయాసపడుము, సంపూర్ణమైన దీర్ఘశాంతముతో ఉపద్దేశించుచు ఖండించుము గద్ధించుము బుద్ధి చెప్పుము...అయితే నీవు అన్ని విషయములలో మితముగా ఉండుము, శ్రమపడుము, సువార్తికుని వలె పనిచేయుము, నీ పరిచర్యను సంపూర్ణముగా జరిగించుము.

"ప్రకటించుట" అనగా చాటించుట, స్పష్టంగా రాయబారిగా చాటింపు చేయాలి. రాజు సందేశాన్ని మోసుకొని పోవడం గొప్ప ఆధిక్యత మరియు

ఘనత. కాబట్టి అతడు గౌరవనీయుడు, కాపరుల విషయంలో కూడా ఇది సత్యము. ఎందుకంటే మనం యేసు క్రీస్తు ప్రభువు రాయబారులం.

లేఖన భాగం దేవుని వాక్యాన్ని చాటించాలని మనకు ఆజ్ఞాపిస్తుంది. మనం వ్యక్తులకు లేదా గుంపులకు దేవుని వాక్యాన్ని బోధిస్తున్నాప్పుడు మనం మన మాటల ద్వారా చాటిస్తున్నాము. మన జీవితాలకు దేవుని వాక్యాన్ని అన్వయించుకొన్నప్పుడు మరియు ఇతరులకు మాదిరిని కనబరచినప్పుడు కూడా మనం చాటిస్తాము.

"దేవుని వాక్యాన్ని" చాటించమనే ఆజ్ఞాపించబడ్డాము మన స్వంత సందేశాలను ఇవ్వము, రాజు ఇతరులకు తెలియజేయమని చెప్పిన మాటల నే ప్రకటిస్తాము. రాజకీయాలను గురించి మాట్లాడకూడదు మన స్వంత అభిప్రాయాలను వెల్లడి పరచకూడదు, కథలను చెప్పకూడదు, దేవుని వాక్యాన్ని మాత్రమే ప్రకటించాలి. ఇతరులకు ఆ వాక్యాన్ని చేరవేయుటకు బైబిలును మనం అధ్యయనం చేయాలి, మనకు మనమే దానిలోని సారాన్ని బాగా గ్రహించాలి (2తిమో 2:15).

2 తిమో 4:1-5 దేవుని వాక్యాన్ని ప్రకటించమని చెప్పడంతో పాటు అనేకమైన ఆజ్ఞలు అందులో వున్నవి. మన రాజు నుండి వెలువడిన విధులు. దేవుని వాక్యాన్ని చాటించిన తరువాత చేయవలసిన రెండవ పని సమయమందును, అసమయమందును సిద్ధంగా ఉండాలి. ఏ స్థలములోనైన, ఏ సమయంలోనైన దేవుని వాక్యాన్ని ఇతరులకు అందించుటకు ఎల్లవేళలా సిద్ధంగా ఉండాలి. ఏలాంటి పరిస్థితుల్లోనైనా. దేవుని వాక్యాన్ని క్షుణ్ణంగా తెలుసుకొని, ఆధ్యాత్మికంగా మన మాటలు వినునట్లు మంచి సదాభిప్రాయాన్ని కలిగి ఉండాలి. సమయమందును అసమయమందును మనం ఈ విధంగా చేస్తూ ఉండాలి. అనగా పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పుడు, ప్రతికూలంగా ఉన్నప్పుడు కూడా, కఠినంగా ఉన్నప్పుడు, తేలికగా ఉన్నప్పుడు కూడా దేవుని వాక్యాన్ని ప్రకటిస్తూ ఉండాలి.

మూడవ ఆజ్ఞ-ఖండించుము, తప్పును ఎత్తిచూపి, దేవుని సత్యాన్ని దాని స్థానంలో ఉంచుట. అలాగే గద్దించాలి. పాపం కనబడినప్పుడు దీనికోసం వాడబడిన గ్రీకు పదం-కఠినంగా మందలించుట ఉన్న పాపాన్ని లేవనెత్తి చూపి అయితే ప్రేమతో చేయాలి. వారి ఇల్లు కాలిపోతుంటే ఒకని హెచ్చరించినట్లు, స్పష్టంగా, అప్పటికప్పుడే చర్యకు ఉపక్రమించు మన్నట్లు చెప్పడం.

తరువాత ఆజ్ఞ, 2 తిమో 4:1-5 - ప్రోత్సాహించాలి ఇతరులను నిరుత్సాహ పరచకూడదు, ప్రోత్సాహిస్తూ పోవాలి. దేవుడు మనలో పని చేస్తూఉండగా గొప్ప కాపరిగా ఉండుట గొప్ప దీపిక అవసరం గొఱ్ఱెల విషయంలోను ప్రజల విషయంలోను వీటితో పాటు దేవుని వాక్యాలు నుండి బుద్ధి మాటలను కూడా చెప్పాలి. బైబిలులోని అన్ని భాగాలను బోధంచి, అన్వయింపజేయాలి. నేడు సంఘంలో ఎంతో విస్తృతంగా అబద్ధ బోధ చెలరేగిపోయింది క్రైస్తవులను, సంఘాన్ని బలహీన పరుస్తుంది. ఈ విధంగా చేస్తు మనం మన గురించి కూడా కనిపెట్టుకొని చూడాలి. అన్ని విషయములలో మితముగా ఉండాలి (2తిమో 4:1-5). అని మనం ఆజ్ఞాపించబడ్డాము. స్వీయనియంత్రలో ఉండాలి మన ఉద్యోగాలు మనలను నియంత్రణలో ఉంచవద్దు. “కఠిన పరిస్థితులలో కూడా” కాపరిగా పని చేయడం ఒంటరి పోరాటం, ఇతరులు మన నుండి ఎంతో ఆశిస్తారు. వారే మనలను విమర్శిస్తూ ఉంటారు. మనం శోధనలను పరీక్షలను ఎదుర్కొంటు ఉండగా దేవుడు వీటన్నింటిని యేసువలె మనలను మార్చుటకు వాడుకుంటాడు.

2 తిమో4:1-5లో తరువాత విధి “సువార్తికుని పనిచేయుట” పాస్టర్లం దరికి సువార్త చెప్పే వరం ఉండదు. అయితే మనమందరము సువార్తను వ్యాప్తిచేయాలి. క్రీస్తు నొద్దకు ప్రజలను నడిపించాలి. యేసును ప్రతి సమస్యకు పరిష్కారముగా ఎత్తిపట్టుకోవడమే మనం చెప్పే ప్రతి మాట లక్ష్యం. ఈ పనిని మన బోధ వలనను మరియు మన జీవితం ద్వారా చేస్తాము. ఆఖరిగా మన సువార్తను సంపూర్ణముగా జరిగించుము అని పౌలు సారంశీకరిస్తున్నాడు. పాస్టర్లకు దేవుడు ఏమి ఆజ్ఞపించాడో ఆ పనిని నమ్మకంగా జరిగించాలి.

**గొఱ్ఱెలను ఏవిధంగా పోషించాలి** : గొఱ్ఱెలను పోషించుట అనగా దేవుని వాక్యాన్ని వారికి బోధించుట కొంత మంది కాపరులు సందేశాలను సిద్ధపరచుకునేంత సమయం లేకున్నంతగా పనిలో పడిపోయి ఉంటారు. ఆదివారం వాక్యాన్ని అందించుటకు నిలువబడి ఏదో కొన్ని వచనాలను అక్కడినుండి ఇక్కడినుండి తీసికొని బైబిలను మూసి ప్రజలతో మాట్లడుతారు. ఇంతకు ముందు విన్న వాటినే తిరిగి చెబుతూ ఉంటారు. ప్రజలు బైబిలులో చెప్పబడిన మాటలను కాక వారి మాటలనే వింటారు. గొఱ్ఱెలను పోషించడం అంటే అదేనా?

నీ భార్య పనిలో పడి భోజనం సిద్ధం చేయలేదనుకుందాం, ప్రతిరోజు ఒకే రకమైన భోజనాన్ని పెడుతూ ఉంటే, నిన్న మిగిలిన దానినే తినమని చెబితే నీవు

ఇష్టపడవు గదా! ఆమె మంచి వంట చేసేది అయితే, ఆమె మంచి రుచికరమైన భోజనాన్ని సిద్ధం చేయుటకు సమయం తీసుకొని చేస్తుంది. ఆవిధంగా పాస్టర్లు తమ విశ్వాసులకు దేవుని వాక్యాన్ని సిద్ధపరచి బోధించాలి.

పాస్టర్లముగా మనం సందేశాలను సిద్ధపరచుకొని అందించాలి. పౌలు బోధించేటప్పుడు లేఖనాలలో ఒక భాగాన్ని తీసికొని వివరించేవాడు. తరువాత వారి జీవితాలకు అన్వయింపజేసేవాడు. ఎజ్రా కూడా అలాగే చేశాడు.

నీ సందేశాన్ని సిద్ధం చేసుకొనుటకు వారంలో మొదటి రోజు నుండే ప్రయత్నించాలి. ఏ గ్రంథం మీద నీవు మాట్లడాలనుకున్నావో ఆ లేఖన భాగాన్ని చదవాలి, అధ్యయనం చేయాలి. మొదటి వచనాన్ని చదివి, దానిని గురించి ఆలోచించుము. దాని అర్థం ఏమో వివరించమని దేవుని ప్రార్థించుము, నీ బైబిల నుంచి ఇతర రెఫరెన్స్‌లను వెదకుము, అవసరమైతే కామెంటరీలను వాడుము. దేవుడు నీకు ఏమి బోధిస్తున్నాడో వ్రాసి పెట్టుకొనుము. తరువాత ఈ విషయాలు నీ జీవితానికి ఏ విధంగా అన్వయించబడతాయో దేవుని ప్రార్థించుము, అడుగుము, ఆ విషయాలను కూడా వ్రాసి పెట్టుకొనుము, ఒక వచనం ఈ విధంగా అధ్యయనం చేశాక మరో వచనానికి వెళ్లుము, ఆ విధంగా సిద్ధపడాలి.

తరువాత ఆదివారము రాగానే, ప్రజలకు బోధించుటకు నీవు వ్రాసి పెట్టకున్న విషయాలను వాడుకొనుము. బైబిలిలో నుండి కథలను లేదా పాత్రలను వాడి వివరించవచ్చును. తరువాత వచనాన్ని కూడా ఆ విధంగా వివరించుము. ఒక సందేశములు అనేకమైన వచనాలు వాడకుండా జాగ్రత్తపడుము కొన్ని వచనాలను సరిగ్గా బోధించడం మేలు, అనేక వచనాలను బోధించుట కంటే వచ్చే ఆదివారము మరి కొన్నివచనాలను తీసికొని బోధించుము.

ఈ విధంగా వారు దేవుని వాక్యాన్ని నేర్చుకుంటారు. నీవు నీ మాటల ను కాక దేవుని వాక్యాన్ని బోధించగల్గుతావు. ప్రజలు క్రొత్త విషయాలు తెలుసుకుంటారు. ఇంతకు ముందు విన్న వాటిని కాక, ఆలోచించ గల్గుతారు. ఆ వారం వారి జీవితాలలో ఆభ్యాసం చేయగల్గుతారు. వారు ఆధ్యాత్మికంగా ఎదుగుతారు. అలాగు చేసినప్పుడు నీవు వారిని పోషిస్తున్నావు. అప్పుడు వారు యేసులా మారుతారు ఎదుగుతారు. (మరింత సమాచారం కోసం జేర్రి స్మోయర్ గారు రచించిన బైబిలు అధ్యయనం మరియు బైబిలును ఏ విధంగా ప్రకటించాలి, బోధించాలి. అనే గ్రంథాలను చదవండి).

***అన్వయపు ప్రశ్నలు :*** నీవు దేవుని వాక్యాన్ని క్రమంగా అధ్యయనం చేస్తున్నావా? గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మెరుగ్గా చేస్తున్నావా? దేవుని వాక్యాన్ని నీవు కచ్చితంగా ప్రకటిస్తున్నారా? బోధిస్తున్నారా? నీవు బోధిస్తున్నది ఇతరులు అర్థం చేసుకొని ఆచరించ గలుగుచున్నారా? కచ్చితమైన, ఆసక్తికరమైన జీవితాన్ని మార్చగల శక్తి వంతమైన సందేశాలను తయారు చేసుకొని, బోధించుటకు నీవు నమ్మకంగా పని చేస్తున్నావా?

**డి) గొఱ్ఱెలకు సేవచేయుటకు విధి :**

**పాస్టర్ కొరకు వాడబడిన పదాలు :** పాస్టరును వర్ణించడానికి బైబిలు 4 పదాలను వాడింది ప్రతి పదం.

పాస్టరు, పాస్టరు బోధకుడు, దేవుని వాక్యాన్ని బోధిస్తు తన గొఱ్ఱెలను పోషించి నడిపించే కాపరిని సూచిస్తుంది.

అధ్యక్షుడు – పర్యవేక్షకుడు – అన్యులు వాడే పదం – ప్రజలను సంరక్షించే వాడు. పెద్ద – ఇతను కూడా పర్యవేక్షుడే అయితే యూదులు సంస్కృతిలో వాడబడేది. ఒక వైపును నడిపించేవారు. ప్రణాళిక బద్ధంగా అనే అర్థాన్ని పని జరిగేలా పర్యవేక్షిస్తాడు. పరిచారకుడు లేక డీకెన్, వారికి శ్రేష్టమైన దానిని చేస్తూ ఇతరులకు సేవచేసే సహాయకుడు.

| | | పోయిమెన్ | ప్రెస్బ్యాటర్స్ | ఎపిస్కోప్స్ | డీకన్స్ |
|---|---|---|---|---|---|
| 1. | పలుకేవిధానం | | ప్రెస్బైటర్ | ఎప్పికోపల్ | డీకన్ |
| 2. | అనువాదం | పాస్టర్ | పెద్ద | బిషప్/పైవిచారణకర్త | సేవకుడు |
| 3. | అక్షరార్థం | కాపరి | ఆజ్ఞాపించే అధికారి | సంరక్షకుడు | దాసుడు |
| 4. | ముఖ్యతలంపు | వరం, విధి, కాపరి నడిపింపు పోషణ | ఆఫీసు యూదుల బిరుదు, సమాజమందిరపు అధికారి,గౌరవం, పరిపక్వత | ఆఫీసు విధాన నిర్ణయాధికారి | వైఖరీ దేవుని బానిస సేవకుడు. |
| 5. | ఎవరి నుండి ఎఫె 4:1 1పేతు 5:1–4 | దేవుని నుండి 1పేతు 5:1–4 1తిమో3:1–17–19 తీతు 1:5 | ఇతరుల నుండి 1తిమో3:1–7 తీతు 1:7–9 1పేతు 5:1,4 | ఇతరుల నుండి 1తిమో 4:6 2తిమో 4:5 | స్వయంగా |

సేవ చేయాలి, పోషించాలి అదే మన విధి పాస్టరుగా గొఱ్ఱెలను సంరక్షించే బాధ్యత పర్యవేక్షణ పని సేవకుడు (1తిమో 4:6) అనగా గొఱ్ఱెలను సేవచేసే విషయంలో దృష్టిని నిలుపుట అదే గ్రీకు పదం డీకెను అని అపొ.కా. 6:1-15లో చదువగలం. భోజనపు బల్ల యొద్ద కనిపెట్టికొని ఉండే దాసుని సూచిస్తుంది.

కాపరులు, నాయకులు ప్రజల సేవకులు కొందరు పాస్టర్లు గొఱ్ఱెలే వారికి సేవ చేయాలనుకుంటారు, కాపరి కోరిక ప్రకారము ప్రజలే అన్ని పనులు చేయలని ఆశిస్తుంటారు. తాను అనుకున్న విధంగా సంఘం నడుచుకోవాలని చూస్తుంటారు. గర్వంతో ఇతరులకంటే వారే గొప్ప అని భావిస్తుంటారు. అయితే బైబిలు చెబుతుంది కాపరి పాస్టర్లే ప్రజలకు సేవ చేయాలి. అంతేగాని సేవ చేయించుకో కూడదు. గొఱ్ఱెలు కాపరికి సేవచేయవు, కాపరియే గొఱ్ఱెలకు సేవ చేయాలి.

యేసు ఒక కాపరిగా తన గొఱ్ఱెలకు సేవ చేస్తాడు. యేసు సేవ చేయించుకొనుటకు రాలేదు గాని సేవ చేయుటకు వచ్చెను (మత్త 20:28). ఆయన తన శిష్యులు పాదాలను కడిగి మీరు కూడా ఈ విధంగా చేయాలని చెప్పెను. మనం గొఱ్ఱెలను సేవించాలి. అయితే దాని అర్థం మన నుండి వారు ఆశించనదంత చేయమని కాదు. గొఱ్ఱెలను సేవించడం అంటే ఏదీ శ్రేష్టమో దానినే చేయుట.

మన బిడ్డల విషయాలలో మనము వ్యవహరించినట్లు మన బిడ్డలు అడిగినవాటిన్నిటిని చేసి పెడతూ ఉంటే ఏమి జరిగును? అది వారికి మేలు చేస్తుందా? బిడ్డలు ఎదుగుటకు ఏవి అవసరమో వాటినే తల్లి దండ్రులు చేస్తారు వారు అడిగిన ప్రతి వాటిని చేయము. కొన్ని సార్లు వారు అడిగినది చేయకపోతే బాధ పడతారు లేదా మనం అంటే ఇష్టం లేదని చెబుతుంటారు. అయితే వారికి మేలు చేసే వాటినే చేయడం తల్లి దండ్రులుగా మన బాధ్యత. కొన్ని సార్లు కాపరిగా మనం చేసే పనులను బట్టి ప్రజలు నిరాత్సహ పడవచ్చును, వారు మనలను ఇష్టపడక పోవచ్చును. మా పాస్టర్ మంచి వాడు కాదని ఇతరులతో చెప్పవచ్చును. కొన్ని సార్లు సంఘాన్ని విడిచి వేరే సంఘంలో చేరిపోవచ్చును. అయితే వారు దానిని అర్థం చేసుకోలేకపోయినా సరే దేవుడు మన నుండి ఏమి ఆశిస్తున్నడో దానినే చేయాలి.

మనము దేవుని సేవకులము దేవుడు వారిని సేవించినట్లే మనం కూడా వారిని సేవించాలి. మనం వారికి ఎంత స్థాయిలో సేవించగలమో అంత స్థాయి వరకే వారిని నడిపించగలము యేసు తన శిష్యుల పాదాలను కడిగి మాదిరిని కనబరిచాడు యేసు (యోహ 13:1-12) మనం మొదట దేవుని సేవకులం మరియు ఆ తరువాతే ఇతరుల సేవకులం.

మనం ప్రజల నిజమైన సేవకులముగాఉండాలంటే యేసువలె దీన సేవకులము కావాలి. కాపరులకు ఎదురయ్యే సాధారణ శోధన అపాయం గర్వం. నిజమైన నాయకత్వనికి దీనత్వం అవసరం ఉంది (సామె 16:18). మనం ఎందుకు దీనులమంటే, మన సామర్థ్యం సరిపోదు, దేవుని సహాయం వలననే మనం పనులు చేయగలం. సాతాను గర్వం మనం మీద దాఢి చేస్తుంది. అలాంటి అపాయాన్ని గుర్తించి దీనంగా ఉండాలి.

దేవుని సేవించి, తన ప్రజలను నడిపించే ప్రభావంగల నాయకునిగా ఉండాలంటే దేవుని పట్ల ప్రేమ పొర్లిపారే విధంగా ఉండి, అది ఆయన అనుచరులకు చేరాలి. యథార్థమైన శ్రద్ధను మన ప్రజల పట్ల కలిగి ఉండాలి. ప్రేమించే తల్లిదండ్రులుగా మనకు అప్పగించిన వారిపట్ల బాధ్యత కలిగి ఉండాలి. యేసువలే స్వీయ త్యాగానికి సిద్ధంగా ఉండాలి. యేసు తన శిష్యుల పాదాలను కడిగాడు (యోహా 13). తరువాత వారి కోసం సిలువలో బలియైయ్యాడు.

***అన్వయపు ప్రశ్నలు :*** గర్వంతో నీవెప్పుడైన సంఘర్షణ పడ్డవా? ఇతరులను నీవు ఏ విధంగా సేవిస్తావు? ఇతరులను సేవించుట ఎప్పుడు నీకు కష్టతరం అనిపిస్తుంది? ఇతరులను సేవించుట విషయంలో యేసు ఏ విధంగా నీకు మాదిరి?

**ఈ) గొఱ్ఱెలను నడిపించుటకు విధి :**

పాస్టర్లు తమ గొఱ్ఱెలను నడిపించాలని కూడా ఆజ్ఞాపించబడ్డారు. కాపరి తమ మందలను నడిపించినట్లు గొఱ్ఱెలను కాయువారి ద్వారా దేవుడు నడిపింపును అనుగ్రహిస్తాడు. (నాయకత్వం గురించి మరింత సమాచారం కోసం జెర్రీస్మోయర్ గారు రచించిన బైబిలు నుండి నాయకత్వపు పాఠాలు అనే గ్రంథాన్ని చదవండి).

**1. సంఘ నాయకులు :** నాయకులుగా పెద్దలు, అధ్యక్షులు : పాస్టర్ కొరకు వాడబడిన పదాలలో వారి విధిని వివరించేవి పెద్ద – అనగా పాస్టర్, బిషప్ లేదా అధ్యాక్షుడు పేతురు పాస్టరును సంబోధించేటప్పుడు ఈ మూడు పదాలను వాడాడు (1పేతు 5:1). సమాజ మందిర కార్యక్రమాలను పర్యవేక్షించే వ్యక్తిని 'పెద్ద' అని పిలిచేవారు. అన్య జన గ్రూపులకు నాయకత్వం వహించేవాడు అని అర్థం. అన్యులకు వ్రాసేటప్పుడు పౌలు అధ్యక్షుడు అనే పదం వాడారు. పేతురు యూదులకు వ్రాసేటప్పుడు 'పెద్ద' అనే పదాన్ని వాడాడు. ఒక గుంపు నాయకుడు అనే అర్థంతో వాడబడినవే ఈ రెండు మాటలు.

గ్రూపులో పనులు సవ్యంగా జరిగేలా చూసుకోవడమే పెద్ద యొక్క పని. అలానే అన్ని పనులు చేయకూడదు గాని పనులు సవ్యంగా జరి గేలా చూసుకోవలసిన బాధ్యత అతనిది. ఒక స్కూల్ ప్రిన్సిపల్ వలే అందరి పనులను పర్యవేక్షిస్తూ ఉండాలి. స్కూల్ పని అంత ఒక్కడే చేయడు గాని అతడే ప్రణాళిక వేసి, పనిని ఇతరులకు అప్పజెప్పి పర్యవేక్షిస్తూ ఉంటాడు. దావీదు గొఱ్ఱెల కాపరిగా (కీర్తన 78:70–72) ఇలాగే చేశాడు. తరువాత ఇశ్రాయేలు నాయకునిగా.

ప్రజలు సమస్యలలో మోషే యొద్దకు వచ్చినప్పుడు ఏమి చేసేవాడు గుర్త తెచ్చుకొనుమని. రోజుంతా ప్రజలు వివిధ సమస్యలతో మోషే యొద్దకు వచ్చేవారు. వారితోనే రోజుంతా గడిచిపోయేది, ఇక ఏమి చేయాలేక పోయాడు. మోషే మామయైన యిత్రో ఒక సూచన చేశాడు నీకు తెలుసా? తనకు సహాయకులను నియమించుకొమ్మని (నిర్గమ 18:13–26). ఆదిమ సంఘం విధివరాండ్రులకు భోజనము, వస్త్రములు పంచి పెడుతూ తీరిక లేకుండా ఉన్నప్పుడు అలాగే జరిగింది. అపోస్తలులకు బైబిలు చదివి, ప్రార్థించే సమయం లేకపోయెను. వారేమి చేశారు? పరిచారుకులను ఏర్పాటు చేశారు. "మేము దేవుని వాక్యమును బోధించుట మాని, ఆహారమును పంచిపెట్టుట యుక్తము కాదు" (అ.కా. 6:1–5) అని పరిచారకులను ఏర్పాటు చేసే వారికి ఆ పనిని అప్పగించారు. పాస్టరు విధులలో ఒకటి ఇతరులకు శిక్షణ ఇవ్వడము, వారి పనిని పర్యవేక్షిస్తూ వారిని నడిపించడం.

***అన్వయపు ప్రశ్నలు :*** ఒకటి నుండి పది సంఖ్య గల స్కేలు పైన నాయకునిగా నీవు ఎన్ని మార్కులు వేసుకుంటావు? నాయకునిగా ఏ విషయంలో బలంగా

ఉన్నావు? నాయకత్వంలో ఎక్కడ నీవు బలహీనుడవు? ఏ విధంగా మెరుగు పరుచుకుంటావు? ఇతరులు నిన్ను గౌరవించి నాయకునిగా అనుసరిస్తారా? నీవు వారికి శిక్షణ ఇచ్చి పనులను అప్పగిస్తావా లేదా అన్ని పనులు నీవే చేయాలనుకుంటావా?

**2. సంఘం యొక్క వర్ణన :** గుంపుగా ప్రజలు ఒక చోట కూడుకొనుటను గ్రీకు భాషలో "ఎక్లేషియా" అంటారు. ప్రజల సమాజం అని దాని అర్థం "పిలువ బడిన వారి గుంపు" పర్యవేక్షకుని పని పిలువబడిన వారి గుంపును నడిపించాలి. నూతన నిబంధనలో ఎక్లేషియానే 'చర్చ్' సంఘం అని అనువాదం చేయబడింది. దేవుని గొఱ్ఱెల మంద ఈ మాట రెండు విధాలుగా వాడబడుతుంది.

**సార్వత్రిక సంఘము :** యేసు క్రీస్తు సిలువ వేయబడినప్పటి నుండి శ్రమల ముందు అయన రెండవ రాకడ వరకు వున్న విశ్వాసుల గుంపును సార్వత్రిక సంఘము అని పిలుస్తారు. (2 థెస్స 4:13-18) రక్షణ నిమిత్తం యేసు క్రీస్తు నందు విశ్వాసముంచిన ప్రతి ఒక్కరు, యూదులైన లేదా అన్యులైన అందరూ ఇందులో భాగమే క్రీస్తు వధువు (ప్రక 19:7-9; 21:2; 22:17). క్రీస్తు శరీరము (1కొరి 12:12; 3:1; ఎఫె 1:22,23 4:11-16 5:28; రోమా 12:5). నిజమైన ద్రాక్షావళ్ళి తీగెలు (యోహా 15:5). దేవుని ప్రజలలో సహా వేరులు (ఎఫె 2:19). పరిశుద్ధ మందిరంలో కట్టబడిన వారు (ఎఫె 2మ21-22; 1పేతు 2:5) మరియు ఎంపిక చేయబడిన ప్రజలు, రాజులైన యాజక సమూహము, పరిశుద్ధ జనాంగము దేవుని సొత్తైన ప్రజలు (1పేతు 2:9).

ఈ రోజుల్లో మూడు రకాల ప్రజలు ఉన్నారు. అన్యులు (విశ్వాసింపని అన్యులు), యూదులు (విశ్వాసింపని యూదులు), మరియు పౌలు నిబంధన కాలములో కేవలం రేండే వర్గాలు ఉండేవి. యూదులు (విశ్వసించేవారు, అవిశ్వాసులు) మరియు అన్యులు (విశ్వసించనివారు, అవిశ్వాసులు). దేవుడు మానవునితో వ్యవహారంలో సంఘము నూతన మైనది, భిన్నమైనది. సంఘము ఇశ్రాయేలు స్థానంలోకి రాలేదు. ఇశ్రాయేలు పట్ల దేవుని వాగ్ధానము ఇంకా నిజమే. సంఘము క్రీస్తు వధువు, ఆయనతో పాటు నిత్యత్వంలో రాజ్యము చేయును, ఏలును (ప్రక 2:27-28; 5:10; 1కొరి 6:2). యూదులు,

అన్యులు రక్షణ కోసం దేవుని యందు విశ్వాసముంచుతారో సిలువకు ముందు లేదా యేసు తిరిగి వచ్చాక మనలను పరలోకం ఎవరైతే తీసుకెళ్తారో (విత్తబడుట) వారిని 'దేవుని సేవకులు' అంటారు (ఆది 26:24; సంఖ్య 12:7; యెహోషువ 24:29; 2 సమూ 7:5; యెషయా 20:3).

**స్థానిక సంఘము :** యేసు చనిపోయి తిరిగి లేచినప్పటి నుండి ఆయన తన సంఘము కొరకు రెండవ సారి తిరిగి వచ్చేంత వరకు సార్వత్రిక సంఘం అంటారు. ఈ పెద్ద సంఘాన్ని దేవుడు చిన్న చిన్న గుంపులుగా విడగొట్టాడు ఆయా ప్రాంతాలలో ఉండే వారిలో సంఘాన్ని ఏర్పాటు చేసి దానిని స్థానిక సంఘము అని పేరు పెట్టాడు. విశ్వాసుల చిన్న గుంపు లను కూడా చర్చ్ సంఘము అని పిలుస్తాము. బైబిలులో 'చర్చ్' అంటే విశ్వాసుల గుంపు అంతేగాని భవనం కాదు, ఆదిమ సంఘం గృహాలలో కూడుకునేవారు. కూడుకునే స్థలాలను చర్చ్ అని పిలువడం సరేగాని, చర్చ్ అంటే విశ్వాసుల గుంపు అని మాత్రం మరచి పోకూడదు. ప్రజలు మాత్రం భవనం కాదు (మత్త 18:20) వ్యవస్థీకృత చర్చ్ లేదా సంఘములో వ్యక్తిగత ప్రజలే ప్రాముఖ్యమైనవారు వ్యవస్థకాదు. వ్యక్తులకు సేవచేసేందుకే వ్యవస్థ ఉద్దేశము. అంతే గాని వ్యవస్థ కోసం ప్రజలు ఉండ కూడదు. కార్యక్రమాల కంటే ముందు, ప్రణాళికల కంటే ముందు ప్రజలు ముఖ్యం. ఆ విధంగా స్థానిక సంఘం పని చేయాలి.


యేసు క్రీస్తు మన కాపరి (యోహాను 10:11-18). స్థానిక సంఘ కాపరి ఆయన క్రింద పని చేస్తారు, చిన్న మందను కాపుకాస్తాడు.

**పరిశుద్ధాత్మ మరియు సంఘము :**

యేసు సిలువ వేయబడిన తరువాత అనగా పస్కా పండుగ తరువాత ఏబది రోజులకు యూదుల పండుగైన పెంతుకొస్తు వస్తుంది (అ.కా. 2). త్రిత్వములో మూడవ వ్యక్తియైన పరిశుద్ధాత్మని ద్వారా వారిలో నూతనకార్యం చేయుటకు, ఆయన వాగ్దానం చేసిన ప్రకరంగా ఆ రోజున దిగివచ్చాడు (యోహా 14:16,26). విశ్వాసులు కూడి వున్నప్పుడు పరిశుద్ధాత్ముడు దిగి వచ్చాడు (అ.కా. 2:1-4). పాత నిబంధనలో పరిశుద్ధాత్ముడు ప్రత్యేక ఉద్దేశం కోసం కొంత కాలం వరకే విశ్వాసుల మీదికి దిగి వచ్చేవాడు (న్యాయ 3:10, 1సమూ 10:10; 16:14; కీర్త 51:11). గాని సంఘ యుగములో ప్రతి

విశ్వాసి రక్షింపబడేటందుకు పరిశుద్ధాత్మను పొందుకుంటాడు (1కొరి 12:13; ఎఫె 1:13: రోమా 8:9). ఆయన జీవితాంతం వారిలో నివాసం చేస్తాడు (ఎఫె 1:12; 4:30; 1కొరి 3:16-17; 6:19). పరిశుద్ధాత్మడే సంఘానికి అసలైన నాయకుడు, పాస్టర్ ద్వారా మరియు విశ్వాసులు హృదయాలలో పని చేయుట ద్వారా సంఘ నాయకులను ఆయనే లేవనెత్తుతాడు (అ.కా. 20:4). ఆరాధనలో క్రైస్తవులను నడిపిస్తాడు (ఎఫె 2:18). ప్రార్థనలో మనలను ప్రేరేపిస్తాడు (రోమా 8:26-27). మన కార్యక్రమాలలో నడిపిస్తాడు (అ.కా. 13:2;16:6-7). పాస్టరుకు, మరియు సంఘంలో ప్రతి ఒక్కరికి కృపావరాలను అనుగ్రహిస్తాడు (ఎఫె 4:11), సర్వ సత్యములోనికి నడిపిస్తాడు (యోహా 16:13). బోధించుటకు, ప్రకటించుటకు శక్తినిస్తాడు (1థెస్స 1:5).

**3. సంఘం యొక్క ఉద్దేశము :**




ఏ విధంగా సంఘం ముందుకు సాగాలో దేవుడు తన కాపరుల ద్వారా మరియు ఇతర సంఘ నాయకుల ద్వారా నడిపిస్తాడు. సంఘము ఆయనది, ఆయనే దానిని నిర్మించాడు, ఆయనే దానిని నిర్ధేశిస్తాడు (మత్త 16:18). (మరింత సమాచారం కోసం జెర్రీస్మోయర్ రచించిన **"దేవుడు సంఘముల నుండి ఏమి ఆశిస్తున్నాడు"** అనే గ్రంథాన్ని చదవండి).

తరచుగా ఒకరినొకరు నుండి కలుసుకోవాలని దేవుడు ఆజ్ఞాపిస్తున్నాడు (హెబ్రీ 10:25) అయితే మనం కూడుకున్నప్పుడు మనమేమి చేయాలి? సంఘం యొక్క ఉద్దేశం ఏమిటో అ.కా. 2:41-42లో స్పష్టంగా చెప్పబడింది - బోధించాలి, ఆరాధించాలి, సహవాసం చేయాలి.

**బోధించుట :** కాపరులు, సంఘంలో ముఖ్యమైన బాధ్యతలలో ఒకటి బోధించుట (ఎపె, 4:11-12; మత్త 18:19-20). గొఱ్ఱెలు బలంగా ఉండాలంటే, ఆరోగ్యంగా ఉండాలంటే పోషించబడాలి.

దేవుడు చెప్పినది గ్రహించకుండా హవ్వ శోధింపబడింది (ఆది 3:4). యేసు శోధనను జయించాడు ఎలాగంటే దేవుని వాక్యాన్ని ఎరిగి, సాతానుకు వాక్యం ద్వారా జవాబిచ్చాడు గనుక (మత్త 4:1–11). యేసు తన శిష్యులకు శిక్షణ ఇచ్చుట ద్వారా శిష్యులుగా తయారు చేసెను (మత్త 11:1; 16:24; మార్కు 4:34; లూకా 12:1).

దేవుడు తన వాక్యముతో **బోధించుట** ద్వారా మాట్లాడుతాడు. **ఆరాధనలో** మనము ప్రార్థన ద్వారా మాట్లాడుతాము. ఆరాధన అంతా ఆయనను గురించిందే. మన గురించి, మనమెంత బాగా సంతృప్తిచెందియున్నామో, సంతోషంగా ఉన్నామో అని కాదు కేవలం ఆయనను గురించి చేసేదే ఆరాధన. మొదటిసారి, అబ్రాహాము ఇస్సాకును పర్వతం మీదకి తీసుకొనిపోయి బలివ్వచూచినప్పుడు **ఆరాధన** అనే పదం వాడబడింది (ఆది 22:5). రెండవ సారి, యోబు తనపిల్లలు అందరు చంపబడ్డారు అని విన్నప్పుడు ఆరాధించాడు (యోబు 1:20). వారిద్దరు ఇబ్బంది కరమైన, పరీక్ష సమయంలో ఉన్నప్పటికీ, వారు తమ దృష్టిని దేవుని మీదే నిలిపారు. దేవుడు ఎవరు? ఆయన ఎలాంటివాడు అనే విషయం మీదే, **ఆరాధన** అంటే అది.

దేవునికి కృతజ్ఞతలు చెల్లించుట మంచిదే అయితే దేవుడు మనకు ఆయన ఏమి చేశాడు దానిని బట్టి, ఆయన మేళ్లను జ్ఞాపకం పెట్టుకొని కృతజ్ఞతలు చెల్లిస్తాము. అప్పుడే ఆరాధన ఆరంభమౌతుంది. అబ్రాహాము యోబులు ఎందుకు కృతజ్ఞతలు చెల్లించారు? మన జీవితంలో ఎలాంటి పరిస్థితులున్నప్పటికీ దేవుని మంచితనాన్ని గుర్తించుటే ఆరాధన. అలాంటి అభిప్రాయాన్ని మనం కలిగి ఉన్నప్పుడు దేవుని హృదయం స్పందిస్తుంది. మనకు పరిస్థితులు అర్థం కాకపోయినా ఆయనను ప్రేమించుటే ఆరాధన (రోమా 12:1; ఫిలి 4:18).

గట్టిగా ఉద్వేగపూరితంగా పాడుట, ప్రకటించుట ఆరాధన అనిపించు కోదు. ఆరాధనలో దేవుడు ఎంత గొప్ప వాడో అనే విషయం మీదే దృష్టిని పెట్టాలి గాని నేనెంత ఉద్వేగంతో పాడుతున్నానో అనే దాని మీద కాదు. సంఘంలో జరిగే ఆరాధనలో కేవలం సభ్యుల అనుభూతులు మీద అంచనా వేస్తే అది తప్పు ఆరాధన. మన కోసం కాదు, దేవుని కోసం, ఆయనను గురించే మన గురించి కాదు.

***అన్వయపు ప్రశ్నలు :*** ఆరాధనను నీవు ఏ విధంగా నిర్వహిస్తావు? నిజమైన ఆరాధనలో ప్రతివారం నీవు ఎంత సమయాన్ని గడుపుతావు? ఎప్పుడు నీవు మంచిగా ఆరాధిస్తావు? ఈ వారం కేవలం ఆయన మీదే దృష్టినిలిపి ఆరాధించేలా ఒక సమయాన్ని కెటాయించి ఆరాధించుము. నీవున్న చోటే ఇప్పుడే సమయం తీసుకొని ఆయనను ఆరాధించుము.

మూడవ ఉద్ధేశము, **సహవాసము–** కలిసి కూడుకున్నప్పుడు ఒకరి పట్ల నొకరికున్న ప్రేమ మనకు కనబడుతుంది (1కొరి 13:13). యేసు తన శిష్యులతో సమయాన్ని గడిపాడు. ఆయనకు కూడా మానవ సహవాసం అవసరమై ఉండెను. ఆయన జనసమూహాలనుండి తప్పించుకొని శిష్యులతో ఏకాంతంగా గడిపేవాడు (మార్కు 3:7–19). శిష్యులతోడు అవసరం యేసుకు ఉండెను. అయితే దురదృష్టవశాస్తు అన్ని వేళల వారు ఆయనతో ఉండలేక పోయారు గెత్సెమనే తోటలో, బంధింపబడక ముందు (మత్త 26:36–46; మార్కు 14:32–42). యేసుకే ఇతురుల సహవాసం అవసరముంటే, కచ్చితంగా మనకు కూడా ఇతరుల సహవాసము అవసరమే. నేను జీవితంలో ఎదుగుతున్న కొద్దీ నాకు ఇతర విశ్వాసుల సహవాసం ఎంత అవసరమో నేను గుర్తించాను. దేవుడు వారిని నా జీవితంలో ఉంచడం వలన నేన్నెంతో ధన్యుడనైతిని.

***అన్వయపు ప్రశ్నలు :*** వారంలో ఎంత కాలం క్రైస్తవ సహవాసంలో నీవు గడపగలుగుచున్నావు? ఎలాంటి షరతులు లేకుండా కేవలం సహవాసంలో గడపగలగడం, ఎప్పుడు నీకు ఇతర విశ్వాసుల మద్దతు సహవాసం అవసరమౌతుంది? నీ జీవితంలో తోందరపడిన ఇతర విశ్వాసులను నిజంగా ప్రశంసిస్తావా? లేదా నీ పరిచర్య లక్ష్యలును సాధించుటకు వాడాకోగలిగిన పరికరాలుగా వారిని చూస్తావా? నీ ప్రయాణంలో దేవుడు వాడుకున్న వారిని ఒక్క సారి జ్ఞాపకం చేసుకొనుము, వారిని గురించి ప్రార్థించుము. వారికి కృతజ్ఞతలు తెలియజేయుము (ఉత్తరం వ్రాయుము, ఈమెయిల్ సందేశాన్ని పంపించుము, వారు నీ జీవితంలో పోషించిన పాత్రకై వందనాలు చెల్లించుము).

మన సంఘంలో, సమాజంలో దేవుడు ఎక్కడ మనుష్యులలో పని చేస్తున్నాడో మనం తెలుసుకోవాలి, అప్పుడు ఆ పనిలో మనం చేరిపోవాలి. అవిశ్వాసులకు సువార్త చేరవేసేపని, బోధన, ఆరాధన మరియు సహవాసం

సంఘంలో జరిగాలి. ఈ రంగాలలో ముందుకు సాగిపోవుటకు మనం లక్ష్యాలను నిర్దేశించాలి. (మరింత సమాచారం కోసం అనుబంధం -1- లక్ష్యాలను నిర్దేశించుట చూడుము).

**4. సంఘం యొక్క నిర్మాణము :**

పాస్టర్ సంఘానికి ఆధ్యాత్మిక నాయకుడే అయితే ఆయన నియంతలా వ్యవహరించకూడదు. ఏ గుంపు వారికైన ఒక వ్యవస్థ అవసరము. విశ్వాసుల గుంపును ఏ విధంగా వ్యవస్థీకరించాలి బైబిలు స్పష్టంగా చెప్పడం లేదా, అనేక విధాలుగా వ్యవస్థీకరించవచ్చును. అయితే బైబిలలో నుండి కొంత సమాచారాన్ని మనం సేకరించవచ్చును.

**సంఘ సభ్యత్వము :** స్థానిక సంఘంలో వున్న విశ్వాసులు సహవాసం కోసం ఒక చోట కూడుకొనుట అందుకు సభ్యత్వాన్ని తీసుకోవాలి (అ.కా. 2:42; 20:7; హెబ్రీ 10:25; ఫిలి 1:1; 1కొరి 1:1). బైబిలు సంఘ సభ్యత్వాన్ని గురించి ఏమి చెప్పడం లేదు అయితే అచరణ ప్రయోజనం దానిలో ఉంది. స్థానిక విశ్వాసుల గుంపులో అంకిత భావాన్ని కల్గిస్తుంది. నమ్మకంగా ఉండడానికి, ఎదగడానికి ఒకరినొకరు జవాబు దారులుగా ఉండుటకు సభ్యత్వం ఉపయోగపడుతుంది. సభ్యత్వం ఉండుట వలన ఆ గ్రూపులో వారు కూడా ఒక భాగమనే భావన ఏర్పాడుతుంది. ఒకరినొకరు శ్రద్ధకలిగి ఉంటారు. మన మా అనే అభిప్రాయం కలుగుతుంది. గ్రూపుగా ఒక నిర్ణయం చేసే అవకాశం ఉంటుంది. నేను కాపరిగా పనిచేసే సంఘంయొక్క రాజ్యంగము చెబుతుందే మిటంటే, ప్రతి నిర్ణయాన్ని సభ్యులంతా కలిగి ఓటు ద్వారా చేయాలి. కాబట్టి సంఘ సభ్యులుగా అర్హత కలిగి ఉండుట ముఖ్యం. సంఘంలో జరిగే ప్రతి విషయాన్ని సభ్యులందరికి తెలుయజేయాలి, ముఖ్యంగా ఆర్థిక విషయాలు ఎందుకంటే వారే గదా వాటిని ఆమోదించాల్సింది.

సంఘంలో సభ్యులుగా చేరటం కంటే పరలోకంలో ప్రవేశించడం తేలిక అనే నానుడి ఉంది. దురదృష్టవశాత్తు అది నిజమే రక్షణను ఉచితంగా స్వీకరించుట ద్వారా మనము పరలోకం వెళ్తాము గాని సంఘ సభ్యులుగా మాట్లడాలి, సంఘ విశ్వాస ప్రమాణాన్ని అంగీకరించాలి. ఇది సంఘాన్ని విమర్శించుటకు కాదు. భూమిమీద ఉన్నప్పుడు కట్టడలు నియమాలను పాటించాలి తప్పదు. అలా కాకపోతే సంఘ సభ్యత్వం పొందితే చాలు రక్షింపబడ్డాం అంతే అనుకునే పొరపాటు ఉంది. అలాగే అవిశ్వాసులు సంఘంలో చేరితే ఇతరుల మీద వారు దుష్ ప్రభావాన్ని కల్గించవచ్చును.

సంఘంలో చేరాలనుకునే వారితో అనేక సార్లు కలిసి మాట్లడడం, వారి రక్షణను గురించి వివరాలు తెలుసుకోవడం మంచిది. (మరింత సమాచారం కోసం జెర్రిస్మోయర్ గారు వ్రాసిన "ఆధ్యాత్మిక ఎదుగుదల మరియు శిష్యత్వము" అనే గ్రంథాన్ని చదవండి). సంఘం యొక్క విశ్వాస ప్రమాణాల ను వారికి బోధించాలి, వాటిని గ్రహించేలా ఆమోదించేలా చూడాలి. సంఘ సభ్యులుగా ఉండుటకు ముందుకొచ్చిన సమయమే శ్రేష్ఠమైన సమయం, ఆ సమయంలోనే వారికి ప్రామాణికాలను బోధించాలి. ఇతరులకు మనం శిక్షణ ఇవ్వాలి (ఎఫె 4:11-12). దీనికి ఇదే మంచి సమయం.

**సంఘ ప్రభుత్వము :** సంఘం ఎలాంటి ప్రభుత్వాన్ని కలిగి ఉండాలో బైబిలులో స్పష్టంగా చెప్పబడలేదు, వ్యక్తి గత గ్రూపులే నిర్ణయించుకోవాలి. కొన్ని సంఘాలలో పాస్టర్‌దే అఖరి మాట ఉంటుంది. (లూథరన్, పెంతుకొస్తు మొ॥వి). మరి కొన్ని సంఘాలలో నాయకులు మార్గదర్శులుగా వ్యవహరించి, సూచనలు చేస్తారు గాని ప్రతి సభ్యునికి సమానమైన ఓటు హక్కు ఉంటుంది. (బాప్టిస్టు, మెన్నోనైట్, ఇండిపెండెంట్, కాంగ్రిగేషనలిస్ట్ మున్నగునవి). కొన్ని మత శాఖలు ఒకే వ్యక్తికి పూర్తి అధికారము ఆ శాఖ సంఘాల మీద ఉంటుంది. ఎప్పికోపల్, రోమన్ కాథిలిక్, మెథడిస్ట్, ఈస్టరన్ ఆర్థోడెక్స్). మరి కొన్ని సంఘాల వారు ప్రజా ప్రతి నిధులతో కూడిన ప్రభుత్వం ఉంటుంది. ప్రజలే వారిని ఎన్నుకుంటారు. ప్రెన్‌బిటేరియన్, రిఫార్, యునైటిడ్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్. మరికొన్ని సంఘాలు ఎలాంటి ప్రభుత్వ విధానాలు ఉండనీవారు కూడా ఉన్నారు ఉదా॥ – బ్రదరన్ గ్రూప్.

ప్రతి విశ్వాసి కూడా యాజకుడే అని బైబిలు చెబుతుంది. దేవుని దృష్టిలో అందరూ సమానమే (1పేతు 2:5-9). స్థానిక సంఘంలో ఒకే వ్యక్తికి సభ్యధికారం ఇస్తే లేదా మతశాఖ అంతటపైన ఒకేవ్యక్తి అధిపత్యం కలిగి ఉంటే అది బైబిలు ప్రకారం సరైనదికాదు. నా అభిప్రాయం ఇది, నూతన నిబంధనను, సంఘ చరిత్రను అధ్యయనం చేశాక, నాకు తెలిసిందేమిటంటే అన్ని ముఖ్య విషయాలపై ప్రజల సమ్మతి ఎంతో ముఖ్యం. నాయకులను వారు గౌరవించి, నమ్మిక యుంచినప్పుడు, వారు వీరి ఆలోచనలకు, నడిపింపుకు విదేయులౌతారు, అయితే సరైన నాయకత్వం లేకపోతే విశ్వాసులు తిరిగి సరైన రీతిలో నడిపించుట కోరవచ్చును. నాయకులు కూడా ప్రజలను నమ్మాలి, గౌరవించాలి, దేవుడు వారితో కూడా మాట్లడుతాడని, వారిద్వారా కూడా పని

చేస్తాడని తెలుసుకోవాలి. నా పరిచర్య అంతటిలో ఇది బాగా పని చేసింది. దేవుడు ఇతర రాకలైనా ప్రభుత్వ విధానాలో కాడా, పని చేయగలడు, పని చేస్తాడు.

**సంఘ విశ్వాస ప్రమాణము :** దేనిని అనుసరించాలను కుంటున్నాడు, అది ఏ విధంగా పనిచేస్తుందో ఒక ప్రభుత్వ విధానాన్ని ఏర్పాటు చేసుకోవడం ఏ విశ్వాసుల గుంపుకైనా మంచిదే. ప్రభుత్వాలు, వ్యాపారవేత్తలు ఇలాగే చేస్తారు. రాజ్యంగము సంఘంలో ప్రతి ఒక్కరు ఏమి చేయాలో వివరిస్తుంది. సంఘం ఏ విధంగా పని చేస్తుందో, దాని ప్రభుత్వం ఏ విధంగా పని చేస్తుందో సవిరంగా చెబుతుంది. విషయాలను ఏ విధంగా చేయాలో ప్రజలకు సవాలు చేస్తూ, లేదా మార్పు చేసేలా ఉంచుతుంది.

సంఘం ఎప్పుడు, ఎలాగు, ఎందుకు, ఎంత తరచుగా ప్రభు భోజన సంస్కారాన్ని పాటించాలి, ఎక్కడ, ఎప్పుడు బాప్తిస్మము ఇవ్వాలో రాజ్యాంగం వివరిస్తుంది. ఒక వ్యక్తి సంఘంలో ఏ విధంగా సభ్యునిగా చేరుతాడో, ఒక సంఘం నుండి మరో సంఘానికి సభ్యత్వాన్ని మార్చడం ఎలాగో తెలియ జేస్తుంది. సంఘ క్రమ శిక్షణ స్పష్టంగా చెప్పబడాలి. సంఘం ఏ విధంగా పరి పాలన సాగించాలో వివరించాలి, కాపరిని ఏ విధంగా ఎన్నుకోవాలి, అర్హత లేమై ఉండాలి, కాపరిని అవసరమైతే ఏ విధంగా తొలిగించాలి అనే విషయాలను కూడా స్పష్టంగా పేర్కొనాలి. పాస్టరు యొక్క బాధ్యతలు, ఆయన అధికారానికి గల పరిమితులు కూడా వ్రాయాలి. అలాగే సహాయ కాపరి, పరిచారకులు, పరిచారకురాండ్రు అను గురించి, స్త్రీ, యువ నాయకులను గురించి కాడా వివరించబడాలి. నిర్ణయాలు ఏ విధంగా తీసుకోవాలి కూడా వివరించాలి. కేవలం పాస్టర్ లేదా పాస్టర్ మరియు ఇతర చర్చ్ నాయకులు లేదా విశ్వాసులందిరి సమ్మతితో నిర్ణయాలు తీసుకోవాలా? ఈ విషయాలు చాలా ప్రాముఖ్యమైనది, అంకిత పూర్వకంగా రాజ్యంలో వ్రాసి పెట్టుకోవాలి అప్పుడు సంఘం ఏ విధంగా నడిపించబడుతుందో అందరికి తెలుస్తుంది.

విశ్వాస ప్రమాణం కూడా అత్యవసరం. బైబిలులోని మౌలిక సిద్ధాంతా లను గురించి మేము నమ్ముచున్నామని వాటిని సంక్షిప్తంగా ఒక ప్రమాణంగా వ్రాసుకోవాలి. నూతన సభ్యులకు వాటిని బోధించుటకు వీలవుతుంది. ప్రతిదీ విశ్వాస ప్రమాణాన్ని బట్టి బోధించుట వలన తప్పులు దొర్లకుండా ఉంటుంది.

లేఖనాలను గురించి, తండ్రియైన దేవుని గురించి, పరిశుద్ధాత్మను గురించి, సంఘము, ప్రవచనము సౌవార్తీకరణ, మిషన్స్, కృపావరాలు మున్నగు విషయాలపై సంఘం ఒక అవగాహన కల్గి ఉండి వాటిని ప్రమాణంగా వ్రాసిపెట్టుకోవాలి.

ప్రతి కాపరి తన స్వంత విశ్వాస ప్రమాణాన్ని వ్రాసి పెట్టుకోవాలి, తన నమ్మకాన్ని దృఢపరచుకోవాలి. ప్రశ్నించబడినప్పుడు, సందేహాలు తలెత్తినప్పుడు, ఇతరులకు బోధించాల్సి వచ్చినప్పుడు, ఈ విశ్వాస ప్రయాణాన్ని వాడుకోవచ్చును. పరిచర్యలో ప్రవేశించేటప్పుడు విశ్వాస ప్రమాణాన్ని వ్రాసిపెట్టుకోవడం మంచిది.

**పరిచారకులు :** స్థానిక సంఘంలో రెండు రకాలైన నాయకుల గుంపులను నూతన నిబంధనలో చూస్తాము. ఆధ్యాత్మిక నాయకులు ఆధ్యాత్మిక అవసరాల మీద దృష్టిని పెడతారు. వీరినే పాస్టర్, కాపరి, సేవకుడు, పెద్ద, అధ్యక్షుడు, బిషప్ అని పేర్కొంటారు. ఆధ్యాత్మిక అర్థాలను 1తిమో 3:1-7, తీతు 1:6-9 లో చదవగలము.

అదనంగా, సంఘం యొక్క భౌతిక అవసరతలను పర్యవేక్షించేందుకు కొంత మంది నాయకులు కావాలి. వీరినే **పరిచారకులు** అంటారు (అ.కా. 7). వీరు భౌతిక అవసరాల పట్ల, ఆర్థిక పరమైన విషయాలపై శ్రద్ధ చూపుతారు. వీరి అర్హతలను 1తిమో 3:8-13లో చదువగలము.

నూతన నిబంధనలో పరిచారకురాండ్రులను గురించి, కూడా చదువుతాము వీరు పురుష పరిచారకులకు సహాయపడాలని, స్త్రీల మధ్య, బిడ్డల మధ్య పరిచర్య చేస్తారు (1తిమో 3:11). పరిచారకు రాండ్ర పరిచారకుల ఆధీనంలో పనిచేసి వారికి నివేదిస్తారు. వీరు సంఘ పరిచర్యలలో ఎంతో సహాయపడతారు.

**అవిధేయతగల గొఱ్ఱె :** కొన్ని సార్లు ఒక గొఱ్ఱె ఇతర గొఱ్ఱెలను, లేదా కాపరి మీద దాఢి చేస్తుంది. కాపరి కంటే తమకే ఎక్కువగా తెలుసునని భావించి ఇతరు గొఱ్ఱెలను తప్పుత్రోవ పట్టిస్తాయి. లేదా అవిధేయుడై మందను విడిచి వెళ్ళిపోతారు. మంచి కాపరి ఇలాంటి వారి పట్ల ప్రేమ పూర్వకంగా వ్యవహరించి గట్టిగా మందలించాలి. నాయకులు అతన్ని హెచ్చరించాలి. మారకపోతే మంద నుండి వెలివేయాలి. కాపరిగా అలాంటి పని చేయడం సంతోషాన్ని ఇవ్వదు గాని కొన్ని సార్లు తప్పదు (మత్త 18:15-17; 1కొరి 5:1-13; తీతు

1:13; గలతీ 6:1). ఇతర విశ్వాసులకు బాధ కలుగకూడదని క్రమశిక్షణలో ఉంచాల్సిన అవసరం ఉంది. అయితే త్రోవ తప్పిన గొఱ్ఱె తప్పు తెలుసుకునేలా మనం వ్యవహరించాలి (1కొరి 5:5; 2 కొరి 2:5-11). సంఘ క్రమశిక్షణ, **'బి'** గొఱ్ఱెలను కాపాడే బాధ్యతలో చదువుము).

***అన్వయపు ప్రశ్నలు :*** ఏ లాంటి సంఘ ప్రభుత్వం మంచిదని నీకనిపిస్తుంది? ఎందుకు? దానిని బలాలేమి? బలహీనతలేమి? బలహీనతలను ఏ విధంగా అధిగమించగలము? సంఘ సభ్యత్వనికి ఏపని అవసరమౌతాయని నీవనుకుంటున్నావు? బైబిల నుండి నీవు ఈ విషయాలను ఏ విధంగా సమర్థస్తావు?

**5. సంఘం యొక్క సంస్కారములు :**

**ప్రతి విశ్వాసి ప్రభు రాత్రి భోజనం :** పాటించాల్సినవి రెండు సంస్కారాలు, ప్రభు యొక్క రాత్రి భోజనం బాప్తిస్మము, ఆయన సిలువ వేయబడక ముందు రాత్రి యేసు ప్రభువు రాత్రి భోజన సంస్కారాన్ని స్థాపించాడు (మత్త 26:17 -29; 1కొరి 11:23-30). నేను వెళ్ళిపోయాక కూడా ఇది చేస్తూ ఉండుడని తన శిష్యులకు ఆజ్ఞాపించాడు. "నన్ను జ్ఞాపకం చేసికొనుటకు దీనిని చేయుడి" (1కొరి 11:24-25) మనకోసం యేసు చింధించిన రక్తాన్ని నలుగగొట్టబడిన ఆయన శరీరాన్ని జ్ఞాపకం చేసికొనుటకు ఈ సంస్కారాన్ని ఆచరించడం జరుగుతుంది (1కొరి 10:16).

ఎంత తరచుగా ఈ సంస్కారాన్ని ఆచారించాలి అని బైబిలు స్పష్టంగా చెప్పలేదు. ఆరంభ సంఘం వారు కూడుకున్నప్పుడు, ప్రతి వారం ఆచరించే వారు (అ.కా. 20:7). అయితే మనం కూడా ఆలాగున చేయమని ఆజ్ఞాపించ బడలేదు. ఎలాంటి పదార్థాలను వాడాలో కూడా చెప్పలేదు. యేసు తన శిష్యులతో కలిగి పస్కాను ఆచరించేటప్పుడు పులియని రొట్టెను, ద్రాక్షా రసాన్ని వాడెను. అయితే ప్రతి సంఘం వారి సాంప్రదాయం ప్రకారం ఏ పదార్థల ను వాడాలో వారే నిర్ణయించుకోవాలి. యేసును ప్రేమ పూర్వకంగా జ్ఞాపకం చేసుకొనుటకు ఈ సంస్కారాన్ని ఆచరిస్తున్న మనే విషయం ముఖ్యం ఎప్పుడు, ఎలాగు చేయాలి అన్నది ముఖ్యం కాదు. కేవలం సంస్కారంలో పాల్గొనుట ద్వారా మన మేమి సాధించలేము. ఒకే ఒక ప్రయోజనము మన కోసం ఆయన సిలువలో చేసిన వాగ్ధానాన్ని బట్టి ఆయనను హృదయ పూర్వకంగా స్తుతించగలము.

వారానికోకసారి లేదా మాసానికోకసారి లేదా వారికి ఏది అనుకూలమైతే ఆ విధంగా కాపరులు ప్రభువు రాత్రి భోజన సంస్కారాన్ని ఆచరించవచ్చును. తమ సంఘాలలో కేవలం కాపరి మాత్రమే ఆ సంస్కారాన్ని ఇవ్వాలని బైబిలు చెప్పడం లేదు. తండ్రి తన కుటుంబాన్ని నడిపించడంలో తప్పులేదు. ఏ వ్యక్తియైన లేదా విశ్వాసుల గుంపు ప్రభువు రాత్రి భోజన సంస్కారాన్ని ఆచరించవచ్చును ఒకే ఒక అర్హత ఏంటంటే ఇందులో పాల్గొనే వారు తెలిసి పాపంలో జీవించ కూడదు (1కొరి 11:27-32).

ప్రభువు భోజన సంస్కారంలో పాల్గొనుట ఆచారం కాదు, పాపాన్ని తొలగించ లేదు, దేవుని నుండి మెప్పు పొందదగిన గొప్ప పనేమి కాదు. ద్రాక్షా రసము, రొట్టె రూపాలు మారవు, అవి అలాగే ఉంటాయి. మన హృదయాలలో మార్పు వస్తుంది. మన కోసం యేసు చేసిన బలి యాగాన్ని జ్ఞాపకం చేసికొని కృతజ్ఞతలు చెల్లించడమే. రక్షణ కోసం ఆయన కార్చిన రక్తాన్ని, నలుగ గొట్టబడిన ఆయన శరీరాన్ని జ్ఞాపకం చేసుకోవడమే. రొట్టె ద్రాక్షా రసము ఉచితంగా తీసుకొన్నట్లే రక్షణను కూడ ఉచితంగా స్వీకరించాలి. రుసుము వేరొకరు చెల్లించారు గాని మనం విశ్వాసంతో స్వీకరించాలి.

**బాప్తిస్మము :** బాప్తిస్మము కూడా బాహ్య ఆచారమే, అంతరంగంలో వున్న విశ్వాసాన్ని బాహ్యంగ ప్రదర్శించే సంస్కారము నీటిలో మునిగే చర్య ముఖ్యం కాదు, హృదయ వైఖరీ ముఖ్యమైనది మానవాళిలో తనకు తాను గుర్తించుకొనుటకు యేసు కూడా బాప్తిస్మము పొందెను (మత్త 13:17). మన బాప్తిస్మము యేసుతో మన గుర్తింపును చూపిస్తుంది (1పేతు 3:21; గలతీ 2:20; రోమా 6:3). యేసు చనిపోయి, సమాధి చేయబడి తిరిగి లేచాడు. మనం బాప్తిస్మము పొందుటకు నీటిలో మునిగినప్పుడు మనం కూడా చనిపోయాము, సమాధి చేయబడ్డాము, ఆయనతో పాటు నూతన జీవితాన్ని తిరిగి లేచాము అనే అర్థాన్ని ఇస్తుంది (రోమా 6:1-7; గలతీ 2:20).

ప్రభు రాత్రి భోజన సంస్కారము వలె బాప్తిస్మము కూడా విశ్వాసుల కొరకే ఆజ్ఞాపించబడింది (మత్త 20:19-20; అ.కా. 2:38; 22:16). ప్రభు రాత్రి భోజన సంస్కారము వలెకాక బాప్తిస్మము ఒకేసారి ఇవ్వబడుతుంది. మనం చనిపోయాము క్రీస్తుతో కూడా లేపబడ్డాము అనే భావనతో (గలతీ 3:26-27). రక్షణ ఒకసారి కలిగే సంఘటన అదే విధంగా బాప్తిస్మము కూడా ఒకసారి జరిగేది. మళ్ళి మళ్ళి బాప్తిస్మము ఇవ్వబడదు. ప్రత్యేక పరిస్థితిలో

తీసుకొన్నప్పుడు వేరే మత పరమైన అచారంగా జరిగిందనిపించినప్పుడు, నిజమైన పశ్చాత్తపం మారుమనస్సు కల్గినప్పుడు తిరిగి బాప్తిస్మము తీసుకొవచ్చును. అయితే ప్రత్యేకమైన పరిస్థితుల్లోనే తీసుకోవాలి, విశ్వాసి ఒక సారి బాప్తిస్మము తీసుకున్నాక, మరో సంఘంలో సభ్యునిగా చేయుటకు మరలా ఆ సంఘంలో బాప్తిస్మము తీసుకోకూడదు.

**రక్షణ కొరకు బాప్తిస్మము అవసరం లేదు :** రక్షణ కేవలం కృప విశ్వాసము ద్వారానే (రోమా 3:22,24,25,26,28,30; 4:5 గలతీ 2:16; ఎఫె 2:8-9; ఫిలి 3:9). అ.కా. 2:38 లో "మారుమనస్సు పొంది, బాప్తిస్మము పొందుము" అని చెప్ప బడింది. మరికొన్ని చోట్ల రక్షణ బాప్తిస్మము రెండు ఒకటేలా చెప్పబడింది. అయితే నూతన నిబంధన వ్రాయబడిన గ్రీకు భాషలో ఒకే ఒక ఆజ్ఞ మారుమనస్సు పొందుము. మారుమనస్సు పొందాక బాప్తిస్మము, హృదయంలో జరిగిన మార్పుకు బాహ్యంగా చూపించే ఒక చర్య బాప్తిస్మము. పెంతుకొస్తు రోజున పేతురు సందేశములో (అ.కా. 3:12-26) బాప్తిస్మము గురించి ఏమి పేర్కొనలేదు, పౌలు కూడా సువార్త ప్రకటనలో భాగంగా బాప్తిస్మమును చేర్చలేదు (1కొరి 15:1-4). 1కొరి 1:17లో క్రీస్తు నన్ను బాప్తిస్మమిచ్చుటకు పంపలేదు, సువార్తను ప్రకటించటకే పంపెను అని ప్రకటించెను. ఆ విధంగా సువార్తను బాప్తిస్మములో వేరుచేసి స్పష్టంగా చెప్పెను.

రక్షణ పొందిన వెంటనే మనం పరిశుద్ధాత్మను పొందుకుంటాము అంతే గాని బాప్తిస్మము పొందాక కాదు (అ.కా. 10:42; 1కొరి12:13). పరిశుద్ధాత్ముడు రక్షణ ఇస్తాడు, విశ్వాసముంచినప్పుడు, నూతన జన్మానుభవాన్ని తీసుకొని వస్తాడు.

బాప్తిస్మము లేకుండా రక్షింపబడిన వారిని గురించి బైబిలు చెబుతుంది. పశ్చాత్తాపపడిన స్త్రీ (లూకా 7:37-50) పక్ష వాతముతో బాధపడుచున్న వ్యక్తి (మత్త 9:2), సుంకరి (లూకా 18:13-14) సిలువ మీద వ్రేలాడే దొంగ (లూకా 23:39-43). వీరంతా బాప్తిస్మము లేకుండానే పాపక్షమపణను అనుభవించారు. కొర్నిలీ కూడా బాప్తిస్మము పొందకుండానే విశ్వాసి (అ.కా. 10:44-48). ఐతియోపీయుపడైన నపుంసకుడు (అ.కా. 8:26-40). నీటి బాప్తిస్మము కచ్చితంగా ప్రాముఖ్యమైనదే సాధ్యమైనంత త్వరగా రక్షింపబడిన వారికి బాప్తిస్మము ఇవ్వలి. అయితే రక్షణకు బాప్తిస్మము ప్రాముఖ్యమైనదని

నూతన నిబంధన చెప్పడం లేదు. యేసు మరణ పునరుత్థానాల ద్వారా అంతరంగంలో జరిగిన శుద్ధతకు బాహ్య సూచన మాత్రమే బాప్తిస్మము.

**ముంచడం ద్వారా బాప్తిస్మము :** వీటకి కొందరు చిన్న పిల్లలకు బాప్తిస్మమిస్తున్నారు. పెద్ద వారి మీద చిలకరింపు బాప్తిస్మమిస్తున్నారు, అయితే దేవుని ఉచితమైన రక్షణను స్వీకరించుటకు పరిపక్వత గలవారు నీటిలో నిండుగా ముంచబడాలని బైబిలు ఆజ్ఞాపిస్తుంది. దీనికి బైబిలు సమర్ధనలు ఎన్నో ఉన్నాయి. “బాప్తిస్మము” అనగా ముంచడం ఒక బట్టను రంగు నీళ్ళలో నిండుగా ముంచడం అనే అర్థాన్నిస్తుంది. లేదా ఓడ పూర్తిగా నీట మునగడం. నీళ్లు పోయడం, నీళ్లు చిలకరించడం అనే భావనతో బాప్తిస్మమును వాడితే వేరే గ్రీకు పదాలను వాడేవారు.

అదనంగా, నూతన నిబంధనలో వాడబడిన మాటలు, లోనికి ‘ఆయనతో కూడా’ నిండా ముంచడం అనే భావాన్నిస్తున్నాయి. ముంచబడడం యేసు మరణం సమాధిచేయబడడం మరియు తిరిగి లేవడం అనే భావాన్నిస్తుంది. క్రైస్తవుడు పాత విధానాలను చనిపోయి, క్రీస్తులో నూతన జీవన విధానంలోకి తిరిగి లేచాడు అని బాప్తిస్మము అర్థాన్నిస్తుంది. (రోమా 6:1-4; కొలొస్సీ 2:10-12).

యూదా మతంలోకి వేరే వారెవరైనా మారినప్పుడు. యూదుల ఆచారానికి, క్రైస్తవ బాప్తిస్మానికి మారిన వ్యక్తి అలానే నీటిలో మునుగుతాడు, క్రైస్తవ బాప్తిస్మము వేరొకరి చేత ఇవ్వబడుతుంది. విశ్వాసి తీసుకుంటాడు రక్షణ ఒకడు తనకు తాను సంపాదించుకునేది కాదు, ఉచితంగా స్వీకరించబడేది అనే అర్థాన్నిస్తుంది.

ఆదిమ సంఘంలో ముంచడం ప్రక్రియనే వాడారు, నూతన నిబంధనలో బాప్తిస్మము అనగా నీట ముంచడమే. ఐతియోపయుడైన నపుంసకుడు, “ఇదిగో, నీళ్ళు” (అ.కా. 8:36) వారు నీటిలోకి వెళ్లి బయటికి వచ్చారని వ్రాయబడి ఉన్నది. దానిలో మునిగేంత నీళ్లు అక్కడుండెను. మునిగేంత లేకపోతే నీళ్లలోకి ఎందుకు వెళ్తారు?

తూర్పు సనాతన సంఘాల వారు, గ్రీకు భాషను మొదటి శతాబ్ధము నుండి నిరంతరంగా వాడుచున్నవారు చిలకరింపు లేదా నీళ్లు తల మీద పోయుట ద్వారా కాక నీటిలో ముంచడం ద్వారానే బాప్తిస్మమిస్తారు.

**బాప్తిస్మము చిన్నపిల్లలకు కాదు :** చిన్న బిడ్డలకు బాప్తిస్మమివ్వడం బైబిలలో ఎక్కడ వ్రాయబడలేదు. యేసు కోసం నిర్ణయం చేసుకొగలవారు మాత్రమే బాప్తిస్మము తీసుకోవాలి. యేసు కోసం సమర్పించుకోగల వారికి మాత్రమే బాప్తిస్మము ఇవ్వాలి (అ.కా. 10:48; 8:36-38; లూకా 3:21-22; మత్త 28:19-20). ఒక స్పందనగా ఒక రక్షణ సాక్ష్యంగా బాప్తీస్మము ఇవ్వబడుతుంది. రక్షణను అంగీకరించిన వారికి మాత్రమే బాప్తిస్మము ఇవ్వబడుతుంది.

ఎవరు బాప్తిస్మమివ్వాలి అనేది అంత ప్రాముఖ్యము కాదు, ప్రభు రాత్రి భోజన సంస్కారాన్ని ఎవరైనా ఇవ్వచ్చును, అదే విధంగా బాప్తిస్మానికూడ ఎవరైనా ఇవ్వవచ్చును. ఆధ్యాత్మిక నాయకుడు, పాస్టర్, ఎవరైనా గృహ యజమాని, విశ్వాసియైతే తమ కుటుంబస్తులకు బాప్తిస్మము ఇవ్వవచ్చును. కుటుంబం అంతా కలిసి యేసును వెంబడించేలా ప్రోత్సాహించుము. నేను ఇలాగే చేసేవాడిని, అది ఎంతో అర్థవంతంగా అనిపించింది.

పెద్దవారు సంఘంలో చేరాలంటే బాప్తిస్మము అవసరం. అయితే అప్పటికి సంఘంలో చేరాలని అనుకోని వారికి కూడా నేను బాప్తిస్మము ఇచ్చాను. బాప్తిస్మము కేవలం సంఘ సభ్యత్వం కోసం తీసుకోకూడదు. అలాగే బాప్తిస్మము ఒక సంఘంలో తమకున్నంత మాత్రన వారు సంఘ సభ్యులుగా చేరాలని కాదు. స్థానిక సంఘంలో సభ్యులుగా చేరక ముందు రక్షణనుభవం పొందానని బాప్తిస్మము ద్వారా బహిరంగముగా ఒప్పుకోవడం అవసరం. బాప్తిస్మము క్రీస్తులో నిరంతరం జీవించుటను సూచిస్తుంది. చనిపోయి, క్రీస్తులో తిరిగి లేచిన అనుభవం. యేసు శిష్యులుగా పరిశుద్ధమైన జీవనాన్ని సాగిస్తాను అని ఒక సంఘంలో సభ్యునిగా చేరడం అది వేరే విషయం. సంఘ సభ్యత్వనికి ఎన్నో అవసరాలు ఉన్నవి. యేసుకు విధేయతగా జీవించుట, స్థానిక విశ్వాస గుంపుకు కట్టుబడి ఉండాలి. బాప్తిస్మము, సంఘ సభ్యత్వం రెండు వేరు వేరు సమర్పణలు, రెండింటిని కలుపకూడదు.

బాప్తిస్మము తీసుకునే వ్యక్తి కాపరిని లేదా ఆధ్యాత్మిక గురువును కలుసుకొని బాప్తిస్మము అంటే ఏమిటో వివరంగా తెలుసుకోవాలి. శిష్యత్వపు శిక్షణ ఇక్కడి నుండే ప్రారంభమౌతుంది. రక్షణ నిశ్చయత, శిష్యత్వం అనగానేమో, క్రైస్తవ జీవన శైలి ఏలాంటిదో, సంఘ సభ్యత్వం యొక్క ప్రాధాన్యతలను గురించి

వివరించాలి. బాప్తిస్మము క్లాసులను నడిపించాలి. బాప్తిస్మము తీసుకునే వారిని చక్కగా సిద్ధపరచే సాంప్రదాయం కొన్ని సంఘాలలో ఉంది.

**శిశు ప్రతిష్ట :** పసి పిల్లలను ప్రతిష్టంచడం ఆజ్ఞాకాదు. యేసు ఆజ్ఞా పించలేదు, సత్సంప్రదాయ సంఘం ఆచరిస్తుంది. శిశు ప్రతిష్ట రక్షణ నియ్యదు. పెద్ద వారై యేసును అంగీకరించాకే వారికి రక్షణ సిద్ధిస్తుంది. దేవునికి మనుమరాండ్రులు, మనుమళ్ళు లేరు కేవలం బిడ్డలు మాత్రమే ఉన్నారు.

తల్లిదండ్రులు తమ పసివారిని సంఘం ఎదుట ప్రతిష్టించడం ప్రోత్సహకరమైనదే. మత సాంప్రదాయమే. ఆ సమయంలో పాస్టర్ వారి ఇంటిని దర్శించి రక్షణను గురించి వివరించే వీలు కలుగుతుంది. బిడ్డలను ప్రభువును తెలుసుకునేలా పెంచడం ఎలాగోవారికి తెలుయజేయవచ్చును. ఒక బాలుడు సంఘంలో ప్రతిష్టింపబడితే అది మంచి మాదిరిని కనబరుస్తుంది. యేసును రక్షకునిగా అంగీకరించాడని అందరికి చెప్పే మంచి అవకాశాన్నిస్తుంది. వారు దేవునికి ప్రతిష్టింపబడ్డారని వారికి తెలియజేసినప్పుడు, వారి ఆధ్యాత్మిక ఎదుగుదలను అది గట్టి పూనాదిగా ఉంటుంది. ప్రతిష్టింపబడ్డామనే అవగాహన ఆ బిడ్డ జీవితంలో భద్రతను, ఉద్దేశాన్నిస్తుంది. ప్రతిష్ట పాస్టర్ గారిచే చేయ బడుతుంది (1సమూ 1:20-28; కీర్త 103:17-18; మత్త 19:13-15; మార్కు 10:13-16; లూకా 18:15-17). మున్నగు లేఖన భాగాలను వాడుతూ సందేశాన్ని ఇచ్చి ప్రతిష్టచేయవచ్చును.

బాలుడు తల్లి దండ్రుల ద్వారా సంఘంచే దేవునికి సమర్పించు కొన్నప్పుడు, తల్లి దండ్రులు కూడా ఆ బిడ్డను యేసు కొరకు శ్రద్ధగా పెంచుతామని దేవునికి తమకు తాము ప్రతిష్టించుకొంటున్నారు. కాబట్టి క్రైస్తవ తల్లిదండ్రులు మాత్రమే ఇలాగు చేయగలరు. ఒకవేళ తల్లి లేదా తండ్రి మాత్రమే విశ్వాసియై ఉండి, ఆ బిడ్డను దేవునికి ప్రతిష్ట చేయాలనుకున్నప్పుడు, అవిశ్వాసియైన తల్లి లేదా తండ్రికి రక్షణను గురించి వివరించుటకు ఇది తగిన సమయము, బిడ్డను బట్టి విశ్వాసియైన తల్లి లేదా తండ్రిని బట్టి ఆ బిడ్డను ప్రతిష్టించాలి. తల్లి లేదా తండ్రి విశ్వాసియైతే దేవుడు ఆ విషయాన్ని గౌరవిస్తాడు మనం కూడా గౌర వించాలి (1కొరి 7:14).

తల్లిదండ్రులు ఇద్దరు అవిశ్వాసులైతే వారితో మనం మాట్లాడి, ఎందుకు తమ బిడ్డను ప్రతిష్టించాలనుకుంటున్నారో తెలుసుకోవాలి. సువార్త సత్యమును

గురించి మాట్లడుటకు ఇది మంచి విధానము. అక్కడినుండి వెళ్లక ముందు నేను దేవునికి ప్రార్థన చేస్తాను. వారికి యేసు యొక్క అవసరాన్ని చూపించమని కోరుతాను. అంతేకాక వారు కోరినట్టుగా ఆ బిడ్డను ప్రతిష్ట చేస్తాను. ఈ బిడ్డను తన బిడ్డగా స్వీకరించి కాపాడుమని ప్రార్థిస్తాము, రక్షణ జ్ఞానం ఆతనకి ఈ బిడ్డ తన జీవిత కాలం దేవుని సేవించేలా చేయమని ప్రార్థిస్తాను. తరువాత కాలంలో రక్షణ ఆబిడ్డ వ్యక్తిగత విషయమని తల్లిదండ్రులు అర్థం చేసుకునేలా వివరిస్తాను. సంఘ కార్యక్రమంలో ఈ బిడ్డను గురించి ప్రార్థించను ఎందుకంటే అవిశ్వాసులైన తల్లిదండ్రులకు తప్పుడు సంకేతాలు వేళ్లే ప్రమాదం ఉంది. క్రైస్తవ్యం దేవునితో మనకున్న వ్యక్తిగత సంబంధమని, ఆచార, సాంప్రదాయాలు కావని వారు తెలుసుకోవలసి ఉంది.

**రక్షింపబడుటకు వయస్సు :** తన పాపాన్ని గుర్తించి, యేసుక్రీస్తు ఉచిత రక్షణను స్వీకరించుటకు కనీస వయస్సు ఇంత అని బైబిలు చెప్పడం లేదు. చాలా మంది చిన్న పిల్లలు 4–5 సంవత్సరాల వయస్సు గలవారు విశ్వాసాన్ని ఒప్పుకొని తమ జీవిత కాలమంతా యేసును వెంబడించిన వారున్నారు. యేసుకు తమ సమస్తాన్ని అంకితం చేసినప్పుడు రక్షణ వస్తుంది. ఏది తన చేతితో అంటి పెట్టుకొని ఉండకుండా శరీరక మానసిక సమస్యలతో పాటు సమస్తాన్ని ఆయనకు అప్పగించాలి. మనకు ఏమి తెలుసునో, వేటిని మనం అర్థం చేసుకోగలమో వాటిని బట్టి దేవుడు మనలను లెక్క అడుగుతాడు. మనకున్న సమస్తాన్ని ఇచ్చివేసే, యేసును గురించి మనం విన్నవాటినన్నింటికి విశ్వసించిన యెడల ఆ విశ్వాసమే మన రక్షణకు సరిపోతుంది. వారు ఎదుగుతూ ఉండగా యేసును గురించి మరింతగా వారు నేర్చుకుంటారు, ఆయన అవసరాన్ని స్పష్టంగా చూడ గలుగుతారు. వారు నిరంతరం తమకు తాము ఆయనకు సమర్పించుకుంటు ఉంటారు (రోమా 12:1–2). అయితే రక్షణ ఒక్కసారే కలుగుతుంది దేవుని వరాన్ని మొదటి సారి అర్థం చేసుకున్నప్పుడు, అంత స్పష్టంగా ఎరుగనప్పటికీ, స్వీకరించము. పెద్దవారు చిన్న పిల్లల్లాంటి విశ్వాసాన్ని కలిగి ఉండాలని యేసు తానే చెప్పెను. చిన్న బిడ్డలు పెద్దవారి వలె విశ్వాసాన్ని కల్గి ఉండాలని చెప్పలేదు (మత్త 18:2–4).

**బాప్తిస్మము వయస్సు** : నూతన విశ్వాసికి బాప్తిస్మము ఇచ్చుటకు కనీస వయస్సు ఎంత? అనే ప్రశ్నకు జవాబు కూడా కష్టమే వారు పెద్ద వారు అయ్యేంత వరకు

ఆగాలి, వారికి రక్షణను గురించిన అవగాహన కలిగేంత వరకు కనిపెట్టాలని కొందరు నొక్కిచెబుతారు. ఇందులో వివేకం లేదు, నేను వ్యక్తిగతంగా వారు కోరిన వెంటనే బాప్తిస్మమిస్తాను, వారి రక్షణను గురించి నిశ్చితాభిప్రాయాన్ని వారు కలిగి ఉన్నప్పుడు, ఎందుకు వారు బాప్తిస్మం తీసుకోవాలనుకుంటున్నారో నేను వ్యక్తిగతంగా తెలుసుకుంటాను అంతేగాని, బిడ్డను పెద్దయ్యేంత వరకు ఆగమని చెప్పను. యేసు వారున్నట్లుగానే వారిని స్వీకరించెను (మత్త 19:14). చిన్న బిడ్డలను తన యొద్దకు రాకుండా ఆటంకపరిచిన వారిని యేసు గద్దించెను (మార్కు 10:14). నేను అలాంటి వారి భారాన్ని మోయదలచుకోను. మీ బిడ్డలను బాప్తస్మము కోసం వత్తిడి చేయ వద్దని తల్లి దండ్రులకు చెబుతాను అయితే వారు కోరిన పిమ్మట వారిని నివారించను. బాప్తిస్మము ఇచ్చే ముందు దాని విశిష్టతను వివరిస్తాను. వారి నిర్ణయం సరైనదని నిరూపించబడితే బాప్తిస్మము ఇవ్వవచ్చును.

**ప్రభువు రాత్రి భోజన సంస్కారానికి వయస్సు :** యేసు రక్షణ సమకుర్పును అర్థం చేసుకున్నవారిని ప్రభువు రాత్రి భోజన సంస్కారంలో పాలు పొందేలా అనుమతించడం సాంప్రదాయం పేరుతో, దూరంగా ఉంచదని నేను కచ్చితంగా భావిస్తాను. యేసు యొద్దకు వారు వచ్చుటకు ముందుకు వచ్చినప్పుడు నేను మధ్యలో కల్పించుకోను. చిన్న బిడ్డలను అభ్యంతర పరచువాడెవడో వాడు మెడకు పెద్ద తిరుగటి రాయి కట్టబడిన వాడై మిక్కిలి లోతైన సముద్రములో ముంచి వేయబడుట వానికిమేలు అని యేసు చెప్పెను (మత్త18:6; మార్క 9:42; లూకా 9:56 మూడు సువార్తలలో వ్రాయబడిందని గ్రహించవలెను). ప్రభు భోజన సంస్కారాన్ని వాడుతూ తల్లిదండ్రులు జరుగుచున్న దానిని అర్వాన్ని ప్రాధాన్యతను బోధించుటకు, శిక్షణ ఇచ్చుటకు వాడుట ఎంతో ప్రాముఖ్యమైన విషయము (ద్వితి 6:7; 11:19). చిన్న బిడ్డలను ప్రభువు భోజన సంస్కారంలో పాల్గొనకుండా నివారించడం ఎంతో అపాయకరమైన విషయం. అందుకే వారిని సంస్కారంలో పాల్గొనుటకు అనుమతించడం మంచిది. యేసు వద్దకు వచ్చుటకు ఎలాంటి అర్హతలు అవసరంలేదు, యేసును వెంబడించుటకు తొందర ఏమి లేదని కూడా నేను వారిని నివారించను.

**సంఘ సభ్యత్వం కోసం వయస్సు :** నా పరిచర్యలో రక్షణ, బాప్తిస్మము గురించిన అవగాహన కలిగిన వారికి నేను బాప్తిస్మమిస్తాను. యౌవనస్తులు

బాప్తిస్మము పొందవచ్చును గాని 18 యేండ్లు వరకు వారు సంఘ సభ్యులుగా ఓటు వేసే హక్కును కల్గి ఉండరు అని మా సంఘ రాజ్యాంగంలో చెబుతుంది. ఓటు వేయుటకు అమెరికా దేశంలో కనీస వయస్సు 18 ఏండ్లు 18వ ఏట వరకు వారు సభ్యులుగా ఉండి బాధ్యతలను, ప్రయోజనాలను పొందవచ్చును ఆ తరువాత నిర్ణయాధికారం కలిగి ఓటు హక్కును కలిగి ఉండ వచ్చును.

***అన్వయపు ప్రశ్నలు :*** యేసు నందు విశ్వాస ముంచినప్పుడు నీ వయస్సు ఎంత? ఒక వ్యక్తి క్రైస్తవుడు అవుటకు వయస్సు ఎంత ఉండాలి అని నీ అభిప్రాయం, ప్రభువు రాత్రి భోజన సంస్కారంలో పాల్గోనేవారి కనీస వయస్సు ఎంత ఉండాలి? ఏ వయస్సులో బాప్తిస్మము తీసుకోవాలి? ప్రార్థన బైబిలు అధ్యయనం ద్వారా ఈ విషయాలలో ఒక నిర్ణయానికి రావడం చాలా ప్రాముఖ్యం ఇబ్బందికరమైన పరిస్థితులు తలెత్తాకముందే నీకు నీవు ఒక నిశ్చితాభిప్రాయానికి రావడం మంచిది.

### 6. సంఘం యొక్క సేవా కార్యక్రమాలు :

సంఘం సభ్యులకు మరియు సమాజానికి అనేక సేవా కార్యక్రమాలను నిర్వర్తిస్తుంది. కొన్ని సేవలు సంఘం కూడినప్పుడు కొన్ని సేవలు వ్యక్తిగతంగా, మరికొన్ని సేవలు తెరవెనుక జరుగుతాయి, కేవలం పాస్టరుకే ఇవి తెలుస్తాయి. ఈ కార్యక్రమాలను పాస్టరే నేరుగా లేదా తాను శిక్షణ ఇచ్చిన వ్యక్తుల ద్వారా జరుగుతాయి. అవేవో చూద్దాం.

**వివాహాలు :** సంఘంలోనే లేదా పాస్టర్ గారిచే మాత్రమే వివాహం చేసుకోవాలని బైబిలులో ఎక్కడ చెప్పబడలేదు. అయితే దేవుని సమక్షములో సంఘం ఎదుట వివాహం చేసుకోవాలనుకోవడం తప్పుకాదు. వివాహాలు చట్ట బద్దంగా జరిగించినా అది దేవుని దృష్టిలో చెల్లుతాయి. అయితే క్రైస్తవ వివాహం క్రైస్తవుల సమక్షంలో జరిగించుకోవడం ప్రత్యేకమైనది. యేసు కానాలో వివాహనికి హాజరవ్వడం ద్వారా దేవుని దృష్టిలో వివాహనికి మద్దుతు పలికెను (యోహను 2:1-11).

క్రైస్తవులుగా మనం మన ప్రభుత్వనికి లోబడి ఉండాలి. ప్రభుత్వ నియమాలకు కట్టుబడి ఉండాలి, వివాహం విషయంలో కూడా ఇది నిజము (రోమా 13:1-2). స్థానిక ప్రభుత్వంలో చట్ట బద్ధమైన వివాహనికి నియమాలు ఏమిటో కనుగొని వాటికనుగుణంగా వివాహం జరిగించాలి.

దేవుని దృష్టిలో వివాహం చేసుకోవడం, ప్రభుత్వ దృష్టిలో వ్యతిరేకం అయితే అది చెల్లదు (రోమా 13:1–70). ప్రభుత్వం వారు విధి అని చట్టాల ప్రకారం దంపతులు వివాహం చేసుకోకపోతే, దేవుని దృష్టిలో కూడా ఆ వివాహం ఆమోదించబడదు.

వివాహానికి ముందు స్త్రీ పురుషులను సలహాలివ్వడం చాలా గొప్ప ఆధిక్యత, అద్భుతమైన అవకాశం. వారితో ఎంత ఎక్కువ కాలం మనం సమయం గడిపితే అంత మంచిది. ప్రేమ, వావిహం విషయంలో దేవుడేమి చెబుతున్నాడో వారికి తెలియజేయాలి. (మరింత సమాచారం కోసం జెర్రీస్కోమియర్ గారు రచించిన "వివాహము మరియు పరిచర్య" అనే గ్రంథాన్ని చదవండి.) వారిని శిష్యత్వంలోనికి నడిపించడానికి కూడా ఇది తిగిన సమయం. (మరింత సమాచారం కోసం జెర్రీ స్కోమియర్ గారు రచించిన "ఆధ్యాత్మిక ఎదుగుదల మరియు శిష్యత్వము" అనే గ్రంథాన్ని చదవండి) వివాహంలో సందేశాలకు జెర్రీస్కోమియర్ గారు రచించిన "ప్రకటించుట మరియు బైబిలును బోధించుట" అనే గ్రంథాన్ని చదవండి.

వివాహం యొక్క అర్థాన్ని ఉద్దేశాన్ని గురించి బైబిలు ఏమి చెబుతుందో క్రైస్తవ దంపతులు తప్పని సరిగ్గా అర్థాం చేసుకోవాలి అంగీకరించాలి. తండ్రి బాధ్యత, భర్త బాధ్యత, తల్లి బాధ్యత, భార్య బాధ్యతలను గురించి ఈ విషయాలను వారు తెలుసుకునేలా చేసే బాధ్యత కాపరులదే. అందుకోసం, పాస్టరు గారి సమయాన్ని ఎక్కువగా వృదా చేయకుండా, వివాహం గురించిన మంచి గ్రంథాన్ని చదువుకోవచ్చును, "వివాహాము మరియు పరిచర్య" ల్లాంటి గ్రంథాలు ఇందులో పరిచర్యలో వున్న వారి కొరకు సూత్రాలు అందులో వున్నవి మరియు వివాహం చేసుకో బోయే వారికి కూడా అందలో మంచి సమాచారం ఉంది.

క్రైస్తవులు ఎవరిని వివాహం చేసుకోవాలో స్పష్టమైన విధి విధానాలను బైబిలు ఇస్తుంది. ఎదుగుచున్న మరో క్రైస్తువుని క్రైస్తరాలని (2కొరి 6:11). యేసుకు సమర్పించుకోలేని ఇద్దరి మధ్య వివాహన్ని జరిగించ కూడదు. యేసు పట్ల ఒకే రకమైన ప్రేమాభిమానాలు గలవారి మధ్యే వివాహాన్ని జరిగించాలి. విశ్వాసికి, అవిశ్వాసితో వివాహం జరిగించకూడదు. విశ్వాసంలో సమ ఉజ్జీవులై, నూటికి నూరు శాతం యేసును వెంబడించుటకు ఇష్టపడే

వారికి వివాహం జరిపించాలి. ఇద్దరు అవిశ్వాసులకు వివాహం జరిగించాల్సి వస్తే, వారితో బైబిలు సత్యాన్ని పంచుకునే గొప్ప అవకాశాన్ని ఈ సందర్భం ఇస్తుంది. దేవుని వెంబడించినట్లేయితే ఆశీర్వదింపబడతారని వారికి వివరంచగలం. ఒకసారి వివాహం సమయములో నేను చాలా జాగ్రత్తగా ఉండి అలాంటి వివాహాన్ని జరిగించాను. పాస్టర్ గారు వివాహం జరిగించుచున్నాడు గనుక దేవుడు మా వివాహాన్ని ఆశీర్వదిస్తాడు అని వారనుకోకుండా చాలా జాగ్రత్త పడ్డాను. ఈ విధంగా అవిశ్వాసులకు పరిచర్య చేసే గొప్ప అనుభవం నాకుంది. వివాహనికి హజరైయ్యే వారికి యేసును గురించి తెలియ జెప్పే గొప్ప అవకాశం. ఒకరు విశ్వాసియై, మరో వ్యక్తి అవిశ్వాసియైతే కూడా నేను వివాహన్ని జరిపింపను (2కొరి 6:14). ఏ క్రైస్తవ పాస్టరైనా జరిపిస్తాడని నేను అనుకోను. నేను కలిసి జీవిస్తున్నా క్రైస్తవ దంపతులకు పెండ్లి చేశాను. వారు వివాహం చేసుకోవడం మంచిదని, వారికి సలహా ఇచ్చి విశ్వాస జీవితంలో ఎదుగుటకు సహాయపడ్డాను. అయితే చర్చ్ లోపల వివాహం జరిగింపను. అలాగైతే వారు దేవుని అంగీకరించక పోయినా దేవుడు మా వివాహాన్ని ఆశీర్వాదిస్తాడని వారు అనుకునే వీలుంది. దేవుడు వీరిద్దరు వివాహం చేసుకోవాలని కోరుకుంటున్నాడు, వివాహం చేసుకోకుండా లైంగిక సంబంధాన్ని కలిగి ఉండడం పాపం అని వారికి స్పష్టం చేస్తాను. వివాహం సమయంలో నేనేలాంటి సందేశాన్నివ్వను. వారి జీవన విధానం దేవుని దృష్టిలో సరిగ్గా ఉందనుకునే ప్రమాదం ఉంది. గనుక వారిని ఇబ్బంది పెట్టను, లేదా విరోధంగా మాటలాడను.

వివాహితులైన వారిని వివాహం చేసుకోవడం దేవుని నియమానికి, మానవ నియమానికి విరుద్ధం. బహు భార్యత్వము పాపము ఒక్క పురుషునికి, ఒక స్త్రీ ఉండాలి (ఆది 2:18–25; మత్త 19:4–6).

క్రైస్తవులలో మరో వివాహము విడాకులు తీసుకున్న వారిని వివాహం చేసుకోవడం. దేవుడు విడాకులను అసహ్యాంచుకుంటాడు (మలాకీ 2:14–18). పాపాన్ని బట్టి ఆయన అనుమతిస్తాడు (మత్త 19:3–9), బైబిలలో లైంగిక అపవిత్రుత వలన మాత్రమే విడాకులకు అనుమతించబడింది (మత్త 5:32; 19:9). లేదా ఒక అవిశ్వాసి, విశ్వాసితో స్నేహం చేసి విడిచిపెట్టినప్పుడు మాత్రమే అనుమతించబడింది (రోమా 7:1–3; 1కొరి

7:39). ఒక వ్యక్తి క్రైస్తవుడు కాక ముందే విడాకులు తీసుకొని వుంటే, ఏ కారణం చేతనైనా కానివ్వండి, ఆ వ్యక్తి తిరిగి వివాహం చేసుకోవచ్చును అయితే విశ్వాసిని మాత్రమే వివాహం చేసుకోవాలి (1కొరి 7:20-27,39; 2కొరి 6:14). విడాకులు తీసుకున్నాక మరియు తిరిగి వివాహం చేసుకున్నాక ఒక వ్యక్తి క్రైస్తవుడైతే అతడు లేదా ఆమె కలిసి జీవించాలి, సంబంధాన్ని కొన సాగించాలి, తిరిగి మొదటి సంబంధానికి పోకూడదు (1కొరి 7:20).

మరో కేసు, ఒక క్రైస్తవుడు విడాకులు తీసుకుని, తిరిగి వివాహం చేసుకోవాలను కుంటున్నాడు. ఎవరి తప్పిదం వలన విడాకులు తీసుకున్నరు అనేది తేల్చడం కష్టం. సమస్య సంక్లిష్టంగా మారవచ్చును. ఒక వేళ విడాకులు తీసుకున్న క్రైస్తవుడు నిజంగా పశ్చాత్తాప పడితే, యేసును వెంబడిస్తున్ననని చూపిస్తే, ఆధ్యత్మికంగా ఎదుగుకొనుటకు కొంత సమయాన్ని గడుపుతాను. వారిని దేవుడు క్షమించి ఉంటే వారు పునరుద్ధరించబడతారు. దేవుడు కరుణ చూపుతాడు. నా జీవితంలో దేవుడు ఎంతో కరుణను చూపాడు. అలాగే ఇతరుల జీవితాలలోకూడా ఆయన కరుణ చూపుతాడని నాకు తెలుసు. హంతకులైన దావీదు, మోషే, పౌలు లాంటి వారినే క్షమించి పునరుద్ధరించాడు దేవుడు. వారిని దేవుడు సంతోషంగా వాడుకున్నాడు.

నేను వ్యక్తిగతంగా విడాకులను క్షమించరాని నేరంగా చూడడం లేదు. యేసు పాపాన్నంతటికి రుసుము చెల్లించాడు (1యోహా 1:7-9, తీతు 2:14). క్షమించ లేని పాపము అంటు ఏదీ లేదు అలాంటి వారిపట్ల యేసు కృపను, కనికరాన్ని చూపాలి (లూకా 6:36). కాబట్టి అలాంటి వారికి సలహాలిచ్చి, అన్ని సక్రమంగా ఉంటే వారికి వివాహం జరిపిస్తాను. నా అర్హతకు మించి దేవుడు నా పట్ల కృపను చూపుచున్నపుడు నేను కూడా ఇతరుల పట్ల కృప చూపబద్ధుడను (మత్త 5:7; 18:33). దేవుడు ప్రతి పాస్టర్‌ను ఈ విధంగా నడిపిస్తాడు అని నేను అనుకోను. లేదా నేను చేసినట్లే మీరు చేయాలని చెప్పుట లేదు, దేవునికి నీకు మధ్య విషయం అది. దేవుడు కనికరాన్ని చూపినట్టే మీరు కూడా చూపాలని నేను మీతో పంచుకుంటున్నాను. దేవుడు ప్రేమించే క్షమించే దేవుడు. తప్పిపోయిన కుమారుని విషయంలో ఈ విషయాన్ని చూశాము (లూకా 15:11-32). తండ్రిని కుమారుడు విడిచి వెళ్లక ముందున్న స్థానంలో ఆ కుమారుని తిరిగి పునరుద్ధరించెను.

***అన్యయపు ప్రశ్నలు :*** ఒక దంపతులను వివాహం జరిపించుటకు ఎలాంటి అర్హతలు కావాలని నీవు అనుకుంటున్నావు? విడాకులు పట్ల నీ నమ్మకం ఏమిటి? దేవుడు నిన్ను ఏ విధంగా నడిపిస్తాడు ప్రార్థన పూర్వకంగా లేఖనాలను అధ్యయనం చేయుము. పరిచర్యలు వాటిని ఎదుర్కొక ముందే వీటిపట్ల నిశ్చియమైన, దృఢమైన అభిప్రాయానికి రమ్ము, వివాహం జరిగింపక ముందు ఎలాంటి శిక్షణను వారికిస్తావు? దంపతులకు ఏలాగు పరిచర్య చేస్తావు? వివాహనికి హాజరయ్యే వారికి సువార్తను ఏ విధంగా పంచిపెడతావు?

**సమాధి కార్యక్రమం :** సమాధి కార్యక్రమాన్ని ఏ విధంగా నిర్వహించాలో బైబిలలో చెప్పబడలేదు. స్థానిక సాంప్రదాయం మీద, హాజరయ్యేవారి మీద ఆధారపడి ఉంటుంది. సమాధి కార్యక్రమం జీవించివున్న వారి కొరకు, చనిపోయిన వారి కొరకు కాదు. చనిపోయిన వారి నిత్యత్వాన్ని సమాధి కార్యక్రమాల ప్రభావం చూపదు. సువార్తను పంచుకొనుటకు, ఇతరులకు పరిచర్య చేయుటకు అదొక అవకాశము అలాగే దు:ఖంలో వున్న విశ్వాసులకు దేవుని ఆదరణను తెలియ జేయుటకు ఇది ఒక గొప్ప సందర్భం. సమాధి కార్యక్రమానికి వచ్చిన వారు జీవితం ఎంత క్షణబంగురమో, మరణం ఎంత కచ్ఛితంగా అందరికి ఎలాగు సంప్రాప్తమో తెలుసుకోగలగుతారు. రక్షణ ఆవశ్యకతను గురించి వారిలో పంచుకొనుటకు ఇది మంచి అవకాశము.

సమాధికార్యక్రమానికి ముందు కుటుంబంలో కలిసి వారిని ఆదరించి, ధైర్యపరచాలి చనిపోయిన వ్యక్తి క్రైస్తవుడైతే నిత్యజీవంలో ప్రవేశించాడని వారికి అభయము ఇవ్వాలి. చనిపోయిన వ్యక్తి విశ్వాసి కాకపోతే, దేవుని ప్రేమను వారికి వివరించి, ఇప్పటికైన వారు దేవుని స్వీకరంచేలా ప్రోత్సాహించాలి. సమాధి కార్యక్రమాలలో బైబిలు లేఖన భాగాలు, చనిపోయిన వారిని గురించిన మాటలు, సమాధి ఏ విధంగా జరపాలి మున్నగు విషయాలను పరిగణలోకి తీసుకోవాలి, చనిపోయన వ్యక్తి కుటుంబం ఏ విధంగా ముందుకు సాగి పోవాలి హెచ్చిరించాలి. ఓదార్చాలి. ప్రేమపూర్వకంగా, కరుణతో ఆదరించాలి. యేసు వలన కలిగే ఓదార్పును అందించి నిరీక్షణ కల్గించాలి.

సమాధి కార్యక్రమము క్లుప్తంగా, స్పష్టంగా ఉండాలి. యేసు మీదే దృష్టిని నిలపాలి, రక్షణ సమకూర్పును వివరించాలి. యేసు జీవితాలను ఏ విధంగా

మార్చుతాడో మరణించి వ్యక్తిని సాక్ష్యంగా నిలపి బోధించాలి. అయితే దృష్టిని యేసుమీదే నిలపాలి. ఒక వేళ చనిపోయిన వ్యక్తి క్రైస్తవుడు కాకాపోతే ఆతని నిత్య గమ్యాన్ని గురించి ప్రస్తావించను. వారు స్వర్గస్తులైయ్యారని చెప్పను. అలాగే విచారంలో ఉన్నవారికి గట్టిగా అరిచి చెప్పను. ఈ లేఖన భాగాలను వాడుకోవచ్చును (కీర్త 23:1, 1కొరి 15:20-26; 35-44, 54-57; యోహా 14:1-7; 1థెస్స 4:13; కీర్తన 116:15). సమాధి కార్య క్రమాలలో వాడే సందేశాల నిమిత్తం జెఫ్రీస్మోయర్ గారు రచించిన "ప్రకటించుట మరియు బైబిలు బోధించుట" అనే గ్రంథాన్ని చదవండి.

ముందుగానే తాను సమాధిని గురించి ప్రణాళిక వేసుకోవాలని తరువాత విడువబడిన వారికి సమాస్యగా ఉండకుండా ఉంటుందని నా పరిచర్యలో ప్రజలను ప్రోత్సాహిస్తాను. బైబిలోని వారి కిష్టమైన భాగము, సమాధి కార్యక్రమంలో వాడవలసిన వారికిష్టమైన మాటలు, వారికిష్టమైన పాటలు, అప్పుడు అర్థవంతమైన సమాధి కార్యక్రమము జరపగలము. పరలోకము వారి భవిష్యత్‌ను గురించి ఆలోచించి వ్రాసిపెట్టుకోవడం కూడా ముఖ్యమే. మరణం భయం ఏదైనా ఉండే దానిని పూర్తిగా విస్మరించమని వారికి చెప్పవచ్చును.

**సమాధి దగ్గర కార్యక్రమం :** సమాధిలో పార్థివ శరీరాన్ని పెట్టక ముందు చిన్న వాక్యసందేశం ఇవ్వడం జరుగుతుంది. నిరీక్షణ, ఆదరణకరమైన మాటలు లేఖనాలలో నుండి వివరించడం, ముగింపు ప్రార్ధన. కాలిన శరీరాల బూడిదను సమాధి చేసేటప్పుడు కూడా ఇదే విధంగా చేయాలి. సమాధి కార్యక్రమం అనంతరం కుటుంబ సభ్యులతో కొంత సమయాన్ని గడపాలి. ప్రార్థించాలి. కొన్ని రోజుల తరువాత కూడా ఆ కుటుంబాన్ని దర్శించాలి ఆదరించి, ప్రార్థించి రావాలి. వర్థంతి వ్రాసిపెట్టుకొని వారిని దర్శించి ప్రార్థించాలి. అలాగు చేయుటవలన వారికి ఎంతో ఓదార్పును, నెమ్మదిని కల్గించినావారౌతారు.

***అన్వయపు ప్రశ్నలు :*** సమాధి కార్యక్రమాన్ని నిర్వహించేటప్పుడు ఎలాంటి అవకాశాలను నీవు కల్గి ఉంటావు? సమాధి కార్యక్రమాన్ని నిర్వహించేటప్పుడు కఠినమైన భాగం ఏది? అంత కఠినంగా ఉండకుండా నీ వేమి చేయగలవు?

**ఆరాధన కార్యక్రమం :** ఆరాధన కార్యక్రమం యొక్క ఉద్దేశము, దేవుని ఆరాధించుట ఆయనేమైయున్నాడో దానిని బట్టి, ఆయన ఏమి చేశాడో

దానిని బట్టి స్తుతించుట. సంగీతం, సందేశం, సాక్ష్యాలు మరియు కానుకలు ఇవన్నియు దేవుని మీద, ఆయన గొప్పతనం మీద దృష్టిని నిలుపేందుకే చేయాలి. తరచుగా సంఘం మీద, దేవుని కార్యక్రమాల మీద లేదా పాస్టర్ మీద దృష్టిని నిలుపుతాము గాని ఆరాధనలో దేవుని మీదే దృష్టిని నిలపాలి.

**సందేశాలు :** పాస్టర్ తన గొఱ్ఱెలను మేపాలి అని ఇంతకు ముందే చెప్పుకున్నాము కాబట్టి సందేశాలను సిద్ధపరచుకొని, అందించడం ఎంత ప్రాముఖ్యమైనదో ఇప్పుడు చూద్దాం.(మరింత సమాచారం కోసం జెర్రీస్మోయర్ గారు రచించిన **"బైబిలును అధ్యయనం చేయుట"** అనే గ్రంథాన్ని చదవండి).

దేవుని వాక్యంచే గొఱ్ఱెలను మేపుట పాస్టరు విధి. బైబిలును అధ్యయనం చేసి ప్రకటించాలి. పాస్టర్లు రాజకీయాల జోలికి వెళ్లకూడదు (2తిమో 2:4). రాజకీయ విషయాలకు సంబంధించిన అంశాల మీద సందేశ మివ్వవచ్చును గాని ప్రసంగ వేదికను రాజకీయాల కోసం వాడకూడదు. కేవలం దేవుని వాక్యాన్ని ప్రకటించుటకే వాడుకోవాలి.

సందేశాలు ప్రజలకు శిక్షణ ఇస్తాయి, నిలబెడతాయి మరియు ప్రోత్సాహిస్తాయి. తిట్ట కూడదు, లేదా విమర్శించకూడదు. పాపము, అపజయాల విషయమై నేరుగా ప్రస్తావించకుండా సద్భక్తిని గురించి బోధిస్తే సరిపోతుంది. సమస్యను కాదు పరిష్కారాన్ని మనం పంచుకోవలసి ఉంటుంది. ప్రజలు ఎంతో వేదనతో, భారంతో చర్చ్‌కు వస్తారు. వారికి నిరీక్షణ, నిశ్చయత మరియు దేవుని వాగ్దానాల అవసరం ఉంటుంది. మళ్ళీ వారం వరకు జీవిత ప్రయాణాన్ని కొనసాగించుటకు ఏది తప్పో దాని గురించి మాట్లడవచ్చును గాని దృష్టిని సరైన పరిష్కారం మీద నిలపాలి. అనుదినము వారికి సహాయ పడేలా సత్యాన్ని వారు గ్రహించేలా బోధించుము. దేవుని నమ్మకంగా సేవించుటకు ప్రేరేపించుటకు వారి హృదయాలను తాకేలా సందేశాన్ని వినిపించుము, యేసు ఇలాగే చేశాడు. ఆయనను వెంబడించు వారిని తిట్టలేదు ఖండించలేదు గాని అన్ని వేళలా నిరీక్షణ ఇచ్చి, ప్రోత్సాహించెను. పాపం చేయకూడదని వారిని మందలించెను అంతే కాక వారికి క్షమాపణ నిశ్చయతను కూడా అనుగ్రహించెను (యోహా 8:11).

ఎల్లప్పుడు నీ స్వంత సందేశాన్ని సిద్ధపరచుకొనుము ఇతరుల సందేశాన్ని

కాపీ కొట్టకూడదు, ఇతరులు సిద్ధపరచుకున్న వాటిని వాడుకోవద్దు. నీవు సందేశాన్ని సిద్ధపరచుకొనుచుండగా ప్రార్థన పూర్వకంగా దేవుని జ్ఞానము, నడిపింపు కోసం అడుగుము, తరువాత సందేశాన్ని అందించుము. ప్రార్థనే మన అతి ముఖ్యమైన పరికరము. నీవు దేవుని యొద్దకు దీనమైన హృదయంతో వచ్చి, ఆయన నడిపింపు కోసం అడిగితే ఆయన నీకు అనుగ్రహిస్తాడు (యిర్మీ 29:10-14).

***అన్వయపు ప్రశ్నలు :*** ఒక రోజు యేసు నీ సంఘ ఆరాధన కార్యక్రమంలో పాల్గొంటే నీ కార్యక్రమాలను, సందేశాన్ని చూసి ఏ మనుకుంటాడు? ఆయన మీదే దృష్టి నిలిపినందుకు సంతోషిస్తాడా? లేదా ఇతర విషయాల మీద ఎక్కువ దృష్టిని నిలపాలా? ఆరాధన అంతా ఆయన మీదే దృష్టిని నిలిపేలా ప్రార్థనా పూర్వకంగా సిద్ధపడుము. నీ సందేశాలను బట్టి ఆయనేమంటాడు? నీవు చేయవలసినంత  చేయుట లేదని సిగ్గు పడతావా? లేదా ఆయన నీవు చేసిన దానిని బట్టి సంతోషిస్తాడా? నీవు నీ ప్రజలతో మాట్లాడే విధానాన్ని బట్టి ఆయన ఇష్టపడుచున్నాడా?. నీవు నీ ప్రజలకు ఇచ్చే శిక్షణను బట్టి వారి విశ్వాసంతో ఎదుగుటకు నీవు ఇచ్చే ప్రోత్సాహాన్ని బట్టి నిన్ను మెచ్చుకుంటాడా?

## 7. సంఘం యొక్క పరిచర్యలు

**శిష్యత్వపు శిక్షణ :** రక్షణ నిమిత్తము ఆయన యొద్దకు వచ్చు వారిని శిష్యులుగా చేయమని యేసు మనకు ఆజ్ఞాపించెను (మత్త 28:18-20). దాని అర్థం, యేసు మాటల్లో, నేను మీకు ఆజ్ఞాపించిన వాటినన్నింటిని వారికి బోధించాలి (మత్త 28:20). ఆయనను వెంబడించిన వారికి యేసు ఇలాగే చేసెను. అలాగే పౌలు కూడా మారు మనస్సు పొందిన వారికి బోధించాడు (అ.కా. 14:21-23). (మరింత సమాచారం కోసం జేర్రీ స్కోయర్ రచించిన **"ఆధ్యాత్మిక ఎదుగుదల మరియు శిష్యత్వము"** అనే గ్రంథాన్ని చదువుము).

**సలహాలివ్వడం :** కాపరి పనిలో ముఖ్యమైన పని గొర్రెలను నడిపించడం. ప్రకటించినప్పుడు, బోధించినప్పుడు, కాపరి తన గొర్రెలను మందగా నడిపిస్తాడు. కొన్ని సార్లు కాపరి నుండి అదనపు నడిపింపు అవసరవమౌతుంది లేదా తప్పుడు ప్రవర్తనను మార్చుకోవలసి ఉంటుంది. గొర్రెలకు సలహాలివ్వడం ద్వారా ఆ మార్పుకు దొహదపడగలడు. బోధ సత్యాన్ని తెలియజేస్తుంది. సలహా ఆ సత్యాన్ని నిర్ధిష్టమైన పరిస్థితికి అన్వయింప జేస్తుంది. బోధ తప్పు

జరగకుండా నిరోధిస్తుంది. సలహా తప్పును సరి చేస్తుంది. ప్రతి ఒక్కరికి ఆయా సమయాల్లో సలహాలు అవసర మౌతాయి. తప్పు జరిగి నప్పుడు సరిదిద్దేందుకు కాపరి సహాయపడ గలడు (ఎఫె 4:11-12;1పేతు 5:1-4). యేసు తన కాపరుల ద్వారా సలహాలిస్తాడు ఆలోచన కర్త అని పేరు (యెషయా 9:6). దేవుని వాక్యము సత్యమును బోధిస్తుంది, తప్పును ఎత్తి చూపుతుంది, నమ్మకాలను సరిదిద్దుతుంది. ప్రవర్తనను సరిచేస్తుంది, దైవ భక్తిలో శిక్షణ ఇస్తుంది (2 తిమో 3:16) అవసరం ఉన్నప్పుడు మార్గం చూపించుటకు, సలహాలిచ్చుటకు కాపరి దేవుని వాక్యాన్ని వాడుతాడు.

మన మందరము సత్యము నుండి వైదొలగి పోతాము (యాకో 1:14-15; యోహా 2:15-17). కాబట్టి మనకు మార్గం చూపుటకు, సలహాలిచ్చుటకు ఎవరైనా ఒక్కరు కావాలి (సామె 1:5; 11:14; 15:31-32; 19:20; 13:18). సలహాలిచ్చే కాపరులకు దేవుడు జ్ఞానాన్ని ఇస్తాడు (యాకో 3:17; ఎఫె 6:11-17). మార్గం చూపేందుకు బైబిలు వాక్యాన్నే వాడాలి (సామె 19:21; 3:5-6). ఇతరుల అవసరాలకు తగినట్టుగా ఈ జ్ఞానాన్ని ఇచ్చుటకు దేవుని ఆత్మ మనకు సహాయం చేస్తాడు (ఎఫె 1:17; యెష 11:2; 1కొరి12:8). లోక జ్ఞానము మీద ఆధారపడకుము, ఇతరుల సలహాల మీద ఆధారపడవద్దు లేదా అందరు వాడే మార్గాన్ని ఎంచుకోవద్దు, ప్రతి మాట బైబిలు ఆధారితమైదై ఉండాలి. దేవుని ఆత్మచేత నడిపింపబడుము.

ఇతరులకు సలహాలిచ్చేటప్పుడు, సహనం, ఓపిక కోసం ప్రార్థించుము. అంతేగాక దయ, అర్థంచేసుకునే వివేకం దయ చేయుమని ప్రార్థించుము. తీర్పు తీర్చే విధంగా, విమర్శనా పూర్వకంగా, కోపించు వానిలా ఉండకూడదు. యేసు మీతో వ్యవహరించినట్లు నీవు వారితో వ్యవహరించుము.

మొదట, జాగ్రత్తగా వారి సమస్యను గురించి వినుము, వాస్తవాలను సేకరించుము. మరింత అవగాహన నిమిత్తం ప్రశ్నలను అడుగుము. ఇరువైపుల వ్యాజ్యమును వినుము సలహాలివ్వక ముందు, ఏక పక్షంగా నిర్ణయం తీసుకోకూడదు. మరో కోణంలో కూడా ఆలోచించాలి గదా! నీ సంభాషణ సమస్య మీదే దృష్టిని నిలిపేలా చూడుము. వేరే అనవసరపు విషయాల మీదికి మళ్లించకూడదు.

సమస్యకు కారణమేమిటో అన్వేషించుము. డాక్టర్లు కేవలం రోగ లక్షణాలకు చికిత్స చేయరు వాటికి మూలం ఏమిటో కనుగొని చికిత్స చేస్తారు. జ్ఞానము నిమ్మని దేవుని అడుగుము. కేవలం పైపై లక్షణాలకే చికిత్స చేస్తే, మూల కారణం తిరిగి తన ప్రతాపాన్ని చూపిస్తూనే ఉంటుంది. చాలా వరకు సమస్యలు భయం, గాయాలు, గర్వం, క్షమించ లేకపోవడం, తిరస్కరి ంచబడ్డాను అనే భావన వలన రేకెత్తుతాయి. నిజంగా స్వస్థత కలగాలంటే ఈ విషయాలను వెలుగులోకి తీసుకొనిరావాలి.

"దేవుని మీద నమ్మకం ఉంచుము, అన్ని సర్ధుకుపోతాయి, లేదా దీనిని గురించి ప్రార్థించుము" ల్లాంటి తాత్కాలిక ఉపశమనపు మాటలతో సలహాలివ్వకూడదు. మూల కారణాలను వెదికి, దేవుని వాక్యపు వెలుగులో ఏ విధంగా అధిగ మించవచ్చునో వివరించుము. దేవుని మీదికి దృష్టిని మళ్లించుము, సంభాషణ అయిన తరువాత లేఖన భాగాలను వారిచే చదివించుము. వారితో కలసి ప్రార్థించుము. వారిని ప్రోత్సాహించుము, వారికి నిరీక్షణ ఇమ్ము. వారేమి చేయాలో ఏమి చేయకూడదో, నిర్ధిష్టంగా తెలియజేయుము. నీవు ఇచ్చిన సలహాలను చక్కగా పాటించేలా చూడుము. సాధ్యమైతే వాటిని ఒక పేపర్ మీద వ్రాసి ఇమ్ము. అనేక సలహాలు ఇచ్చి తికమక పెట్టవద్దు, తేలికగా వారికి అర్థమయ్యే సలహాలను పాటించమని తెలియజేయుము.

తరువాత వారు ఏ విధంగా నీ సలహాలను పాటించి మెరుగయ్యారో చూడుము. ఇంతకు ముందు ఇచ్చిన సలహాలను పాటించారు అని అనిపిస్తేనే మరిన్ని సలహాలను ఇమ్ము. ప్రతిది రహస్యంగా ఉంచుము. వ్యక్తిగతమైన విషయాలను బహిరంగంగ పంచుకోకూడదు. నీ వలన కాకపోతే వేరే వారి యొద్దకు వారిని పంపించుము. లేదా నీవే అ విషయమై అధ్యయనం చేసి నీకు అవగాహన కలుగగానే సలహాలిమ్ము. నీవు ఇతరుల జీవితాలను ప్రభావితం చేస్తున్నావు గనుక నీవు చెప్పేది సరైనదని రూఢీ పరచుకొనుము.

కొన్ని సార్లు శారీరక సమస్యలు ఉద్వేగపూరిత సమస్యలకు దారి తీయవచ్చును, అలాంటప్పుడు డాక్డర్‌ను సంప్రదించమని సలహాలిమ్ము. ఇతరులకు సలహాలివ్వడం కాపరికి ఎంతో ధన్యకరమైనది మరియు బోధించుటకు, శిష్యత్వంలో శిక్షణ ఇచ్చుటకు గొప్ప అవకాశం. ముఖాముఖిగా,

బోధించుట వలన ఆ వ్యక్తి జీవితం మీద ఎంతో ప్రభావాన్ని చూపుతుంది. (మరింత సమాచారం కోసం, జెర్రీస్మోయర్ గారు రచించిన **"బైబిలు సలహాలు"** అనే గ్రంథాన్ని చదవండి.)

**అన్వయపు ప్రశ్నలు :** నీ యొద్దకు సలహాలకోసం, సహాయం కోసం ప్రజలు వచ్చినప్పుడు వారు సౌఖర్యంగా భావిస్తుంటారా? వారితో నీవు మాట్లాడేటప్పుడు దయను, ఓపికను, జ్ఞానాన్ని ప్రదర్శిస్తుంటావా? నీవు గోప్యతను పాటిస్తావా? నీవు సలహాలిచ్చే వారితో కలిసి ప్రార్థిస్తావా? క్రమంగా వారిని ప్రార్థనలో జ్ఞాపకం పెట్టుకుంటావా? ఇతరులకు చక్కగా సలహాలివ్వడానికి నీవు ఏమి చేస్తావు?

**ప్రజలను దర్శించుట :** ఇతరులను దర్శించుటకు కూడా పాస్టర్ కొంత సమయాన్ని కెటాయించాలి. పేదవారిని, విధవారాండ్రను, చెరలో వున్నవారికి, ఇతర అవసరతలో ఉన్నవారిని దర్శించు వారికి యేసు ప్రత్యేక దీవెనలను వాగ్దానం చేశాడు (మత్త 25:31-46). తమ మందతో సమయము గడపని కాపరిని దేవుడు మందలించాడు (యిర్మీ 23:1-2). ఆదిమ సంఘంలో బోధించుటకు సంఘ కాపరులు వారి గృహాలను దర్శించేవారు (అపొ.కా. 5:42) పౌలు కూడా ఇలాగే చేశాడు (అపొ.కా. 20:20).

ప్రజలను వారి గృహంలో కలుసుకోవడం లేదా ఏర్పాటు చేయబడిన స్థలంలో కలుసుకోవడం వలన వారు ఎంత ముఖ్యులో, వారి పట్ల మన శ్రద్ధ ఎలాంటిదో చూపెట్ట గల్గుతాము. వారి దృష్టిలో మనం యేసు ప్రతి నిధులం. యేసుక్రీస్తుకు మాదిరిని మనం చూపెట్టాలి. ఇలా చేయుట ద్వారా వారిని గురించి మరింతగా తెలుసుకోగల్గుతాం, వారి అవసరాలేమిటో తెలుసుకుంటాం. అప్పుడు మరింత ప్రభావ వంతంగా వారికి పరిచర్య చేయగలం.

ఆదరించుటకు, ప్రోత్సాహించుటకు ప్రజలను దర్శించుట అవసరం. సంఘానికి రాకుండా ఉన్నవారి స్థితి గతులను తెలుసుకొనుటకు లేదా సమస్యలో ఇరుక్కున్న వారిని పరామర్శించుటకు గృహ దర్శనాలు అవసరం. నీ సంఘానికి క్రొత్తగా వచ్చే వారిని ఎంత త్వరగా అయితే అంత త్వరగా వారిని దర్శించాలి. వృద్ధులను, రోగులను దర్శించాలి క్రమంగా సంఘానికి హాజరుయ్యే వారికి పరిచర్యలను అప్పగించాలి, అలాగే ఆధ్యాత్మికంగా ఎదుగుచున్న

వారిని కూడా దర్శించాలి. దీని వలన వారిపట్ల మీకున్న శ్రద్ధ వారు చేస్తున్నపనిని బట్టి ప్రశంసించే వీలుంటుంది. ప్రతి ఒక్కరికి ప్రోత్సాహం కావాలి. గృహాలను దర్శించే కాపరులు ప్రోత్సాహిస్తారు, ప్రోత్సాహించబడతారు.

గృహ దర్శనం సుదీర్ఘంగా ఉండకూడదు, అలాగే పలకరింపు కొరకైనట్లుగా మొక్కుబడిగా ఉండకూడదు. ఎక్కువగా వినాలి, తక్కువగా మాట్లాడాలి. వారు చెప్పేది శ్రద్ధగా వినాలి, అప్పుడే నీ దర్శనం వలన వారు ఆదరణ పొంద గలరు. వారి బాగోగులను అడిగి తెలుసుకొనుము. వారు చెప్పే విషయాలను ఓపికతో వినుము మధ్యలో కల్పించుకోకూడదు, దృష్టిని మళ్లించకూడదు. డబ్బు అడుగొద్దు, బహుమతిని కోరవద్దు, ప్రేమ పూర్వకంగా ఏదైనా ఇస్తే, వినమ్రంగా స్వీకరించుము.

ఒంటరి స్త్రీని దర్శించేటప్పుడు నీతో పాటు నీ భార్యను గాని మరో సంఘ పెద్దను గాని తీసుకొని పొమ్ము. నీ కుమార్తె, తల్లి, భార్యను తప్ప వేరే స్త్రీని వెంబడి తీసుకొని పోకుము. నీ భార్య, తల్లి, బిడ్డ తప్ప మరో స్త్రీ తో ఒంటరిగా ఉండకుము. అతనికి శిక్షణ ఇచ్చునట్లుగా నీతో ఒక యువకుని తీసుకొని పొమ్ము. అ విధంగా నీకు సహాయకుని ఏర్పాటుచేసుకొని నీ పని భారమును తగ్గించుకొనుము.

**రోగిని దర్శించుట :** రోగులను దర్శించుట యేసుకు ఎంతో ముఖ్యమైన విషయమని ఇంతకు ముందే చూశాము (మత్త 25:31-46). యేసు ప్రేమను, శ్రద్ధను వారికి చూపే నీ ఉద్ధేశము వారు మరువబడలేదని వారు తెలుసుకునేలా చేయుము. ఎక్కువ సమయాన్ని వారితో గడపవచ్చు, ఆదరణ పొందాలే తప్ప వారికి భారం కాకూడదు. రోగులను దర్శించే సమయాన్ని బట్టి దర్శించాలి. ఎప్పుడు పడితే అప్పుడు కాదు. వారితో కలిసి ప్రార్థించాకే అక్కడి నుండి బయలు దేరుము. ఆదరణ మాటలను బైబిలలో నుండి చదువుము. నీవు యేసుకు ప్రతినిధివి గనుకు ఆయన లాంటి దయను, కరుణను చూపించాలి.

***అన్వయపు ప్రశ్నల:*** నీవు వారి గృహాలను దర్శించినప్పుడు వారు ఎంత ఆదరణ పొందుతారు? నీ దర్శనం యొక్క ఉద్దేశం ఏమై ఉండాలి? ఎక్కువ సమయాన్ని గడిపావు, నీవు బయలుదేరితే మంచిదని ఎలాగు తెలుసు

కోగలవు? తమను దర్శించ వద్దని ఎవరైనా చెబితే నీవు ఏమి చేస్తావు?

**సమాజ నిమగ్నత :** అవసరంలో ఉన్న వారి ప్రయోజనం నిమిత్తం సామాజిక కార్యక్రమాలలో నిమగ్నమై ఉండుట మంచిది. అయితే గుర్తుంచుకొనుడి, మనం అందించే సువార్త మానవాళి రుగ్మతులన్నింటికి అంతిమ పరిష్కారం అని తెలుకుకోవాలి. అవిశ్వాసులను కలుసుకొనుటకు మరియు యేసును సమాజంలోనికి తీసుకొనివచ్చుటకు సామాజిక కార్యక్రమంలతో ప్రజలకు సహాయపడుతూ ఉండడం మంచి విధానం. అయితే మన మొట్టమొదటి బాధ్యత దేవుని గొఱ్ఱెలను కాయుటే. మన యొద్ద నిత్య జీవితాన్ని గురించిన శుభవార్త ఉంది. ఇతర విషయాల మీద శ్రద్ధ చూపి ఈ విషయాన్ని మర్చిపోకూడదు. ఈ భూమి మీద ప్రజలు మంచి జీవితాన్ని కలిగి ఉండుటకు సహాయపడడం ప్రాముఖ్యమైనదే గాని వారు పరలోకం వెళ్లేలా శ్రద్ధ చూపడం మరీ ప్రాముఖ్యమైనది. అపొస్తలులు  భోజనం పంచి పెట్టే పనిని, బట్టలను పంచే పనిని పరిచారకులకు అప్పగించారు. అపొస్తలులు వాక్య ధ్యానంలును, ప్రకటనలోను నిమగ్నమై ఉండుటకు (అ.కా. 6:1-4). ప్రభువు పని మీద శ్రద్ధ తగ్గే విధంగా ఇతర కార్యక్రమాలలో నిమగ్నమైన ఉండకుము!

**రాజకీయ నిమగ్నత :** సమాజంలో రాజకీయ విధానం మరియు కార్యక్రమాలలో కూడా నిమగ్నమై ఉండడం క్రైస్తవులకు ప్రాముఖ్యమైన విషయమేయైనా, పాస్టర్‌తో పాటు సంఘం రాజకీయంగా క్రియశీలకంగా ఉండడం మంచిది కాదు. అధికారం కోసం తాపత్రయ పడడం లేదా అభ్యర్థులకు మద్దతుగా అధిక సమయాన్ని ఖర్చు చేయడం. రాజకీయ పార్టీ కోసం పని చేయుటకు దేవుడు పాస్టరును పిలువ లేదు. కాపరిగా ఉండే పిలుపు ఇతర పిలుపులకు భిన్నమైనది, ఈ పిలుపును నిర్లక్ష్యం చేయకూడదు. దేవుడు ఒక వ్యక్తిని పరిచర్య నుండి రాజకీయాలలోకి పిలువ వచ్చును గాని రెండు ఒకే సారి చేయుటకు ప్రయత్నం చేయకూడదు. అందువలన సంఘం తీవ్రంగా నష్టపోతుంది.

**ప్రార్థన :** పాస్టరు మరియు సంఘంలోని ఇతరులు ప్రేరేపించబడిన వారు వరాలు కలిగినవారు సంఘ సభ్యుల కోసం సంఘ అవసరాల కోసం ప్రార్థన చేయాలి (1తిమో 2:1-4). ఇది చాలా ప్రాముఖ్యమైన పరిచర్య నీ సంఘంలో ప్రార్థన యోధులెవరో గుర్తించండి. ఈ ప్రేరేపితులమైన, వరాలు కలిగిన వారు నీవు ఊహించిన దానికంటె అధికంగా నీ పరిచర్యకు దోహదపడగలరు.

వారిని ప్రోత్సాహించుము, వారితో ప్రార్థనా అవసరాలను పంచుకొనుము గాని ఎప్పుడు రహస్యంగా లేదా వ్యక్తిగతంగా కాదు. అందరికి తెలిసింది తప్ప క్రొత్త వాటిని వారితో పంచుకోవద్దు. వారి కోసం ప్రార్థించండి, ఎందుకనగా వారి ప్రాముఖ్యమైన పరిచర్య నిమిత్తం శత్రువు వారి మీద దాఢి చేసే అవకాశం ఉంది.


**పరిపాలన సంబంధిత విధులు :** సంఘంలో ప్రతి పనిని పాస్టరే చేయాలి అని ఏమి లేదు. ఇతరులకు శిక్షణ ఇచ్చి విధులను వారితో పంచుకోవాలి (ఎఫె 4:11-12). విశేషంగా సంఘంలో భౌతిక పనుల విషయంలో ఇది బాగా సహాయపడుతుంది (అపొ.కా. 6:1-4). పరిచర్యలోని వివిధ పనుల నిమిత్తం పౌలు ఎల్లప్పుడు ఇతరులను వాడుకునే వాడు. అయినా ఇంకా కొన్ని పనులను కేవలం పాస్టర్ మాత్రమే చేయాలి. పాస్టర్ తనంతట తాను చేయక పోయినా బాధ్యత అప్పగించిన వ్యక్తితో కలిసి సామీప్యంగా పని చేయాలి. ఇందులో వ్యవస్థ మరియు పరిపాలన పరమైన పనులు ఇమిడి ఉన్నవి.

కాపరి ప్రస్తుతం సభ్యుల పట్టికను వారు బాప్తిస్మము పొందిన తేదీలలో పాటు నమోదు చేసుకొని పెట్టుకోవాలి. అలాగే వివాహాలు, సమాధి కార్యక్రమాల పట్టికను కూడా వ్రాసి పెట్టుకోవాలి. వ్యక్తిగతంగా తాను ఈ పనులను చేయకపోయిన చేయించాలి చక్కగా, సరైన సమయంలో శాశ్వత ప్రాతిపదిక రికార్డులను సిద్ధం చేసుకోవాలి. దేవుడు సమకూర్చిన దానికి ఇది మంచి గృహ నిర్వహకత్వపు పనిలో ఇది ముఖ్యమైన భాగము.

# 5. సంఘానికి బయటనున్న వారి పట్ల విధులు

ఇంతవరకు సంఘంలో వున్న వారి పట్ల విధులను చూశాము. అయితే గృహ నిర్వహకులముగా సంఘం బయటి వారి పట్ల కూడా మనకు బాధ్యత ఉన్నది. సాధ్యమైనంత వరకు వారికి పరిచర్య చేసి సహాయపడాలి. ముఖ్య ఉద్దేశం, దృష్టిని నిలపాల్సిన విషయం ఏమిటంటే రక్షణ నిమిత్తం యేసు నొద్దకు వారిని రప్పించుటే. సంఘంలోపల సంఘకాపరి యొక్క పని బోధించుట, ఆరాధించుట మరియు సహవాసంలో గడుపుట. సంఘం బయటి వారిపట్ల సంఘకాపరి యొక్క పని బయటి వారిని యేసు నొద్దకు నడిపించాలి. విశ్వాసులుగా మారిన వారిన సంఘంలోకి చేర్చుకోవాలి లేదా నూతన సంఘాన్ని ఏర్పాటు చేయాలి.

**ఎ. మన సంఘాన్ని విస్తరించే విధి :**




ఇతరులకు తన సందేశాన్ని అందజేయాలని యేసు ఆజ్ఞాపించాడు (అ.కా. 1:8). ఒక వ్యక్తి స్పందించినప్పుడు అతని శిష్యునిగా తయారు చేసి దేవుని వాక్యాన్ని అతనికి బోధించాలి. కొన్ని సంఘాలు సౌవార్తీకరణలో ఆరి తేరినవి; మరి కొన్ని సంఘాలు శిష్యత్వపు శిక్షణలో ఆరి తేరినవి. అయితే ఈ రెండింటిని అన్ని సంఘాలు చేయాలి. ఒక దానిలో నియమితులైనప్పటికినీ. దేవుడు వరాలు కలిగిన విశ్వాసులను సంఘానికి ఇస్తాడు (ఎఫె 4:11-12; 1కొరి 12:28). ఆయన వివిధ రకాలైన వరాలను భిన్నమైన విశ్వాసులకు ఇస్తాడు. కాబట్టి ఏ ఇద్దరు ఒకే రకమైన వరాలను కలిగి ఉండరు (1కొరి 12:4-11). కొంత మంది సౌవార్తీకరణ మరియు సువార్తను ఇతరులకు అందించే పనిలో బలంగా వాడబడతారు మరి కొందరు విశ్వాసులైన వారికి, ఆరోగ్యకరమైన, ఎదుగుతున్న సంఘానికి పరిచర్య చేస్తారు. ఈ రెండు కూడా అత్యవసరమే.

నేను గత 35 సంవత్సరాలుగా కాపరిగా పని చేస్తున్నాను, నాకు

బోధించడంలోను క్రైస్తవులకు శిక్షణ ఇవ్వడంలో వరం గలదు. గాయపరచ బడుచున్నవారు, జీవితంలో సంఘర్షణలను ఎదుర్కొంటున్న క్రైస్తవులు సలహా కోసం నాయొద్దకు వస్తుంటారు. సలహా కోసం, ప్రేమ కోసం, సహాయం కోసం వస్తుంటారు. వారికి శిక్షణ ఇచ్చి వారు విశ్వాసంలో ఎదుగునట్లు సహాయపడాలి. మా సంఘంలో చాలా మంది కృపావరాల ను కలిగి ఉన్నారు. వీరంత ఈ పరిచర్యకు ఎంతో దోహద పడ్డారు. అందరికి కాదు కొంతమందికి సౌవార్తకరణ వరం ఉంది ఆధ్యాత్మిక స్వస్థత, శిష్యత్వ పరిచర్య దృష్టి నిలిపింది. మా ప్రక్కనే మరో సంఘం ఉంది వారు సౌవార్తకరణ విషయంలో చాలా చురుకుగా పని చేస్తున్నారు. దేవుడు మా ప్రాంతాలు ఉన్న సంఘాలన్నింటి వాడుకొని క్రీస్తు శరీరాన్ని కడుతున్నాడు. వ్యక్తిగత విశ్వాసుల వలె, ప్రతి సంఘాన్నికి బలం, బలహీనతలు ఉంటాయి, అలాగే అనేక రకమైన కృపావరాలను కలిగి ఉంటారు. ఏ సంఘము అన్ని వరాలను కలిగి ఉండదు. అయితే అందరం కలిసి సంఘంగా మా ప్రాంతంలో పరిచర్య చేస్తున్నాము.

**సంఘం పరిమాణంలో ఎదుగుట :** ప్రతి పాస్టర్, క్రైస్తవుడు, సంఘం అంతా కలసి తమచుట్టువున్న వారికి సువార్తను పంచుకొనుట వారి బాధ్యత కొన్ని సంఘాల వారు ఇది కాపరి బాధ్యత అనుకుంటారు, సువార్తను ప్రకటించడంతో పాటు అన్ని పరిచర్య కార్యక్రమాలను పాస్టరే చేయాల నుకుంటారు. ఇది నిజం కాదు. యేసు వారి కోసం ఏమి చేశాడు అలాగు చేయుట ప్రతి క్రైస్తవుని బాధ్యత. కొంత మంది పాస్టర్లు సౌవార్తికరణ విషయంలో వరం కలిగి ఉన్నారు. అయితే వారి విశ్వాసాన్ని పంచుకునే బాధ్యత ప్రతి పాస్టరుకు ఉంది. సువార్తను వ్యాప్తి చేయాలని ప్రతి క్రైస్తవుడు ఆజ్ఞాపించబడ్డాడు (మత్త 4:19-20; 28:18-20; రోమా 1:16; ఫిలెమోను 6; మార్కు 16:15-16; 13:10). వారి విశ్వాసాన్ని పంచుకునేలా కాపరి సంఘస్థులను సన్నద్ధులు చేయాలి, శిక్షణ ఇవ్వాలి. వారు ఆ పనిలో నిష్ణాతులు కానప్పటికి యేసు గురించి మాట్లాడుటకు ప్రతి ఒక్కరు అవకాశం నిమిత్తం కనిపెట్టాలి.

కప్పలు, బల్లులు కీటకాల మీదే ఆధారపడి జీవిస్తాయి అయితే అవి వేటాడే తీరు భిన్నంగా ఉంటుంది. కప్ప నిశ్చలంగా ఉండి, కీటకము తన యొద్దకు

వచ్చేంత వరకు కనిపెట్టుకొని ఉండి, కీటకం సమీపంగా రాగానే గబుక్కున నోట్లోకి తీసుకుంటుంది. అదే బల్లి యైతే, కీటకం కోసం వెదకుతూ అటు ఇటు తిరుగుతుంది. మూల మూలలు, సందుల్లో వెదకుతూ ఉంటుంది. ఎంతో చురుకుగా, జాగ్రత్తగా కదులుతూ ఉంటుంది. కొంత మంది క్రైస్తవులు కప్పల వలె ఉంటారు, మరి కొంత మంది బల్లుల వలె ఉంటారు. కప్పలా ఉండేవారు అవిశ్వాసులు తమ దగ్గరకు వచ్చే వరకు వేచి చూచి తరువాత వారితో సంభాషణను ఆరంభిస్తారు. మరి కొందరు బల్లిలా, చురుకుగా, అటు ఇటు వెదకుతూ, యేసును గురించి మాట్లాడుటకు తగిన అవకాశం కోసం చూస్తూవుంటారు. నీ సంఘం ఎలాంటిది? నీవు ఎలాంటి వాడివి? రక్షణను ఇతరులకు వివరించేలా నీ ప్రజలు ఉన్నారా? ఇతరులను విశ్వాసంలోకి నడిపించే వారై ఉన్నారా?

**పరిపక్వతలోకి ఎదుగుట (నాణ్యత)** – సంఘం యొక్క ఎదుగుదల కేవలం రాశి పరంగానే కాదు నాణ్యత పరంగా కూడా ఉండాలి. (ఎఫె 4:11–12). లో పౌలు ఈ విషయాన్ని స్పష్టంగా వ్రాస్తున్నాడు. కాపరులు తమ విశ్వాసులు విశ్వాసంలో ఎదిగేలా కృషిచేయాలి. సువార్తీకులు యేసును గురించిన శుభ వార్తను తెలియజెప్పి ఉచితంగా లభించే రక్షణను స్వీకరించేలా చేయుటలో వరం కలిగిన వారు. ఆ వరం చాలా ప్రాముఖ్యమైనదే. అయితే సంఘంలో కాపరిగా పని చేసే వారిలో చాలా మందికి ఈ వరం లేదు. ఒక వేళ ఉన్నా సంఘ కాపరిగా విధులు నిర్వర్తించుటకే సమయం సరిపోదు. కాపరులను పౌలు కాపరి బోధకుడు అని పిలిచాడు గ్రీకులో ఒకే పదం. పరిచర్య ధర్మమును కొనసాగించుటకు ఇతరులకు శిక్షణ ఇవ్వాల్సి ఉంది. పాస్టర్‌గా మనం ప్రజలను కాయాలి. శ్రద్ధ తీసుకోవాలి, సంరక్షించాలి, నడిపించాలి. బోధకులుగా మనం దేవుని వాక్యాన్ని బోధించాలి. ఆరోగ్యంగా, ఆధ్యాత్మికంగా ఎదుగు నిమిత్తము సంఘంలో చేయాల్సిన అంతా మనం చేయాలి. అయితే ఇతరులకు శిక్షణ ఇచ్చి పనులు చేయించాలి. అందులో ఇతరులను యేసు నొద్దకు నడిపించి రక్షణ పొందేలా చేయడం కూడా ఒక భాగమే. సంఘంలో ప్రతి ఒక్కరి పని ఇది.

ఆయన కోసం పని చేసేలా తన శిష్యులకు శిక్షణ ఇచ్చే పరిచర్యపైనే యేసు దృష్టిని నిలిపెను (లూకా 10:1–20). పౌలు కూడా ఈ విధంగానే తిమోతి,

తీతు మరియు ఇతరుల పట్ల చేసెను (2తిమో 2:2). మనతో ఇతరులను తీసుకొనిపోయి మనం పరిచర్య చేస్తూ ఉండగా చూసి నేర్చుకునేలా చూడాలి. యేసు, పౌలులు కూడా ఈ విధంగానే చేశారు.

సంఘ ఆరాధనలో పాల్గొనే వారి సంఖ్యను బట్టి సంఘ ఎదుగుదలను అంచానా వేసే పొరపాటు చేయకుము.. దేవుడు సంఖ్యను బట్టి విజయాన్ని నిర్వహించడు, సంఘ సభ్యుల సంఖ్యను బట్టి ఆదాయాన్ని బట్టి విజయాన్ని లెక్కించడు. నూతన నిబంధనలో, సంఘం యొక్క సంఖ్య ఎంతెంత ఉండెనో మనకు తెలియదు. అయితే ఏ సంఘము ఆరోగ్యంగా ఉండెనో, ఏది అనారోగ్యంగా ఉండెనో మనకు తెలుసు. నేను పాస్టరుగా నియమింపబడినప్పుడు సంఘం ఎంతో చిన్నది. 35 ఏండ్లు పరిచర్య చేసి పదవీ విరమణ పొందునప్పుడు కూడా అలాగే చిన్న సంఘముగానే ఉండెను. అయితే అది ఆరోగ్యకరమైన సంఘము, అనేకులు రక్షణలోకి వచ్చారు. సంఘ పరిచర్య ద్వారా అనేకులు రక్షణలోకి వచ్చారు, విశ్వాసంలో ఎదుగుచున్నారు. దేవుని రాజ్యం కోసం, స్థానికంగా, ప్రపంచ వ్యాప్తంగా ఎంతో సాధించాము. (మరింత సమాచారం కోసం జెర్రీస్మోయర్ గారు రచించిన **"దేవుడు సంఘాల నుండి ఏమి ఆశిస్తున్నాడు"** అనే గ్రంథాన్ని చదవండి).

***అన్వయపు ప్రశ్నలు :*** సౌవార్తీకరణలో నీవు వరం కలిగి ఉన్నావా? అలాగైతే, సంఘంలో విశ్వాసులను నిర్లక్ష్యం చేయకుండా ఆ వరాన్ని ఏ విధంగా వాడుకో గలవు? అలాకాక పోతే, యేసు శుభవార్తను ఇతరులతో పంచుకొనుటకు నీకు సాధ్యమైనంత వరకు కృషి చేస్తావా? నీ సంఘస్థులు ఆధ్యాత్మికంగా ఎదుగుచున్నారని ఏ విధంగా చెప్పగలవు? ఇతరులకు తమ విశ్వాసాన్ని పంచుకునే నీ సంఘస్థలను చేయుటకు నీవేమి చేస్తావు? వారికి ఏ విధంగా శిక్షణ ఇస్తావు? వారి విశ్వాసాన్ని ఇతరులతో పంచుకొనుటకు మరింత క్రియాశీలకంగా ఉండేలా నీవు ప్రజలను ఏ విధంగా ప్రేరేపిస్తావు?

**బి. నూతన సంఘాలను ప్రారంభించే విధి :**

సాధ్యమైనంత వరకు సంఘం విస్తరించాలి అవి దేవుడు కోరుతున్నాడు. ఒకే స్థలంలో సంఘం పరిమాణంలో పెరుగుతూ ఉండే కన్నా, తమకు సమీపంలోనే చిన్న సంఘాలుగా ఏర్పడడం మంచిది. అలాగే నూతన సంఘం పరిమాణంలో పెరిగినప్పుడు మరో నూతన సంఘంగా ఏర్పాటు చేయబడాలి. సంఘం ఎదుగుదలకు ఇది శ్రేష్టమైన విధానము.

నూతన సంఘాలను ప్రారంభించుట ఎలాగో నీ సంఘుస్థులకు బోధించుము, ప్రకటించుము వారి ఆ ఆలోచనను అంగికరించేలా సంఘం యొక్క బాధ్యత అది, కేవలం పాస్టర్ ఒక్కరి పని కాదు, నూతన సంఘాల ను స్థాపించుట ఇద్దిరేసి చోప్పున తన శిష్యులను పంపి ఆ ప్రాంతంలో వున్న ప్రజలకు పరిచర్య చేసి రమ్మని యేసు తన శిష్యులను పంపెను (లూకా 10:1-20). సంఘ స్థాపన బాధ్యతను ఇతరులకు శిక్షణ ఇచ్చి వారికి అప్పగించడం మంచిది. పాస్టరే ఆ పని చేయకుండ తాను తనతో పాటు కొందరిని వెంట బెట్టుకొనిపోయి సంఘ స్థాపన కార్యక్రమాలను చేసి చూడండి, వారికి శిక్షణ ఇచ్చి తదుపరి ఆ బాధ్యతను వారికే అప్పగించాలి. నూతన సంఘాలను ప్రారంభించే వరాన్ని అందరు కాపరులు  కలిగి ఉండరు. అయితే సంఘంలో ఆ వరం గలవారిని గుర్తించి వారికి ఆ బాధ్యతను అప్పగించాలి. ఒక కుటుంబాన్ని లేదా అనేక కుటుంబాలను గుర్తించి, వారిలో నూతన సంఘాల స్థాపన పట్ల ఆసక్తిని గురించి వారికి శిక్షణ ఇచ్చి, స్థానిక ప్రజలతో మాట్లాడి ఒప్పించి ఒక సంఘంగా ఏర్పాడేలా ప్రోత్సాహించే పనిని వారికి అప్పగించాలి. చిన్న గుంపు ఉన్నా అక్కడ క్రమంగా ఆరాధన జరిగేలా ప్రోత్సాహించుము. వారిని ప్రోత్సాహించుటకు, నడిపించుటకు వారితో సంబంధం కలిగి వివరాలను సేకరిస్తుఉండాలి.

నూతన సంఘాన్ని ప్రారంభించాలంటే ఎంతో కఠినశ్రమ, ఓపిక, సహనం, ప్రార్ధన అవసరము. నిరాశ నిస్పృహలను కలిగించే అనుభవం ఎదురుకావచ్చును. అయితే ముందుకు సాగిపోతే గొప్ప ప్రతి ఫలాన్ని, సంతృప్తిని పొందగలము. మత్త 16:18లో యేసు మాటలను జ్ఞాపకం చేసుకొనుము “ఈ బండ మీద నా సంఘమును కట్టుదును, పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువ నేరవు”

***అన్వయపు ప్రశ్నలు :*** నూతన సంఘాన్ని ప్రారంభించుటకు నీకు కృపావరాన్ని నైపుణ్యాన్ని కలిగి ఉన్నావా? నూతన విశ్వాసుల గుంపును ఏర్పాటు చేసి వారికి సహాయపడుటకు ఆ కృపావరాలను ఏ విధంగా వాడుకోగలవు? సంఘ స్థాపన విషయంలో నీకు వరం లేకపోతే ఆ వరం కలిగిన వారి కి సిద్ధపరచుటకు, శిక్షణ ఇచ్చుటకు నీవు ఏమి చేయగలవు? వారిని నీవు ఏ విధంగా సహాయపడి, ప్రోత్సాహించగలవు?

## 6. ఇతర కాపరుల పట్ల విధులు

కాపరులముగా కేవలం మన విధులు మన పట్ల, మాత్రమే గాక ఇతర పాస్టర్ల పట్ల కూడా కొన్ని విధులను కలిగి ఉన్నాము. ప్రధాన కాపరి కోసం పనిచేసే దండు మనది. పోటి తత్వం ఉండకూడదు, ఈర్ష్యలు, విమర్శలు చేసుకోకూడదు (1కొరి 3:9). అబద్ధ బోధకులను గుర్తించి, ఖండించాలి. గాని కాపరులను అనుసరించి, వారి పరిచర్యలను కాపీ కొట్ట కూడదు (1తిమో 5:19-25; రోమా14:4). ఒకరినొకరు సహాయపడాలి గాని పోటి పడకూడదు.(1కొరి3:8-9). కలిసి పనిచేసే ఏక శరీరమై ఉన్నాము (1కొరి 12:12-27; రోమా 12:4). శరీరంలోని అవయవాలు ఒక దాని కొకటి విరుద్ధంగా పని చేసినప్పుడు, శరీరం బలహీన పడుతుంది. అనారోగ్యం పాలౌతుంది. కాపరులు, సంఘాలు పరస్పరం పోటీపడి, అసూయ చెందినప్పుడు కాపరి, సంఘం అనారోగ్యం పాలౌతుంది.

ఒకరినొకరు ప్రార్థించుకోవాలి, ప్రోత్సాహించుకోవాలి, శత్రువుపై కలిసి కట్టుగా పోరాడాలి. ఇతర కాపరులతో సహవాసం, సహకారం ఎంతో ప్రాముఖ్యమైనది. ఒకరి సాదక బాధకాలతో పాలుపంచుకోవాలి, కష్ట సమయాలలో ఆదుకోవాలి. అవసరమైనప్పుడు జవాబు దారి తనాన్ని వాడుకోవాలి. మన తలాంతులను, వరాలను ఒకరి కోసం ఒకరు వాడుకోవాలి.

ఒకరికొకరు అవసరం ఉంటుంది. అవసరం ఉన్నప్పుడు ఆదుకునేందుకు మరో పాస్టర్ ముందుకు రాక పోవడం వలననే నేడు అనేక మంది పాస్టర్లు ఇబ్బందిపడుచున్నారు. ఇతరులను ఆదుకుంటే నీవు కష్టంతో ఉన్నప్పుడు వేరేవారు నిన్ను ఆదుకుంటారు. తిమోతి భారం పంచుకునేందుకు తీతు తోడుగా ఉండెను పౌలు వారిద్ధిరికి గురువు. పౌలుకు బర్నబా గురువు, లూకా స్నేహితుడితో వారు కలిసి ప్రయాణం చేసి పరిచర్యను కొనసాగించారు. యేసుకు ఆయన శిష్యులు, ముఖ్యంగా యాకోబు, యోహాను, పేతురులు తోడుగా ఉండి సహకరించారు.

***అన్వయపు ప్రశ్నలు :*** నీకు సమస్య ఉన్నప్పుడు ఎవరి దగ్గరకు వెళ్తావు? మీతో ఎవరు తమ సమస్యలను, కష్టాలను పంచుకుంటారు? నీవు సంఘర్షణలు

ఉంటే నిన్ను బయట పడేసే వారేవరు? నీవు ఒకవేళ జారిపడిపోతే ఎవరు నీకు జవాబు దారులు? నీ గురువు ఎవరు? నీవు ఎవరికి గురువుగా వ్యవహరిస్తున్నావు? నీవు ఎంత మంది యువ పాస్టర్లకు శిక్షణ ఇచ్చి సహాయపడుచున్నావు? వారి కోసం నీవేమి చేయుచున్నావు?

# 7. కాపరుల భార్యల విధులు

తమ భార్యలను కలుపుకోకుండా కాపరి విధులను గురించి మాట్లాడడం సంపూర్తి కాదు. కాపరి పెండ్లి చేసుకోకుండా ఉండవచ్చును లేదా పెండ్లి చేసుకోవచ్చును.

కాపరి భార్య దేవునితో, తన భర్తతో సరైన సంబంధాన్ని అభివృద్ధి చేసుకోవాలి. అలా చేయుట ఆమెకే ప్రయోజనకరం. క్రైస్తవురాలిగా, భార్యగా ఆమె బైబిలు సూత్రలను పాటిస్తే ఆమెకే మేలు. దైవభక్తగల స్త్రీ భార్య గుణ క్షణాలను బైబిలు వివరిస్తుంది.

**ఎ. దేవునితో ఆమెకున్న సంబంధం :**

భర్తవలె, ఆమె కూడా దేవుని స్వరూపంలో సృజింపబడింది (ఆది 1:26). విశిష్టంగా, ప్రత్యేకంగా సృష్టింపబడింది (కీర్త 139:1-16). ఆమె భర్త ఏలాగు దేవునిచే ప్రేమించ బడుచున్నాడో ఆమె కూడా దేవునిచే ప్రేమించబడుచున్నది. దేవుని దృష్టిలో స్త్రీలు సమానులే (గలతీ 3:28). క్రమమైన ప్రార్థన, ఆరాధన, బైబిలు అధ్యయనం ద్వారా దేవునిలో ఆమె తన వ్యక్తగత సంబంధంతో ఎదగాలి. దేవునితో సమయాన్ని గడపడం ప్రాధాన్యమైనది.

పరిచర్యలో పాల్గొనుటకు కొంత మంది పాస్టర్ల భార్యలకు దేవుని నుండి ప్రత్యేకమైన పిలుపు ఉంటుంది. మరి కొందరికి అలాంటి పిలుపు ఉండదు. తన భర్త వలె భార్య పూర్తికాలపు పరిచర్యకు పిలువబడక పోయినప్పటికినీ, సేవలో సహకారాన్ని అందించుటకు విశిష్టమైన కృపావరాలను ఆమె కలిగి వుంటుంది. పాస్టరు భార్యగా ఆమెకున్న స్థానాన్ని బట్టి సంఘం ఆమెను భిన్నంగా చూస్తుంది.

అనేక మంది స్త్రీలు దేవుని మహిమార్థం ఎంతో నమ్మకంగా సేవ చేశారు (లూకా 8:1-13; 23:49; 55-56; 24:1-6,10). ముఖ్యమైన విషయం ఏమిటంటే నీ ఆధ్యాత్మిక ఎదుగుదలను నిర్లక్ష్యం చేయకూడదు, నీవు విశ్వాసంలో క్రొత్తయైతే, నీ కంటె విశ్వాసంతో ఎదిగిన స్త్రీ దొరికితే ఆమె నిన్ను విశ్వాసంలో బలపరచగలదు. క్రమంగా బైబిలు అధ్యయనం సహవాసం, ప్రార్థనలో కలిసి పాల్గొనండి. నీవే విశ్వాసంలో ఎదిగినట్లయితే, ఒక నూతన విశ్వాసురాలిని కనుగొని ఆమెను విశ్వాసంలో బలపడేలా నడిపించుము. అందుకు ఎంతో సమయం పడుతుంది. అయితే మంచి ఫలితం ఉంటుంది.

### బి. తనతో తనకున్న సంబంధం :

పాస్టరు భార్య మొదటిగా, దేవుని కుమార్తె ఆమె గుర్తింపు క్రీస్తులో కలిగి ఉంటుంది (2 కొరి 5:17-18). కేవలం పాస్టరు భార్యగా కాదు దేవుడు ఆమెను సృజించిన ప్రకారం ఉండుటకు, ఆమె తన ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపి మంచి పౌష్టికాహారాన్ని తీసుకుంటూ, తగిన విశ్రాంతిని తీసుకుంటూ ఇంటి పట్ల, పరిచర్య పట్ల సమతూకంతో శ్రద్ధను కనపరచాలి. పరిచర్య జీవితం పై వత్తిడిని కలుగ జేస్తుంది. ఆమె తన భర్త, పిల్లల బాధ్యతను స్వీకరించాలి. అలాగే సంఘం యొక్క అవసరాన్ని కూడా తీర్చాలి. తన భర్తను తగిన ఆరోగ్యం కలిగి ఉండేలా చూసుకునే బాధ్యత ఆమెదే.

వారానికోసారి సెలవు తీసుకొని విశ్రాంతి పొందుమని దేవుడు మనకు ఆజ్ఞాపించాడు (ఆది 2:1-3; నిర్గమ 20:8-11; యెషయా 58:13-14; 56:1-8; అ.కా. 17:2; 18:11; లూకా 4:16; మార్కు 2:27-28; మత్త 12:10-12; హెబ్రీ 4:1-11; ఆది 1:5; 13:14; నెహె 13:19). తలెత్తే సమస్యలను అధిగ మించుటకు విశ్రాంతి తీసుకోవడం, కుటుంబంతో కలసి ఆనందించడం చాలా ప్రాముఖ్యం. భర్త వారానికోరోజు విశ్రాంతి తీసుకునేలా భార్య సహాయపడగలదు. భర్త సహకరించకపోతే, అందుకు అనుగుణంగా సమయాన్ని వెదకి ఆ సమయంలో విశ్రాంతి తీసుకునేలా ఆమె చర్య తీసుకోవాలి. దేవుడు మనలను వారానికి ఆరు రోజులు మాత్రామే పని చేయాలని నిర్ణయించెను. ఒక వేళ మనం వారంలో ఏడు రోజులు పని చేస్తున్నాము అంటే ఆయన అడగని పనిని చేస్తున్నామని అర్థం. ప్రాధాన్యతలో ఇతరలతో పని భారాన్ని పంచుకోవడం మరియు కొన్ని పనులను వదలు కోవడం చేయాలి.

పాస్టరు భార్యగా ఉండాల్సిన కొన్ని లక్షాణాలను ఈ క్రింది పొందు పరుస్తున్నాము. మృదువైన, నెమ్మది గల స్వభావమై ఉండాలి. మృదువైన సాధువైన స్వభావం కలిగి ఉంటే దేవుడు ఇష్టపడతాడు (1పేతు 3:4). పాస్టర్లకు వారి భార్యలు అలాగుంటే మంచిది. అలాగని పెదవి విప్పకుండా ఉండాలని కాదు గాని ప్రేమపూర్వకంగా, దయతో మాట్లడాలి (ఎఫె 4:15). ఆమె గౌరవంగా మాట్లాడుతుంది (ఎఫె 5:3; 5:21-32; 1పేతు 3:1-7). "గయ్యాలితో పెద్దయింట ఉండుటకంటె మిద్దెమీద నొక మూలన నివసించుట మేలు" అని సామె 21:9-19లో చెప్పబడింది. మృధువైన, సాధువైన

స్వభావం గౌరవాన్ని చూపెడుతుంది. ప్రేమించబడుటకు కోరుకున్నట్లే, భర్త గౌరవింపడబడాన్ని కోరుకుంటుంది. సాధు స్వభావం అనగా భయంగాని, ఆందోళన గాని లేక నెమ్మదిగా ఉండుట. వారి జీవితాలను పరిచర్యలోను దేవుని ప్రేమ వారికి అందించుటలో ఉందని దైవభక్తిగల స్త్రీ ఎంతో నెమ్మది కలిగి ఉంటుంది. ఆమె తన జీవితంలో సమతుల్యత పాటిస్తుంది.

పాస్టర్ భార్య యొక్క విధులలో ముఖ్యమైనది పరిచర్య, వివాహం మధ్య సమతుల్యతను పాటించడం కొన్ని సార్లు పాస్టర్ ఇతరులకు సహాయపడుతూ తన కుటుంబాన్ని, భార్యను పట్టించుకోలేనంతగా తీరిక లేకుండా ఉంటాడు. క్రీస్తు జన సమూహాలకు పరిచర్య చేస్తునే, తన శిష్యులతో సమయం గడుపుటకు, తండ్రితో ఏకాంతంగా గడుపుటకు శ్రద్ధ చూపాడు. వ్యక్తిగతంగా కుటుంబంలోను, భర్తతోను సమయం గడపడం వలన భార్యకే మేలు కలుగుతుంది. సంబంధాలను బలపరచుకుంటూ ఉంటెనే దృఢపడతాయి. నీ విశ్వాసం దృఢంగా ఉండుటకు సమయాన్ని శక్తిని పెట్టుబడిగా పెట్టుము, నీ భర్తను కూడా ఆ విధంగా చేయుమని ప్రోత్సహించుము. నీ భర్త విశ్రాంతిని తీసుకొని సేదదీరుటకు, పగటి పూట అతనితో మాట్లాడుటకు ప్రాధాన్యత నిమ్ము.

**నేర్చుకునే గుణం :** యేసు వలె అతడు ఎదుగుట కొరకు పాస్టరు జీవితంలో దేవుడు నిరంతరం పని చేస్తూనే ఉంటాడు (ఫిలి 1:6). పాస్టర్ భార్య విషయంలో కూడా ఇది నిజము. ఆమె నేర్చుకునే స్వభావం కలిగి ఉండాలి, నేర్చుకొని, ఎదగాలనే తాపత్రయం, ఆసక్తి ఆమె కలిగి ఉండాలి (సామె 13:18; 4:5; 9:9; 1పేతు 5:5). దీని కోసం సాత్వీకత కావాలి (మత్త 23:12; యోబు 22:29; కీర్త 25:9; 1పేతు 5:6). అవసరమైనప్పుడు క్షమాపణ కోరుటకు వెనుకాడకూడదు. అభిప్రాయాన్ని మార్చుకునేందుకు సహితం ఇష్టపడాలి.

**సి. తన భర్తతో వున్న సంబంధం :**

భార్యగా ఆమె ముఖ్యమైన బాధ్యత తన భర్తకు పరిచర్యలో తోడ్పాటు అందించుట (ఎఫెసీ 5:22–24; 33; కొలొస్సి 3:18; 1పేతురు 3:1–6). దేవుడు స్త్రీని ఆమె భర్తకు సాటియైన సహాయకురాలిగా సృజించెను (ఆది 2:18). వివాహితమైన పురుషునికి సహాయపడే భార్య కావాలి ఆమె పాత్ర

ఎంతో కీలకమైనది, అబీగయేలు ఇందుకు మంచి ఉదాహరణ (1సమూ 25:39–42). ప్రోత్సాహించుట ద్వారా ప్రార్థించుట ద్వారా, సలహాలిచ్చుట ద్వారా, ఓడించాలని ప్రయత్నించే వారినుండి కాపాడుట ద్వారా, నిరుత్స పరిచే వారి నుండి దూరంగా ఉంచుట ద్వారా భార్య భర్తకు సహాయపడుతుంది.

**ఆమె జట్టులో భాగము :** పరిచర్యలో భార్య భర్తలు ఒక జట్టుగా పని చేస్తారు. భర్త వలె సంఘంలో అదే అధికారంతో, అదే పనిని చేయదు కాని వివాహాన్ని బట్టి వారు పరిచర్యలో జత పని వారు (2 కొరి 6:14). విచారకరమైన సంగతేమిటంటే, కొంత మంది పాస్టర్ల భార్యలు పరిచర్యలో తమ భర్తలతో కలిసి పాలుపంచుకోరు. అలాగే కొంత మంది పాస్టర్లు తమ భార్యలకు బాధ్యతలను అప్పగించరు. ఇది సవ్యమైన పనికాదు. ప్రేమతో కూడిన పనికాదు.

దైవభక్తిగల భార్య తన భర్తకు గొప్ప ప్రోత్సాహకరం. భర్త చూడని విషయాలను చూసి తగిన సమయంలో సలహాలివ్వగలదు. సంఘర్షణను ఎదుర్కొంటున్నప్పుడు భర్తకు ఆమె సహాయపడగలదు. ఒక వేళ పాపంలో పడిపోతే ప్రార్థించ గలదు (గలతీ 6:2–12). అందరి కంటె ఎక్కువగా ఆమె తన భర్తను గురించి ఎరుగును. ఆమె తన బలాన్ని, బలహీనతలను, శోధనలను, సవాళ్లను ఎరుగును. అతనికి ఏ విధంగా సహాయపడగలదో ఆమెకు బాగా తెలుసు.

పాస్టరు గారు స్త్రీలకు పరిచర్య చేసేటప్పుడు పాస్టరు గారి భార్య అతనికి సహాయపడుటకు ఒక విశిష్టమైన స్థానాన్ని కలిగి ఉంది. ఇతర స్త్రీల సమస్యలు, అవసరాలను ఆమె అర్థం చేసుకోగలదు, అలాగే సున్నితమైన విషయాలను ఆమె చక్కగా సరిదిద్దగలదు, పాస్టర్ గారు స్త్రీలకు సలహాలిచ్చేటప్పుడు, పరిచర్య చేయునప్పుడు ప్రక్కనే ఉండి సహాయ పడగలదు. తన భార్య లేదా కూతురు లేదా తల్లి తోడుగా ఉంటే తప్ప పాస్టరు గారు మరో స్త్రీతో మాట్లాడకూడదు, దర్శించకూడదు. పాస్టరు గౌరవం, శోధన నుండి తప్పించుకునేందుకు ఇది చాలా ప్రాముఖ్యం. పాస్టర్ భార్య ఈ విషయంలో గొప్ప సహకారి.

ఆమెను పాస్టర్ లేదా సంఘం సహాయ కాపరి అని భావించకూడదు. ఆమె భర్త కోసం, సంఘం కోసం వాడుటకు ఆమె తన ఇవ్వబడిన వరాలను తీసుకొని వస్తుంది. అకుల భార్య ప్రిస్కిల్లా ఆమె భర్తతో కలిసి

పరిచర్య చేయుటకు తన వరాలను వాడిందని చెప్పుటకు గొప్ప ఉదాహరణ (అ.కా. 18:26; రోమా 16:3-5; 1కొరి 16:19).

**ఆమె ప్రార్థిస్తుంది :** తన భర్త పట్ల భార్య ప్రార్థన చేస్తుంది. ఇది ఎంతో ముఖ్యమైన భాగము. జ్ఞానము నడిపింపు, సంరక్షణ, ధైర్యం, పవిత్రత కోసం ప్రార్థించాలి. తన కుటుంబం చుట్టూ, తన భర్త చుట్టూ రక్షణ కంచెను వేయమని దేవుని ప్రార్థించాలి (యోబు 1:10). దేవుడు వారి చుట్టూ దూతలను కాపలా ఉంచమని ప్రార్థించాలి, ప్రతి కీడును తప్పించమని, హాని చేసే వాటి నుండి సంరక్షించ మని ప్రార్థించాలి (మత్త 18:10; దాని 10:2; కీర్త 91:11; 34: 6-7; అ.కా. 12:1-10; హెబ్రీ 1:14).

తన భర్తతో కలిసి ప్రార్థిస్తుంది. ఏదైనా విధులు నిర్వర్తించడానికి వేళ్లే ముందు పాస్టర్ గారితో కలిసి ప్రార్థించాలి. ప్రతి రోజు ఆరంభం, ముగింపులో ప్రార్థించాలి. నీ కుటుంబం కోసం, వ్యక్తి గత బాధ్యతల నిర్వాహణ కోసం ప్రార్థించాలి. కొన్ని కేవలం ప్రార్థన ద్వారానే సాధించగలము (మార్కు 9:29). నా పరిచర్యను వెనక్కి చూస్తే నా భార్య ఎంత తరచుగా ప్రార్థించిందో, నేను తీరిక లేకుండా పనిచేసి రాజ్యంకోసం సాధంచిన దానికంటె ఆమె ప్రార్థనతో సాధించింది ఎక్కువ. ఆమె తన భర్తను ప్రేమిస్తుంది. సంఘ నాయకుడు ప్రేమ గలవాడు. నమ్మకమైన వాడుగా ఉండాలని దేవుడు కోరుతున్నాడు. "ఏకపత్ని వ్రతుడు" అంటే అర్థం అది. (1తిమో 3:2; తీతూ 1:6) పాస్టర్ నమ్మకమైనవాడును, ప్రేమ గలవాడై ఉండాలి. అతని ప్రేమకు స్పందనగా భార్య ప్రేమిస్తుంది. నమ్మకత్వాన్ని పాటిస్తుంది చాలా మంది కాపరులకు తమ సమస్యలను పంచుకొనుటకు సన్నితమైన స్నేహితులు ఉండరు పాస్టర్ భార్య సహచారిణిగా ఉంటూ నిరంతరం పరిచర్యలో ప్రోత్సహిస్తుంది. కొన్నిసార్లు పరిచర్యను విరమించకుందామనుకున్నప్పటకీ నేను నా పరిచర్యలో అనేక కష్ట సమయాలలో నాతో ఉండి సహాయకరించిన నమ్మకమైన దైవభక్తి గల నా భార్యను దేవుడు ఇచ్చాడు. అందుకు నేను ధన్యుడను. ఆమె త్యాగ పూరితమైన ప్రేమ, సేవ పరిచర్య లేకపోతే నేను నేనుగా ఉండే వాడిని కాదు, నా పరిచర్య ఇలాగు ఉండేది కాదు, ఆమె భేషరతు ప్రేమ, దేవుని ప్రేమకు ప్రతిబింబం. అందుకు ఆమెకు, దేవునికి వందనాలు. దైవభక్తిగల భార్యలను బట్టి దేవునికి వందనాలు (సామె 18:22; 31:30-31).

**డి. తన బిడ్డలతో, కుటుంబంతో వున్న సంబంధం :**

గృహంలో ఆమె కున్న స్థానం విశిష్టమైనది. దేవునితో, భర్తతో సంబంధం ఎంతో ముఖ్యం ఆ తరువాత భక్తిగల తల్లిగా ఆమె వ్యవహరించాలి ఆ తరువాతే సంఘము (కీర్త 127:3-4). పాస్టరు "తన గృహమును మంచిగా ఏలువాడై ఉండాలి" (1తిమో 3:4-5; తీతు 1:6). అనగా తన భర్తను బిడ్డలను ప్రేమ కలిగి, ఒకరినొకరు గౌరవించుకొనుచు భక్తిగలిగి జీవించాలి నడిపించాలి. భార్య ఈ పనిని తేలిక చేయవచ్చును లేదా కఠిన పరచవచ్చును. బిడ్డల మీద ఆమె ప్రభావం ఎక్కువగా ఉంటుంది, గృహ వాతావరణాన్ని ఆమెనే నియంత్రిస్తుంది. ఆమె సంతోషంగా ఉండి, నిరీక్షణ కలిగి ఉంటే ఇల్లంత సంతోషంగా ఉంటుంది. ఆమె కోసం ఉండి, ప్రతి దానిని విమర్శిస్తూ ఉండే, దాని ప్రభావం ఇంట్లో వాళ్లందరి మీద ఉంటుంది. ప్రేమగల, నమ్మకంగా సహకరించవలెను. ఆమె ఆయన భాగస్వామి, కుటుంబ జీవితాలను, పరిచర్యలోను జట్టు సభ్యురాలు.

ఆమె తన ఇంటిని చక్కదిద్దుటలో సహాయపడుతుంది. పాస్టర్ భార్యే ఇంటిని చక్క దిద్దుతుంది. రోజు వారి పనులను ఆమె చూసుకుంటుంది. ఇంటి పనులను తాను చూసుకుంటు ఉంటే పాస్టర్ తన సమయాన్ని పరిచర్య కోసం వాడుకోగలడు (తీతు 2:5). బయటి వారికి గొప్ప సాక్ష్యంగాను, ప్రశాంతమైన పరలోకంలా ఇంటిని ఉంచి, రోజు చివరిలో పనులు ముగించుకొని ఇంటికి వచ్చినప్పుడు ఎంతో హాయిగా ఉండేలా చూస్తుంది. పరిచర్యకు, శిష్యత్వానికి ఆహ్వానించదగిన స్థలంగా ఆమె తన ఇంటిని చక్క దిద్దితుంది. ఇందులో భాగం అవసరమైనప్పుడు ఇతరులకు ఆతిథ్యమివ్వడం దైవభక్తురాలైన స్త్రీ గొప్ప పిలుపును కలిగి ఉంది. సామెతలు 31లో చెప్పిబడినట్టు ఆమె దేవుని వాక్యాల మీద సూత్రాల మీద తన ఇంటిని నిర్మించుకుంటుంది (సామె 14:1).

**ఆమె తన బిడ్డలకు శిక్షణ ఇస్తుంది :**

ప్రభువును ఎరుగుటలో ఆయనను వెంబడించుటలో ఆమె తన భర్తతో కలిసి తన బిడ్డలకు శిక్షణ ఇస్తుంది (సామె 22:6; 1:8; 6:20-22; ద్వితీ 6:7-8). ఆమె మాటల ద్వారా, మాదిరి ద్వారా శిక్షణ ఇస్తుంది. క్రైస్తవ నాయకుల వివాహాలను, బిడ్డలను నాశనం చేయాలని శత్రువు ప్రయత్నిస్తు ఉంటాడు. తల్లిదండ్రులు ఇలాంటి దాడులను బట్టి అదనపు జాగ్రత్తలు తీసుకోవాలి. కలిసి ప్రార్థించుట ద్వారా శత్రువును ఓడించాలి.

**వనరుల విషయంలో నమ్మకమైన గృహ నిర్వహకురాలు :**

సంఘం కాపరికి జీతము ఇవ్వాలి. కాపరి లోభికాకూడదు. అయితే తన కుటుంబ అవసరాలను తీర్చు వాడై ఉండాలి. ఆర్థికంగా సమతుల్యమైన విధానాన్ని పాటించుటలో దైవభక్తిగల పాస్టర్ భార్య ఎంతో సహాయకారిగా ఉండ గలదు. లోభికాకూడదు, ఆశించేదై ఉండకూడదు. అవసరాలను తీర్చమని దేవున్నే అడగాలి. వారికున్న వనరులను సక్రమంగా వాడే మంచి గృహ నిర్వాహాకురాలై ఉండాలి. త్యాగం అవసరమైతే ప్రభువుకు చేసినట్లు దీనమనస్సుతో త్యాగం చేయగల్గాలి. ఇతరులను చూసి అసూయ పడకూడదు. పరిచర్యలో పాల్గొనుట ద్వారా కలిగే అసలైన సంపద ఈ లోకంలో కంటికి కనబడదు గాని పరలోకంలో ప్రతిఫలం కలదు.

సామెతలు 31లో దైవభక్తి గల స్త్రీ తన ఇంటిలోను, సమాజంలోను, మందిరంలోను క్రీయాశీలకంగా ఉండే స్త్రీ (సామె 31:10-31). ఇతరులకు సహాయపడుట, పరిచర్య చేయుట పాస్టర్ భార్యగా ఆమె బాధ్యత. ఆమె చేసే ప్రతి విషయాన్ని గమనిస్తే, సంఘం బయట, ఇంటి బయట ఆమె పొందే ప్రతి ఫలం ఏమిటి? బైబిలు ఈ విషయంలో ఏమి చెప్పడం లేదు. వారి కుటుంబం పట్ల దేవుని చిత్తమేందో తెలుసుకొనుట పాస్టర్ మరియు అతని భార్య ప్రార్థించాలి. బయట కూడా పని చేయాలంటే సమయాన్ని సద్వినియోగపరచుకునే అదనపు నైపుణ్యాన్ని నేర్చుకోవాలి. ఇల్లు సంఘము మరియు ఉద్యోగం ఏ ఏ పనులను మనం చేయాలి, ఏ ఏ పనులను ఇతరులకు అప్పగించాలో తెలుకుకోవాలి.

నేను కాపరిగా పని చేస్తున్నప్పుడు నా భార్య నర్సుగా పనిచేసేది. కుటుంబం కోసం ఇన్సురెన్స్ సమకూర్చుకునేందుకు ఆ ఆదాయం అవసరమై ఉండెను. అంతేగాక క్రొత్త వారిని కలుసుకొని సువార్తను అందించే సందర్భాన్ని ఆమెకు ఉద్యోగం ఇచ్చింది. వారిలో కొంతమంది యేసు వైపు మరలి, నేటి వరకు మంచి స్నేహితులుగా ఉన్నారు. దేవుడు ఆమెను నర్సింగ్ నైపుణ్యంతో సృజించాడు. ఆయన మహిమార్థం ఈ వరాలను వాడాలనే గొప్ప ఆశను ఆమెలో ఉంచాడు. వారి కుటుంబానికి ఏది మంచిదో ప్రతి కుటుంబం ప్రార్థనా పూర్వకంగా నిర్ణయం చేసుకోవాలి.

**ఈ. సంఘస్థులతో ఆమెకున్న సంబంధం :**

స్త్రీలు తమ భర్తల ఉద్యోగంలో వారు గుర్తించబడతారు. పాస్టరును పెండ్లి చేసుకున్న స్త్రీ పాస్టరమ్మగా పిలువ బడుతు సంఘంలో ఆ పాత్రను పోషించాలను కుంటుంది.

**ఆమె ఇతర స్త్రీల వలె ఉంటుంది :**

తన భర్తను గౌరవించి, సహాయపడుట సంఘంలో వున్న ఇతర స్త్రీల బాధ్యత వలేనే పాస్టర్ గారి భార్య కూడా ఉండాలి. పాస్టర్ భార్యగా ఇతరులు చేయలేని పనులను కూడా చేయాలని కొంత మంది భావిస్తారు. అది నిజం కాదు, బైబిలు ఆ విధంగా పాస్టరమ్మ సంఘంలో సేవచేయాలి. ఇతర స్త్రీల వలె ఆమె కూడా ప్రార్థించి ఆమె తన తలాంతులను వాడుకకోవాలి.

ఒక విధంగా చూస్తే ఆమె ఇతర స్త్రీల వలె ఉంటుంది, మరో విధంగా చూస్తే భిన్నంగా ఉండాలి. పాస్టర్ గారి భార్యగా ఆమె భిన్నంగా ఉండాలి. ఇది మంచిది. ఎందుకుంటే సంఘంలోను, సమాజంలోను పరిచర్య చేయుటకు అదనపు అవకాశాలను కల్గిస్తుంది. మరో రకంగా, దీని వలన ఎక్కువగా ఆశింపబడి వత్తిడికి గురైయ్యే ప్రమాదం ఉంది. కొన్ని సార్లు పాస్టరమ్మ ఇతర స్త్రీలతో అంత చనువుగా స్నేహం చేయలేక పోవచ్చును. ఎప్పుడు ఇతరులతో వ్యక్తిగత, కుటుంబ అవసరాలను పంచుకోవాలి ఎప్పుడు పంచుకోవచ్చు అనే విచక్షణను ఆమె కలిగి ఉండాలి. ఇతర పాస్టర్ల భార్యలతో స్నేహం చేయడం మరో అవకాశం. నమ్మకమైన వారనిపించినప్పుడే వారితో వ్యక్తిగతమైన విషయాలను పంచుకోవాలి. నమ్మకమైన సంబంధాలు ఇతర పాస్టరమ్మలతో కలిగి ఉండుట వలన మంచి మద్దతును కూడగట్టుకోగలము (తీతు 2:3-5).

**ఆమె సహయ కాపరి కాదు :** సంఘంలోని ప్రతి అంశం పాస్టరమ్మకు తెలియదని, ఆ విధంగా ఆమెకు తెలియాలని అనుకోకుడదని మృదువుగా సంఘస్థులకు తెలియ జేయాలి. ఇంతకు ముందున్న పాస్టర్ గారి భార్య ఎంతో చక్కగా అన్ని విషయంలో జోక్యం చేసుకొని ముందుకు సాగించేవారు గనుక ఈ పాస్టరమ్మ కూడా ఆ పాత్రను పోషించాలి అని అనుకోకూడదు. మంచి సాంప్రదాయం ఏమిటంటే సంఘస్థులు పరిచర్యకు సంబంధించిన విషయాలను కాపరికి లేదా సంఘ నాయకుల దృష్టికి తేవాలే గాని పాస్టరమ్మల దృష్టికి తేరాదు.

**తన వరాలను వాడుతూ సేవ చేస్తుంది :** ఇతర క్రైస్తవుల వలె, పాస్టరమ్మ కూడా క్రీస్తు శరీరంలో సేవ చేయుటకు దేవుడిచ్చిన ప్రత్యేకమైన వరాలను వాడాలి (రోమా 12:6-8). అవసరాలను తీర్చుటకు దేవుని వరాలను సంఘంలో వాడాలి (ఎఫె 4:10-12). దేవుడు ఆమె తన వరాలను వాడాలని ఆశిస్తున్నాడు (1పేతు 4:10-11). ఆమె వాడకపోతే సంఘం నష్టపోతుంది. ఆమె ఇతర పనులలో నిమగ్నమైపోయి, దేవుడిచ్చిన వరాలను సంఘంలో వాడకుండా ఉంటే సంఘానికి నష్టం. అన్నా - లూకా 2:36-37; దోర్కా - అ.కా. 9:36; లూదియా - అ.కా. 16:15: ప్రిస్కిల్లా - అ.కా. 18:26; ఫిలిప్పు కుమార్తె - అ.కా. 2:9, ఫీబె - రోమా 16:1-2, విధవరాండ్లు - 1తిమో 5:3-10 ఉదాహరణలు. వరాలను వాడుటకు ప్రాధాన్యత నివ్వాలి. దేవుడు నడిపించిన విధంగా ఇతర విషయాలలో పాల్గొనాలి.

**తనకు తానుగా ఉండే స్వేచ్ఛ ఉంది :** ఇతరుల ఆశించినట్టుగా కాకుండా నీకు సౌఖర్యంగా ఉండేలా జీవించుము. ఇతరులకున్నట్లే బలము బలహీనతలు ఉన్నాయి అని ప్రజలు తెలుసుకోవాలి. ప్రజల పట్ల  ప్రేమను హృదయంలో పుట్టించమని ఆమె దేవుని అడగాలి, పాస్టరు భార్య సంఘం పట్ల ఆమె భర్త ఆదీనంలో వున్న ప్రజల పట్ల నిజమైన ప్రేమను కలిగి ఉండాలి. ప్రజల పట్ల లోతైన ప్రేమను కలిగి ఉంటే విసుగు వికారం ఉండదు. వారి విమర్శలను బట్టి, మొరటుతనాన్ని బట్టి ప్రజలను క్షమించాలి. ఆమె ప్రేమ తన భర్తకు, బిడ్డలకు మంచి ఉదాహరణగా ఉండాలి.

**ఆమె మంచి గుణాశీలాన్ని కలిగి ఉంటుంది :** 1తిమో 3:11 ఈ విధంగా చెబుతుంది. పరిచర్య చేయు స్త్రీలును మాన్యులై కొండెములు చెప్పని వారును మితాను భవము గల వారును అన్ని విషయములలో నమ్మకమైన వారునై యుండవలెను. ప్రజలతో వ్యవహరించేటప్పుడు ఉన్నతమైన గుణాన్ని ప్రదర్శిస్తుంది. వ్యక్తిగత సంభాషణలలోను, సమాచారాన్ని వినియోగించ బడతాయి. బాధ్యతలను నెరవేర్చడంలోను. ఆమె చెప్పే వాటి విషయంలోను ఇది దృష్టి నిలుపుతుంది. ఆమెకు తెలియజేయబడిన విషయాలను వ్యక్తిగతంగా ఉంచాలి. రహస్యలను బహిరంగపరచ కూడదు. ప్రజలకు సంబంధించిన వ్యక్తిగత సమాచారం ఆమెకు అందు బాటులో ఉంటుంది. రహస్యంగానే ఉంచాలి. కొండెములాడకూడదు (సామె 11:13; 16:28; 10:18, 4:29;

1కొరి 6:9-10). ఇతరులను గురించి చెడును వినకూడదు, చర్చించ కూడదు (ఫిలి 4:8). సేవక దృక్పదాన్ని కలిగి ఉండుట ద్వారా తన బాగోగులకంటే ఇతరు పట్ల ఏమి ఎంత శ్రద్ధ కలిగి ఉందో చూపిస్తుంది. ఆదిమ సంఘంలో మాదిరిగా జీవించిన ఫీబెను గమనించాము (రోమా 16:1-2).

**ఆమె తన జ్ఞానాన్ని ఇతరులతో పంచుకుంటుంది :** గుణవతియైన భార్య జ్ఞానము కలిగి తన నోరు తెరచును (సామె 31:26). సంఘం లోపల ఇతరులకు మంచి సలహాలనిస్తుంది. యువకులకు వ్యక్తులగా, గుంపులుగా గురువుగా ఉండి నడిపించ గలదు. (తీతు 2:3-5) మరియకు ఎలీసబెతు ఆధ్యాత్మిక జీవన శిక్షణను ఇచ్చెను (లూకా 1:41-45).

**ఆమె ప్రశంసించబడుతుంది మరియు గౌరవించబడుతుంది :** తన భార్య ప్రశంసించే పనిని గౌరవించడాన్ని ముందు పాస్టరు గారు మొదలు పెడతాడు (సామె 31:29-31) ఇంట్లోను బయట ఇలా జరుగుతూనే ఉంటుంది. యేసువలె స్త్రీలందరిని గౌరవించడంలో పాస్టర్ గారే మాదిరిని కనబరుస్తారు (లూకా 13:12-16; 17:11-17; 8:3-11, 43,48; 7:36,50; యోహాను 4:4-42). పౌలు కూడా అలాగే చేశాడు (రోమా 16:1-2; 1థెస్స 5:12-13).

**ఆమె ఆతిథ్యమిస్తుంది :** వనరులు తక్కువగా ఉన్నప్పటికీ, పాస్టరు గారి భార్య తేలిక పాటి ఆతిథ్యాన్ని ఇచ్చుటలో ముందుంటుంది. అతిథులును తన ఇంట చేర్చుకోనే విషయంలో (1తిమో 3:2; తీతు 1:8; 1పేతు 4:9; కొలస్సీ 4:15). పేతురు భార్య మంచి ఉదహరణ (మార్కు 1:29-34; 1కొరి 9:5). ఆతిథ్య మిచ్చుటలో కొంత మంది కృపావరాన్ని కలిగి ఉంటారు. అయితే అందరం ఆతిథ్యమివ్వాల్సిందే.

**ఆమె ప్రతి ఫలం పొందుకుంటుంది :** పాస్టరు భార్యగా ఆమె తెరవెనుకాల ఉండి పని చేస్తున్నప్పటికి దేవుని నుండి తన భర్త పొందే ప్రతి ఫలంలో, ఆమె కూడా భాగస్తురాలే. ఆయన అందరికి నమ్మకంగా ప్రతిఫలమిస్తాడు (ఎఫె 6:7-9; 1పేతు 5:1-4). రెండు తలాంతులను ఇచ్చిన విధనరాలి వలె దేవుడు తన తలాంతుల నమ్మకముగా వాడుకునేవారికి ప్రతి ఫలమిస్తాడు. లూకా 2:1-4). పాస్టరమ్మల విషయంలో కూడా ఇది నిజమే.

**యఫ్. సంఘం బయటి వారితో ఆమెకున్న సంబంధం :**

పాస్టరమ్మలు సంఘంలోను, సమాజంలోను అందరికి ఎరుకైన వారు. వ్యక్తిగతంగా ఉండాలనుకుంటే అది భారం కాగలదు. అయితే సంఘం బయటి వారికి పరిచర్య చేయాలంటే అందరికి తెలిసిన వారై ఉండాలి. యేసును గురించి సంభాషించుటకు మరియు సేవ చేయుటకు ద్వారాలు తెరచే యేసు రాయబారులుగా పాస్టరమ్మలు చూడబడుచున్నారు (2కొరి 5:20). ఉప్పుగా, వెలుగుగా ఉండాలంటే సమాజంలో క్రియాశీలకంగా వ్యవహరించాలి (మత్త 5:13-16). ఆయనను ఎరుగని వారికి యేసు ప్రేమను చూపిస్తుంది (యోహా 13:35). అయితే ముందు భర్త, కుటుంబం, సంఘం తరువాతే సమాజం అని గుర్తుంచుకోవాలి.

**ముగింపు :** "భార్య దొరికిన వారికి మేలు దొరికెను" (సామె 18:22). దైవభక్తిగల భార్య దొరకడం పాస్టర్‌కు ఎంతో మేలు, ఆమె ముత్యము కంటె వెలగలది (సామె 31:10-15). తా ను సేవ చేసే ప్రజలతో పాటు తనను ప్రేమించే భార్య దొరకడం దేవుని కృప. అలాంటి పాస్టర్, పాస్టరమ్మలు సంఘంలో ఉంటే అది సంఘానికి ఎంతో దీవెనకరం. భర్త పరిచర్యను భార్య నిర్మించ గలదు. లేదా ధ్వంసం చేయగలదు. ఎవరైన నమ్మకమైన పాస్టర్‌ను అడగండి తన పరిచర్యకు బలాన్నిచ్చేది ఎవరని, తనను ఎంతో నమ్మకంగా ప్రేమిస్తూ సంఘంలోను, తనను ఎంతో సేవ చేసిన పాస్టరమ్మను గురుంచి చెబుతాడు. ఎందుకనగా ఆమె యేసును ప్రేమించి సేవ చేస్తుంది. అందరికంటే మిన్నగా. నా భార్య నిమిత్తము నేను నిరంతరం కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను. ఆమె లేకుంటే నేను ఇంత పరిచర్యను చేసేవాడిని కాను!

**పాస్టర్ కొరకు అన్వయ ప్రశ్నలు :** నీవు నీ భార్యను తనకున్న వరాలను మరియు తలాంతులను పూర్తిగా వాడుకునేలా అనుమతిస్తావా? నీ కోసం, సంఘం కోసం ఆమె చేస్తున్న దానికి వ్యక్తిగతంగా, బహిరంగంగా ఆమెను గౌరవించి సన్మానిస్తావా? ఆమెను స్వార్థం కోసం వాడుకునే వారి నుండి నీవు కాపాడుతావా? ఆమెను, నీ బిడ్డలకు ప్రథమ ప్రాధాన్యత నిచ్చి పరిచర్య, ఇతరుల కంటే వారి అవసరాలకు తీర్చుతావా?

**పాస్టరమ్మ కొరకు అన్వయపు ప్రశ్నలు :** నీవు ఆధ్యాత్మికంగా ఎదుగుచున్నావో, నీ జీవితంలో దేవునిలో ఏకాంత సమయాన్ని గడుపుడే ప్రాధాన్యమైన

విషయంగా చూస్తున్నావా? సహృదయంతో ప్రేమ పూర్వకంగా నీ భర్తను, యేసును, సంఘాన్ని ప్రేమిస్తు సేవిస్తున్నావా? నీ భర్త కోసం నీ భర్తతో కలిసి క్రమంగా నమ్మకంతో ప్రార్థిస్తున్నావా? నీవు చెప్పుడు మాటలను వింటున్నావా? కొండెములాడుతావా? ప్రశాంతముగా, సవ్యంగా నడిచేలా నీ కుటుంబాన్ని నడిపించుటకు నీ భర్తకు నీవు సహాయపడతివా?

## నా భార్య నాన్సీ స్మోయర్ గారు నుండి కొన్ని మాటలు

**పాస్టరు గారి భార్య యొక్క ప్రాధాన్యత మరియు ఆధిక్యత :**

**ప్రాధాన్యత :** నా నలభై ఏండ్ల వివాహ జీవితం మరియు పరిచర్యలో పాస్టరమ్మలకు నేనిచ్చే ప్రోత్సాహము చాలా తేలిక “మన దేవుడైన ప్రభువు అద్వితీయ ప్రభువు నీవు నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణత్మతోను, నీ పూర్ణ వివేకముతోను, నీ పూర్ణ బలము తోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెను.... నీవు నిన్ను వలె నీ పొరుగు వానిని ప్రేమింపవలెను” (మార్కు 12:30–31).

మొట్టమొదటిగా – “ప్రభువును ప్రేమించాలి” ప్రతిదీ ప్రభువు నిమిత్తం చేయాలి (కొలస్సీ 3:12,23). నీ భర్త పట్ల, కుటుంబం పట్ల, సంఘం పట్ల పొరుగు వారిపట్ల నీవు చూపే ప్రేమను ప్రేరణ ప్రభువు పట్ల నీకున్న ప్రేమయే. లేక పోతే అది భారమౌతుంది. మొదట దేవుడు నిన్ను ప్రేమించాడు గనుక నీవు పని చేస్తున్నావు అని తెలుసుకుంటే ఈ లోకలంలో గుర్తింపు, ప్రతిఫలం, విజయం అంత ప్రాముఖ్యమైన విషయాలు కావు ప్రభవు మీద ప్రేమ కొద్ది, విధేయతతో నీనే పరిచర్య చేస్తున్నాను అని నీవు ఎరుగుదువు.

తరువాత నిన్ను ప్రేమించుకోవాలి క్రీస్తులో నీవెవరివో, నిన్ను నీవు తెలుసు కొని అంగీకరించాలి ఆయన నిన్ను ఏ దృష్టితో చూస్తున్నాడో ఆ దృష్టితో నిన్ను నీవు చూసుకోవాలి, విమోచించబడిన దేవుని బిడ్డగా, ఆయన నిన్ను మెచ్చు కుంటాడు. ప్రేమిస్తాడు, సమకూర్చుతాడు, నిన్ను పూర్తిగా చూసుకుంటాడు. శ్రద్ధ చూపెడతాడు (గలతీ 3:26; కీర్తన 23:1; మత్త 10:30–31).

నీవు ప్రేమించబడినావు (రోమా 1:7;9:25) నిన్ను బట్టి ఆయన సంతోషించి ఆనందిస్తున్నాడు (జెఫన్య 3:17) ఆయన నీ పై శ్రద్ధ చూపుతాడు సహవాసాన్ని, నీ స్తుతిని కోరుతున్నాడు (1కొరి 1:9; కీర్తనలు 50:14,23). ఆయన నిన్ను బట్టి ఆనందించువాడు. ఆయనకు నీ పైవున్న ప్రేమ లోతులను గ్రహించావా? గ్రహించగల్గితే నీవు ధైర్యంగా ఉండగలవు, భద్రత కలిగి ఉండగలవు. నిర్భయంతో, మృధవైన స్వభావం కలిగి శాంతంగా ఉండడం ఆయనకు ఇష్టం, కోపంతో, పగతో ఉండడం ఇష్టం లేదా (1పేతు 3:4). క్రీస్తులో నీవు భద్రంగా ఉంటేనే నీవు ఇతరులకు సేవ చేయగలవు, నీ భర్తకు, నీ బిడ్డలకు, కుటుంబానికి మరియు విశ్వాసులుకు అవిశ్వాసులకు (ఎఫె 5:22–33). పరిచర్య కుటుంబం కొరకు నిన్ను నీవు ప్రేమించుకొనుట

అనగా నీ గురించి శ్రద్ధ తీసుకొనుట. విశ్రాంతి, ఏకాంత సమయము, శారీరక పునరుద్ధరణల్లాంటి మౌళిక అవసరాలను, త్యాగం చేయమని దేవుడు నీనుండి ఆశించడు. బిడ్డలు చిన్నగా ఉన్నప్పుడు పరిచర్యలో పాల్గోనడం చాలా ఇబ్బందిగా ఉంటుంది. పెట్రోల్ లేకుండా కారును నడపాలని ఎవరనుకుంటారు? నీ గురించి నీవు శ్రద్ధ తీసుకొని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే నీవు ఇతరులకు సేవ చేయగలవు. శారీరకంగా బలహీన పడకుండా, మానసికంగా నీరుకారి పోకుండా ఉండాలంటే విశ్రాంతి, పోషణ అవసరం, తన తండ్రితో ఏకాంతంగా గడుపుటకు, తన్నుతాను సన్నద్ధ పరచుకొనుటకు యేసు జనసమూహాలకు దూరంగా తరచుగా వెళ్లేవాడు (లూకా 5:16).

వారానికి ఒక రోజు విశ్రాంతి తీసుకోవాలి అని దేవుడు మనకు ఆజ్ఞాపిస్తున్నాడు, సూచన చేయడం లేదు. ఈ ఆజ్ఞకు నీవు అవిధేయుడవైతే నీవు ఇబ్బంది పడతావు.

చివరిగా "నీ పొరుగు వాని ప్రేమింపుము." నీ పొరుగు వారెవరు? మంచి సమరయుని ఉపమానంలో యేసు నీకొక మంచి జవాబిచ్చాడు (లూకా 10:25-37). నీ దారిలో దేవుడు ఎవరిని ఉంచితే అతడే / ఆమె నీ పొరుగు వారు. విశ్వాసియైన, అవిశ్వాసియైన. మనం నిష్కపట మైన పావురం వలె, పామువలె వివేకులమై ఉండవలెను (మత్త 10:16). ఇతరులకు సేవ చేసేటప్పుడు మనం పరిశుద్ధాత్మ నడిపింపుకు విధేయులం అవ్వాలి. మనం అందరికి సహాయ పడలేము, కాబట్టి దేవుడు ఎవరికి ఎప్పుడు, ఎంత వరకు సహాయపడగలమని కోరుచున్నాడో ప్రార్థించి తెలుసు కొనుము.

నీవు ప్రత్యేకంగా వరం పొందినట్లు వారకే సహాయం చేయటకు వరం పొందినట్లు వారికే సహాయం చేయుటకు దృష్టిని నిలుపుము, నీవు తప్ప వేరే వారు చేయలేరు అనిపించినట్లు వారి ప్రతి అవసరాన్న నీవే తీర్చాల్సిన పనిలేదు ఈ పనిలో ఇతరులను నిమగ్నం చేయుము. సమతుల్యంగా సేవ చేయటకు నీవు నేర్చుకొనునట్లు నీవు చేస్తున్న పనిని ఇతరులతో పంచుకొనుము "బీదలెల్లప్పుడు మీతో కూడ ఉన్నారు" (మత్త 26:11) అని యేసు చెప్పెను. మన సహాయ పడే వనరులను ప్రాధ్యాన్యతతో వాడాలి.

నీ భర్తకు ఏకైక భార్యవు, ప్రభువు తరువాత నీ భర్త నీకు ప్రాధాన్యతమైన వ్యక్తి. తరువాత నీ బిడ్డలు, కుటుంబము, సంఘము, సమాజము. వారిని

సేవించడం ద్వారా ప్రభువుతో నీ సంబంధం పరిపక్వం అవుతుంది మరియు నీ ఆరోగ్యం మెరుగౌతుంది. ఇతరులకు సమతుల్యంగా సేవ చేయుటకు నీకు నీవు ఆధ్యాత్మికంగా బలం శారీరకంగా ఆరోగ్యంగాను, ఉంచుకొనుము.

**ఆధిక్యతలు :** పాస్టరును భర్తగా పొందడం గొప్ప గౌరవము. ఇతరులు చూడని విధంగా దేవుని మార్పు చేసే శక్తిని ప్రత్యక్షంగా చూసే అవకాశం నీకుంది. ఆయన కోసం ప్రతి నిత్యం ప్రార్థించుము. ప్రేమలో ఆయనకు మద్దతు తెలుపుము. భయాందోళనకు గురికాకుండా ధైర్యపరచుము (1పేతు 3:4) మృదువైన సాధువు స్వభావంలో సమస్యలు తలెత్తినప్పుడు మంచి శ్రోతగా ఉండుము. విమర్శంచకూడదు, ఇతరలను నిందించకూడదు. పరిష్కారంలో భాగం కమ్ము. అంతే గాని సమస్యను పెద్దదిగా చేయకుము, విమర్శించడం, చెప్పుడు మాటలను వినడం, ఫిర్యాదు చేయకూడదు. ప్రతి విషయాన్ని ప్రభువు వద్దకు తీసుకొని పొమ్ము. నీ కుటుంబ విషయాలను, వ్యక్తిగత విషయాలను, సహవాసంలోని ఇతర సభ్యులతో పంచుకోవద్దు అవసరమైతే నమ్మకమైన పెద్ద వారితో పంచుకోవచ్చును. ఒక వేళ విషయం లోతుగా గాయపరచేది అయితే, సంఘ పెద్దల యొద్దకు తీసుకొని పొమ్ము.

నీ భర్త / పాస్టర్ అన్ని వేళాలా భక్తి పూర్వకంగా వ్యవహరించాలి అని ఆశించకుము. ఆయన కూడా ఎదుగుతూ ఉన్నాడు. ఆయనకు కృప చూపించుము. నీకు కృప అవసరం ఉన్నట్లే ఆయనకున్నది. అగ్రహం పెరగకుండా వెంటనే క్షమించుము మెచ్చు కొనుము, ఆయనను ఏవి ప్రోత్సాహిస్తుంది, ఏ దంటే ఇష్టం అడిగి తెలుసు కొనుము. ఆయన స్పందనను వినుటకు క్రియాశీలకంగా ఉండుము, సురక్షితమైన శ్రోతగా ఉండుము

సంగీత బృందంలో (ఆర్కెస్ట్రా) మొదటి వయోలిన్ స్వరమే మాధుర్యంగా, వినసొంపుగా ఉంటుంది. అయితే రెండవ వయోలిన్ సమతుల్యతను ఇచ్చి సంగీతాన్ని శ్రావ్యనానందంగా మలచుతుంది. పాస్టర్ భార్యలు రెండవ వయోలిన్ ల్లాంటి వారు. మనము అందరి దృష్టిలో పడము గాని అందమైన సమతుల్యతను తీసుకొని వస్తాము. ఆనందించుము, దీవెనకరంగా ఉండుము, నిత్యత్వంలో ప్రతి ఫలాన్ని పొందుకుంటాము. సాధ్యమైనంతవరుకు మంచి క్రైస్తవ స్త్రీగా ఉండుము అప్పుడు మంచి కాపరి భార్యగా ఉండగలవు.

**నాన్సీ స్కోయర్**

## 8. కాపరుల పట్ల సంఘస్థుల విధులు

ఆయన నాయకత్వానికి వారు ఏ విధంగా ప్రతిస్పందిస్తారో అనే దానిని బట్టి కాపరి పనిని కఠన పరచవచ్చును, లేదా తేలిక పరచవచ్చును. దేవుని గొఱ్ఱెల విషయంలో కూడ ఇది నిజమే. తమ నాయకులను గౌరవించాలని క్రైస్తవులు ఆజ్ఞాపించబడ్డారు (1తిమో 5:17-25). నమ్మకంగా పాస్టర్ చేసే పనిని గుర్తించుట ద్వారా మరియు గౌరవించుట ద్వారా ఈ పని చేయగల ము (1థెస్స 5:12). నాయకులకు ప్రేమ చూపుట అవసరము, అందరి కంటే ఎక్కువగా (1థెస్స 5:13) సాధ్యమైనంత వరకు విశ్వాసులు తమ కాపరికి సహాయపడాలి. కాపరి కొరకు అను నిత్యము ప్రార్థించాలి.

నాయకుని ఎప్పుడు విమర్శించకూడదు. అతని గురించి లేనిపోని మాటలను పలుక వద్దు (1కొరి4:3-4). బైబిలుకు విరుద్ధమైన విషయాలు ఏవైనా ఉంటే వాటిని గురించి ప్రార్థించాలి. మారక పోతే పై నాయకులుకు ఆ విషయాన్ని అప్పగించాలి. అక్కడికి సమస్య పరిష్కరించక బడకపోతే, నీకిష్టం లేకపోతే సంఘం నుండి వేరే సంఘానికి మారాలి, అదియునూ, విమర్శించకుండా, నిందలు వేయకుండా (సామె 16:28; 11:9-13;10:18; కీర్త15:2-6; ఎఫె 4:29). వారు చేస్తున్న సేవకు క్రైస్తవులు నాయకులను కృతజ్ఞత తెల్పుతూ ప్రోత్సహించాలి, ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వారికి తోచినంత మట్టుకు సహాయ పడతూ ఉండాలి. అలాగే సంఘ కార్యక్రమాలు క్రమంగా పాల్గొనుట ద్వారా కూడా పాస్టర్‌ను ప్రోత్సహించవచ్చును.

నాయకులకోసం క్రమంగా, నిర్థష్టంగా, ప్రేమ పూర్వకంగా విశ్వాసులు ప్రార్థించాలి. నేను కాపరిగా పనిచేసిన సంఘం 35 సంవత్సరాలుగా నాకు మద్దతు తెల్పి, నాకోసం ప్రార్థించింది. వారి ప్రార్థన వలన ఎలాంటి మార్పు వచ్చిందో నాకు తెలియదు గాని, వారు లేకుండా నేనుండాల్సిన వానిగా ఉంటేవాడిని కాదు.

**ఆర్థిక మద్దతు :** సంఘంలో సరాసరి సభ్యుడు జీవించినట్టుగా పాస్టర్ జీవించుటకు వీలైయ్యేంతగా సంఘము పాస్టర్‌కు జీతము చెల్లించ లేక పోవడం ఆ సంఘానికి సిగ్గు చేటు. సంఘ కాపరి ఆ సంఘంలో వున్న ధనవంతులతో ఒకడుగా ఉండాలని కాదు గాని నిరుపేదగా ఉండకూడదతను.

తిమోతికి శిక్షణ ఇస్తూ పౌలు హెచ్చరించాడు, డబ్బును ప్రేమించకూడదు, అది ఎంతో అపాయకరమైనది (1తిమో 6:10-11). దేవుడు పని ఎంత సమకూర్చితే దానితో సంతృప్తి చెందమని కోరాడు (1తిమో 6:8-9; ఫిలి 4:11-13). ధనాపేక్ష కాపరులకు గొప్ప శోధన. గర్వము ఎక్కువ ఆశకు పురికొల్పుతుంది. మనం డబ్బును కాక దేవుని సేవించుటకే పిలువ బడ్డాము, అయినా పాస్టర్ తన కుటంబాన్ని నడుపుటకు డబ్బు అవసరం ఉంది. అది సంఘం యొక్క బాధ్యత.

ఆదిమ సంఘంలో క్రమంగా కానుకలను స్వీకరించే ఏర్పాటు ఉండెను (1కొరి 16:2). దేవుని పనికోసం యూదులు దశమ భాగాన్ని ఇవ్వాలని పాత నిబంధనలో ఆజ్ఞాపించాడు (ఆది 14:20; 28:22). యేసు కూడా దశమ భాగాన్ని సమర్థించాడు (లూకా 11:42). మనం దేవుని పాత నిబంధన ధర్మం క్రింద లేము, ఆజ్ఞ మనకు అన్వయించబడదు, అయినా ఆ ఆజ్ఞ ఎంత ఇవ్వాలో మనకు మార్గ దర్శకం చేస్తుంది. వర్థిల్లుతున్న కొద్ది ఇవ్వాలి (1కొరి 16:2). చాలా మందికి అది దశమ భాగానికి మించి .పౌలు 2కొరి 8-9 అధ్యాయాలలో అర్థిక పరమైన విషయాలను ప్రస్తావించాడు.

ఇచ్చుటకు డబ్బు లేక పోతే, భోజనం పెట్టవచ్చును లేదా పాస్టర్ కుటుంబానికి అవసరమైనవి ఏవైనా ఇవ్వవచ్చును. నాకు జీతము ఇచ్చుటకు నేను పాస్టర్‌గా పని చేస్తున్న సంఘం యొద్ద డబ్బులు లేనప్పుడు, సంఘం సభ్యులు నాకు భోజనం పెట్టారు. అది ఎంతో అవసరమై ఉండెను, ప్రశంసింప దగిన ఔదార్యం అది.

సంఘంలో ఇవ్వబడిన కానుకలలో కొంత భాగము కాపరి జీతానికి కెటాయించాలి, ఎందుకంటె పనివాడు జీతమునకు పాత్రుడు (ద్వితీ 25:4) నూర్చెడు యెద్దు మూతికి చిక్కము వేయకూడదు. పాస్టర్‌కు జీతము ఇచ్చుట ద్వారా అధ్యయనం చేయటకు బోధించుటకు ఎక్కువ సమయాన్ని కెటాయించగలడు. పాస్టర్ రెండు రకాల ఘనతకు పాత్రుడు అని 1తిమో 5:17-18లో పౌలు చెబుతున్నాడు. దేవుని ప్రతినిధిగా గౌరవించాలి, ఘనపరచాలి. అంతేగాక ఆర్థిక సహాయాన్ని కూడ అతనికి అందించాలి. అప్పుడే పాస్టర్ పరిచర్యను చేయగలడు.

స్థానిక సంఘంలో ప్రభువు పని కొనసాగేలా సభ్యులు ధారాళముగా ఇచ్చు నట్లు పాస్టర్ విశ్వాసులకు బోధించాలి. దేవుడు ఇవ్వమని చెప్పినట్లు ఇవ్వక పోతే వారు దేవుని దొంగిలిస్తున్నారు (మలాకీ 3:8). ఇచ్చుట ఆరాధనలో భాగము, ఆరాధన కార్య క్రమంలో తప్పక ఇవ్వాలి. మన సమయాన్ని, ప్రేమను, స్వరాన్ని ఇస్తాము, దేవుడు మనలను తిరిగి ఆశీర్వదిస్తాడు ఆయనకు స్తుతించుటలో భాగమే ఇచ్చుట. పాస్టర్ వ్యక్తులను డబ్బు కోసం అడగ వద్దు గాని స్థానిక సంఘంలో వచ్చే కానుకల ద్వారా సమకూర్చమని దేవుని యందు నమ్మకం ఉంచాలి. ఎవరైన బహుమతి నిస్తే కృతజ్ఞతతో తీసుకోవాలి. ఒకవేళ నీ మెప్పును పొందుటకు లంచంగా ఇస్తున్నాడనిపిస్తే సున్నితంగా తిరస్కరించుము. క్రైస్తవులు కాని వారి నుండి డబ్బును తీసుకోవద్దు, వారు దేవునితో మేము భాగమేనన్న భావనతో వారు నీకు ఇవ్వవచ్చును లేదా దానం చేయుట ద్వారా రక్షణ పొందగలం అనుకునే ప్రమాదం ఉంది (ఎఫె 2:8-9). మనం ఉచితంగా రక్షణను వారికి అందించాలి. వారి నుండి తీసుకోకూడదు. దేవుని ప్రజలే దేవుని పనికోసం ఇవ్వాలి.

సంఘానికి ఎంత డబ్బు వస్తుంది, ఎంత ఖర్చు పెడుతున్నమో రికార్డు ఉండాలి. ఈ పనిని పరిచారకులు చేయాలి, పాస్టర్ పనికాదు. సంఘంలో పరిచారకుల పనిచేసే వారు లేనప్పుడు మాత్రమే గాని మిగతా సమయాల్లో డబ్బును ముట్టుకోవద్దు. పాస్టర్ బాగా డబ్బు సంపాదించుకుంటున్నాడు అనుకునే ప్రమాదం ఉంది.

ఎవరెవరు ఎంతెంత ఇస్తున్నారు లెక్కలను నమోదు చేయుటకు కనీసం ఇద్దరిని నియమించాలి. ఆ విధంగా అవినీతి జరుగకుండా నియంత్రించ గలము. నమ్మకమైన వారై ఉండాలి. ఎవరెవరూ ఎంతెంత ఇచ్చారో ఆ విషయాన్ని రహస్యంగా ఉంచాలి, పాస్టర్‌కు సహితం తెలియనీయకూడదు. మా సంఘంలో ఎవరెంత ఇస్తున్నారో నాకు తెలియదు. ఎక్కువ ఇచ్చిన వారి పట్ల మరో రకంగా నడచుకోకుండా ఇది నివారిస్తుంది.

సంఘానికి ప్రతి సంవత్సరం బడ్జెట్ ప్రణాళిక ఉండాలి, అంచనా ఉండాలి, రాబడెంత, ఖర్చులెంతా అని బిల్స్ ఎప్పటికప్పుడు చెల్లించేలా చూడాలి. సంఘానికి మంచి పేరు ఉండాలి. ఎంత డబ్బు వచ్చిందో, దానిని ఏ విధంగా ఖర్చుపెట్టారో సంఘానికి తెలియజేయాలి. సభ్యులు తమ ఆదాయంలో కొంత

భాగం ఇచ్చినట్లే, సంఘం కూడా కొంత మొత్తాన్ని ఇతర సంఘాలకు మిషన్ పరిచర్యలకు ఇవ్వాలి. స్థానిక, జాతీయ, అంతర్జతీయ మిషన్ సంస్థలకు సహాయం చేయాలి (అ.కా. 1:8).

క్రైస్తవులు అప్పుల పాలవ్వకూడదు, అ విధంగా సంఘం కూడా అప్పుల పాలవ్వకూడదు. ఆ విషయాన్ని బైబిలు నిషేధిస్తుంది (రోమా 13:8; సామె 22:7; కీర్త 37:21; లూకా 14:28; హెబ్రీ 13:5). ఒక భవనాన్ని కొనుటకు లోను తీసుకోవలసిన అవసరం ఉండవచ్చును, అయితే అది ఎంత త్వరగా అయితే అంత త్వరగా తిరిగి చెల్లించ గల్గేంత తక్కువ లోనై ఉండాలి. దేవుని ఆర్థిక సమకూర్పుపై ఆయనకు వందనాలు చెల్లిస్తూ, ఆయన మహిమార్థమై వాడుకోవాలి. నీ కుటుంబంలో, సంఘంలో ఆయన డబ్బును నీవు ఖర్చు చేస్తున్నావు.

***అన్వయపు ప్రశ్నలు :*** బైబిలు చెప్పిన ప్రకారం డబ్బును వాడుకునేలా నీవు నీ ప్రజలకు శిక్షణ ఇస్తున్నావా? కాపరికి, సంఘానికి సహాయపడు నిమిత్తం నీ వంతు ఆర్థిక సహాయం చేయాలని ప్రతి ఒక్కరికి బోధిస్తున్నావా? లేదా ప్రకటిస్తున్నావా? నిన్ను వారు ఏ విధంగా చూడాలో మాదిరి కనబరుస్తూ ఎదుటి వారిని గౌరవంతోను, దయతోను చూస్తున్నావా?

**ముగింపు :** గుర్తుంచుకొనుము, సంఘ భావనాన్ని నిర్మించని దేవుడు పాస్టరును పిలువ లేదు, గొఱ్ఱెలను పోషించుము, నడిపించమని పిలిచాడు యేసు వాగ్ధానం చేశాడు “నా సంఘమును కట్టుదును; పాతాళలోక ద్వారములు దాని ఎదుట నిలువ నేరవు” (మత్త 16:18). “భళానమ్మకమైన మంచి దాసుడా” అని వినడమే మన లక్ష్యం (మత్త 25:23) మన సామార్థ్యంకొద్ది నమ్మకంగా ఈ విధులను మనం నమ్మకంగా నిర్వహించితే, యేసు పట్ల ప్రేమలోను, భక్తితోను, ఆయన ఆమోదాన్ని పొందుతూ, మనం చేసిన సేవకు ఆయన తప్పక ప్రతిఫలమిస్తాడు (2తిమో 4:7-8).

**ప్రయోజనాలు :** మనం చేసే ఉద్యోగం వలన ఫలితమేమి అని పనిచేసే ప్రతివాడు ఆలోచిస్తాడు. కొన్ని ఉద్యోగాలకు ఫలితం గొప్పగా ఉంటుంది, మరికొన్నింటికి తక్కువగా ఉంటుంది. పాస్టర్లముగా, సంఘ నాయకులముగా మనం దేవుని కొరకు పని చేస్తాము ఆయన ఇచ్చే ప్రయోజనాలు గొప్పవిగా ఉంటాయి, అందరూ క్రైస్తవులకు ఉన్నట్లే రక్షణ ఆధిక్యత, ఆశీర్వదాలు మనకు

ఉంటాయి ఇక్కడి జీవితాలలోను, పరలోకంలోను అదనంగా, పాస్టర్లకు మాత్రమే లభ్యమైయ్యే ప్రత్యేక హోదా ఉంది.

ఇష్టమైన ఆధ్యికతలో ఒకటి, నా ద్వారా ఇతరల జీవితంలో దేవుడు పని చేస్తుండగా ముందు వరుసలో ఉండి చూసే ఆధిక్యత. రక్షణ కోసం ప్రభువు వద్దకు వచ్చి, రక్షణలో ఎదగడం నేను కన్నులరా చూసి అనందించాను, ఆనందంలోను విచారంలోను వారికి అతి సమీపంగా ఉండి చూశాను. వారికి సలహాలిచ్చాను, వారికోసం ప్రార్థించాను. వారి అవసరాలను దేవుడు అద్భుతంగా తీర్చుతుండగా, వారు విశ్వాసంతో ఎదుగుతూ ఉండగా నేను గమనించాను.

ఇతరులకు యేసు ప్రతినిధులముగా ఉండడం ఎంతో ఉత్తేజపరుస్తుంది, నమ్రతను నేర్పిస్తుంది. పుట్టుక, మరణం, వివాహం,స్నాతకోత్సవం మున్నగు ప్రత్యేక సమయాలలో దేవుని ప్రతినిధులుగా మాట్లడుతాము. మనము చేప్పేది, చేసేది సర్వశక్తి మంతుడైన దేవునితో భాగస్వాములమై చేస్తాము. ఆయన మహిమ సువార్త మనకు అప్పగించబడింది (1తిమో 1:11; 1థెస్స 2:41). దేవుడు తన ప్రత్యేక సత్యాలను మనకు బయలుపరుస్తాడు (1కొరి 4:1) వాక్యాన్ని ప్రకటించే ఆధిక్యతను మనకు అప్పగించాడు (తీతు 1:3; 2తిమో 4:2). ఆయన ప్రజలకు కాపరిగా ఉండుటకు దేవుడు మన ద్వారా పని చేస్తుండగా మనం జత పనివారము (తీతు 1:7; 1కొరి 3:9; 2కొరి 6:1). ప్రశస్తమైన బిడ్డలను మనకప్పగించాడు (1పేతు 5:2-3).

మరో ప్రయోజమేమనగా, మనం ఎవరికైతే కాపరిగా పనిచేస్తున్నామో వారు మనకు స్నేహితులై కుటుంబ సభ్యులుగా మెలుగుతారు. వారు మనలను ప్రోత్సహించుటకు, సహాయపడుటకు, మనకోసం ప్రార్థించుటకు సిద్ధంగా ఉంటారు. మనలను ప్రేమిస్తారు. పిల్లలకు నేర్పిస్తారు. సంఘ సభ్యుల నుండి నా బిడ్డలు ఎంతో ప్రేమను, మద్దతును పొందారు. వారి ఎదుగుదలకు వారెంతో సహకరించారు. ఆ స్నేహం నేటి వరకు కొనసాగుతుంది. ఇంకా చాలా మంది నా బిడ్డల కోసం ప్రార్థిస్తున్నారు, అలాగే నా కోసం, నా భార్యకోసం కూడాను. మాటలలో చెప్పలేని ఆధిక్యత ఇది.

ఇతరులతో కలిసిపోయి, బయటి వారికి పరిచర్య చేయుటకు సంఘం మాకు అనేక అవకాశాలను కలిగిచింది. ఆరాధనలో, సండే స్కూలు మున్నగు

విషయాలలో సహాయపడ్డారు. మందిరాన్ని శుద్ధి చేయుటలోను, ఇతరత్ర విషయాలలో వారు సహాయపడ్డారు.

యేసు కోసం పని చేయుట పాస్టర్‌కు ఎంతో స్వేచ్ఛనిస్తుంది. మనమే కార్యాచరణను రూపొందించుకొని ఆ ప్రకారం నడుచుకునే అవకాశం ఉంది. అధ్యయనానికి, ప్రార్థనకు, పరిచర్యకు సమయాన్ని కెటయించుకొని విశ్వాసంలో ఎదిగే అవకాశం ఉంది. ఈ యాత్రను ముగించుకొని వెళ్లిపోయినప్పుడు మనం హృదయంతరంగాంలో నమ్మకంగా సేవచేసిన వారమైతే అదనపు ప్రతిఫలం మన కోసం ఎదురుచూస్తుంది (1కొరి 3:14-15). మనము ఎంత మందిని రక్షణలోకి నడిపించామో ఆ సంఖ్యను బట్టి  ఆయన మనకు ప్రతిఫల మివ్వడు. మనం ఎంత ప్రసిద్ధికెక్కాము లేదా మనం సాధించిన వాటిని బట్టి ప్రతి ఫలమివ్వడు, ఎంత నమ్మకంగా ఆయనను సేవించాము అనే దాని బట్టి ప్రతి ఫలమిస్తాడు. ఇతరులతో నీవు పోల్చుకోకూడదు (1కొరి 4:2). దేవుడు  మన హృదయాలను చూస్తాడు, మన శ్రమ ఫలాన్ని చూడడు. ఎందుకంటే ఫలం ఆయన చేతిలోనే ఉంది, మన చేతిలో లేదు.

పరిచర్య ద్వారా ఇంకా అనేకమైన ఆధిక్యతలు దీవెనలు వస్తాయని నాకు కచ్చితంగా తెలుసు. వాటిని బట్టి దేవునికి వందనాలు చెల్లించుదాం! పరిచర్య కఠిన మనిపించినప్పుడు, ప్రజలు నిన్ను గాయపరచినప్పుడు వీటిని జ్ఞాపకం చేసికొనుము, నమ్మకమైన సేవ ఫలితాలు ఈ లోకంలో ఎంతో గొప్పవి, తరువాత వచ్చేవి, ఈ లోకానికి చెందినవి కావు !

***అన్వయపు ప్రశ్నలు :*** ఈ గ్రంథంలో నీవు నెర్చుక్కున్నవాటిని జ్ఞాపకం పెట్టుకున్నప్పుడు నీకు గుర్తుకొచ్చేవి ఏవి? నీ జీవితానికి, పరిచర్యకు వేటిని గుర్తుచేసుకొని అన్వయించుకోమంటున్నాడు? అలాగు చేయుటకు నీవు ఏ చర్యలను చేపడతావు? ఈ గ్రంథంలో చెప్పబడినవాటిని ఎవరితో పంచుకుంటావు?

# అనుబంధం-1

## లక్ష్యాలను నిర్ధేశించుకొనుట

నీ జీవిత లక్ష్యాలు దైవికమైనవా? ఫ్లోరెన్స్ చాద్విక్ ముందుకు చూసినప్పుడు ఆమెకు మంచు గోడ మాత్రామే కనబడింది. ఆమె శరీరం సచ్చుబడిపోయింది, ఆమె ఈదుతుంది, తరువాత 16 గంటల వరకు. ఇంగ్లీష్ చానల్‌ను అటూ, ఇటూ ఈదడంలో ఆమె మొదట మహిళగా పేరుగాంచింది, 34వ ఏట, ఇప్పుడు, ఆమె లక్ష్యాల కాటలీనా ఐస్‌ల్యాండ్ నుండి కాలిఫోర్నియా కోస్టు వరకు ఈదాలి, ఈదిన మొదటి మహిళగా పేరు తెచ్చుకోవాలి. 1952, జూలై 4, ఉదయం, సముద్రమంత ఐస్ ముద్దలా మారిపోయింది, మొత్తం మంచుతో నిండిపోయి ఆమెకు సహాయపడే పడవలను కూడా చూడలేక పోయింది షార్క్ చేపలు ఆమె వైపున దూసుకొస్తున్నాయి, గంటలకొద్ది ఆమె అటూ ఇటూ కొట్టుకు వస్తుంది. లక్షలాది మంది జనం  టెలివిజన్‌లో చూస్తున్నారు. ఆమెతో పాటు మరో పడవలో ఆమె తల్లి, శిక్షకుడు ఆమెను ప్రోత్సాహిస్తున్నారు ఇక దగ్గరొచ్చిందని చెబుతున్న, ఆమెకు ఏమి కనబడుట లేదు. ఆపకుండా ముందుకు సాగమని చెబుతూ ఉన్నారు. ఒక సగం మైళ్లు వెళ్లితే తీరం చేరేది గాని మధ్యలోనే పొటి నుండి తప్పించమని కోరింది. ఆమె శరీరం మంచు మయమై పోయింది. అనేక గంటల తరువాత విలేకరులు అడిగిన ప్రశ్నలకు జవాబుస్తూ నన్ను నేను సమర్థించుకోవడం లేదు, గాని నేను చూడగలిగితే సాధించే దానినేమో ఆమెను ఓడించింది మంచు చల్లదనం కాదు, మసకమంచు. ఆమె లక్ష్యాన్ని ఆమె చూడలేకపోయింది. తరువాత  రెండు మాసాల అనంతరం మళ్లి ప్రయత్నించింది. ఈ సారి కూడా అలాగే దట్టమైన మంచు ఎదురైనప్పటకీ, ఆమె నమ్మకం  సడలలేదు లక్ష్యం ఆమె మనసులో కదలాడుతూ ఉంది, ఆ మంచు వెనకాల ఎక్కడో అక్కడ నేల ఉంటుంది, మందుకు సాగింది ఆ విధంగా ఆమె లక్ష్యాన్ని చేరుకుని మొదటి మహిళగా రికార్డు సాధించింది. అంతకు ముందు పురుషులు నెలకొల్పిన రికార్డును బద్దలు చేసింది. నీ లక్ష్యాన్ని చూడగలగడం ఎంతో తేడాను చేస్తుంది.

లక్ష్యమనగా నేమి? క్రీడల లక్ష్యం ఏమిటో తెలుసుకోవడం తేలికే, ఎక్కువపాయింట్స్ కొట్టి గెలవడం. ఈ పాయింట్స్‌నే  గోల్స్ అని కూడా పిలుస్తారు. ఎందుకనగా ఆ ఆట లక్ష్యం అది. అయితే జీవితాలు, మన

లక్ష్యమేమిటో తెలుసుకోవడం అంత తేలిక కాదు. అనగా దానిని చేరుకోవడం కూడను. అవసరానికి స్పందనే లక్ష్యం. సాధించేది నీ కొరకు దేవుని చిత్తంలో అది. నీ భవిష్యత్ గురి వ్యవసాయ దారుడు విత్తనాలను నాటేటప్పుడు సాలు నేరుగా ఉండుటకు ఆ చివరిలో నాటబడిన కర్రనే లక్ష్యం.

ఎందుకు లక్ష్యం ఉండాలి? లక్ష్యం లేకపోతే అటూ ఇటూ దారి తప్పి తిరుగుతాము. ఒక రోజున ఆలీస్ (అలీస్ వండర్ల్యాండ్–లూయిస్ కరేర్) రోడ్డు మీదికి వచ్చి ఒక చెట్టులో పిల్లిని చూసి –" నేను ఎటు వైపు వెళ్లాలి" అని అడిగింది? "నీ వెక్కడికి వెళ్లాలి" అని తిరిగి పిల్లి ప్రశ్నించింది. "నాకు తెలియదు" అని అలీస్ బదులిచ్చింది. అలాంటప్పుడు ఏ రోడ్డు నైనా వెళ్ల వచ్చును అని పిల్లి బదులిచ్చింది. చేరుకొనుటకు మనం లక్ష్యాన్ని నిర్ణయించు కోవాలి. నీకు గురి లేక పోతే నీవు చేరుతావో లేదో తెలుసు కోలేవు. లక్ష్యాలు నిను ప్రేరేపిస్తాయి. లక్ష్యాలు మనకు ఉద్దేశాలను, మార్గాన్ని ఇస్తాయి. మనం దృష్టిని నిలుపుటకు లక్ష్యాలు సహాయ పడతాయి. మన ప్రాధాన్యతలు ఏమై ఉండాలి లక్ష్యాలు నిర్దేశిస్తాయి. మనం ఎంత బాగాపనిచేస్తున్నామో మన లక్ష్యాలు తెలియజేస్తాయి. మనం దేవుని ప్రాధాన్యతల మీద దృష్టిని పెడితే మన ప్రాధాన్యతలు ఆ వైపున సరి చేసుకుంటాము.

యేసు తన భూమి మీద పరిచర్య మొత్తం మనస్సును లక్ష్యాం మీదనే ఉంచెను (లూకా 13:32; 2కొరి 5:9; ఫిలి 3:14).

ఒక రోజు రాత్రి కొంత మంది దొంగలు ఆభరణాల దుకాణానికి కన్నం వేశారు. దొంగిలించ కుండా వాటి మీద నున్న వెలను మాత్రమే మార్చారు. మరుసటి రోజు ఏది విలువైనదో ఏది చౌకో ఎవరికి తెలియలేదు. ఖరీదైనది చౌకగా మారిపోయింది. విలువ లేనిది అతి ఖరైదైనదిగా మారిపోయింది. ఖరీదైన అభరణాలను కొంటున్నా మనకునే వారు చౌకైన వాటిని కొన్నారు. చౌకగా వున్న వాటిని కొన్నగారు వారికి తెలియకుండానే విలువైన వాటిని పొందారు.

**అన్వయము :** మన లోకంలో ఒకరు వచ్చి వెలను మార్చారు. ఏది విలువైనదో, ఏది చౌకైనదో చెప్పడం కష్టం, సంపద, అధికారాలకు ఎక్కువ విలువనిస్తున్నాము. పేరు ప్రతిష్ఠలు, అందం వీటికే ఎక్కువ విలువ నిస్తున్నాము. దేవుని రాజ్యమే అతి విలువైనది మిగతావన్ని చౌకబారువి అని

యేసు నొక్కిచెప్పాడు (మత్త 6:19,20) భూమి మీద మీకోరకు ధనము కూర్చుకొనవద్దు, ఇక్కడ చిమ్మెటయు తుప్పును తినివేయును, దొంగలు కన్నము వేసి దోచుకుందురు.

దైవిక లక్ష్యాలను ఏర్పాటు చేసుకొనకు యేసు మనకు మార్గ దర్శకాలను ఇస్తున్నాడు లూకా 12:29-31 ఏమి తిందుమో ఏమి త్రాగుదుమో అని విచారించకుడి, అనుమానం కలిగియుండకుడి ఈ లోకపు జనులు వీటి నన్నిటిని వెదకుదురు, ఇవి మీకు కావలసి యున్నవని మీ తండ్రికి తెలియును. మీరైతే అయన రాజ్యమును వెదకుడి దానితో కూడా ఇవి మీకనుగ్రహింపబడును"

వారు చేరుకున్న చేరుకో లేకపోయినా ప్రతి ఒక్కరికి లక్ష్యాలు ఉంటాయి. జీవితంలో ఏదో సాధించాలని ప్రతి ఒక్కరు అనుకుంటారు. ప్రతి ఒక్కరికి లక్ష్యాలు ఉంటాయి. గాని వాటిని సాధించుటకు ప్రయత్నించాలి. తెలియకుండానే మనం లక్ష్యాలను ఏర్పాటు చేసుకుంటాము. ఎక్కడికి వెళ్తున్నామో నిర్ణయించుకోకుండా ప్రయాణానికి సిద్ధపడం కదా! ఏ ఏ ఎరువులు వేయాలో నిర్ణయించు కోకుండా తోట కోసం ప్రణాళిక వేయం కదా! ప్లాను లేకుండా ఇంటిని నిర్మించుటకు పూనుకోము కదా! మన లక్ష్యాలను ఎంత ఉద్దేశపూర్వకంగా నిర్ణయించుకుంటే వాటిని మనం సాధించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. మరియు క్రైస్తవునికి దేవుని ఈ ప్రక్రియలో నిమగ్నం చేస్తే విజయం తథ్యం.

నీవు చనిపోయినప్పుడు, ఏ విధంగా జనులు నిన్ను గుర్తు పెట్టుకోవాలను కుంటావు? నీవు జ్ఞాపకం వచ్చినప్పుడెల్లా వారికి నీ గురించి ఏమి గుర్తుకు రావాలనుకుంటావు? ఈ వాక్యాన్ని ఏ విధంగా పూరించాలనుకుటున్నావు? అతడు లేదా ఆమె..............................అతడు కొంత సమయాన్ని తీసుకొని మూడు జీవిత లక్ష్యాలను వ్రాసి పెట్టుకొనుము. నీవు నీ జీవితంలో సాధించాల్సినవి, నలుగురు గుర్తు పెట్టుకోవాలనుకునేవి.

**సాధించగల లక్ష్యాలను గురి పెట్టుకొనుట :**

తాజ్‌మహాల్ ఎంతో ఖరీదైన సమాధి. ఆరంభంలో ఈ సమాధిని గురించిన ఆసక్తికరమైన కథ ఒకటి ఉంది 1629లో షాజాహానుకు ఇష్టమైన భార్య చనిపోయి నప్పుడు, ఆమె జ్ఞాపకార్థంగా ఇష్టమైన గొప్ప సమాధిని

నిర్మించాలని ఆజ్ఞాపించాడు. ఒక స్థలాన్ని సేకరించి, ఆస్థలం మధ్య భాగంలో ఆమె సమాధిని పెట్టి పూడ్చివేసారు. తరువాత దాని చుట్టూ కట్టడం ఆరంభించారు. కొద్ది రోజులైన తరువాత కట్టడాన్ని పరిశీలించుటకు షాజాహాను ఆ స్థలాన్ని దర్శించినప్పుడు సమాధి పెట్టె బయట దూరంగా ఒక మూలన పడి ఉండడం చూశాడు. అసలు ఉద్దేశం అ విధంగా నెరవేరకుండానే కట్టడం జరిగిపోయింది జ్ఞాపకార్ధంగా ఉండాల్సింది బయట దూరంగా విసిరి వేయబడింది. ఇది కట్టు కథ కావొచ్చును గాని అనేక మంది జీవితాలకు అద్ధం పడుతుంది. మనలో ఎంత మంది మన కలల సౌధాన్ని నిర్మించుకొనుటకు ప్రయత్నస్తూ మార్గ మధ్యలో దృష్టిని కోల్పోతున్నాము. మన ప్రియులు, మన బిడ్డాలే చివరికి మిగిలేది అని తెలిసుకొనుట ముఖ్యం.

జె. పాల్ గెట్టి జీవితంలో కూడా ఇలాగే విలువ ఇవ్వల్సిన వాటికి ఇవ్వక పనికి మాలిన వాటికి ప్రాధాన్యత ఇస్తే చివరికి ఏం జరిగిందో చూద్దాం. ఈ శతాబ్ధంలోనే ధనవంతుడు జె. పాల్ గెట్టి. ఆయన ఈ విధంగా వ్రాసాడు "నేను ఎప్పుడు అసూయ చెంద లేదు, వివాహంలో చక్కగ సంతోషంగా జీవిస్తున్న వారిని చూస్తే నాకు అసూయ కలిగేది, ఈ కళలో నేను నేర్పును సంపాదించిలేక పోయాను" మనం మన తాజ్‌మహల్‌ను నిర్మిస్తూడండగా, దానిని ఎందుకు కడుతున్నమో దాని ఉద్దేశాన్ని మరచి పోకూడదు.

సరైన లక్ష్యాన్ని మనం ఏ విధంగా నిర్ణయించుకోగలము. దైవికమైన లక్ష్యాలు దేవుని నుండి వస్తాయి, కాబట్టి ఆయనతో మనం సమయాన్ని గడపాలి. మనం విజేతలమౌవ్వాలన్నిదే దేవుని లక్ష్యం(సామె 19:21). మానవ సామార్ధ్యానికి మించి దేవుని లక్ష్యాలు ఉంటాయి మన కోసం. అందుకే ఆయన మీదే ఆధారపడేలా అవి చేస్తాయి. నీ లక్ష్యాలను ఒక పేపరు మీద వ్రాసి పెట్టు కొనుము. దేవుడు నిన్ను జీవితంలో సాధించాల్సినవి ఇవి అని నీకు తోచినవి వ్రాసిపెట్టుకొనుము. "ఆధాత్మికంగా ఎదుగుట" "చదువుట ల్లాంటి సాధారణ మాటలను కాదు. మంచి భర్తగా ఉండుట, ఆధ్యాత్మికంగా బలంగా ఉండుట లక్ష్యాలు కావు అవి ఉద్దేశాలు. ప్రతి రోజు ఉదయాన్నే బైబిలును పఠించడం, 15 ని॥లు ప్రార్థినలో గడపడం నీ లక్ష్యం, ప్రతి వారం భార్యను బయటికి తీసుకెళ్లడం లక్ష్యం, ఆమెకు మరింత ఎక్కువగా ఏ విధంగా సేవ చేయగలవో మాట్లాడి తెలుసుకోవడం లక్ష్యం.

మంచి లక్ష్యాలు కొలవదగినవి అని గుర్తుంచుకోవాలి. సమయ పరిమితి కూడా కలిగి ఉండి, ఆ సమయానికి లక్ష్యాన్ని చేరుకోవాలి, “మా రెండవ వార్షికోత్సవానికి కరీబియన్‌కు ప్రయాణం చేయాలి” మరియు రాబోయే ఏడు సంవత్సరాలలో నేను ఒక క్రైస్తవ స్కూల్ సైన్స్ టీచరును కావాలి. ఇలాంటివి కొలువ తగిన మరియు సాధించగల లక్ష్యాలు. మన మెక్కడన్నామో మన లక్ష్యాలు చేరుటకు ఏమి చేయాలో అవి మధ్యస్థంగా మన నిర్ణయాలు చేసుకోవాలి మధ్యస్థంగా తీసుకునే ఈ అంశాలు కూడా చిన్న లక్ష్యాలే ఇవి మన అసలు లక్ష్యాన్ని చేరుకోవడానికి ఉపకరిస్తాయి. కరీబియన్ వెళ్లడం దీర్ఘకాల లక్ష్యం, దానికి మధ్యకాల లక్ష్యాలు ప్రతి మాసం ఎంతో కొంత సొమ్మును కూడబెట్టడం. ప్రమాణం చేయుటకు కావలసి ఏర్పాట్లు, ఓడ ప్రయాణపు వివరాలు, దానికి తగ్గట్టుగా టికెట్లు, బస కోసం హోటల్స్ బుక్ చేసుకోవడం, ఇవన్నియు ఒక సంవత్సరం ముందు నుండే సిద్ధిపరచు కోవాలి. అలాగే పాస్‌పార్ట్‌ను పొందడం.

లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవడం ముఖ్యమే అయినా వాటిని కేవలం పేపరు మీద వ్రాసుకోవడం సరిపోదు. దావీదు గోల్యాతు కథ 1సమూయేలు గ్రంథం 17వ అధ్యాయంలో దీనికి మంచి ఉదాహరణ. దావీదు తన లక్ష్యాం గురించి స్పష్టత కలిగి ఉండెను – గోల్యాతును చంపడం. రాజు కుమార్తెను వివాహం చేసుకోవాలి అని కాదు. ప్రజల మన్నలను పొందడం లేదా ప్రజలలో పేరు ప్రఖ్యతలు సంపాదించడం కాదు, తన లక్ష్యానికి స్పష్టమైన ప్రేరణను కూడా దావీదు కలిగి ఉండెను అదే దేవుని మహిమ పరచుట. దేవుని సాక్ష్యం మరియు గౌరవం కోసం దావీదు గోల్యాతును చంపెను. తన లక్ష్యాన్ని చేరుకొనుటకు అతనిలో ఆకాంక్ష అతనిని దహించివేసింది. తన సహోదరులు విమర్శించినా, సౌలు రాజు సంశయించినా అతనిని ఆపలేక పోయారు.

మానవ దృష్టిలో చూస్తే అది ఎంత అసాధ్యమైన పని అని అనిపించినప్పటికీ, దేవుని సహాయంతో దేవుడిచ్చిన లక్ష్యాన్ని నేను చేరుకుంటాను అని దావీదు దృఢ నమ్మకంతో ఉండెను (1సమూ 17:37), 45:47). దేవుడు మనలను చేయమన్నది చేయుటకు సిద్ధమైనప్పుడు దేవుడు తప్పక మనతో ఉంటాడు. ఆయన ఏ విధంగా విఫలం కానివ్వడు.

అయితే దావీదు లక్ష్యాన్ని ముందు పెట్టుకొని కూర్చోలేదు. తన లక్ష్యాన్ని సాధించుటకు పనిచేయడం ప్రారంభించాడు. కార్యాచరణను అభివృద్ధి చేసుకున్నాడు. రాజు ఇచ్చిన ఆయుధాలను, కవచాన్ని కాక తన వడిసెల ను, రాళ్లను వాడి గోల్యాతును చంపాడు. దీర్ఘకాలపు లక్ష్యాం గొల్యాతును చంపడం, స్వల్పకాలిక లక్ష్యాలు రాళ్లను వేరుకోవడం వడిసెలతో అభ్యాసం చేయడం ప్రతి రోజు పోరాటం వలె ఎల్లవేళలా సిద్ధంగా ఉండెను.

తన లక్ష్యాం మీదే దృష్టిని నిలపడం దావీదుకు చాలా ముఖ్యం, తనను నిరుత్సాహ పరిచేవారికి, తన మనసులో సందేహాలను రేకెత్తించే వారికి దూరంగా ఉండటం కూడ ముఖ్యమే. భయపడలేదు, కోపపడలేదు, గర్వించలేదు, సందేహించ లేదు, నిరుత్సహపడలేదు. మనం కూడా మన కోసం దేవుని లక్ష్యం మీద నుండి దృష్టిని మళ్లించవద్దు (సామె 4:25-27). పౌలు ఈ విధంగా వ్రాసాడు (2 కొరి 11:22-28). ఇప్పుడు నీవు నీ లక్ష్యాల మీద పనిచేయుము తరువాత పేజీలో ఇవ్వబడిన పట్టికను వాడుతూ మొదట ప్రార్థించు, తరువాత పని ప్రారంభించుము.

నీ జీవిత కాలపు లక్ష్యాలను ఒక పేపరు మీద వ్రాసుకొనుము. తరువాత వాటికి మధ్యస్థ లక్ష్యాలను వ్రాయుము. వాటిని చేరుకొనుటకు అను దినపు లక్ష్యాలను కూడా వ్రాసిపెట్టుకొనుము. గుర్తుంచుకొనుము, నిర్థిష్టంగా ఉండేలా చూడుము. నీ లక్ష్యాలు కొలవదగినవి మరియు సాధించదగినవై ఉండాలి.

# అనుబంధం - 2

## ఆత్మీయ కృపావరాలు

**కాబట్టి నీవు వరాలు పొందిన వాడివి :**

కొందరు చెప్పినట్లు నీవు వరాలు పొందినవాడివి. నీవు కృపావరాలను గురించి చదివి కొంత సమాచారాన్ని గ్రహించి ఉంటావు. కనీసం ఇతరులకు అన్వయించదగినట్టుగా. అయితే దురదృష్టవశాత్తు దేవుని కృపావరాల అంచనా కోసం పంపించ లేదు. నీవు ఏ ఏ కృపావరాలను కలిగి ఉన్నావు, వేటిని నీవు పొందలేదు అనే విషయంలో నీకు అంత స్పష్టత లేదు. ఆయన నీ కిచ్చిన కృపావరాలను ఏ విధంగా అర్థం చేసుకొని వాడుకోగలవు ?

ముందు, కృపావరాలను గురించి నేర్చు కోవాలి. కృపావరాలను గురించిన సమాచారం అందించుటకు అనేక వెబ్‌సైట్లు ఉన్నవి. ముందు కృపావరాలను గురించి నేర్చుకొని తరువాత వాడుకొనుటకు అభ్యాసం చేయుము, దేవుడు నీకు అప్పగించిన పాత్రను సక్రమంగా పోషించుట, నీకు అందుబాటులోవున్న మార్గాలను వాడుతూ నీ శాయశక్తుల పరిచర్య చేయుట. ప్రపంచ ప్రఖ్యతిగాంచిన ఈతగాడు కూడా మొదటి సారి కొలనులో ఈదుటకు ఆరంభించినప్పుడు అంతా నిపుణుడేమి కాదు.

ఇతరుల నుండి సమాచారాన్ని వినుట ద్వారా నీవు ఏ ఏ కృపావరాలను కలిగి ఉన్నావో తెలుసుకొనుము. నీవేమి చేయమని ఏర్పరచుకున్నా. నీ యొద్దకు ప్రజలు ఎందుకు వస్తారు? నీవు చేస్తున్న మేలులకు గుణాత్మకమైన ప్రశంస ఎక్కడి నుండి పొందుకుంటావు? దేవుడు నీ ద్వారా ఏ విధంగా పని చేస్తున్నాడో తెలుసు కొనుటకు ఇవి అవసరం. ఒక సరాసరి క్రైస్తవుడి కంటే ఏ పని చేస్తూ నీవు ఆనందిస్తావో, ఆ పని చేయుటకు ఆసక్తి, భారం కలిగి ఉంటావో ఏ పనినైతే నీవు బాగా చేయగలవో అదే కృపావరము.

నీతో దేవుడేమి చేయుచున్నాడో దానికి పరిమితి విధించకుము. దేవుడు మనకు అనేకరకాలైన కృపావరాలును ఇస్తాడు. ప్రతి ఒక్కరికి వినూత్నమైన మిశ్రమంతో. మూడు ప్రాథమిక రంగులు గలవు, అయితే వాటిని వివిధ శాతంలో మిలితం చేసి కొన్ని వేల రంగులను తయారు చేయవచ్చును. కృపావరాల విషయంలో కూడా ఇది నిజము మన వ్యక్తిత్వానికి మన ఆధ్యాత్మిక

అభివృద్ధికి అవసరమైన వివిధ రకాలైన విశిష్టమైన కృపావరాల సమ్మోళనాన్ని మనం పొందుకుంటాము. అదే విశిష్టత అంటే మరికొందరిలో నీకున్న కృపావరాల సమ్మోళనాన్ని చూపి అతనిని నీ గురువుగా పెట్టుకొనుము. ఆ వ్యక్తి స్థానికుడైతే మరీ మంచిది. అతనితో నీవు సమయాన్ని గడపవచ్చును. లేదా బైబిలులో ఒక వ్యక్తియైన, సంఘంలో ఒక వ్యక్తియైన, చరిత్రలో ఒక వ్యక్తియైన, జాతీయ స్థాయిలో ఒక వ్యక్తియైన అతని జీవితాన్ని అధ్యయనం చేసి, నీ ఎదుగుదలకు ఆ సత్యాలను నీ జీవితానికి అన్వయనం చేసుకోవచ్చును.

దేవుడు నీకు కృపావరాన్నిస్తాడని గుర్తుపెట్టుకొనుము. అంతేగాక నన్ను సాగతీసినట్లే ఆయన నిన్ను సాగిస్తాడు, నీ సామార్థ్యానికి మించిన పనిని అప్పగిస్తాడు, బోధిస్తాడు, నేను నలుగురితో మాట్లడాలంటే సిగ్గుపడేవాడిని, దేవుడు పొరపాటు చేయలేదు నన్ను సాగదీసాడు. కాబట్టి, నేను నీకు ఇచ్చే శ్రేష్టమైన సలహా ఏమిటంటే నీ కున్న కృపావరాలను వాడుకొనుము. నీ పరిచర్యలో కృపావరాల మీద దృష్టని నిలుపుము దేవుని మహిమార్థం వాటిని వాడుకొనుటకు అప్రమత్తంగా ఉండుము. గుర్తుంచుకొనుము ఆయన మహిమ కోసం వాడే ఆయన వరం, ఆయన కొరకే వాడుతాము మన కోసం కాదు.

**చదువుము : (1పేతు 4:10; ఎఫె 4:11-13; 1కొరి 12)**

నీవు నీకున్న కృపావరాల సమ్మోళనాన్ని వర్ణించాల్సి వస్తే వేటిని వివరిస్తావు? ముఖ్యమైన వరం, తరువాత దేనికి తోడుగా అనుబంధంగా ఉన్న వరాలు మధ్య సమతుల్యత ఏమి? నీవు వ్రాసిన కృపావరాల పట్టికను బట్టి నీ మిత్రులు ఏమంటారో? దేవుడిచ్చిన వరాలను అభివృద్ధి చేసుకొనుటకు నీవేమి చేస్తావు? నీ కృపావరాలను వాడకుండా ఉన్న సందర్భాలు ఉన్నాయా? నీవు వాడుచుండగా దేవుడు నిన్ను సాగతీసే విధంగా నిరోధించిన సందర్భాలు ఏవైనా ఉన్నాయా? ఆయనకు నీవు పూర్తిగా అందుబాటులో లేనందుకు దేవున్ని క్షమాపణ అడుగుము.

నీకు బోధించే వరం ఉందని నీ వనుకుంటే మంచిది, నేననుకుంటాను అది చాలా మంచిది. తమ గొఱ్ఱెలను పోషించే బాధ్యత గొఱ్ఱెల కాపరులదే. బోధించుట ద్వారా తన ప్రజలను పోషించే పనిని దేవుడు అనేకులకు ఇచ్చాడు. కాబట్టి, బోధకుడిగా ఉండడం మంచిది. తిరకాసు ఏమిటంటే

మనం నేర్చుకున్న వాటికి, ఇతరులకు బోధిస్తున్న వాటికి మనం దేవునికి లెక్క అప్పజెప్పాల్సి ఉంటుంది (యాకోబు 3:1). ఆధిక్యతతో పాటు దానిని వాడుటలో బాధ్యత కూడా ఉంది. మన జీవితాలలో వాటిని ఏ విధంగా అన్వయించుకున్నమో అది కూడా లెక్క చెప్పాల్సి ఉంటుంది.

నీకు బోధించే వరం ఉందని నీకెలాగు తెలుసు? నీవు బైబిలు సత్యాలను ఇతరులకు వివరించేటప్పుడు శ్రోతలు గ్రహించగల్గుచున్నారా? ఇతరులకు బైబిలు సత్యాలను విడమరచి చెబుతున్నప్పుడు నీవు ఆస్వాదిస్తున్నావా? నీవు మాట్లడుచుండగా ఉదాహరణలు, విశదీకరణలు నీ మనస్సుకు తాకుచున్నావా? నీవు బైబిలు చక్కగా నేర్చుకోవాలనే కొరికను కలిగి ఉన్నావా? ఇతరుల కంటే చక్కగా నేర్చుకోవాలని కోరుతున్నావా? బైబిలును చక్కగా అర్థంచేసుకొనుటలో నీవు బాగా సహాయపడ్డావని ప్రజలు నీ గురించి చెప్పుకుంటున్నారా? అప్పుడు నీకున్న కృపావరాల సమ్మేళనంలో బోధించడం కూడా ఒకటని తెలుసుకో.

నేర్చుకొని, వృద్ధిని సాధించుటకు శ్రోతల పరిచర్యకు, ఆరోగ్యనికి పనికివచ్చే సమాచారాన్ని క్రీస్తు శరీరంలోని కొంత మందికి, దేవుడు బోధించగల ప్రత్యేక వరాన్ని ఇస్తాడు. గొఱ్ఱెలను పోషించడం అద్భుతమైన ఆదిక్యత. పంట ప్రథమ ఫలాన్ని అనుభవించే వ్యవసాయ దారుని వలె దేవుడిచ్చే సమాచారాన్ని మన ద్వారా ఇతరులకు అందచేస్తాము. దేవుని వరాన్ని బట్టి మనం గొప్పగా చెప్పుకోవచ్చు, గర్వంచకూడదు. యేసు మీదే దృష్టిని పెట్టుము, నీ మీద కాదు “ఆయన హెచ్చవలసి ఉన్నది, నేను తగ్గవలసి ఉన్నది” అని బాప్తిస్మమిచ్చు యోహాను అన్నట్టు మనం కూడా చెప్పాలి. మన సామ్రాజ్యాలను మనం కట్టుకొను నట్లు ప్రజలను మెప్పించునట్లు బోధించకూడదు. మనం ఇతరులను పోషించాలి. నిన్ను పోషించిన వారిని బట్టి దేవునికి వందనాలు చెల్లించు నీ యొద్దకు వచ్చిన వారిని పోషించుటకు నిన్ను వాడుకొనుమని ప్రార్థించుము.

**చదువుము : (ఎఫెసీ 4:11; యె ష 21:15-17; 1కొరి 12:12)**

కృపావరాల మిశ్రమంలో ఒక భాగంగా దేవుడు నీకు బోధించుట వరాన్ని ఇచ్చాడని నీవు భావిస్తున్నావా? నీ వరాన్ని అభివృద్ధి చేసుకొనుటకు నీవేమి చేయబోవుచున్నావు? (బోధించుట గురించి చదువు, బోధించుట, మాట్లాడే విషయంలో క్లాసులకు వెళ్లుట వర్క షాపులకు హాజరగుట, బోధించే వరం

కలిగిన వ్యక్తి నుండి నేర్చుకొనుట మున్నగున్నవి) నీవు బోధించే విషయంలో కఠిన శ్రమను చేసి అసలైన పరిశోధన చేసి మంచి పాఠ్య ప్రణాళికను ఏర్పాటు చేసుకుంటావా? నీ బోధించే వరానికి పదును పెట్టుకొని మరింత ఆసక్తికరంగా మల్చుకుంటావా? దేవుడిచ్చిన వరాన్ని వాడుతూ శ్రోతల ప్రేక్షకుల దృష్టిని నీ మీదేకే మళ్లించుకొని దేవునికి రావలసిన మహిమను దొంగిలిస్తున్నావా?, అలాగైతే ఆ విషయాన్ని ఒప్పుకొని, దేవుని ఎదుట దీనుడవుకమ్ము.

**ఇతరులతో పని చేయనప్పుడు నాయకత్వపు వరాన్ని నీవు తప్పక కలిగి ఉండాలి.**

ఇతర పాస్టర్లవలె, నేను యూత్ పాస్టర్‌గా పరిచర్యలో తొలి అడుగు వేశాను. దేవుడు నన్ను అనేక రకాలైన వరాలను నాకనుగ్రహించాడు. అయితే నాయకత్వం, ప్రజలలోవున్న నైపుణ్యాన్ని గుర్తించుట వాటితో లేను. నేను ఇతరులను ప్రేరేపించు వాడను కాను. ప్రజలను నావైపు అంత తేలికగా త్రిప్పుకోలేను. అందువలన యూత్ పాస్టర్‌గా నేను అంత రాణించలేకపోయాను. శ్రద్ధ కలిగిన వారిని ఆకర్షించి శిష్యులుగా చేయగలిగాను గాని తేలికగా తీసుకొని అశ్రద్ధ కనబరచువారిలో ఎక్కువ ప్రభావం చూపలేకపోయాను. అలాంటి సమయంలో నేను ఎంత ఇబ్బంది పడ్డానో బాగుగా అర్థం చేసుకోగలరనుకుంటాను.

నాయకత్వం నీ కృపావరాల మిశ్రవరాలలో ఒక భాగమా? క్రీస్తు పని కోసం నీవు ఇతరులను ప్రేరేపించి నడిపిస్తూ ఆస్వాదిస్తావా? గొఱ్ఱెలకు నీ నడిపింపు ఎప్పుడు అవసరమో నీవు గుర్తించుటకు సున్నితంగా ఉన్నావా? తరువాత వెంటనే స్పందించి పనికి పూనుకుంటావా? నీ నడిపింపు కోసం, నాయకత్వం కోసం ఇతరులు నీవైపు చూస్తున్నారా? నీవు ముఖ్యమనుకున్న లక్ష్యాలను చేరుటకు ఇతరులను ప్రేరేపించగలుగుచున్నావా? భవిష్యత్‌లో నీవు సాధించాలను కుంటున్నవేమిటి? వాటిని ఎలా చేరుకుంటావు? అలాగైతే నీకు నాయకత్వం వరం ఉంది.

దేవుని ఉద్ధేశ ప్రకారం భవిష్యత్‌కై లక్ష్యాలను నిర్ణయించి వాటిని ఇతరులకు తెలియజేసి స్వచ్ఛందంగా వారంతా కలిసి పనిచేసి దేవుని మహిమార్థం నెరవేర్చగలిగేలా క్రీస్తు శరీరాలను కొందరికి దేవుడిచ్చే ప్రత్యేకమైన సామార్థ్యమే నాయకత్వం వరం.

ఈ వరాన్ని తరచుగా వ్యవస్థ సంస్థతో కలిగి ఉంటుంది. అప్పుడు నాయకుడు

తన ప్రణాళిక చొప్పున ముందుకు సాగ గలడు. దేవుడిచ్చే ఇతర ఆధిక్యతల మాదిరిగానే ఆయనకోసం వాడే బాధ్యత మరియు జవాబుదారి తనం కూడా ఉంటుంది. 1తిమో 3లో నాయకునికి ఉండాల్సిన లక్షణాల వివరణ ఉంది. నిందారహితడు, ఏకపత్ని పురుషుడు, మితానుభవుడును, స్వస్థబుద్ధిగల వాడును, మర్యదస్తుడును, అతిథిప్రియుడును, బోధింపతగిన వాడునైయుండి, మధ్యపానియు, కొట్టు వాడును కాక, సాత్వికుడును, జగడమాడని వాడును, ధనాపేక్ష లేనివాడునై సంపూర్ణమాన్యత కలిగి తన పిల్లలను స్వాధీన పరచుకొనుచు, తన ఇంటి వారిని బాగుగా ఏలువాడై యుండవలెను. ఈ వరాన్ని యేసుక్రీస్తు నాయకత్వం క్రిందనే వాడాలి. గొఱ్ఱెలు ఆయనవి మనవి కావు అని అన్నీవేళలా గుర్తుంచుకోవలెను. మనము కేవలం ఆయన క్రింద పని చేసే కాపరులమే దేవుని నాయకత్వపు గుంపులో పని చేయడం ఆధిక్యత కాదా?

**చదువుము : (రోమా 12:8; 1థెస్స 5:12; యోహా 21:16)**

యేసు మీద దృష్టిని నిలుపుటకు నీ ప్రణాళిక ఏమి? నీ అహంభావాన్ని అదుపులో పెట్టుకొనుటకు నీ గర్వాన్ని పోషించుకొనుటకు నీ నాయకత్వ సామార్థ్యాన్ని వాడుకో కుండా ఎలా నియంత్రించుకోగలవు? నాయకునిగా నీ మాదిరి ఎవరు? నీ జీవితాలు, బైబిలులో లేదా చరిత్రలో నుండి ఒక వ్యక్తి ఎన్నిక చేసికొని అతని గురించి అధ్యయనం చేసి వారి నాయకత్వాన్ని తెలుసు కొనుము. నీ నాయకత్వపై  సామార్ధ్యాన్ని మెరుగుపరచు కొనుటకు నీవేమి చేయాలనుకుంటున్నావు? మంచి పుస్తకాలు, వర్కుషాపులు ఉన్నాయి వాటిని వాడుకోవచ్చును. మన సామార్థ్యాన్ని అభివృద్ధి చేసుకునే బాధ్యత మనదే, దానికదే అంతం కాదు, నీన్ను వెంబడించు వారికి నీవు ఏ విధంగా మంచి నాయకుడివి కాగలదో చూపించమని దేవుని అడుగుము. ఆయన నీతో చేప్పే విషయాలను వినుటకు ఏకాంతంగా ఆయన సన్నీధిలో కనిపెట్టుము.

**బిల్లీగ్రాహంలా  నాకు వరం లేకపోతే ఏలాగు?**

యేసు సువార్తను మనకు పరిచయం అయ్యే వారందరితో పంచుకో వలసిన అవసరం ఉంది. అయితే ఈ విషయంలో కొందరు చక్కగా చేయగలరు. ప్రతి అవకాశాన్ని సద్వినియోగ పరచుకోని సువార్తను ప్రకటించుటను ఆస్వాదించే ప్రేరేపింపబడిన, గుణాంతకంగా ఉండిన నిశ్చల మనస్సు

గలవారు గలరు. మనకంటె వారెలాగు భిన్నమైన వారు దేవుడు వారి కృపావరము మిశ్రమంలో సువార్తను పంచే వరాన్ని కూడా కలిపాడు.

యేసును గురించి ప్రజలతో మాట్లాడుట నీకు ఇష్టమా, విశేషంగా నీకు తెలియని వారితో. ఇతరులకు తేటగా అర్థమయ్యేలా నీవు సువార్తను పంచు కొనగలుగుచున్నావా? రక్షణ ప్రణాళిక పంచుకొనుటకు అవకాశం కోసం నీవు ఎదురు చూస్తున్నావా? అవిశ్వాసులకు రక్షణ ఇవ్వాలని దేవుడు ఎదురు చూస్తున్నాడు. సువార్తను పంచుకున్నాక నీవు ఉత్తేజితుడవై సంతోషిస్తున్నావా? అయితే నీవు సువార్తను పంచుకునే కృపావరాన్ని నీ వరాల మిశ్రమంలో కలిగి ఉన్నావన్న మాట.

స్పందించుటకు వీలుగా సువార్తను అవిశ్వాసులకు స్పష్టంగాను, అర్థవంతంగాను పంచుకొనుటకు అవిశ్వాసులకు దేవుడిచ్చే పంచుకునే ప్రత్యేక సామార్థ్యానే సౌవార్తీకరణ వరం అంటాము. గుర్తుంచుకొనుము, దీనిని ప్రేమతో చేయాలి. ఆ వ్యక్తిని ప్రేమించకపోతే నీవు నిజంగా యేసుకు ప్రతినిధివి కాలేవు. ప్రేమ లేకుండా కేవలం నీవు ఎంతో మందికి సువార్త చెప్పావో. నీ రికార్డు కోసమే ఆ పని చేస్తే అది వ్యర్థం. గెలుచుటకు సాక్ష్యం చెప్పడం ఆటకాదు, సవాలు కాదు. ఒక బిక్ష గాడికి మరో బిక్షగాడు ఆహారం ఎక్కడ దొరుకుతుందో చెప్పడమే సువార్తను పంచుకోవడం. కొందరు దేవునిచే వరం పొందారు గనుక సువార్తను చక్కగా పంచుకోగలరు.

నీకు సువార్త పంచుకునే వరం లేకపోతే ఎలాగు? నీవు యువతలు, ఇతరులతో సువార్తను పంచుకోగలవా? ఆయన నీకు వరం ఇవ్వకపోతే ఆ పనిని చేయమని ఆయన నీకు చెప్పడు. మరో వరం కంటే ఏ వరం లేక పోవడం మంచిది. సువార్తను పంచుకునే వరం గల వారిని బట్టి మనం దేవుని వందనాలు చెల్లిస్తున్నాము, వారు సంఘంలోనికి క్రొత్త వారిని తీసుకొని వచ్చేవారు వారే. వారు క్రొత్త వారికి పురుడుపోస్తే, వాటి చూసుకునేందుకు చిన్న పిల్ల డాక్టర్లు, కుటుంబ డాక్టర్లు అవసరముంటారు. సువార్తను పంచుకునే వరం నీకు లేకపోతే నీవు చింతించ వద్దు. ఇతరులతో సువార్తను పంచుకునే బాధ్యత ముగించి వారు ఎదుగునట్టు సాక్ష్యం చెప్పడం. సాక్ష్యము చేప్పేవారు వాదించారు, తనకు తెలిసిందే తెలియజేస్తాడు. వ్యక్తిగత అనుభవాన్ని పంచుకుంటారు. దేవుడు నన్నేమి చేయాలని కోరుతున్నాడు

అని నేను గమనించినప్పుడు, సత్యంలోకి ప్రజలను ఒప్పించేలా వాదించడం ఒక న్యాయవాదివలె. యేసు నా కోసం ఏమి చేశాడో చెబుతాను. దేవుడు నా వాదనను ఎంతో శక్తి వంతంగా వాడుకుంటాడు. తన మాటలను తన మహిమకొరకు వాడుకుంటాను అని తానే వాగ్దానం చేశాడు గదా!

**చదువుము : (ఎఫె 4:7-11; మత్త 28:18-20)**

నీ కృపావరాల మిశ్రమంలో సువార్తను పంచుకునే వరం ఉంటే దానిని అభివృద్ధి చేసికొనుటకు నీవేమి చేస్తున్నావు? (నీవు సెమినార్లకు, కాన్ఫరెన్స్‌లకు వెళ్తున్నావా? నీకున్న వరాన్ని అవకాశం ఉన్నప్పుడెల్లా వాడుతున్నావా, గతంలో ఆత్మల సంపాదనలో పేరుగాంచిన వారిని గురించి చదువుము, ప్రస్తుతం నీకు గురువుగా ఉండి నడిపించే వ్యక్తిని కనుగొనుము, సువార్తను పంచుకునే వరం నీకు లేకపోతే సువార్తను, పంచుకునే అవకాశాన్ని వాడుకోకుండా సాకుగా చూపుతున్నవన్నమాట. ఈ విషయంలో నీవు సంఘర్షణ పడుతుంటే, నీ సాక్ష్యాన్ని వ్రాసిపెట్టుకొనుము. 2-3 నిముషాంలో చదివి వినిపించ గల్గునట్లు . దేవుడు దాని వాడుకుంటాడు. గత సంవత్సరం యేసును గురించి నీవు మాట్లడిన వారి పేర్లను వ్రాసి పెట్టుకొనుము. వారిని గురించి ఇప్పుడే ప్రార్థించుము. మరియు నీ ప్రార్థనలో నిరంతరం జ్ఞాపకం చేసికొనుము. నీకు సువార్తను పంచుకునే వరం ఉన్నా లేకున్నా, ఈ రోజు ఆయనను గురించి మాట్లాడే అవకాశమిమ్ము అని అడుగుము. అవకాశం కోసం ఎప్పుడూ కనిపెట్టుకొని ఉండుము.

**నీవు కాపరి హృదయాన్ని కలిగి ఉన్నావా?**

పాస్టర్‌కు గల నాకిష్టమైన బిరుదు 'కాపరి' కోమలమైన, మృదువైన ప్రేమతో చూపే శ్రద్ధను సూచిస్తుంది. బాధ్యతను అది సూచిస్తుంది. అది లేకుండా మంద మనుగడ సాధించలేదు. శ్రద్ధ చూపే హృదయంతో ఎదుటి వారి అవసరాలను గుర్తించి, ఆధ్యాత్మికంగా వారిని కట్టే పని చేసేవాడు పాస్టర్ కావొచ్చును. యువత మధ్య పని చేసేవాడు కావొచ్చును, పిల్లల సహాయకుడు కావొచ్చును, తల్లి లేదా తండ్రి కావొచ్చును.

నీ చుట్టూవున్న ప్రజల ఆధ్యాత్మిక అవసరాలను బట్టి నీవు శ్రద్ధ కలిగి ఉన్నావా? ప్రభువులో వారు ఎదుగుటకు నీవు ఇష్టపడుచున్నావా? వారికి సహాయపడుటకు, ప్రోత్సహించుట వారితో కలిసి సంతోషించుటకు,

వారిని ప్రేమించుటకు, సాధ్యమైనట్టుగా వారికి సహాయ పడడాన్ని నీవు కోరుకుంటున్నావా? ఆ భారం నీకుందా? నీవు పరచర్య చేస్తున్నవారి కొరకు నీకునీవు సమర్పించు కొంటావా? తన గొఱ్ఱెల నిమిత్తం తన ప్రాణమును సహితం పెట్టగల్గినంత తన గొఱ్ఱెలను ప్రేమిస్తాడు. యవ్వనస్థుల కోసం పనిచేసే యువ కాపరి కూడా తనను అనుసరించే తన యవ్వన గొఱ్ఱెల కొరకు ప్రాణం పెట్టువాడై ఉండాలి.

కాపరి లేదా పాస్టర్ పని చేసే వరాన్ని దేవుడు క్రీస్తు శరీరంలో కొందరికి మాత్రమే ప్రత్యేక సామార్థ్యముగా ఇస్తాడు. విశ్వాసుల గుంపు ఆధ్యాత్మిక సంక్షేమం కోసం దీర్ఘకాలిక బాధ్యత తీసుకొనుటకు వ్యక్తిగతంగా దేవుడు అప్పగించే పని. యువ పాస్టర్లు కూడా కచ్చితంగా పాస్టర్లే గ్రీకు భాషలో పాస్టర్ అనే పదానికి అర్థం గొఱ్ఱెలకు శ్రద్ధచూపే, సంరక్షించే, పోషించేవాడు కాపరి. యేసు తనకు తాను మంచి కాపరిని అని పిలుచుకున్నాడు. ఆయన భౌతికంగా సమీపంగా లేడు గనుక తన గొఱ్ఱెల పట్ల శ్రద్ధ తీసుకొనుటకు ఆయన మనలో కొంత మందిని పిలుచుకున్నాడు. ఇది ఎంతో గొప్ప ఆధిక్యత మరియు అద్భుతమైన పిలుపు. ఇంతకంటే ఉన్నతమైన పిలుపు ఇంకోకటిలేదు. అయితే ఇది ఎంతో బాధ్యతతోను కూడినది. లెక్క అప్పజెప్పాల్సి ఉంటుంది. ఎందుకంటే గొఱ్ఱెలు మనవికావు, ఆయనవి. ఆయనే వాటికి యజమాని, మనం కాదు. అయనే ఎదుగుదల తెస్తాడు, ఆయన కొన్నిసార్లు వాడుకునే కారకులము మాత్రమే మనం. వారు సంతోషించినప్పుడు మనం సంతోషిస్తాము గాని వారు బాధపడినప్పుడు మనం కూడా బాధపడతాము, వారితో పాటు, వారి కొరకు ఆ విధంగా మనం క్రీస్తు ప్రతి నిధులం, యేసు వలె వాస్తవముగా మనం వ్యహరిస్తాము. మనలో వున్న ప్రధాన కాపరిని మన గొఱ్ఱెలు చూడగల్గాలి. అది ఎంతో అద్భుతమైన మరియు గొప్ప ఆధిక్యత సవాలు!

**చదువుము : (ఎఫె 4:11; 1పేతు 5:2-3; 1తిమో 4:12-15)**

నీ జీవితంలో పాస్టర్ వరాన్ని గుర్తించుటకు కొంత సమయాన్ని తీసుకొనుము. నీ చుట్టు వున్న వారిని గురించి నీ ఆలోచనలు, భారాలను పేపరు మీద వ్రాసుకొనుము. మంచి కాపరిగా ఉండుటకు నీవు ఏమి చేయగలవు. ప్రభువైన యేసుక్రీస్తువలె గొఱ్ఱెల పట్ల శ్రద్ధ చూపించుటకు, ప్రతి గొఱ్ఱెకు కాపరి కావాలి.

నీ కాపరి ఎవరు? నీవు కాపరి లేకుండానే నీవు పని చేయుటకు ప్రయత్నిస్తు ఉంటే, గొఱ్ఱెవలె ఉన్నావు. తనకు తాను స్వతంత్రంగా ఉంటే. అది ఎక్కువ కాలం పని చేయదు. ఆయన గొఱ్ఱెలకు కాపరిగా ఉండే అద్భుతమైన ఆధిక్యతలను ఇచ్చినందుకు దేవునికి కృతజ్ఞతలు చెల్లించుటకు కొంత సమయాన్ని తీసుకొనుము!

**మన వరాలను వాడుకొనుట ద్వారా మన విలువను లెక్కకట్ట లేము.**

పరిచర్య జీవితాలు నేను నేర్చుకున్న కొన్ని పాఠాలను నేను మీతో పంచుకుంటున్నాను. దేవునికి నేను అవసరం లేదు గాని నాకు ఆయన అవసరత ఉంది. నేను ఎదుగుచున్న కొద్ది దేవునిలో సన్నిహితంగా ఉండడమే నా అంతిమ లక్ష్యం. మరో ముఖ్యమైన సత్యం నేను నేర్చుకున్నది నీకు దేవుడిచ్చిన వరాలను వాడుకుంటూ నా విలువను అంచనా వేయవద్దు. నా కృపావరాలు బోధించుట ప్రకటించుట, సలహాలిచ్చుట. నేను గత నలభై సంవత్సరాలు వీటిని వాడుతుండగా ఈ రంగాలలో ఎంతో మెరుగుదల కనిపించింది. నా పరిచర్యలో నేను ఇప్పుడు ఉన్నత స్థానంలో ఉన్నానని నా భార్య చెబుతూ ఉంది. నేను వేలాది గంటలు ఆ వరాలను మెరుగు పరచుకోవడానికి కృషి చేశాను గనుక అది సాధ్యమైంది. ఈ రంగాలలో ప్రావీణ్యత సంపాదించుకున్నందుకు వెనక్కి చూస్తే నేను చాలా ధన్యుడనుకుంటాను.

ఇందుకై నేను దేవునికి వందనాలు చెల్లిస్తున్నాను. ఎందుకంటే అంతా ఆయన కృపే, ఆయన ఆత్మే నన్నావిధంగా నడిపించాడు. నా యంతట నేను ఇది సాధించాను అనుకునే సాహసం చేయను. ఆయన తన ఆత్మను విరమించుకుంటే, ఆయన సహయం చేయక పోతే ఈ నైపుణ్యతలు నాకు దక్కేవి కావని నాకు తెలుసు. నా యంతట నేను ఈ రంగంలో రాణించే వాడిని కాను. వీటన్నింటికి ఆయనే ఘనతకు పాత్రుడు.

నేను చేసే దానిని బట్టి నేను మంచి వాడినని భావించే దినమొకటి రాకూడదని ఈ సత్యాన్ని గ్రహించడం చాలా ముఖ్యము. మనమేమై ఉన్నామని కాక మనమేమి చేస్తున్నామో అనే దానిని బట్టి వెల కట్టుకోవడం మనకు విశేషంగా పురుషులకు తేలికే. వ్యక్తిగా నేనెవరిని? దేవుడిచ్చిన వరాలను వాడుకొని గొప్ప పనులను చేయవచ్చును గాక అది ముఖ్యం నేను భాహ్యంగా ఉత్పత్తి చేసే వాటిని బట్టి నిర్వచించబడను గాని అంతరంగంలో నేనేమై

ఉన్నానో దానిని బట్టి నిర్వచించ బడతాను. దీనిలో అర్థం ఉందా? ఇక్కడ నాతో మీరు వస్తున్నారో! మీరు నన్ను అర్థం చేసుకుంటున్నారనుకుంటున్నాను ఎందుకంటే ఇది ముఖ్యం.

దేవుడు నన్ను చూసినప్పుడు నేను చాలా చేసిన చివరి ప్రసంగానో లేదా కౌన్సిలింగ్‌నో చూడడు. నా హృదయాన్ని, అసలు నెనెవరినో చూస్తాడు. యూదా పరిచర్యలో నేర్పరీ, డబ్బు సంచిని అప్పగించేంతగా, మీలో ఒకడు నన్ను అప్పగించునని యేసు అన్నప్పుడు ఎవరు కూడా యూదాను అనుమానించలేదు. యూదా శిష్యులలో మంచి తలాంతులుగల వారిలో ఒకడుగా గుర్తించబడెను. చక్కగా తనకు అప్పగించిన పనిని చేసేవాడు. అయితే అవేవి ఇప్పుడు పనికి రాలేదు గదా! నాకు బోధించు, ప్రకటించుట, కౌన్సిలింగ్ చేయుట అంటే ఎంతో ఇష్టం, ఆస్వాదిస్తాను ఆ పనులను చక్కగా చేయాలనే తాపత్రయం నాలో ఉంటుంది. అలా చేసినప్పుడు నాకు ఎంతో బాగా అని పిస్తుంది. అయితే ప్రతి ఆదివారం, ఆరాధన అనంతరం ద్వారం యొద్ద నిలువబడి ఇచ్చిన సందేశానికి ప్రజలు ప్రశంసలు కురిపిస్తూ ఉంటే, “పురుగును మహిమ పరచబడడం” లా అనిపిస్తుంది. మౌవార్డ్ హెన్‌డ్రైక్ చెప్పినట్లుగా. ఘనత ఎవరికి చెందాలో వారికి చెందడం లేదు, ఆయన మహిమను దొంగిలించినట్లుగా ఉంటుంది.

దేవుడు నాకిచ్చిన వరాలను ఇతరులను, నాకు నేను, దేవుని ప్రభావితం చేయుటకు వాడుకోవాలనుకోను, ఆయన నాకేమి ఇచ్చాడో, నా ద్వారా ఆయన ఏమి చేస్తున్నాడో వాటిని బట్టి నేను అనందించ గలను గాని ఘనతను నేను పొందకూడదు. నాకు నేను విలువ కట్టుకోకూడదు.

నీవు కూడా నీవు చేసిన పనులనుబట్టి వెలకట్టుకోకూడదు. దేవుడు నీకిచ్చిన కృపావరాలను వాడుతూ నైపుణ్యతలో, ప్రభావ భరితంగా సేవ చేస్తూ ఉంటే అది గొప్ప విషయమే! అయితే నీ సామార్థ్యమే అనుకోరాదు. దానిని బట్టి నీ విలువను లెక్కకట్టుకోవద్దు. నీ ఆధ్యాత్మిక ఎదుగుదలను కొలువ వద్దు. నిన్ను వాడుకుంటున్నందుకు, నీ ద్వారా ఆ పనులను జరిగిస్తున్నందుకు, ఆయనకు వందనాలు చెల్లించుము అంతే గాని ఘనత పొందకుము. దేవుని కృప చేత నీవు చేసే పనులు అవి, అయితే నీవెవరివి?

**చదువుము : (1కొరి 15:10; రోమా 15:17)**

విజయవంతంగా నీ ఆత్మీయ కృపావరాలను వాడుటకు నీవు ఎంతగా నొక్కి చెప్పగలవు? వాటిని బట్టి నీవు అతిశయిస్తున్నావా? ఒక వేళా దేవుడు తన కృపను, శక్తిని నీ నుండి వేరు చేస్తే ఏమి మార్పు కలుగుతుంది? నీ ఆధ్యాత్మిక ఎదుగుదలను ఏ విధంగా కొలువగలవు? దేవుడు ఏ విధంగా కొలుస్తాడు?

**Jerry@ChristianTrainingOrganization.org**